


# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:83:- శుక్రవారం 7 నవంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు23- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్

### 20న తిరుమలకు రాష్ట్రపతి

## శ్రీవారిని దర్శించుకోనున్న ద్రౌపది ముర్ము

శ్రీవారిని దర్శించుకోనున్న ద్రౌపది ముర్ము

20న తిరుచానూరు అమ్మవారి దర్శనం,

ఆలయ సంప్రదాయం ప్రకారం ముందుగా వరాహస్వామి దర్శనం

రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై టీటీడీ అధికారుల సమీక్ష



అమరావతి నవంబర్ 06(మనసులోమాట): భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ నెల 21న ఆమె స్వామివారి సేవలో పాల్గొంటారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆమె తిరుపతికి రానున్నారు. పర్యటనలో భాగంగా ఈ నెల 20న రాష్ట్రపతి ముందుగా తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. అనంతరం అక్కడి నుంచి తిరుమలకు చేరుకుంటారు. మరుసటి రోజు ఆలయ సంప్రదాయాన్ని మిగతా 2

### బీహార్ ఉజ్వల భవిష్యత్తు కోసం

## ఓటు వేయండి



2 లో

మీరు కుళాయి ఏర్పాటు చేయిస్తానని హామీ నెరవేర్చలేదని మహిళ

నిలదీసిందని గుర్తు చేసుకున్న ప్రియాంక

దేశ ప్రధానితో ఒక గ్రామ మహిళ అలా మాట్లాడిందని వ్యాఖ్య

ఈరోజు అలాంటి పరిస్థితి లేదని, ప్రతి ఒక్కరు భయపడాల్సి వస్తోందన్న ప్రియాంక గాంధీ



# 1 విజన్ డైరెక్షన్

స్వర్ణాంధ్ర-2047 విజన్ దిశగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలి

### విజన్ యూనిట్లుగా గ్రామ, వార్డు సచివాలయాలు

- సమాచార క్రోడీకరణతో మెరుగైన పాలన
- ఫైళ్ల క్లియరెన్సులో జాప్యం చేయొద్దు
- ఆన్‌లైన్ సేవల ద్వారా కార్యాలయాల చుట్టూ తిరిగే బాధలు తప్పిద్దాం
- కలిసి పని చేద్దాం... కలిసి విజయం సాధిద్దాం
- టెక్నాలజీ వినియోగంతో ఖర్చులూ తగ్గించొచ్చు
- డేటా ఆధారిత పాలనాపై సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి, నవంబర్ 6: (మనసులోమాట) : వన్ విజన్-వన్ డైరెక్షన్... ఇదే ప్రభుత్వ విధానమని.. దీనికి అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ దిశగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాలు విజన్ యూ నిట్లు గా పని చేయాలని దిశా నిర్దే శం చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో డేటా ఆధారిత పాలనపై ముఖ్యమంత్రి నేతృత్వంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీలు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జి ల్లా కలెక్టర్లు, ఎస్పీలు ఈ సదస్సుకు హాజరయ్యారు. డేటా ఆధారంగా పాలన ఏ విధంగా చేపట్టాలి..? సత్వర నిర్ణయాలు ఏ విధంగా తీసుకోవచ్చు...? డేటా ఆధారిత గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు ఏ విధంగా అందించవచ్చనే అంశాలపై సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..."దీర్ఘ, మధ్య, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలి... అదే మిగతా 2

## 8న వారణాసికి ప్రధాని..

### మరో 4 వందేభారత్ రైళ్ల ప్రారంభం



దిల్లీ: ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నెల 8న వారణాసిలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా 4 కొత్త వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభించనున్నారు. ఈ రైళ్లు బనారస్-ఖజురహో, లఖ్‌నవూ-సహరన్‌పుర్, ఫిరోజ్‌పుర్-దిల్లీ, ఎర్నాకుళం-బెంగళూరు మార్గాల్లో నడవనున్నాయి. నవంబర్ 8న ఉదయం 8.15 గంటలకు వారణాసిలో ప్రధాని ఈ రైళ్లకు జెండా ఊపి ప్రారంభించనున్నారు. భారత రైల్వే ఆధునికీకరణలో ఇది మరో ముఖ్యమైన మైలురాయిగా నిలవనుందని ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంఓ) ప్రకటన విడుదల చేసింది.బనారస్-ఖజురహో వందే భారత్ రైలు వారణాసి, ప్రయాగ్‌రాజ్, చిత్రకూట్ మిగతా 2

### అనిల్ అంబానీకి

## మరోసారి ఈడీ సమన్లు



న్యూఢిల్లీ: బ్యాంకు మోసం, మనీలాండరింగ్ కేసులో వచ్చే వారం విచారణకు హాజరు కావా లని రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబా నీకిఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కొత్త సమన్లు ??జారీ చేసినట్లు వర్గాలు తెలిపాయి. 66 ఏళ్ల వ్యాపారవేత్తను ఆగస్టులో ఫెడరల్ ప్రోబ్ ఏజెన్సీ దాదాపు పది గంటల పాటు ప్రశ్నించింది. ఎస్బీఐతో రూ.2,929 కోట్ల రుణ మోసం కేసులో రిలయన్స్ కమ్యూనికేషన్ లిమిటెడ్ పై నమోదైన మనీలాండరింగ్ కేసులో నవంబర్ 14న విచారణకు హాజరు కావాలని ఆయనను కోరినట్లు వారు తెలిపారు. ఈ వారం ప్రారంభంలో నవీ ముంబైలోని ధీరూభాయ్ అంబానీ నాలెడ్జ్ సిటీలో రూ.4,462.81 కోట్ల విలువైన 132 ఎకరాల భూమిని మిగతా 2

### ముగిసిన బీహార్ అసెంబ్లీ తొలి విడత

## ఎన్నికల పోలింగ్



2

### గ్రీన్ హైడ్రోజన్

## హబ్‌గా ఏపీ

2029 నాటికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గీన్ హైడ్రోజన్ ఉత్పత్తి లక్ష్యం

సిఎస్ విజయానంద్



అమరావతి,6 నవంబరు (మనసులో మాట) : ఆంధ్రప్రదేశ్ రాష్టాన్ని గ్రీన్ హైడ్రోజన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు శరవేగంగా ప్రయత్నాలు జరుగుతున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అడ్వయిజరీ బోర్డు మొదటి సమావేశం గురువారం ఎపి సచివాలయంలో జరిగింది. ఈసమావేశంలో ఎపిలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అందుకు సంబంధించి చేపట్టిన ప్రాజెక్టులు తదితర అంశాలపై ఈఅడ్వయిజరీ కమిటీ చర్చించింది. ముఖ్యంగా 2030 నాటికి ఎపిని గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో భారతదేశంలో అగ్రగామిని చేయాలనే లక్ష్యంతో ఎపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ డిక్లరేషన్ ను ప్రకటించడం తోపాటు ప్రత్యేకంగా ఒక అడ్వయిజరీ కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. 2027 నాటికి 2 గిగావాట్ ఎలెక్ట్రోలైజర్ తయారీ సామర్థ్యం ఏర్పర్చడం,2029 నాటికి సుమారు 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గీన్ హైడ్రోజన్" ఉత్పత్తి లక్ష్యంతో పనిచేయడం జరుగుతోంది. ఈసందర్భంగా నీతి ఆయోగ్ సభ్యులు మరియు ఎపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అడ్వయిజరీ బోర్డు చైర్మన్ డా.వికె సరస్వత్ మాట్లాడుతూ ఎపి బయోమాస్ విషయంలో దేశంలో మొదటి స్థానంలో ఉందని అన్నారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి బయోమాస్ ఎంతో ఉపయోగపడుతుందని తద్వారా రైతుల మిగతా 2

### ఉత్తరాంధ్ర ప్రజల ఋణం

## తీర్చుకుంటాం

త్వరలో ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టుల పరిశీలించనున్న సీఎం చంద్రబాబు

రెండేళ్లలో కీలక ప్రాజెక్టులు పూర్తిచేసేలా ప్రణాళికలు

తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించడమే లక్ష్యం

ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టుల సమీక్షలో మంత్రి నిమ్మలరామానాయుడు



2



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా ఏపీ

**మొదటి పేజీ తరువాయి**

ఆదాయం పెరగడం తోపాటు ఉపాది అవకాశాలు కూడా మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ ను స్థానికంగా గల స్టీల్ ప్లాంట్లు, ఎరువుల తయారీ పరిశ్రమలు, ఓడరేవులు పెద్దఎత్తున వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. గ్రీన్ హైడ్రోజన్ వినియోగించే పరిశ్రమలకు కేంద్ర ప్రభుత్వం కూడా నేషనల్ హైడ్రోజన్ మిషన్ కింద తగిన ప్రోత్సాహకాలను అందించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు.సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు ఎపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అడ్వయిజరీ బోర్డు కో చైర్మన్ కె.విజయానంద్ మాట్లాడుతూ ఎపిని గ్రీన్ హైడ్రోజన్ హబ్ గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ డిక్లరేషన్ ను చేయడం జరిగిందని తెలిపారు. ఎపిలో సోలార్,విండ్, పంప్డ్ ఎనర్జీ స్టోరేజికి పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని వివరించారు. అదే విధంగా 974 కి.మీల సుదూర సముద్రతీరాన్ని కలిగి ఉండడం కూడా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ఒక మంచి అవకాశంగా పేర్కొన్నారు. ఇప్పటికే కర్నూల్ లో ఒక గిగావాట్ సామర్ధ్యంతో కూడిన పంప్డ్ స్టోరేజి ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్టిపిసి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ద్వారా విశాఖపట్నం సమీపంలోని "పూడిమడక" వద్ద హైడ్రోజన్ హబ్ రూపొందించ బడుతోంది. రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడితో 20 గిగా వాట్ రీన్యువబుల్ ఎనర్జీ సామర్ధ్యంతో రోజుకు సుమారు 1,500 టన్నుల "గీన్ హైడ్రోజన్" ఉత్పత్తికి కృషి జరుగుతోందని పేర్కొన్నారు.గ్రీన్ హైడ్రోజన్"ను దేశీయంగా ఉత్పత్తి చేయడం ద్వారా విదేశీ దిగుమతులు తగ్గి స్థానిక వినియోగం గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అదే విధంగా రీన్యువబుల్ ఎనర్జీ వనరులు అధికంగా ఉన్న రాష్ట్రంగా ఎపికి మరింత గుర్తింపు వస్తుందని సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు.

# ఉత్తరాంధ్ర ప్రజల ఋణం తీర్చుకుంటాం

**మొదటి పేజీ తరువాయి**

అమరావతి **నవంబరు (మనసులో మాట) :** ఉత్తరాంధ్ర ప్రజల ఋణం తీర్చుకునేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోంది, గత వైసిపి ప్రభుత్వం ఇరిగేషన్ రంగాన్ని విధ్వంసం చేస్తే, కూటమి ప్రభుత్వం చివరి ఎకరా వరకు సాగు నీరందించేలా ఇరిగేషన్ రంగాన్ని గాడిలో పెడుతోంది. అందులో భాగంగా ఈ నెలలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యటించి పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తిచేసేలా అధికారులకు దిశా, నిర్దేశం చేయనున్నారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. గురువారం అమరావతి సచివాలయంలో ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టుల పనుల పురోగతిపై సంబందిత అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్ష, సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత 5ఏళ్ళ వైసీపీ పాలనలో ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఒక్క రూపాయి ఖర్చు చేయకుండా, నాడు 2014-19 టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు చేపట్టిన ఉత్తరాంధ్ర సుజల ప్రవంతి పనులను సైతం జగన్ నిలిపేశాడు అని విమర్శించారు. కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చాక సిఎం చంద్రబాబు ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, రాబోయే రెండేళ్ళలో రూ.2వేల కోట్లు పైగా ఖర్చు చేసి, కీలక ప్రాజెక్టులు పూర్తి చేయాలని సూచించారని తెలిపారు. మంత్రి నిమ్మల రామానాయుడు. బిఆర్ఆర్ వంశధార, తోటపల్లి, వంశధార-నాగావళి లింక్, జంఝావతి రిజర్వాయర్, హిర మండలం లిఫ్ట్, నాగావళి- చంపావతి, మహేంద్ర తనయ, తారకరామతీర్థసాగర్, మద్దువలస రిజర్వాయర్, వంటి కీలకమైన ప్రాజెక్టులను పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నాం అని అన్నారు.ఈ 9 ప్రాజెక్టులను ప్రాధాన్యతా ప్రాజెక్టులుగా గుర్తించి, ఆయా ప్రాజెక్టుల పనులతో పాటు, ఆర్ అండ్ఆర్ మిగిలిన పనులపై సైతం ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు మంత్రి నిమ్మల రామానాయుడు. ఈ ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా ఉత్తరాంధ్రలో 1.24 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి రావడంతో పాటు, మరో 2.48లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ సాధ్యమౌతుంది అని గుర్తించామన్నారు. ఇలా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తీసుకురావడంతో పాటు, కరువుప్రాంతాలకు ప్రయోజనం కల్గించే ఈ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు సిఈ, ఎస్ఈలు, ఈఈలు మరియు ఉన్నతాధికారులు, ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

### 20న తిరుమలకు రాష్ట్రపతి

# శ్రీవారిని దర్శించుకోనున్న ద్రౌపది ముర్ము

**మొదటి పేజీ తరువాయి**

అనుసరించి మొదట శ్రీ వరాహస్వామి వారిని, ఆ తర్వాత శ్రీవారిని దర్శించుకుంటారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ మేరకు గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీవీఎస్వో మురళీకృష్ణతో పాటు ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రత, వసతి, దర్శన ఏర్పాట్లపై వారు చర్చించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు అదనపు ఈవో సూచించారు.

# 8న వారణాసికి ప్రధాని..

**మొదటి పేజీ తరువాయి**

వంటి ఆధ్యాత్మిక కేంద్రాల మీదుగా ఖజురహోకు చేరుకుంటుంది. దీని ద్వారా ప్రస్తుతం ఉన్న ప్రత్యేక రైళ్లతో పోలిస్తే దాదాపు 2 గంటల 40 నిమిషాల ప్రయాణ సమయం ఆదా కానుంది. లఖ్‌నవూ-సహరన్‌పూర్ వందే భారత్ రైలు సీతాపూర్, షాజహాన్‌పూర్, బరేలీ, మొరాదాబాద్, బిజ్నోర్ మీదుగా సహారన్‌పుర్ చేరుకుంటుంది. దాదాపు 7 గంటల 45 నిమిషాల్లో ప్రయాణం పూర్తి చేస్తుంది. దీంతో దాదాపు గంటపాటు సమయం ఆదా అవుతుంది. ఫిరోజ్‌పూర్-దిల్లీ వందేభారత్ రైలు కేవలం 6 గంటల 40 నిమిషాల్లో దిల్లీ చేరుకోనుంది. పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్, బఠిండా, పటియాలా నగరాల మీదుగా రాజధాని చేరనుంది. ఎర్నాకుళం-బెంగళూరు వందేభారత్ రైలు 8 గంటల 40 నిమిషాల్లో ప్రయాణం పూర్తి చేస్తుంది. కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య సేవలందించనుంది.

# అనిల్ అంబానీకి మరోసారి ఈడీ సమన్లు

**మొదటి పేజీ తరువాయి**

మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని నిబంధనల కింద ఈడీ తాత్కాలికంగా జప్తు చేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకున్నట్లు వర్గాలు తెలిపాయి రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్, రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్యాంకు మోసం కేసుల్లో ఈడీ గతంలో రూ.3,083 కోట్లకు పైగా విలువైన 42 ఆస్తులను అటాచ్ చేసింది. "ఈ కేసుల్లో మొత్తం జప్తు రూ. 7,545 కోట్లకు పైగా ఉంది. ఆర్థిక నేరాలకు పాల్పడిన వారిని ఈడీ చురుగ్గా విచారిస్తోంది. నేరం ద్వారా వచ్చిన ఆదాయాన్ని వారి హక్కుదారులకు తిరిగి చెల్లించడానికి కట్టుబడి ఉంది" అని ప్రకటన పేర్కొంది. 1860 నాటి ఇండియన్ పీనల్ కోడ్, 120-%దీ%, 406, 420 సెక్షన్లు, 1989 నాటి అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 13(1)(%ని%) తో కలిపి సెక్షన్ 13(2) కింద సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఆర్థిక నిఘా సంస్థ రిలయన్స్ కమ్యూనికేషన్ లిమిటెడ్, అనిల్ అంబానీ, ఇతరులపై దర్యాప్తు ప్రారంభించింది.

# ముగిసిన బీహార్ అసెంబ్లీ తొలి విడత ఎన్నికల పోలింగ్

పాట్నా: బీహార్ అసెంబ్లీ తొలి విడత ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్.. సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. అయితే బీహార్ అసెంబ్లీ తొలి విడత ఎన్నికల్లో రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదు అయింది. సాయంత్రం 6 గంటల వరకు 64.66 శాతం పోలింగ్ నమోదు అయింది. తొలి విడతలో 18 జిల్లాల పరిధిలోని 121 నియోజకవర్గాల్లో పోలింగ్ ముగిసింది. రెండో విడత 122 అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఈనెల 11న నిర్వహించనున్నారు. కాగా, తొలి విడత ఎన్నికలకు 45,341 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. ఎన్డీయే కూటమి నుంచి జేడీయూ 57 స్థానాలు బీజేపీ 48 స్థానాల్లో పోటీ చేస్తోంది. ఎల్ జేపీ 14 స్థానాలు, ఆర్ఎల్ఎం నుంచి రెండు స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. మహాగట్ బంధన్ పక్షాల్లో ఆర్ జేడీ అత్యధికంగా 73 చోట్ల పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ నుంచి 24, సీపీఐ-ఎంఎల్ తరఫున 14 మంది బరిలో ఉన్నారు. ప్రశాంత్ కిశోర్( సారథ్యంలోని జన్ సురాజ్ పార్టీ నుంచి 119 మంది పోటీ చేస్తున్నారు.

# హైదరాబాద్ అభివృద్ధి ఎవరి వల్ల జరిగిందో చర్చకు సిద్ధం: బండి సంజయ్

%హైదరాబాద్: హైదరాబాద్ అభివృద్ధి ఎవరివల్ల జరిగిందో చర్చకు సిద్ధమని కేంద్ర మంత్రి బండి సంజయ్‌సవాల్ విసిరారు. జూబ్లీహిల్స్ భాజపా అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ బోరబండలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారుఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... "తులం బంగారం ఇచ్చుడు కాదు.. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే ఉన్న బంగారం గుంజుకెళ్తారు. సీఎం రేవంత్‌రెడ్డి.. ఒక్క కేసులో కూడా కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో పెట్టలేదు. అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసి దోచుకున్న రాష్ట్రం ఏదైనా ఉందంటే అది తెలంగాణ. చార్మినార్ పైన కాషాయ జెండా ఎగరవేయడమే నా లక్ష్యం. సర్వే సంచలనాలన్నీ తలకిందులు కావాలి. డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుంది. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల ఏపీ అభివృద్ధి చెందుతోంది" అని బండి సంజయ్ అన్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీ డీకే అరుణ, పలువురు సీనియర్ నేతలు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

# 1 విజన్ డైరెక్షన్

కూటమి ప్రభుత్వ లక్ష్యం. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించాం. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరుతున్నాను. నెలవారీ, త్రైమాసికాల వారీగా లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలి. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌర సేవలు అందించాల్సి ఉంది. ప్రతీ నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తాం. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నాం. దానికి అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుంది. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే అధికారులు, ప్రజా ప్రతినిధులకు ప్రాధాన్యత కావాలి. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్ధవంతంగా ఆ విభాగాన్ని వినియోగించుకోవాలి. ఇటీవల వచ్చిన తుఫాన్ సమయంలో టెక్నాలజీ వినియోగించుకుని అంతా కలిసి కట్టుగా పని చేశాం. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగాం. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారింది. గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం."అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

"గత పాలకుల వల్ల 22ఏ లాంటి వివాదాలు పెద్ద ఎత్తున తలెత్తాయి. రికార్డులు కూడా తారుమారు చేశారు. వాటిని పరిష్కరించే విషయంలో యంత్రాంగం అత్యంత భాద్యతగా వ్యవహరించాలి. అలాగే ఎక్సైజ్ శాఖలోనూ గత ప్రభుత్వంలో తీవ్రమైన అవకతవకలు జరిగాయి. వాటన్నిటినీ సరిచేస్తుంటే మళ్లీ మనపై ఆరోపణలు గుప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. ఇలాంటి అపోహల నుంచి ప్రజలకు అవగాహన కల్పించి వాస్తవాలు వివరించాలి. పారదర్శకత పాటించటంతో పాటు దానిని ప్రజలకు కూడా సరిగ్గా చెప్పుకోవాలి. పోలీసు విభాగానికి సంబంధించిన వివరాలు కూడా డేటా లేక్‌కు అనుసంధానం కావాలి. టెక్నాలజీ వినియోగంతో వ్యవస్థలను స్ట్రీమ్ లైన్ చేసే ప్రయత్నం చేస్తున్నాం. గాడి తప్పిన వ్యవస్థలను దారిలో పెట్టేందుకు ఈ టెక్నాలజీని వినియోగించక తప్పదు. ప్రస్తుతం ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోంది. గత పాలనలో వ్యవస్థలు డీఫంక్ట్ అయ్యాయి. రాష్ట్రాన్ని ఇలా వదిలేయలేం. దానిని పునరుద్ధరించి అగ్రస్థానానికి తీసుకెళ్తాం. ఏపీ ఉపయోగించుకున్నంతగా టెక్నాలజీని ఏ రాష్ట్రమూ వినియోగించుకోవటం లేదు. సింగిల్ టీమ్, సింగిల్ అప్రోచ్, సింగిల్ థీమ్‌తో అంతా పనిచేద్దాం. రాష్ట్ర అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ లేదు. అధికార యంత్రాంగం అంతా బాధ్యతతో పనిచేయాల్సిందే. ఎక్కడా నిర్లక్ష్యానికి, అలసత్వానికి అవకాశం లేదు. గత పాలకులు అన్ని శాఖల పనితీరునూ దెబ్బతీశారు. వాటిని పునరుద్ధరించే విషయంలో వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం. ఈ సమయంలో అంతా టీమ్‌గా కలిసి పనిచేయాలి. అలాగే రాష్ట్రానికి పరిశ్రమలు రప్పించే చర్యలూ తీసుకుంటున్నాం. ప్రభుత్వ యంత్రాంగం అందించే నాణ్యమైన సేవలతోనే రాష్ట్రస్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుంది. 15 శాతం వృద్ధిరేటు దిశగా మనం అడుగులు వేస్తున్నాం. రాష్ట్రంలో బాధ్యతతో కూడిన ప్రభుత్వం ఉంది కాబట్టే గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెటుబడితో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. ప్రభుత్వ శాఖలు 100 శాతం ఆన్ లైన్ సర్వీసులను ప్రజలకు అందించాలి. పెన్షన్ పంపిణీ, ఆర్టీసీ, రేషన్ వంటి సేవల్లో మంచి పనితీరు కనపడుతోంది. కానీ పారిశుధ్యం విషయంలో ఆర్టీసీ కొంత వెనకబాటులో ఉంది. కొన్ని శాఖలు తమ పనితీరును మార్చుకోవాల్సి ఉంది. మున్సిపల్, ఎలక్ట్రిసిటీ విభాగాల సేవలు మరితంగా మెరుగవ్వాలి. ఇసుక సరఫరా సేవలు మరింత మెరుగుపడాలి. రిజిస్ట్రేషన్ విభాగంలో సేవల సంతృప్తి స్థాయి 62-70 శాతానికి చేరింది. రెవెన్యూ లాంటి ప్రభుత్వ శాఖలు చేపట్టిన వివిధ కార్యక్రమాలు గడువు మేరకు పూర్తి కావాలి. ఆన్‌లైన్, వాట్సాప్ సేవలు, పీపుల్స్ టచ్ అనే అంశాలను దృష్టిలో పెట్టుకుని పని చేయాలి. ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా ప్రజలకు మెరుగైన సేవలు అందించటమే మన లక్ష్యం. ఫైళ్ల క్లియరెన్సు విషయంలో ఇంకా కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఫైళ్ల క్లియరెన్సు కోసం రోజుల సమయాన్ని తీసుకోవటం సరికాదు. కొందరు మంత్రుల పనితీరు బాగా మెరుగుపర్చుకోవాలి. ఫైళ్లు క్లియర్ చేయటంలో ఆలస్యం జరగకూడదు. ప్రభుత్వ శాఖలు అందించే సేవలకు రేటింగ్ ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నాం."అని చంద్రబాబు చెప్పారు.

**టెక్నాలజీ వినియోగంతో ఖర్చులూ తగ్గించవచ్చు**

"నీటి వనరుల విషయంలోనూ రియల్ టైమ్‌లోనే నిర్ణయాలు తీసుకోగలుగుతున్నాం. రీఛార్జి చేయటంతో పాటు భూగర్భజలాలను పెంచుకుంటే కరవు అనే పరిస్థితే ఉండదు. ఉచిత విద్యుత్ నిమిత్తం రైతులకు రూ.9 వేల కోట్ల సబ్సీడీ ఇస్తున్నాం. భూగర్భజలాలు పెరిగితే విద్యుత్ వినియోగం తగ్గి రూ.4500 కోట్ల వ్యయం తగ్గించుకోవచ్చు. అలాగే వైద్యారోగ్య శాఖలోనూ వనరుల సమర్ధ నిర్వహణ ద్వారా ప్రిడిక్టివ్ అనాలసిస్ ద్వారా వ్యయాన్ని గణనీయంగా తగ్గించుకునే అవకాశం ఉంది. అప్పుడు డేటానే మనకు అద్భుతమైన సంపదగా మారుతుంది. భూ సంబంధిత వ్యవహారాల్లో లిటిగేషన్లు పెరుగుతున్నాయి. ఉన్నతాధికారులు సైతం కోర్టుకు వెళ్లే పరిస్థితులు వస్తున్నాయి. ఏఐ వాడితే జీవోల ద్వారా లిటిగేషన్లు రాకుండా నివారించవచ్చు. బాధ్యతగా పనిచేస్తూ ముందుకెళ్దాం. సీనియర్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించండి. అధ్యయనం చేసి నిర్ణయాలు తీసుకోవాలి. మొంథా తుపానులో పని చేసిన విధంగానే పరిపాలనలోనూ పనిచేయాలి. మొంథా తుఫాన్ సందర్భంగా కన్పించిన టీం స్పిరిట్ అన్ని చోట్లా కన్పించాలి. ఇదో మోడల్ గా తీసుకుని కలసి పనిచేద్దాం. టెక్నాలజీ అందుబాటులోకి వచ్చాక కూడా పనితీరు మెరుగుపర్చుకోకపోతే అది నిర్లక్ష్యమే. రాష్ట్ర అభివృద్ధి, విజన్ లక్ష్యాల సాధనలో అన్ని శాఖలూ సమన్వయంగా పనిచేయాలి. రాష్ట్ర స్థూల ఉత్పత్తిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ముందుకు సాగాలి. సామాజిక, శాంతిభద్రతల ఇండికేటర్లు కూడా విశ్లేషించి తగిన నిర్ణయాలు తీసుకోవాలి. డేటా ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటే మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉంది. ప్రజలకు అందే సేవల విషయంలో కాంట్రాక్టర్లకు సర్వీస్ స్టాండర్డ్స్ ఫిక్స్ చేయాల్సిందే. ప్రజలకు అవసరమైన నిర్ణయాలు తీసుకోకుండా మౌన ప్రేక్షకుడిలా మిగిలిపోతే సమాజానికి అన్యాయం చేస్తున్నట్టే"అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అధికారులు టెక్నాలజీని తమ తమ శాఖల్లో ఏ విధంగా ఉపయోగిస్తున్నామనే విషయాన్ని ఈ సమావేశంలో ప్రస్తావించారు. టెక్నాలజీని వినియోగించుకుని... విశ్లేషణలు చేసుకోవడం ద్వారా జీఎస్టీ వసూళ్లు గణనీయంగా పెరిగాయని అధికారులు వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో ఎగవేతలు లేకుండా పర్యవేక్షణ చేస్తున్నామని వెల్లడించారు. ఇక ఈ-వేబిల్స్ ద్వారా ఎక్కడా ఎగవేతలు లేకుండా చూస్తున్నామని... రెవెన్యూ లాస్ లేకుండా సీసీ కెమెరాలు వినియోగిస్తున్నామని చెప్పారు. గడచిన 25 రోజులుగా సురక్షా యాప్ స్కాన్ చేస్తూ మద్యం విక్రయాలు జరుగుతున్నాయని ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు వివరించారు. ఇప్పటి వరకూ ఒక్క నకిలీ బాటిల్ కూడా లభ్యం కాలేదని చెప్పారు. మద్యం కొనుగోళ్లు చేసే సమయంలో యాప్ ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసుకోవాలనే అంశాన్ని మరింతగా ప్రచారం చేస్తామని అధికారులు సీఎంకు వివరించారు. మైనింగ్ ఆదాయం మరింతగా వృద్ధి చేసుకునే విషయంలో టెక్నాలజీని అనుసంధానిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు

# బీహార్ ఉజ్వల భవిష్యత్తు కోసం ఓటు వేయండి: ప్రియాంక గాంధీ

న్యూఢిల్లీ: ఉద్యోగాలు, విద్య, ఆరోగ్యం, రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు కోసం ఓటు వేయాలని, తమ ఓటు హక్కును కాపాడుకోవాలని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా గురువారం బీహార్ ప్రజలను కోరారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల మొదటి దశ పోలింగ్ ప్రారంభమైన వెంటనే కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎక్స్ పై పోస్ట్‌లో ఈ వ్యాఖ్యలు చేశారు. "నా ప్రియమైన సోదరులారా, సోదరీమణులారా, తల్లులారా, బీహార్ యువతరా! ఈ రోజు మీ భవిష్యత్తును మీ చేతులతో నిర్ణయించుకునే రోజు. పెద్ద సంఖ్యలో బయటకు వచ్చి ఈ గొప్ప ప్రజాస్వామ్య ఉత్సవంలో పాల్గొనండి" అని ప్రియాంక గాంధీ హిందీలో తన పోస్ట్‌లో పేర్కొన్నారు. 2025 అసెంబ్లీ ఎన్నికల మొదటి దశ పోలింగ్ ప్రారంభం కావడంతో బీహార్ అంతటా మహిళా ఓటర్లు భారీగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. పాట్నాలోని పట్టణ బూత్‌ల నుండి గయా, ఔరంగాబాద్, నవాడలోని గ్రామీణ కేంద్రాల వరకు, మహిళలు పెద్ద సంఖ్యలో క్యూలో ఉన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్‌లో(%దీఱష్ట్రువ జుశ్రీవష్‌ఱశీఅ 2025 బిజెపి నాయకుడు రితురాజ్ సిన్హా ఓటు వేశారు. బీహార్‌లోని 121 అసెంబ్లీ స్థానాలకు గురువారం ఉదయం తొలి దశ అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ ప్రారంభమైందని, గట్టి భద్రతా ఏర్పాట్ల మధ్య ఈ పోలింగ్ జరుగుతోందని ఎన్నికల అధికారులు తెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది. మొదటి దశలో, మొత్తం 3.75 కోట్ల మంది ఓటర్లు 1,314 మంది అభ్యర్థుల ఎన్నికల భవితవ్యాన్ని నిర్ణయించనున్నారు. వీరిలో ఇండియా బ్లాక్ ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్, బీజేపీకి చెందిన ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి వంటి అగ్ర నాయకులు ఉన్నారు.

# కంచి ఆలయంలో కలకలం.. బంగారు, వెండి బల్లుల తాపడాలు మార్చినట్లు ఫిర్యాదు



కాంచీపురం: తమిళనాడులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాంచీపురంలోని వరదరాజ పెరుమాళ్ ఆలయంలో బల్లుల విగ్రహాలకు ఉన్న తాపడాలను మార్చినట్లు ఆరోపణలు రావడం చర్చనీయాంశ మైంది. కంచి ఆలయంలోని బంగారు, వెండి బల్లుల విగ్రహాల తాపడాలను మార్చినట్లు ఫిర్యాదు రావడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారకాంచీపరంలోని వరదరాజ పెరుమాళ్ ఆలయంలో ప్రస్తుతం పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. ఈ సమయంలో ఆలయంలోని పురాతన బంగారు, వెండి బల్లుల తాపడాలను మార్చేసి వాటి స్థానంలో కొత్త తాపడాలను ఏర్పాటుచేశారని శ్రీరంగానికి చెందిన రంగరాజ నరసింహ ఫిర్యాదు చేశారు. దీంతో విగ్రహాల అక్రమ తరలింపు నిషేధ విభాగం పోలీసులు దీనిపై దర్యాప్తు చేపట్టారు. ఈనేపథ్యంలో బుధవారం ఆలయ ఈవో రాజ్యలక్ష్మిని పోలీసులు 8 గంటల పాటు విచారించారు. ఆలయంలోని ఇతర సిబ్బందిని కూడా ప్రశ్నించారు. ప్రస్తుతం ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. అవసరమైనప్పుడు విచా రణకు రావాలని ఆలయ ఈవో, సిబ్బందిని ఆదేశించినట్లు తెలిసిం108 దివ్య క్షేత్రాల్లో ఒకటైన కాంచీపురంలోని ఈ ప్రసిద్ధ వరదరాజస్వామి ఆలయంలో బంగారు, వెండి బల్లులు విశిష్టమైనవి. నిత్యం ఈ ఆలయాన్ని దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులు దర్శించుకుంటారు. ఇక్కడి బంగారు, వెండి బల్లులను తాకితే దోషనివారణ జరుగుతుం దని నమ్మకం. దీనికి సంబంధించి ఓ కథ ప్రచారంలో ఉంది. గౌతమ మహర్షి వద్ద ఇద్దరు శిష్యులు ఉండేవారు. వాళ్లో రోజు నీళ్ల కోసం నదీ తీరానికి వెళ్లారు. తీసుకెళ్లిన కుండలో బల్లి పడిన సంగతి వారు గుర్తించలేదు. కానీ, గౌతమ మహర్షి గమనించారు. ఆ నిర్లక్ష్యాన్ని సహించలేక వాళ్లని బల్లులుగా మారిపొమ్మని శపించారు. శిష్యులు శాపవిముక్తి కోసం ప్రార్థించగా.. కాంచీపురంలోని వరదరాజ పెరుమాళ్ ఆలయంలో వారికి విముక్తి లభిస్తుందని శాపవిమోచనం చెప్పారు. దాంతో వాళ్లు బల్లుల రూపంలో పెరుమాళ్ ఆలయంలోనే ఉంటూ శాపవిమోచనం కలిగింది. ఆ సమయంలో సూర్యచంద్రులు సాక్ష్యంగా ఉన్నారు. శాపవిమోచనం కలిగిన శిష్యులు ఇప్పటికీ బంగారు, వెండి బల్లుల రూపంలో భక్తులకు దోష నివారణ కలిగిస్తున్నారు. బంగారం సూర్యుడికి, వెండి చంద్రుడికి ప్రతీకలు. సరస్వతీదేవీ నుంచి శాప విముక్తి పొందిన ఇంద్రుడు పెరుమాళ్ ఆలయంలో బల్లి బొమ్మలను ప్రతిష్టించినట్టు మరో కథనం ఉంది. కంచి ఆలయంలోని ఈ బల్లి బొమ్మలను తాకినట్లయితే శరీరం మీద బల్లి పడటం వల్ల కలిగే దోషాలు తొలగుతాయని, అలాగే తెలిసో తెలియకో చేసిన పాపాలు నశిస్తాయని భక్తులు విశ్వసిస్తారు. కంచిలో అనేక ఆలయాలు ఉన్నప్పటికీ వరదరాజ పెరుమాళ్ ఆలయం మరింత విశిష్టమైంది. ఇది పెరుమాళ్ ఆలయంగా కంటే బంగారు బల్లి ఆలయంగా ఎక్కువ ప్రసిద్ధి.

# జూబ్లీహిల్స్ ఓటర్లలో ఏ పార్టీకి ఓటేయాలో ఇంకా స్పష్టత లేదు

హైదరాబాద్: జూబ్లీహిల్స్ లో ఇప్పటివరకు బీజేపీ విజయం సాధించలేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కిషన్ రెడ్డి ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.... గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్యే ప్రధాన పోటీ ఉంటే అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మూడో స్థానంలో నిలిచిందన్నారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్()నియోజకవర్గ ఉప ఎన్నికల్లో త్రిముఖ పోరు ఉందని సూచించారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఎవరికి ఓటు వేయాలనే దానిపై ఇంకా స్పష్టత లేదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.సర్వేలను తాము విశ్వసించడం లేదన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో లేదని కిషన్ రెడ్డి ఆరోపించారు. జీహెచ్ఎంసీ, హైదరాబాద్ మెట్రో వాటర్ నిధుల కొరత ఉందని చెప్పారు. మజ్లీస్ మెప్పు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ లో డ్రైనేజీలు పొంగి పొర్లుతున్నాయని, రూ. 2 వేల నుంచి రూ. 4 వేలకు పెంచి పింఛన్ ఇస్తామని ఇవ్వలేదు, కొత్త పింఛన్లు మంజూరు చేయలేదని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. సకల సమస్యలకు పరిష్కారం ఉచిత బస్సు ప్రయాణం అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు కోసం యూసుఫ్ గూడ, బోరబండ డివిజన్లలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రోడ్ షోలలో పాల్గొన్నారు.



# వలసలపై ట్రంప్ ఉక్కుపాదం.. 80వేల వీసాల రద్దు




**అమెరికా నవంబర్ 6,(మనసులోమాట)** అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్ వలసేతర వీసాలపైనా కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో జనవరి నుంచి 80 వేలకుపైగా వలసేతర వీసా లను ట్రంప్ యంత్రాంగం రద్దు చేసినట్లు తెలిసింది. హింస, చోరీ కేసుల నుంచి మద్యం సేవించి వాహనం నడపడం వంటి ఉల్లంఘనలకు పాల్పడినవారే ఇందులో అధికంగా ఉన్నట్లు తెలిసింది. ఇందుకు సంబంధించి అమెరికా వార్తా సంస్థ ఓ కథనాన్ని ప్రచురించగా.. వైట్‌హౌస్ దీన్ని ధ్రువీకరించింది.వీసాల రద్దు రెట్టింపు!ఈ ఏడాది జనవరిలో ట్రంప్ రెండోసారి బాధ్యతలు చేపట్టిన అనంతరం అక్రమ వలసదారులను వెనక్కి పంపించే కార్యక్రమం చేపట్టారు. దీంతోపాటు సోషల్ మీడియా వెట్టింగ్ (వీసా జారీ చేయడానికి ముందు అభ్యర్థి సోషల్ మీడియా ఖాతాలన్నీ క్షుణ్ణంగా పరిశీలించడం)తో పాటుస్క్రీనింగ్‌ను విస్తృతం చేశారు. స్థానిక చట్టాలను ఉల్లంఘించే వారి వీసాల రద్దును ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలోనే వీసాల రద్దు గతంతో పోలిస్తే రెట్టింపు అయినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయిడేటింగ్ యాప్‌లో పరిచయమై.. మమ్‌దానీ విజయం వెనుక 'ఆమె'ఈ జనవరి నుంచి చూస్తే.. మద్యం సేవించి డ్రైవింగ్ చేసిన వారికి సంబంధించి 16వేల వీసాలను రద్దు చేసినట్లు తెలిసింది. దాడుల్లో ప్రమేయమున్న 12 వేల మంది, చోరీ కేసుల్లో ఉన్న 8 వేల మంది ఈ జాబితాలో ఉన్నట్లు సమాచారం. ఈ ఏడాది రద్దైన వీసాల్లో ఈ మూడు విభాగాల నుంచే దాదాపు సగం ఉన్నట్లు అంచనా. మొత్తంగా జనవరి నుంచి 80 వేలకుపైగా వీసాలను రద్దు చేశారని, అందులో 8వేల విద్యార్థి వీసాలు ఉన్నట్లు వాషింగ్టన్ ఎగ్జామినర్ తాజా కథనం పేర్కొంది. ఇదే విషయాన్ని ధ్రువీకరిస్తూ వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ సోషల్ మీడియాలో పోస్టు చేశారువిద్యార్థి వీసాలనూ.గడువు ముగిసినా అక్రమంగా దేశంలో ఉండటం, స్థానిక చట్టాలను ఉల్లంఘించిన 6 వేలకుపైగా విద్యార్థుల వీసాలను రద్దు చేసినట్లు విదేశాంగశాఖ అధికార ప్రతినిధి ఆగస్టులో వెల్లడించారు. వీరిలో కొందరు ఉగ్రవాదానికి మద్దతు తెలిపిన వారు ఉన్నారని చెప్పారు. సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆరుగురి వీసాలను రద్దు చేసినట్లు పేర్కొన్నారు. తమ విదేశాంగ విధానానికి విరుద్ధంగా.. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, విద్యార్థుల వీసాలను రద్దు చేస్తున్నట్లు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో గతంలో ఓ సందర్భంలో ప్రకటించారు. ఈ సంఖ్య వందలు, వేలల్లో ఉండవచ్చన్నారు. అందుకు తగినట్లుగానే వేలాది సంఖ్యలో వీసాలు రద్దుచేసినట్లు తెలుస్తోంపాలస్తీనీయన్లకు మద్దతు తెలిపినా..అమెరికాకు ముప్పుగా పరిణమించే వీసా దరఖాస్తు దారులపట్ల అప్రమత్తంగా ఉండాలని విదేశాల్లోని తమ దౌత్యవేత్తలకు అమెరికా విదేశాంగశాఖ ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. పాలస్తీనీయన్లకు మద్దతుగా లేదా గాజాలో ఇజ్రాయెల్ చర్యలను తప్పుపడుతూ వ్యాఖ్యలు చేసే విద్యార్థులు, గ్రీన్ కార్డు దారులకూ బహిష్కరణ ముప్పు తప్పదని విదేశాంగశాఖ హెచ్చరించిందని తెలిసింది. ఇటువంటి వ్యాఖ్యలు హమాస్ భావజాలాన్ని ప్రతిబింబించడంతోపాటు అమెరికా విదేశీ విధానాన్ని ప్రమాదంలో పడేస్తాయని అభిప్రాయపడినట్లు అంతర్జాతీయ

# సైబర్ నేరాల శిబిరాల్లో భారతీయులు.. థాయ్‌లాండ్ నుంచి 270 మంది వెనక్కి



**మయన్మార్ నవంబర్ 6,(మనసులోమాట)** మయన్మార్ మయవాడీలోని సైబర్ నేరాల శిబిరాల్లో చిక్కుకున్న వారిలో అనేక మంది భారతీయులు ఉన్నట్లు గుర్తించిన విషయం తెలిసిందే. ఇటీవల ఆ కేంద్రాలపై దాడుల నేపథ్యంలో వందలాది భారతీయులు థాయ్‌లాండ్ పారిపోగా.. వారిని స్వదేశానికి తీసుకువచ్చే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా 270 మందిని భారత వాయుసేనకు చెందిన రెండు విమానాల్లో స్వదేశానికి తరలించినట్లు థాయ్‌లాండ్‌లోని భారత రాయబార కార్యాలయం వెల్లడించిందిథాయ్ మయవాడీలోని కేకే పార్కులో ఉన్న సైబర్ నేరాల శిబిరాలపై గత నెలలో దాడులు జరిగాయి. ఆ సమయంలో 28 దేశాలకు చెందిన 1500 మంది థాయ్‌లాండ్‌లోని మే సోట్‌లోకి పారిపోయారు. వారిలో దాదాపు 500 మంది భారతీయులు ఉన్నట్లు గుర్తించారు. అక్రమంగా ప్రవేశించారనే కారణంగా థాయ్ అధికారులు వారిని నిర్బంధించారు. దీంతో రాయల్ థాయ్ ప్రభుత్వంలోని వివిధ విభాగాలతో భారత రాయబార కార్యాలయం చర్చలు జరిపిందిఆ కప్పు టీ మా కొంప ముంచింది: వాపోయిన పాక్ మంస్రైబర్‌నేరాల శిబిరాల్లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి రప్పించేందుకు మయన్మార్, థాయ్‌లాండ్‌లోని మన రాయబార కార్యాలయాలు కృషి చేస్తున్నాయని భారత్ ఎంబసీ వెల్లడించింది. ఇందులో భాగంగా తొలుత 270 మందిని థాయ్‌లోని మే సోట్ నుంచి రెండు విమానాల్లో స్వదేశానికి తరలించగా, వీరిలో 26 మంది మహిళలు ఉన్నట్లు తెలిపింది. మిగతా వారిని తీసుకువచ్చేందుకు మరిన్ని విమాన సర్వీసుల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నామని పేర్కొంది.అయితే, థాయ్ నుంచి స్వదేశానికి చేరుకున్న తర్వాత అధికారులు వారిని ప్రశ్నించే అవకాశం కనిపిస్తోంది. మయన్మార్ సైబర్ నేరాల శిబిరాల్లో ఎలా చేరారు..? వారి ఆపరేషన్ విధానం సమాచారం. ఇదే సమయంలో విదేశాల్లో నకిలీ ఉద్యోగావకాశాలపై అప్రమత్తంగా ఉండాలని, ఆయా నియామక సంస్థల విశ్వసనీయతపై ముందస్తుగా ధ్రువీకరించుకోవాలని ఉద్యోగార్థులకు భారత రాయబార కార్యాలయం సూచించింది. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపింది. మరోవైపు ఈ ఏడాది మార్చిలోనూ అనేక మంది యువకుల్ని భారత విదేశాంగశాఖ స్వదేశానికి రప్పించిన విషయం తెలిసిందే.

## దుబాయ్‌లో బిగ్ టికెట్ ఈ డ్రా: పావుకేజీ బంగారం గెలుచుకొన్న భారతీయుడు



**అమెరికా,నవంబర్ 6,(మనసులోమాట)** యూఏఈలో ఓ ప్రవాస భారతీయుడిని అదృష్టం వరించింది. దుబాయ్‌లో బిగ్ టికెట్ ఈ డ్రాలో పావుకేజీ బంగారం గెలుచుకున్నారు. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.కేరళకు చెందిన నితిన్ కున్నత్ రాజ్ ఉపాధి నిమిత్తం 2016 నుంచి దుబాయ్‌లో నివసిస్తున్నారు. ఆయన తన స్నేహితులతో కలిసి కొన్న టికెట్‌కు తాజాగా జాక్‌పాట్ తగిలింది. ఈ విషయాన్ని కున్నత్‌కు షో నిర్వాహకులు ఫోన్ చేసి చెప్పగా.. తొలుత ఆయన నమ్మలేదు. తర్వాత టికెట్ నంబర్ 351853తో సహా చెప్పడంతో ఆశ్చర్యపోయారు. ఈ టికెట్‌పై 250 గ్రాముల బంగారం గెలుచుకున్నారు. అది 24 క్యారెట్ల గోల్డ్ బార్. మన దేశంలో పుత్తడి ధరల ప్రకారం దాని విలువ దాదాపు రూ.30 లక్షల వరకు ఉంటుంది.వేర్వేరు పేర్ల మీద 10 మంది స్నేహితులతో దీనిని కొన్నానని, వారితో ఈ మొత్తాన్ని పంచుకుంటానని కున్నత్‌వెల్లడించారు. ఇలా తనకు అదృష్టం వరించడం ఇదే తొలిసారని సంతోషం వ్యక్తంచేశారు. ఇటీవల బిగ్ 'బిగ్ టికెట్ అబుధాబి 280' సిరీస్‌లో ప్రవాసుడైన శరవణన్ వెంకటాచలం రూ.60.42 కోట్లు (25 మిలియన్ల దిర్హామ్‌లు) గెలుచుకున్న సంగతి తెలిసిందే.

# మెక్సికో అధ్యక్షురాలికి నడిరోడ్డుపై లైంగిక వేధింపులు



**మెక్సికో,నవంబర్ 6,(మనసులోమాట)** మెక్సికోలో దిగ్భ్రాంతికర ఘటన చోటుచేసుకుంది. ఏకంగా ఆ దేశాధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ నడిరోడ్డుపై లైంగిక వేధింపులు ఎదుర్కోవడం కలకలం సృష్టించింది. మిచొకాన్‌లో హాజరయ్యారు. అక్కడ క్లాడియా ప్రజలతో మాట్లాడుతుండగా.. వెనుక నుంచి వచ్చిన ఓ వ్యక్తి చేయి వేస్తూ.. ఆమెను ముద్దు పెట్టుకోబోయాడు. వెంటనే భద్రతా సిబ్బంది అతడిని పక్కకు నెట్టారు. అయినప్పటికీ అతడు క్లాడియాను అసభ్యంగా తాకుతుండడంతో ఆమె ఇబ్బంది పడుతూ.. అతడి చేతిని పక్కకు నెట్టారు. ఆ వ్యక్తి మద్యం మత్తులో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తనపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు పెట్టేందుకు నిర్ణయం తీసుకున్నట్లు క్లాడియా బుధవారం తెలిపారు. నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు.

# ఓటెత్తిన బీహారీలు



**పాట్నా, నవంబర్ 6,(మనసులోమాట)** బీహార్ అసెంబ్లీ తొలి విడత ఎన్నికల పోలింగ్ గురువారం చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7గంటలకే ప్రారంభమై న పోలింగ్ తొలుత మందకొడిగా ప్రారంభమైంది. ఉదయం 9గంటల వరకు 13.13 శాతం నమోదు కాగా ఆ తర్వాత ఊపందుకుం ది. సాయంత్రం 5గంటల సమయం ముగిసే సరికి 64.66 రికార్డు స్థాయిలో పోలింగ్ శాతం నమోదైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.బీహార్‌లో 243 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉండగా తొలి విడతలో 18 జిల్లాల్లోని 121 స్థానాలకు పోలింగ్ జరిగింది. ఆర్జేడీ సీఎం అభ్యర్థి తేజస్వీయాదవ్, అధికార పార్టీ డిప్యూ టీ సీఎం విజయ్‌కుమార్ సిన్హాతో సహా పలువురు మంత్రులు తొలి దశలోనే బరిలో నిలవ డంతో ఎన్నికకు ప్రాధాన్యత సంతరించుకుం ది. తొలి విడతలో మొత్తంగా 1,314 మంది అభ్యర్థులు పోటీలో నిలిచినట్లు ఎన్నికల కమిషన్ పేర్కొంది. కాగా, రెండో దశ పోలింగ్ ఈ నెల 11న జరగనుండగా, 14న ఓట్ల లెక్కింపు ఉంటుంది.

45,341 పోలింగ్ కేంద్రాలు.. కట్టుదిట్టమైన భద్రత

బీహార్ తొలిదశ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో పోలింగ్ నిర్వహణకు 45, 341కేంద్రాలను ఏర్పాటు చేసింది. పోలింగ్ సజావుగా జరిగేందుకు, ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంది. పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి పోలింగ్ ప్రశాంతంగా ముగిసేలా చర్యలు చేపట్టింది.

ఆర్జేడీ అధికారంలోకి వస్తే ఆటవిక రాజ్యమే

లఖిసరై నియోజకవర్గంలో తన కాన్వాయ్‌పై ఆర్జేడీ మద్దతుదారులే దాడికి పాల్పడ్డా రని బీహార్ డిప్యూటీ సీఎం విజయ్‌కుమార్ సిన్హా ఆరోపించారు. ఆ పార్టీ అధికారంలోకి వస్తే బీహార్‌లో ఆటవిక రాజ్యం తప్పదనడానికి ఈ ఘటనే నిదర్శనమని పేర్కొన్నారు. 'నా కాన్వాయ్‌పై చెప్పులు, ఆవుపేడ, రాళ్లు రువ్వా రు'. ఖోరియారి గ్రామానికి సందర్శించకుండా అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఆర్జేడీ మద్దతుదారులే ఈ దాడికి పాల్పడ్డారని సిన్హా ఆరో పించారు. దీనిపై ఫిర్యాదు చేసినా స్థానిక అధికార యంత్రాగం చర్యలు తీసుకోలేదని ఆయ న ఆరోపించారు. ఈ ఘటనపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు స్థానికంగా డిప్యూటీ సీఎం మీడియాతో తెలిపారు. కాగా, మోసపూరిత ఓటింగ్‌ను నిరోధించేందుకు బురా? ధరించిన ఓటర్ల విషయంలో కఠినమైన తనిఖీ చేయాలని కేంద్రమంత్రి గిరిరాజ్ చేసిన వాఖ్యలు వివాదాస్పదమయ్యాయి.

ఓటేసిన ప్రముఖులు

–పోలింగ్ ప్రారంభమైన తొలిగంటలోనే పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. ఆర్జేడీ అధినే త లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన సతీమణి రబ్రీదేవి, ఆర్జేడీ ముఖ్యమంత్రి అభ్య ర్థి తేజస్వీ యాదవ్, ఆయన సతీమణిరాజశ్రీ యాదవ్, లాలూ కుమార్తెలు మీసా భారతీ, రోహిణి ఆచార్య పాట్నాలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

– కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్, బీహార్ డిప్యూ టీ సీఎం విజయ్‌కుమార్ సిన్హా లఖిసరైలో ఓటు వేశారు. మరో కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్ (లలన్ సింగ్) పాట్నాలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేంద్రమంత్రి నిత్యానంద్ రాయ్ తన సతీమణితో కలసి హాజీపూర్ పోలింగ్ కేంద్రం లో ఓటు వేశారు.వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ చీఫ్, ఆర్జేడీ కూట మి డిప్యూటీ సీఎం అభ్యర్థి ముకేశ్ సహానీ తన కుటుంబంతో కలిసి దర్భంగాలో ఓటు వేశారు.

బీహార్ డిప్యూటీ సీఎం కాన్వాయ్‌పై దాడి

బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా తొలిదశ పోలింగ్‌లో లఖిసరై నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుకునేం దుకు వెళ్తున్న బీహార్ డిప్యూటీ సీఎం విజయ్‌కుమార్ సిన్హా కాన్వాయ్‌పై దుండగులు జరి పిన దాడిపై ఎలక్షన్ కమిషన్ సీరియస్‌గా స్పందించింది. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ ఆ రాష్ట్ర డీజీపీని ఆదేశించినట్లు ఈసీ అధికారులు తెలిపారు.

## ఇలా వైరల్ అవుతాననుకోలేదు: రాహుల్ గాంధీ ప్రెస్‌మీట్‌పై బ్రెజిల్ మోడల్



**హరియాణా,నవంబర్ 6,(మనసులోమాట)** హరియాణాలో భారీఎత్తున ఓట్ల చోరీ జరిగిందంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బ్రెజిల్‌కు చెందిన ఓ మోడల్ ఫొటోను ప్రదర్శించడం చర్చనీయాంశమైంది. ఆ మోడల్ ఫొటోతో నకిలీ ఓట్లు సృష్టించారంటూ రాహుల్ ఆరోపించారు. దీంతో ఆమె ఫొటో నెట్టింట తెగ వైరల్‌గా మారింది. ఆ ఫొటోలో ఉన్న మోడల్ పేరు లారిసా నెరీ. ఈ వార్తలపై ఆమె తాజాగా స్పందించారు. అది తన పాత ఫొటో అని తెలిపారురాహుల్ గాంధీ ప్రెస్‌మీట్ తర్వాత నుంచి ఆ మోడల్ ఎవరా అని నెటిజన్లు తెగ సెర్చ్ చేశారు. ఈ క్రమంలోనే లారిసా తన ఇన్‌స్టా పేజీలో దీనిపై స్పందించారు. ఓట్ల చోరీ వార్తల్లో తన పేరు రావడం చూసి చాలా షాకయ్యానని తెలిపారు. చాలామంది తనకు ఫోన్లు చేస్తున్నారని, ఇంటర్వ్యూలు అడుగుతున్నారని తెలిపారు. ఇలా వైరల్ అవుతానని అనుకోలేదన్నారు"అది నా పాత ఫొటో. 18–20 ఏళ్ల వయసులో తీసుకున్నది అనుకుంటా. స్టాక్ ఇమేజ్ ప్లాట్‌ఫామ్ నుంచి ఆ ఫొటోను కొనుగోలు చేసి ఉంటారనుకుంటా. నన్ను భారతీయురాలిగా పేర్కొంటూ స్కామ్‌లో భాగం చేశారు. ఇదేం పిచ్చితనం. ఎలాంటి ప్రపంచంలో మనం జీవిస్తున్నాం. భారత రాజకీయాలతో నాకు ఎలాంటి సంబంధం లేదు. నేను బ్రెజిల్‌కు చెందిన డిజిటల్ ఇన్‌ఫ్లూయెన్సర్‌ను. ఇలాంటి వదంతులు రావడం చూసి నమ్మలేకపోయా. ఆ తర్వాత నుంచి నాకు చాలామంది ఫోన్లు చేస్తున్నారు. ఇంటర్వ్యూలు కావాలంటున్నారు. వారికి సమాధానం చెప్పలేకపోతున్నా" అని లారిసా వివరణ ఇచ్చారు. ఈ వీడియోను ఫ్యాక్ట్‌చెకర్ మహమ్మద్ జుబేర్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారుగత ఏడాది హరియాణాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 25 లక్షల నకిలీ ఓట్లు ఉన్నాయని, అందువల్లే భాజపా అధికారంలోకి వచ్చిందని రాహుల్‌గాంధీ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బ్రెజిల్ మోడల్ ఫొటోను ప్రదర్శించారు. ఆమె ఫొటోతో 22 నకిలీ ఓట్లు సృష్టించినా ఈసీఐ ఎందుకు కనిపెట్టలేకపోయిందని ప్రశ్నించారు.

## డేటింగ్ యాప్‌లో పరిచయమై.. మమ్‌దానీ విజయం వెనుక 'ఆమె'



న్యూయార్క్ నగర మేయర్ అధికారిక నివాసం 'గ్రేసీ మాన్షన్'లోకి అడుగుపెట్టనున్న భారత మూలాలున్న జొహ్రాన్ మమ్‌దానీ. యువ మేయర్‌గానూ చరిత్ర సృష్టించనున్నారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి రామా సవాఫ్ దువాజీ పేరు ప్రముఖంగా వినిపించింది. ప్రచారంలో కనిపించనప్పటికీ తెరవెనుక కీలకంగా వ్యవహరించినట్లు అమెరికా మీడియా పేర్కొంది. అయితే, కొంతకాలం క్రితమే వివాహ బంధంలోకి ఈ జంట అడుగుపెట్టగా.. పరిచయం నుంచి వివాహం వరకు వీరి ప్రయాణం ఆసక్తిగా కొనసాగింసిరియన్– అమెరికన్ సంతతికి చెందిన రామా దువాజీ ఓ చిత్రకారిణి. యానిమేటర్. 1997 జూన్ 30న టెక్సాస్‌లో జన్మించారు. ఆమె కుటుంబానికి సిరియా, దుబాయితో అనుబంధం ఉంది. తొమ్మిదేళ్ల వయసు ఉన్నప్పుడు ఆమె కుటుంబం దుబాయికి మారింది. సిరియా మూలాలున్న దువాజీ భిన్న సంస్కృతులకు నెలవైన దుబాయి వాతావరణాన్ని అలవరచుకున్నారు. నాలుగేళ్ల క్రితమే న్యూయార్క్‌కు వెళ్లిన ఆమె.. నగరంలోని స్కూల్ ఆఫ్ విజువల్ ఆర్ట్స్‌లో మాస్టర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ (%వీఫీూ%) పూర్తిచేశారుట్రంప్‌నకు భారీ షాక్: న్యూయార్క్ మేయర్‌గా జొహ్రాన్ మమ్‌దాచిత్రకారిణిగా స్త్రీ సాధికారతపైనే ఎక్కువ దృష్టి పెట్టే దువాజీ.. పాలస్తీనీయన్ల దుస్థితిపైనా డిజిటల్ చిత్రాలు రూపొందించారు. ప్రముఖ వార్తా పత్రికలు, డిజిటల్ వేదికల్లో ఆమె కళారూపాలు ప్రచురితమయ్యాయి. ఈ క్రమంలోనే (2021లో) ఓ డేటింగ్ యాప్‌లో మమ్‌దామీతో మొదలైన పరిచయం ప్రేమ, పెళ్లివరకు వెళ్లింది. దుబాయ్‌లో గతేడాది అక్టోబర్‌లో నిశ్చితార్థం, డిసెంబర్‌లో వివాహం ప్రైవేటుగా జరిగాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో న్యూయార్క్‌లో రిజిస్టర్ వివాహం చేసుకున్న ఈ జంట.. జులైలో ఉగాండాలో పెళ్లి వేడుక నిర్వహించారు.తాజాగా మేయర్‌గా ఎన్నికైన మమ్‌దానీ విజయోత్సవ ప్రసంగంలో మాట్లాడుతూ.. తన ప్రయాణంలో వేలాది మంది మద్దతుదారులతో పాటు తల్లిదండ్రులు, సతీమణి పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రతి పురుషుడి విజయం వెనుక ఓ మహిళ ఉంటుందన్న విషయాన్ని గుర్తుచేసిన ఆయన.. ఈ క్షణం, ప్రతిక్షణంలో తనకు తోడుగా నిలిచే వ్యక్తి తన సతీమణే అని పేర్కొన్నారు. అయితే, భిన్న సంప్రదాయాలతో టెక్సాస్, దుబాయితో అనుబంధాన్ని కొనసాగిస్తున్న దువాజీ.. న్యూయార్క్ నగరంలోనూ తనదైన ముద్ర వేసుకునేందుకు సిద్ధమయ్యారు.

## లాటరీలో రూ.240కోట్లు.. అయినా
## జాబ్ వదలను.. నా ప్లాన్ ఇదే - అనిల్ బొల్లా



**,నవంబర్ 6,(మనసులోమాట)** యూఏఈలో ఇటీవల నిర్వహించిన ఓ లాటరీలో రూ.240 కోట్లు (100 మిలియన్ల దిర్హామ్‌లు) గెలుచుకొన్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అనిల్ బొల్లా చరిత్ర సృష్టించిన విషయం తెలి సిందే. తాజాగా స్థానిక మీడియాతో తొలిసారి మాట్లాడిన అతడు భవిష్యత్తు ప్రణాళికలకు సంబంధించి ఆసక్తికర విష యాలు వెల్లడించారు. రూ.కోట్లు గెలుచుకున్నప్పటికీ ప్రస్తుతానికి ఉద్యోగం మాత్రం వీడనని, మరో పదేళ్ల పాటు యూఏఈలోనే ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నట్లు తెలిపార"అక్టోబర్ 18నాటి డ్రా కోసం రెండు నెలల కింద 12 టికెట్లు కొనుగోలు చేశా. అందులో ఒకటి నా జీవితాన్నే మార్చేసింది. రూ.కోట్ల జాక్‌పాట్ గెలుచుకున్నానని నా మిత్రుడు చెప్పాడు. అది విని తొలుత షాక్‌కు గురయ్యా. లాటరీ సంస్థ నుంచీ ఫోన్ రావడంతో ఆశ్చర్యం వేసింది. నిజంగా నమ్మలేదు. తర్వాత కుదుటపడ్డా. చేతిలో ఇంత డబ్బు ఉన్నప్పటికీ ప్రస్తుతానికి ఉద్యోగం కొనసాగిస్తా. యాస్ లేదా సాదియాత్ ద్వీపంలో తొలుత ఓ ఇంటిని కొనుగోలు చేస్తా. మరో పదేళ్లపాటు యూఏఈలో ఉండాలని అనుకుంటున్నావలసలపై ట్రంప్ ఉక్కుపాదం.. 80వేల వీసాల రదుపెట్టుబడులు పెట్టేందుకు, భవిష్యత్తు కోసం జాగ్రత్తగా ప్రణాళిక వేసుకోవడానికి ఈ విజయం అవకాశం కలిగించింది. నిపుణుల సలహాతో స్టాక్ మార్కెట్, రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టాలనుకుంటున్నా. స్నేహితుడితో కలిసి ఓ ఐటీ కన్సల్టెన్సీ ప్రారంభిస్తా. అదృష్టంతో వచ్చిన ఈ డబ్బులో కొంత మొత్తాన్ని దాతృత్వానికి ఖర్చు పెడతా. నా తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలనేది నా కోరిక. వారిని ఇక్కడికే తీసుకొస్తా. యూఏఈ చాలా సురక్షితమైన దేశం. ఇక్కడ నా జీవితాన్ని నిర్మించుకోవడం సంతోషంగా ఉంది" అని స్థానిక మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అనిల్ బొల్లా పేర్కొన్నారుతెలుగు రాష్ట్రాలకు చెందిన అనిల్ బొల్లా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. ఏడాదిన్నర క్రితం యూఏఈ వెళ్లారు. కొంతకాలంగా పలు లాటరీల్లో పాల్గొంటున్నారు. ఇటీవల కొనుగోలు చేసిన 12 టికెట్లలో తల్లి పుట్టినరోజుతో కూడిన ఓ నంబర్‌కు జాక్‌పాట్ తగిలి రాత్రికి రాత్రే అతడు కోటీశ్వరుడైపోయారు.

# డాక్సీసైక్లిన్‌తో స్కిజోఫ్రీనియా ముప్పు తగ్గుదల

**దిల్లీ,నవంబర్ 6,(మనసులోమాట)** యువకుల్లో మానసికరుగ్మత (స్కిజోఫ్రీనియా) వచ్చే ముప్పును తగ్గించడంలో డాక్సీసైక్లిన్ అనే యాంటీబయాటిక్ సహకరిస్తున్నట్లు తాజా అధ్యయనం ఒకటి వెల్లడించింది. బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్లు, శ్వాసకోశ, చర్మ సంబంధ ఇన్‌ఫెక్షన్లకు సంబంధించిన చికిత్సకు ఈ ఔషధాన్ని వినియోగిస్తున్నారు. మెదడులోని కణజాలంలో ఇన్‌ఫ్లమేషన్‌ను ఈ ఔషధం తగ్గిస్తున్నట్లు గత అధ్యయనాల్లో వెల్లడైంది కూడా. పరిశోధనలో భాగంగా బ్రిటన్, ఫిన్లాండ్, ఐర్లాండ్ దేశాలకు చెందిన శాస్త్రవేత్తలు 1987 నుంచి 1997 మధ్య జన్మించిన 56,400 మంది ఆరోగ్య సమాచారాన్ని విశ్లేషించారు. వీరంతా 13 ఏళ్ల నుంచి 18 ఏళ్ల మధ్యలో మానసిక ఆరోగ్య సేవలు పొందారు. చికిత్సలో భాగంగా యాంటీబయాటిక్స్ తీసుకున్నారు. పరిశోధకులు ఈ సమాచారాన్ని ఫిన్లాండ్ ఆరోగ్య రిజిస్టర్ నుంచి సేకరించారు. ఇరత రకాల యాంటీబయాటిక్స్ తీసుకున్నవారితో పోల్చితే డాక్సీసైక్లిన్ తీసుకున్న వారిలో పదేళ్ల తర్వాత స్కిజోఫ్రీనియా ముప్పు 30 శాతం నుంచి 35 శాతం తగ్గినట్లు గుర్తించారు. ఈ పరిశోధన వివరాలు 'అమెరికన్ జర్నల్ ఆఫ్ సైకియాట్రీ'లో ప్రచురితమయ్యాయి. మరోవైపు, చెన్నైకి చెందిన స్కిజో ఫ్రీనియా రీసెర్చ్ ఫౌండేషన్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. మంగళ మాట్లాడుతూ.. డాక్సీసైక్లిన్, స్కిజోఫ్రీనియాల మధ్య నున్న అయితే ఇంకా ఎటువంటి నిశ్చిత ఆధారాలు లభించలేదని స్పష్టంచేశారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## చట్టం ఎప్పుడూ వారికి చుట్టమే..!

నాకు తెలిసి పెద్దోళ్ళకు శిక్ష పడి జైల్లో ఉన్న సందర్భాలు ఈ దేశంలో అరుదు..ఒకవేళ అలా జరిగినా ..అంటే శిక్ష పడకుండాట్రయల్ సమయంలోనో..మరో సందర్భంలో నోజైలుకు వెళ్లినా తిరిగి వచ్చాక ముఖ్యమంత్రి అయిపోవడం..లేదా అప్పటికే ముఖ్యమంత్రి అయి ఉన్నా మళ్ళీ వారి కుర్చీ వారికి భద్రంగా ఇచ్చేయడం..ఇలా జరుగుతూ ఉంటుంది..అదీ భారత దేశంలోనే..!ముందే చెప్పినట్టు మన దేశంలో వర్తమానకాలంలో పెద్దోళ్ళు జైల్లో ఉండడంపెద్దగా జరగడం లేదు..అదంతా స్వతంత్ర పోరాటం నాటి కథ ..వృధ..ఇప్పుడు జైలుకి వెళ్ళడానికి ముందేబెయిల్ సిద్ధంగా ఉంటుంది.ఒకవేళ జైల్లో ఉండే పరిస్థితి ఉన్నా అరెస్టు గౌరవంగా జరుగుతుంది..జైల్లో రాజభోగాలు.. విడుదల మరింత వైభోగంగా ఉంటుంది.అటు పిమ్మట పెద్ద ఊరేగింపు..ఆపై లైవ్ కవరేజీ..అభిమానుబ్రహ్మరథం...ఘనంగా అక్కున చేర్చుకునే శాసనసభ లేదా లోకసభ అనే సౌధం..!స్వతంత్ర పోరాటం సమయంలో గాంధీ ..నెహ్రూ మొదలుకుని అనేక మంది నేతలు జైలుకి వెళ్ళారు..దయచేసి ఇందులో పెడర్థాలు వెతికి మహనీయుల దేశ భక్తిని..స్వరాజ్య కాంక్షను.స్వరాజ్య సంగ్రామం స్ఫూర్తినిఅభాసు పాలు చేయొద్దు.ఈమధ్యన ఇదో ట్రెండుగా మారింది.ఎక్కడో ఎవరోఒక పథకం ప్రకారం రాస్తూ ఉంటారు.. ఇంకెవరో వాటిని ఫార్వార్డ్ చేసేస్తారు.కొందరైతే చదవకుండానే..!సరే మళ్ళీ విషయానికి వస్తే..మన దేశంలో సంచలనం కలిగించిన అరెస్టుల్లో శిబూసోరెన్..జగన్ ..ఇంకా ముఖ్యంగా జయలలిత..లాలూ ప్రసాద్..మొన్నీ మధ్యనే కేజ్రీవాల్..ఆపై కొందరు కేంద్ర మంత్రులు..రాజకీయ ప్రముఖులు.. పారిశ్రామిక వేత్తలు..వివిధ రకాల స్కామాగ్రేసరులు ఉన్నారు..వీరి అరెస్టులునాటకీయంగా జరుగుతూ ఉంటాయి. కొందరి విషయంలో అయితే అరెస్టు అనగానే గుండెపోటు వస్తుంది...ఆపై వైద్య పరీక్షలు అనే తతంగం ఉంటుంది..అటు పిమ్మటజైలుకి వెళ్లనవసరం లేకుండాఆస్పత్రిలో అడ్మిషన్..బెయిల్ వచ్చేదాకా రోగం నయం కాదు.ఎసిబి కేసుల్లో సైతం లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా దొరికినా..ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నా ఒకటి రెండు రోజులు జైల్లో..అటు పిమ్మట బెయిల్..ఈలోగా సస్పెన్షన్.ఆ సస్పెన్షన్ సమయంలో సగం వేతనం..కొన్నాళ్లకు మళ్ళీ పోస్టింగ్.. అధిక సందర్భాల్లో వీగిపోయే కేసులు.మళ్ళీ మళ్ళీ అక్రమాలు.అంతా షరా మామూలే..రుజువు కానంత వరకు ఎవరూ దోషులు కారటదొరికే వరకు అందరూ దొరలే అన్నట్టు..!భారత రాజ్యాంగానికిఓ సలాం.కోర్టులకు శత కోటి దండాలు..ఇక్కడ మరో ముఖ్య విషయం.ఒక వ్యక్తి పాస్పోర్ట్ కోసం దరఖాస్తు చేస్తే తనపై పోలీస్ కేసులు ఉన్నాయా లేదా ధృవీకరించుకోవాలి..ప్రభుతఉద్యోగం పర్మనెంట్ అయ్యే సందర్భాల్లో కూడా అంతే..ఎస్పీల నుంచి క్లియరెన్స్ పొందడం తప్పని సరిఅదే ఓ వ్యక్తి ఎంత పెద్ద నేరం చేసినా..ఎన్నాళ్ళు జైల్లో ఉనబయటకు రాగానే ఎన్నికల్లో పోటీ చెయ్యవచ్చు..గెలిచి రాజ్యాలు ఏలవచ్చు.కొందరైతే జైల్ నుంచే పోటీ చేసి అఖండ మెజారిటీతో గెలుస్తారు కూడా.మరి మన దేశంలో జనం ఓటు వేసేందుకు ఏ గుణగణాలనప్రామాణికంగా తీసుకుంటు న్నారో..?నిజానికి దీని మీద జరగాలిలోతైన పరిశోధన..!



డాక్టర్ కంచర్ల అచ్యుతరావు
ఎడిటర్, మనసులో మాట దిన పత్రిక

# ప్రపంచాన్ని ఎలా చూడాలో అమ్మ నేర్పింది!

ఆ ఇంట్లో అమ్మానాన్న భోజనం ప్లేటు దగ్గర కూర్చొని సినిమాలు, షికార్లు, పుకార్ల గురించి ఎప్పుడూ చర్చించలేదు. వాళ్లు.. ప్రపంచంలో ఏది తప్పుగా జరుగుతోంది? ఏ అన్యాయానికి పరిష్కారం అవసరం? ఏ కథ లోకానికి చెప్పడం లేదు?' అన్న అంశాలపై చర్చించారు. ఆ విశ్లేషణలను వింటూ పెరిగిన వాళ్ల కొడుకు ఇప్పుడు ప్రపంచమంతా తనవైపు తిప్పుకునేంత ఎత్తు ఎదిగాడు. అమెరికా గడ్డపై న్యూయార్క్ పట్టణ మేయర్‌గా తొలిసారి ఓ సోషలిస్టుగా ఎన్నికై తన పేరుని చరిత్ర పుటల్లో లిఖించాడు. అతడే జోహ్రాన్ మమ్దానీ.జోహ్రాన్ 1991లో ఉగాండాలోని కంపాలలో జన్మించారు. తల్లి మీరానాయర్, తండ్రి మహ్మద్ మమ్దానీ. ఇద్దరూ భారతీయులే. మీరా బాలీవుడ్ చిత్రరంగంలో అవార్డులు కొల్లగొట్టిన ప్రముఖ చిత్రాలు 'సలాం బాంబే', 'మాన్‌సూన్ వెడ్డింగ్' వంటి సినిమాలని తెరకెక్కించారు. ఈ కుటుంబం జోహ్రాన్‌కి ఐదేళ్లప్పుడు దక్షిణాఫ్రికాకి వెళ్లి, ఆ తరువాత న్యూయార్క్ నగరంలో స్థిరపడ్డారు. బాల్యం నుండి న్యూయార్క్ వీధుల్లో పెరిగిన జోహ్రాన్ ఎన్నోసార్లు వివక్షని ఎదుర్కొన్నాడు. ఆ సందర్భాన్ని ఒకసారి ఆయన ఇలా చెప్పారు. 'నా స్నేహితుడు ఒకసారి నన్ను 'మీరు సనాతనవాదులు కారు' అని చెప్పాడు. 'కానీ మేము బుద్ధిమంతులం. మా కుటుంబంలో ప్రార్థన ఉంది. కవిత్వమూ ఉంది. మా ఇంట్లో ఉర్దూ గజల్స్ ఉంటాయి. ఆఫ్రికన్ జానపద కథలు వినిపిస్తాయి' అని చెప్పాను' అని జోహ్రాన్ గుర్తు చేసుకున్నారు. ఇలాంటి అనుభవాలు ఎన్నో అతనికి ఎదురయ్యాయి. 'తనని ఇంతటి శక్తిమంతుడిగా తీర్చిదిద్దింది అమ్మానాన్నే' అని జోహ్రాన్ గర్వంగా చెబుతారు. 'వలస వెతలు, బాల కార్మికులు, గుర్తింపు, సంస్కృతి వంటి ఇతివృత్తాలని అద్భుతంగా తెరపై తెరకెక్కించిన తల్లి పెంపకంలో తాను ఉన్నతంగా ఎదిగానని జోహ్రాన్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారుఅమ్మానాన్న నన్ను తీర్చిదిద్దారు.మరోసారి తన తల్లి గురించి ఆయన ఇలా అన్నారు. 'హ్యారీ పోర్టర్ లాంటి సినిమాలని ఏ మంచి దర్శకుడైనా రూపొందిస్తారు. కానీ అమ్మ తీసిన చిత్రాలను కేవలం ఆ వ్యక్తులు, వాళ్ల బాధలను పట్టించుకునే వ్యక్తులకి మాత్రమే సాధ్యం. సమాజంలో వివక్షకి గురవుతున్న వర్గాల పట్ల నా తల్లిదండ్రీ నిలబడడం నిజంగా నాకు గర్వకారణం. వాళ్లు చెప్పిన కథలు



గ్లామర్‌గా ఉండవు. అవి సృజనాత్మకతని, విలువైన విషయాలని, ప్రపంచం చూడని కథలని ఎత్తిచూపుతాయి. వాటి శక్తిని అర్థం చేసుకోవడం అంటే ప్రజా విధానాన్ని అర్థం చేసుకోవడమే అని నా అభిప్రాయం' అని చెబుతున్న జోహ్రాన్, తల్లిదండ్రుల సంరక్షణలో క్రియాశీలకమైన భావజాలంతో పెరిగారు. ప్రపంచంలో నెలకొన్న అసమానతలని చిన్నప్పట నుండే అతను అవగతం చేసుకోవడం మొదలుపెట్టారు. జోహ్రాన్ మాటల్లో చెప్పాలంటే 'కళ', 'క్రియాశీలత' వేరు కాదని నేర్పించారు' అంటారుఈ వాతావరణం యుక్తవయసు వచ్చిన జోహ్రాన్‌కి భవిష్యత్తు కార్యాచరణపై స్పష్టమైన అవగాహన రావడానికి దోహదపడింది. బౌడోయిన్ కళాశాలలో ఆఫ్రికానా స్టడీస్ చదవిన జోహ్రాన్ క్రమంగా రాజకీయాల వైపు ఆకర్షితుడయ్యారు. అన్యాయం గురించి మాట్లాడడం, న్యాయం కోసం పోరాడడంతోనే తన ప్రచారాలు కొనసాగించారు2013లో మీరా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో జోహ్రాన్ గురించి ఇలా చెప్పారు. 'అతను అమెరికన్ కాదు. తనని ఉగాండాగా, భారతీయుడిగా గుర్తించడానికే మొగ్గుచూపుతాడు. పుట్టుక, మూలాలు, స్థానికత తనని ప్రపంచానికి దగ్గర చేశాయి. ఈ పరిస్థితులు తనని దృఢత్వం గల వ్యక్తిగా తీర్చిదిద్దాయి' అన్నారతల్లిదండ్రుల గురించి జోహ్రాన్ మరో సందర్భంలో ఇలా చెప్పారు. 'అమ్మ నాకు ఈ ప్రపంచాన్ని ఎలా చూడాలో చెప్పింది'. నాన్న తరచూ తన వలస రాజ్యాంతర సిద్ధాంతాన్ని ఇంట్లో చర్చించడం వల్ల సమాజంలో వేళ్లానుకున్న వివక్షని అర్థం చేసుకుంటూ పెరిగాను' అని చెప్పారకళాకారిణిగా తల్లి కొడుకుని సమాజాన్ని సృజనాత్మకంగా చూడడం నేర్పిస్తే, విద్యావంతుడైన తండ్రి తన విమర్శనాత్మక ఆలోచనల్లో కొడుకుని మమేకం చేశారు. ఫలితంగా జోహ్రాన్ లాంటి నాయకుడు కొత్త తరానికి గొప్ప ఆశగా ఆవిర్భవించాడు. పదవి కోసం పోటీపడిన అతనిని కేవలం రాజకీయ నాయకుడిగా కాదు, మార్పు కోసం జీవించే వ్యక్తిగా అతని స్నేహితులు, సహచరులు చూశారు. అతని ప్రచారం ఎప్పుడూ అధికారం కోసం పరుగులా ఉండేది కాదని గుర్తు చేసుకున్నారు. 'అది అతని ఇంటి జీవితం నుండి అందజేసిన హోంవర్క్ అసైన్‌మెంట్‌లా, బాధ్యతల అప్పగింతగా ఉండేది' అంటున్నారు. ఇది మేయర్ కథ మాత్రమే కాదు. కళని నమ్మిన తల్లి, ఆలోచనని నమ్మిన తండ్రి, ఉద్దేశాన్ని నమ్మిన కొడుకు గురించిమరో సంచలనం గజాలా హాషీహైద్రాబాద్‌లో పుట్టి పెరిగిన గజాలా హాష్మీ తాజా ఎన్నికల్లో వర్జినియా గవర్నర్‌గా ఎన్నికై చరిత్రని తిరగరాశారు. 1964లో హైద్రాబాద్‌లో తన అమ్మమ్మ ఇంట్లో 4 ఏళ్లు పెరిగిన హాష్మీ, ఆ తరువాత కుటుంబంతో జార్జియాకి వలస వెళ్లారు. ఆ సమయంలో వలసవెళ్లిన రెండు ముస్లిం కుటుంబాల్లో హాష్మీ కుటుంబం ఒకటి. 'ముస్లిం వ్యక్తిని కావడం వల్ల చిన్నతనం నుండే పెద్ద పెద్ద ప్రశ్నలు ఎదుర్కొనడం అలవాటైంద'ని ఒకసారి హాష్మీ చెప్పారు. ఉన్నత విద్యావంతురాలైన ఆమె 2019 నుండి క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించారు. ప్రజలకు అందుబాటులో విద్య, ఆరోగ్యం, తుపాకీ సంస్కృతిని రూపుమాపడం, వాతావరణ చర్యలు, గృహాలు, ప్రజాస్వామ్యాన్ని కాపాడడం తన ప్రచారంలో గట్టిగా వినిపించారతన ప్రయాణం గురించి ఆమె ఒక ఇంటర్వ్యూలో ఇలా చెప్పారు. 'చిన్న వయసులోనే పెద్ద పెద్ద ప్రశ్నలతో పోరాడడం నేర్చుకున్నాను. అవి చాలా అన్యాయంగా ఉండేవి. అయితే అవి క్రమంగా నా గుర్తింపుని అర్థం చేసుకోవడానికి, నన్ను నేను సమర్థవంతంగా తీర్చిదిద్దుకోవడానికి సహాయపడ్డాయి. ఆ భావజాలాలని బద్దలు కొట్టడమే ఇప్పుడు నా ముందున్న అతిపెద్ద లక్ష్యం. అమెరికన్ సమాజంలో, సంస్కృతిలో ముస్లింలు కొన్ని శతాబ్దాలుగా భాగమయ్యారు. ఇప్పుడు ట్రంప్ మా మధ్య అడ్డుగోడలు కడుతున్నారు. 'మీరు ఈ దేశస్తులు కాదు బయటికి పొమ్మం'టున్నారు. అతని ప్రేలాపనలకి నా ఎన్నిక గట్టిగా బుద్ధి చెప్పింది' అంటున్న హాష్మీ తన రాజకీయ ప్రస్థానంలో పలు కీలక పదవులని అధిరోహించారు. తాజా ఎన్నికతో మరో మైలురాయిని చేరుకున్నట్లు అయ్యింది.

# తెలుగు భాషా ప్రస్థానానికి దర్పణం

%తెలుగు భాష ప్రారంభ వికాసాలకు, ప్రస్తుత స్థితిగతులను వివరించే వ్యాసాల సంకలనం 'విశిష్ట తెలుగు దిగ్దర్శనం'. డా.తూమాటి సంజీవరావు సంపాదకులుగా ఈ పుస్తకాన్ని వెలువరించిన చెన్నపురి తెలుగు అకాడమీ వారు అభినందనీయులు. తెలుగు భాష విశిష్టతకు తన వంతు శ్రమించిన ఆచార్య తూమాటి దోణప్ప గారి శతజయంతి సందర్భంగా వెలువడిన ఈ వ్యాససంపుటిని వారికి స్మృత్యంకితం చేయడం సముచితంగా ఉంది. అంతేకాదుబీ కర్నూలులోని సాహితీ సదస్సు వారి ఆహ్వానం మేరకు ఆయన చేసిన తొలి ప్రసంగం 'ఆంధ్ర సాహిత్య ప్రశస్తి'ని ఈ పుస్తకం తొలి వ్యాసంగా ఇవ్వడం అర్థవంతమైన చేర్పు.'విశిష్ట తెలుగు విజ్ఞాన స్రవంతి' పేరిట మహా మహోపాధ్యాయుడు డా. చింతలపాటి పూర్ణనంద శాస్త్రి గారి ముందుమాట విశిష్ట తెలుగు దిగ్దర్శనానికి 'దర్శనం'గా భాసించింది. ఆంధ్రప్రదేశ్ విభజనకు ముందు రాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన డా.ఎస్.చెల్లప్ప వ్యాసం ఆయన భాషాభిమానానికి అద్దం పట్టింది. తెలుగు తల్లి విగ్రహానికి రూపకల్పన చేసిన తమిళుడైన మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కాశీ పాండ్యన్ తెలుగుభాషకు చేసిన సేవ గురించి గొప్పగా తన వ్యాసంలో తెలియజెప్పారు. తెలుగు భాషా వికాస ఉద్యమ సంస్థకు అధ్యక్షులైన కన్నడిగులు శ్రీ చంద్రశేఖర్ కాల్కుర కురాడి గారి ఆంగ్లవ్యాసం తెలుగు సాహిత్యపు సుసంపన్నతను చెబుతుంది.సుమేరియనుల నాగరికత, సంస్కృతుల్లో మన 'ఎంకి' ఎలా భాగమయిందో, మెసపాటేమియాలోని రాజ్యం ఊరు- మన ప్రాంతంలోని 'ఊరు'గా ఎందుకు పలుకబడుతున్నదో పూర్వ శాసనమండలి సభ్యులు విఠపు బాలసుబ్రమణ్యం గారి వ్యాసం వివరిస్తుంది. మన జాతి పూర్వుల ప్రయాణం ఎక్కడ ప్రారంభమై, ఎక్కడికి చేరుకుని స్థిరపడిందో స్పష్టం అవుతుంది. 'మన అకాడమీలు, విశ్వ విద్యాలయాలు ఎంత ప్రాణం లేనివో! ఎంత



హృదయం లేనివో!' అన్న విఠపు వారి వ్యాఖ్య తక్షణ కర్తవ్య నిర్దేశం చేస్తుంది. ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి తమ వ్యాసంలో సంగ సాహిత్యంలో తెలుగు భాష, తెలుగుజాతి ప్రస్తావన గురించి తెలిపి, తెలుగు ప్రాచీనతను ఎత్తి చూపే ప్రయత్నం చేశారు. డా. జె.చెన్నయ్య తెలుగు ప్రాచీనతా సాధనోద్యమం గతిని వివరించారు. మూల ద్రావిడం నుంచి విడివడినా ఆ ప్రాచీనతను నిబిడీకృతం చేసుకున్న భాష తెలుగేనని, తొల్కాప్పియం నాటికే తెలుగు, తమిళాలు భిన్న భాషలుగా ఉన్నాయని, వాటి ప్రాచీనతను నిర్ణయించడం కష్టసాధ్యమని స్పష్టీకరించారు. అలాగే మహాభారత తెలుగు రచనకు కువిమర్శకులు చేసే విమర్శలకు ఎటువంటి ఆధారాలు లేవని తోసిపుచ్చారు. నన్నయ మహాకవి భాషలోని తెలుగు పలుకుబడులను విశేషంగా ఉదహరించారు.డా. నిర్మల పళనివేలు వంటి వారి వ్యాసాలను నింపాదిగా చదివి అర్థం చేసుకోవాలి. తెలుగు, తమిళభాషలు మూడు వేల సంవత్సరాల ముందు నుంచి వ్యవహారంలో ఉండినవని వారు తెలపడం రెండు భాషల ప్రాచీనతకు సమర్థనగా నిలుస్తుంది. డా. సూరం శ్రీనివాసులు గారి వ్యాసం ఆంధ్ర సాహిత్య దిగ్దర్శనం చేసింది. పారిజాతాపహరణం స్వతంత్ర్యమా, అనువాదమా? అని చిన్న శంక తీరవల్సిఉందని వారు వ్యాఖ్యానించారు. నంది తిమ్మన 'పారిజాతాపహరణం' అనే కావ్యం స్వతంత్రమనే చెప్పడానికి అవకాశాలున్నాయి. రుయ్యక్తుని కంటే ముందరి వాడైన ఆదిశంకరుల సౌందర్యలహరి (శ్రీ.పూ. 6, 5 శతాబ్దాలు) లోని ఒక శ్లోకం నుంచి ప్రేరణ పొంది ఉండవచ్చు. ధ్వని, లిపి సంబంధం గురించి వి.చెంచయ్యబీ వ్యాకరణం %-% ఉత్పత్తి, వికాసాల గురించి లగడపాటి సంగయ్య వివరంగా తెలిపారు. ఆచార్య అయినవోలు ఉషాదేవి మరింతగా విస్తరించి వివరించారు. డా.సంగనభట్ల నరసయ్య ఛందస్సు గురించి, అలంకారాల గురించి డా.సూరం శ్రీనివాసులు తెలియజెప్పారు. డా. గుమ్మా సాంబశివరావు తెలుగు సాహిత్య సామాజిక ప్రబోధం గురించి విస్తతంగా వ్యాఖ్యానించారు. డా. గంగిశెట్టి లక్ష్మీనారాయణ వ్యాఖ్యాన సంప్రదాయం గురించి వివరించారు.డా. ఏ.కె.ప్రభాకర్ వ్యాసం ఆధునిక సవాళ్ళకు అద్దం పట్టింది. ఎన్ని రకాలుగా ఈనాటి అవసరాలకు తగినట్టుగా మనం మార్పు చెందాలో, చెందుతూనే తెలుగును ఎలా కాపాడుకోవాలో విశ్లేషించారు. నేటి తెలుగు ప్రేమకులకు ఇది మార్గ దర్శకం. ఆ తెలుగులో పరిశోధనకు డా. బీరం సుందరరావు తన వ్యాసంలో అద్దం పట్టి రావలసిన మార్పులు సూచించారు. పాఠ్యప్రణాళికల పోకడలను విశ్లేషిస్తూ డా. తలారి వాసు రాసిన వ్యాసం ఆలోచింపజేస్తుంది. డా. తూమాటి సంజీవరావు గారి 'తెలుగుతల్లి ఘోష!' చెంపపెట్టు వంటిది. నిష్కర్షగా, నిర్మొహమాటంగా ప్రస్తుత పరిస్థితిని ఎత్తిచూపింది. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర పూర్వ ప్రభుత్వ కార్యదర్శి నందివెలుగు ముక్తేశ్వరరావు గారి వ్యాసం వ్యంగ్యంగా చురకలు వేసింది. ఈ పుస్తకం విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కళాశాలలలోని ప్రతి విద్యార్థికి, ప్రతి అధ్యాపకుడికి కరదీపికగా నిలుస్తుంది. తెలుగు పట్ల అవసరాన్ని

# బలమైన వస్తురూపాల సమన్వయం




'మంచుకింద ఉక్కపోత' డాఎం జడా సుబ్బారావు గారి కథా సంపుటి. ఇదివరలో వీరివి 'తలరాతలు', 'ఆకుపచ్చని కన్నీళ్ళు' అని రెండు కథా సంపుటులు వచ్చాయి. సుబ్బారావు గారు రాసిన సుమారు 100 కథల్లోనూ చాలా కథలకు ప్రతిష్ఠాత్మక పురస్కారాలూ, బహుమతులూ లభించాయి. డాఎం వేదగిరి రాంబాబు కథానికా పురస్కారం, శ్రీమతి పీచర సునీతరావు స్మారక సాహిత్య పురస్కారం వంటి గౌరవాల్నీ అందుకున్నారఒక రచయిత రాసిన కథల్లో ఒక దోసెడు ఒకేసారి అందినప్పుడు- వాటి పరిమళం పఠితకు అనుభవైకవేద్యమవుతుంది. 'మంచుకింద ఉక్కపోత' సంపుటిలోని 23 కథల్నీ చదివినప్పుడు ముందుగా ఆశ్చర్యానందాన్ని కలిగించింది %-% ఆ కథల్లో వున్న 'అత్యంత వర్తమాన సామాజిక వాస్తవికత'. కథావస్తువుల్లో ఈనాటి రచయితలు ఈనాటి ప్రజా సమస్యల్నీ, వైయక్తికంగా ఈనాటి మనిషి జీవన సంక్షోభాల్నీ చిత్రిస్తూనే వున్నారు. ఇది చిత్తశుద్ధి కలిగిన రచయితలకు అనివార్యమే. అయితే, ఒక సాధారణ వస్తువునీ అందునా కథల్లో బాగా 'నలిగిన' వస్తువుని తీసుకుని దాని ఇతివృత్తాన్ని 'మూస'కథకు భిన్నంగా 'మేలిమి' రచనను చేయటం తప్పకుండా ప్రశంసనీయం. సుబ్బారావు గారి కథల్లో ఈ రచనా నైపుణ్యం, సామాజిక బాధ్యత, శిల్పగుణ విశేషం ప్రస్ఫుటమవుతున్నాయ'దేవుడి భార్య' కథలో 'జోగిని' 'దేవుడమ్మ' సమస్యలకు సంబంధించిన వస్తువే కేంద్రం. అయితే, ఈ కథలో ఒక దేవుడి భార్య ఈనాటి సమస్య- ఆమెకు ప్రభుత్వం వారు అందించే పెన్షన్ నిబంధనలు. ఆ నిబంధనల్లోని ప్రశ్నలకు ఏ దేవుడు జవాబీయగలడు? ఆమెకూ, మనకూ కూడా. అవన్నీ జవాబు లేని ప్రశ్నలే! సినిమా వ్యామోహంతో 'ఆకర్ష్'తో లేచి వచ్చిన 'మల్లిక'ల గతీ, దుస్థితీ ఏమవుతుందో- శతకోటి కథల్లో వస్తువుగా మనం చదివేము. అయితే 'నూనె లేని దీపాలు' కథలో మల్లిక గాథని 'సామాజిక స్పృహ' కబుర్లు చెప్పే కథలు రాసే ఒక రచయిత డొల్లతనానికి అనుసంధానం చేసి ఆలోచనీయమైన కథనాన్ని ఇచ్చారు రచయిత'భ్రాంతిమదం'లో సహజీవనంలోని 'వేడి' ఎలా తగ్గిపోయి, అసలు రంగులు బయటపడతాయో చిత్రితమయ్యాయి. 'మంచు కింద ఉక్కపోత' అణువణువునా దేశభక్తి ప్రపూరితమైన భావోద్వేగాల్నీ, ప్రయోజనాత్మక జీవనాన్నీ నింపుకున్న సైనికుని స్వీయ కథ. 'తెగిన గాలిపటం' ఊరి మధ్యలో గెడకర్రలు పాతి, తాడు కట్టి నడక విన్యాసాలూ, ఇతర సాహసాలూ చేసే యాదయ్య కుటుంబం కథ. చివరికి అతని భార్య సాయమ్మ ఆ తాడుపై నడకతోనే, పట్టుతప్పి 'బతుకాటలో ఓడిపోయి' పడిపోయి, ప్రాణాలు కోల్పోవటం ఒక విషాదం. ఎంతో ఆర్ద్రమైన కథనం. 'తడియారని బతుకులు' కథ హృదయాన్ని కలచివేసే మరో సామాజిక ఇతివృత్తం. సెప్టిక్ ట్యాంకులు, డ్రైనేజీలు, మ్యాన్‌హౌల్స్ %-% అన్నిటా విషవాయువులే. వాటి క్లీనింగ్ పాలబడి బతికీడ్చే బడుగుల దీనస్థితిని చూపుతుంది. ఇదే వస్తువుతో %-% సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత సలీం రాసిన కథ విషాదాంతం. ఈ కథ ఆశాభావభరితం. ఇందులో సాయిలు %-% ఆ వృత్తి లేక పని మానుకుని మనసుకు నచ్చిన మరోపని చేయటానికి నిశ్చయించుకుంటాడకొడుకు చేసిన తప్పిదానికి తల్లిదండ్రుల్ని 'వెలి' వేయటం ఏం నీతీ, న్యాయం? మార్గాంతరాన్ని సూచిస్తుంది అదే పేరు గల కథ. 'ములక్కరం' కేరళలోని ఒక దారుణమైన ఆచారం పూర్వపరాల్ని ప్రశ్నకు పెడుతుంది. కింది కులాల్లో పుట్టిన ఆడవాళ్ళు ఎదను కప్పుకోకుండా అనాచ్ఛాదంగా వుండాలనేది ఆ దారుణం. ఈ వివక్ష శతాబ్దాలుగా సాగుతోంది. దీన్ని తిరస్కరిస్తూ ఒక నంగేలి చేసిన గుండెలు కలచే సాహసం, విషాదం. దీన్ని ఎంతో హృదయ విదారకమైన కథని చేశారు రచయిత. ఈ సంపుటికే కాక, తెలుగు కథా సాహిత్యంలోనే ఒక అరుదైన అపురూపమైన తేజోరేఖగా నిలుస్తుంది ఈ 'ములక్కరం'. మహిళా చైతన్యం, వ్యక్తిత్వ ప్రకటనం ఆవశ్యకతల్ని చిత్రించిన మంచి కథలు 'రసం పీల్చే పురుగులు', 'తీయని సంకెళు ళ్ళ', 'డార్క్ ఫాంటసీ', 'ప్రణయం యట్ పార్క్', 'ఆదెమ్మ', 'దీపధారి'. వీటన్నిటా ఇతివృత్తపరమైన భిన్నత్వం, సామాజిక వాస్తవికత శిల్పపరమయ్యాయి.'దాహం' నీటి సుక్కల కోసం దిగుడుబావిలో, శవమైపోయిన పంగిడమ్మ %-% గాథ కాగా, 'తూర్పార బోత' సేద్యం లాటరీ అయిపోయి రైతుకు కలిగిస్తున్న దైన్యం, అవస్థల మధ్య దళారీ అవకాశం, స్వప్రయోజనం మాయని ఆవిష్కరించింది.సంపుటిలోని కథలన్నిటా అసలైన మెరుపు సుబ్బారావు గారి కథనశిల్పం, శైలి. శిల్పం దృష్ట్యా కథానికని, ఎక్కడా పిష్టపేషణు లేని కథానికగా రాయగల నేర్పు ఈ రచయితది. ఎన్నో ఏండ్ల బతుకురీతినీ, గతాన్నీ, జీవితాల నేపథ్యాన్నీ- ఒక్క పేరాలో చెప్పగలిగిన చాతుర్యాన్ని అధ్యయనం వలన, విశ్లేషణాత్మక అభ్యాసం వలన సాధించగలిగారు సుబ్బారావు. అలాగే, శైలిలో అద్భుతమైన తెలుగు నుడీ, పలుకుబడీ, పోలికల రవ్వలు, ఈ తరం కథా రచయితల్లో చాలా తక్కువమంది సాధించుకున్నారు. ఆ విధంగా వస్తురూపపరంగా ఇవి కథా సాహిత్యంలో ముత్యాలూ, పగడాలూ! రచయితకు హృదయపూర్వక అభినందనలు.

మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం




## ఖండివరం ఆంజనేయ గుడి దగ్గర ఉచిత వైద్య శిబిరం



మాడుగుల నవంబర్ 6 (మనసులో మాట) :నియోజకవర్గం

ఖండివరం లో శుక్రవారం ఉదయం 9 గంటల నుండి 10 గంట వరకు హాస్పిటల్ మరియు స్వచ్ఛంద సేవా సంస్థ లు వారి ఆధ్వర్యంలో, ఖండివరం వాస్తవ్యులు శీరంరెడ్డి సూర్యనారాయణ (విశాఖ డైరీ డైరెక్టర్ ), చిరువూరి శివాజీ రాజు గార్ల ప్రోత్సాహం తో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని శ్రీ కళ్యాణవెంకటేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ రాపేటి రామకొండలరావు మాస్టారు తెలియజేయడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరం లో కళ్ళు, గుండె. మూత్ర పిండాలు, కిడ్నీ,కాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు,గైనకాలజీ,మూల వ్యాధులు, హెర్నియా కు సంబందించిన వ్యాధులు పరీక్షలు ద్వారా నిర్ధారణ చేసి అదే రోజు శుక్రవారం మధ్యాహ్నం బస్సు లో ఉచితంగాతీసుకొని వెళ్లి హాస్పిటల్ లో ఉచితం గా ఆపరేషన్ లు చేయబడును. ఈ అవకాశాన్ని అందరు వినియోగించుకోగలరు

## క్యాన్సర్ పై మెరుగైన అవగాహన అవసరం

పాడేరు నవంబర్ 6, ( మనసులో మాట ): భారత దేశంలో నవంబర్ 7న జాతీయ క్యాన్సర్ వ్యాధి అవగాహన దినంగా జరుపుకుంటున్నారు. క్యాన్సర్ అనే పిలిచే వ్యాధి శాస్త్రీయ నామం కార్సినోమా లేదా మేలిగ్నెన్సీ . ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. హేమలత మాట్లాడుతూ క్యాన్సర్ మానవ శరీరంలోని ఏ అవయవంలోనైనా నియంత్రణ లేని కణాల పెరుగుదలగా చెప్పొచ్చు.మన భారతదేశంలో 2023 లెక్కల ప్రకారం ప్రతి సంవత్సరం 15 లక్షల మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అందులో 12 లక్షల మంది మరణిస్తున్నారు. మనదేశంలో బ్రెస్ట్ క్యాన్సర్ , లంగ్ క్యాన్సరు, నోటి క్యాన్సర్, సర్విక్స్ క్యాన్సర్, స్కిన్ క్యాన్సర్ వస్తున్నాయన్నారు.

కొన్ని లక్షణాలు మనిషిలో వచ్చినప్పుడు క్యాన్సర్ గా అనుమానించి వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలి.వక్షోజములు లేదా స్థనములో గడ్డలు ఏర్పడినప్పుడు. శరీరంలోని పుట్టుమచ్చల పరిమాణం పెరగడం ఎక్కువ అవ్వడం.కొన్ని రోజులు మలబద్ధకం ఉండి, వెంటనే కొన్ని రోజులు విరోచనాలు అవ్వడం, మళ్ళీ మల బద్ధకం, విరేచనాలు కావడం. స్త్రీలలో రుతుస్రావం జరిగినప్పుడు ఎక్కువ పరిమాణంలో రక్తం పోవడం, నెలలో రెండు మూడు సార్లు కావడం.ఎక్కువ రోజులు గొంతు బొంగురు పోవడం , లేదా దగ్గు ఎక్కువ రోజులు ఉండడం. మలద్వారం నుండి లేదా దగ్గినప్పుడు గాని, వాంతి ద్వారా



గాని రక్తస్రావం జరుగుతున్నప్పుడు.శరీరంలో ఏ ప్రాంతంలోనైనా అవాంఛిత వాపు లేదా అవయవాల పెరుగుదల జరిగినపుడు అకారణంగా శరీర బరువు తగ్గటం.మానవ శరీరంలో పై ఏ లక్షణం కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలన్నారు. క్యాన్సర్ కారకాలు వ్యాధికి దూరంగా ఉండాలంటే పొగాకు ఉత్పత్తుల వాడకం చుట్టా, బీడీ, సిగరెట్టు వంటివి తాగటం, ఖైని, గుట్కా ,పాన్ పరాగ్,గుడుంబా తీసుకోకూడదని మద్యపానం సారా, బ్రాందీ ,విస్కీ సేవించకూడదని తెలిపారు.

## తాండవ జలాశయం వద్ద కార్తీకమాస మహోత్సవం



**నాతవరం, నవంబర్6,( మనసులో మాట):**జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాతవరం మండల అధికారుల ఆధ్వర్యంలో గురువారం మండలంలోని తాండవ నల్లకొండమ్మ ఆలయం వద్ద కార్తీకమాస మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ పోటీలు ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇటువంటి కార్తీకమాస మహోత్సవాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ప్రభుత్వ అధికారులు తమ విధుల్లో ఎన్నో ఒత్తిళ్ల గురవుతూ ఉంటారని, వారి కోసం ఇటువంటి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. అధికారులు పేదల పక్షాన ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్టు ఛైర్మన్ కరక సత్యనారాయణ, నాతవరం మండల టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, తహశీల్దార్ ఎ.వేణుగోపాల్, ఎంపిడిఓ ఎంఎస్.శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కోండ్రు మరిడయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇటంశెట్టి సీతారామ్మూర్తి, మాజీ ఎంపిపి పారుపల్లి కొండబాబు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయంలో కనులపండువుగా జ్వాలాతోరణం

**పెందుర్తి మనసులోమాట) నవంబరు 06** : పెందుర్తి మండలం, పాపయ్య రాజుపాలెం ఆర్టీసీ లేఔట్ లో కొలువైన శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా జ్వాలాతోరణం కనులపండువుగా జరిగింది. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు పేరూరు చిన్నబాబు ఆద్వర్యంలో సభ్యులు గుణ రామసూరి, ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ ఎం శివనందరావు, కెవిఆర్ లక్ష్మి, సెక్రటరీ. ట్రెజరర్ కే సత్యం నాయుడు సమక్షంలో జరిగిన వేడుకల్లో చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారిని సేవించుకున్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా పాపప్రక్షాళన కోసం ఏర్పాటు చేసిన జ్వాలా తోరణం కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి, స్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక హారతులు



ఇచ్చి పూజలు చేసారు. అనంతరం స్వామి ఊరేగింపులో పాల్గొని స్వామివారి పల్లకిని మోస్తూ అత్యంత భక్తిప్రపత్తులను ప్రదర్శించారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం భక్తుల సంఖ్య భారీ పెరిగిందని అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేసామని ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు తెలియచేసారు. కార్తీక మాసం ప్రారంభం నుంచి ఆలయంలో పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

## అనకాపల్లి లో సిపిఆర్ అవగాహన కార్యక్రమం




**అనకాపల్లి, నవంబర్ 6 (మనసులో మాట)**:అనకాపల్లి టౌన్ గరల్స్ హైస్కూల్ ప్రాంగణంలో గురువారం అనకాపల్లి రోటరీ క్లబ్ , ఎన్టీఆర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యం లో ప్రథమ చికిత్స సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు బుద్ధ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి నెల నిర్వహించే సేవ కార్యక్రమాలలో భాగంగా టౌన్ గరల్స్ హైస్కూల్లో సిపిఆర్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ డి.డి నాయుడు మాట్లాడుతూ సిపిఆర్ కార్డియో ఎస్ఐసిటేషన్ అత్యవసర ప్రాథమిక చికిత్స ముఖ్యంగా హార్ట్ ఎటాక్ వచ్చి కింద పడిపోయిన వాళ్లకి, శ్వాస పడిపోయిన వాళ్లకి ఈ ప్రక్రియ వలన హార్ట్ ( గుండె ) మళ్ళీ కొట్టుకొని ఊపిరితిత్తులు పనిచేసి బ్రెయిన్ కి మళ్ళీ రక్తనాళం ప్రవహించి గుండె సాధారణ పరిస్థితి లోకి వచ్చే ప్రక్రియ అన్నారు. ముఖ్యంగా సిపిఆర్ చేసేటప్పుడు మనిషి హార్ట్ కొట్టుకుంటుందా లేదా అనేది రక్తనాళాన్ని పరీక్ష చేసి కెరోటేడ్ అనే రక్తనాళం కొట్టుకోకపోతే మనిషి హార్ట్ పనిచేయడం లేనట్టు తెలుసుకోవచ్చన్నారు. అలాంటప్పుడు ఊపిరితిత్తుల్లోకి గాలి పంపిస్తూ ఉండాలి. ఈ లోపల 108 అంబులెన్స్ కి కాల్ చేసి హాస్పిటల్ కి తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సీపీఆర్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ రామకృష్ణ, ఎన్టీఆర్ హాస్పిటల్ డాక్టర్ పృథ్వి, డాక్టర్ దివాకర్, రోటరీ క్లబ్ కార్యదర్శి కె.వి.పి.ఎస్ ప్రకాష్ రావు, కోశాధికారి బి. సర్వారావు, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు పి.జె నాయుడు, క్లబ్ ప్రతినిదులు బుద్ధ సత్యనారాయణ, బుద్ధ రమణాజీ, రాజేశ్వరి ప్రసాద్, దాడి రవి, భద్రరావు, ఎస్. త్రినాధ్

## కోటి సంతకాల సేకరణతో కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి



**మునగపాక, నవంబర్ 6, మనసులో మాట**:మెడికల్ కాలేజీలు పిపిపి విధానంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం చేపట్టడం దురదృష్టకరమని, కోటి సంతకాల సేకరణతో కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు డిమాండ్ చేశారు.మునగపాక మండలం గంటవానిపాలెం గ్రామంలో ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా గురువారంకార్యకర్తల సమావేశంలో ప్రభుత్వ వైద్య కళాశాల ఆవశ్యకత మరియు అవసరాన్ని వివరించడం జరిగింది .ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ మరియు వెంకటాపురం గ్రామ సర్పంచ్ సుందరపు తాతాజీ , నందవరపు భాస్కరరావు, అరిగా శ్రీనివాసరావు, కన్నబాబు , గ్రామ ఉపసర్పంచ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్స్టేషన్ ప్రారంభించిన నాయకులు



**మాడుగుల నవంబర్ 6 (మనసులో మాట):**మాడుగుల మండలం, కింతలి గ్రామంలో ,3కోట్ల 37 లక్షలతో నూతనంగా నిర్మించిన 33/11కేవీ విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభోత్సవంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఇంధన శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవి కుమార్ , శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి , ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు , ఎలక్ట్రికల్ సిఎండి పృథ్వీరాజ్ ,రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ తాతయ్య బాబు , రాష్ట్ర పార్టీ కార్యదర్శి బండారు అప్పలనాయుడు , ఆర్డీవో , మండల పార్టీ ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొని ప్రారంభోత్సవం చేశారు



## భక్త జన సందోహం మధ్య ఘనంగా జ్వాలాతోరణం



**ఎస్. రాయవరం, నవంబర్ 6,(మనసులో మాట):**ఎస్. రాయవరం మండలం పెద్ద ఉప్పలం గ్రామంలో కార్తీక పూర్ణిమ సందర్భంగా బుధవారం రాత్రి స్థానిక బ్రహ్మలింగేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తుల ఆనందోత్సావం మధ్య జ్వాలాతోరణం నిర్వహించారు. జ్వాలా తోరణంను స్థానిక ఎస్ఐ ఎ. విభీషణరావు వెలిగించి ప్రారంభించారు. జ్వాలా తోరణం వెలుగుతుండగా స్వామివారి పల్లకిని భక్తులు మూడుసార్లు ఇరుపక్కలుకు తోరణంక్రింద నుండి ఉరేగింపు జరిపారు.భక్తుల మాధవనామస్మరణతో ఆప్రాంతం అంతాఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. రాత్రి సమయంఅయినప్పటికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శివ, కేశవులుకు ప్రీతికరమైన కార్తీక మాసంలో పౌర్ణమి రోజున మన పూర్వీకులు ఈ జ్వాలతోరణం మహాత్సవాన్ని ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమం ను ఇప్పటికి పలుగ్రామాల్లోని శివాలాయాలువద్ద నిర్వహిస్తూన్నారు.

## ఒమ్మవరం వెంకన్న ను దర్శించుచున్న మాజీ ఎమ్మెల్యే జోగులు



**ఎస్. రాయవరం, నవంబర్ 6,(మనసులో మాట):**ఎస్. రాయవరం మండలం ఒమ్మవరం గ్రామంలోని శ్రీ ఆలివేలు మంగా, పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న వార్షికోత్సవాలులో భాగంగా మాజీ శాసన సభ్యుడు కంబాల జోగులు గురువారం స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ ఉత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన భజన సప్తాహం లో ఆయన పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలుఅనంతరం స్థానిక వైఎస్సార్సీపి నేతలు మాజీఎమ్మెల్యే జోగులును సత్కరించారు. ఈ కార్యక్రమం లో స్థానిక వైఎస్సార్సీపి నాయుకులు మధువర్మ, వెదుళ్ళబంగారి, ఇంద్రకంటి వెంకటరత్నం (బాబి), సింహాద్రి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎపిసిసి అధ్యక్షురాలు దృష్టికి బల్క్ డ్రగ్స్ సమస్య



**ఎస్. రాయవరం, నవంబర్ 6,(మనసులో మాట):**పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలో బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కు వ్యతిరేకంగా స్థానిక మత్స్యకారులుచేస్తున్న పోరాటంపై ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి దృష్టికి తీసుకువెళ్ళానని అనకాపల్లి జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ గుమ్మెళ్ళ గోవిందరావు తెలిపారు. గురువారం విజయవాడ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ఈ విషయంపై షర్మిల తోచర్చించినట్లు తెలిపారు. బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయడంతో వచ్చేకాలుష్యం కారణంగా సముద్రంలో మత్స్య సంపంద నశించి తాము ఉఫాదికోల్పోతామని, ఇప్పటికే రసాయన పరిశ్రమ వ్యర్థ జలాలు సముద్రంలో కలిసి ఉఫాది కోల్పోవటంతోపాటు వ్యాధులు బారిన పడ్తున్నమంటూ మత్స్య కారులు నిరసనలు చేస్తున్నట్లు వివరించామన్నారు. గత 50 రోజులుగా మత్స్య కారులుచేస్తున్న పోరాటాన్ని పి సి సి అధ్యక్షురాలుకు వివరించినట్లు గోవిందరావు తెలిపారు.

## మంటల్లో బస్సు తప్పిన పెనుప్రమాదం

**విజయనగరం (మనసులో మాట)నవంబర్ 6:** జిల్లాలోని పాచిపెంట మండలం రొడ్డవలస సమీపంలో గురువారం ఉదయం 7.45.నిముషాలుకు ఆంధ్ర ఒరిస్సా ఘాట్ రోడ్లో ప్రయాణికులతో విశాఖపట్నం నుండి జైపూర్ వెళ్తున్న ఒరిస్సా ఆర్టిసి బస్సు దగ్ధం అయింది.ఒక్కసారిగా బస్సు వెనుక భాగం నుండి మంటలు వ్యాపించాయి. వెంటనే డ్రైవర్ అప్రమత్తంతో బస్సు నిలుపాడు. ప్రమాదాన్నిగమనించి ప్రయాణికులను క్రిందకు దింపాడు. ప్రయాణీకులు దిగిన క్షణంలోనే బస్సులోపలకి మంటలు ఒక్కసారి వ్యాపించాయి. సకాలంలో సకాలంలో సాలూరు ఫైర్ స్టేషన్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకోవడంతో ప్రమాదం తప్పింది .కేసును దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు అందాల్సివుంది

## మాడుగుల నియోజకవర్గంలోనూ పలు అభివృద్ధి పనులు

**మాడుగుల నవంబర్ 6 (మనసులో మాట):** మాడుగుల నియోజకవర్గంలోని కె.కోటపాడు మండలం చౌడువాడ గ్రామంలో రూ.3.65 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ గారు,రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డా. సి.ఎం. రమేష్ గారు,ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి గారు,జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఏపీ ఈపీడీసీఎల్ సీఎండీ పృధ్వి తేజ్ గార్లతో కలిసి ప్రారంభించారు.అదేవిధంగా గ్రామంలో రూ. 2.5 కోట్ల ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులతో నిర్మించిన 19 సిసి రోడ్లు, కాలువలను ఎం.పీ గారి చేతుల మీదుగా ప్రారంభించారు.ప్రారంభోత్సవాల అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సి.ఎం రమేష్ గారు మాట్లాడుతూ చౌడువాడ ఉపకేంద్రం ప్రారంభంతో ఈ ప్రాంత ప్రజలకు ఇంతకాలంగా ఎదురవుతున్న తాత్కాలిక విద్యుత్ అంతరాయాలు,తక్కువ వోల్టేజ్ సమస్యలు తగ్గుతాయి అన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత.మాడుగుల, నర్సీపట్నం ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు రెండు వేల ఎకరాల భూమిని గుర్తించాం అని రానున్న రోజుల్లో వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని పేర్కొన్నారు.అలాగే, విద్యా అభివృద్ధికి నియోజకవర్గంలో పలు విద్యాసంస్థలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నాయని తెలిపారు.చౌడువాడలో నిర్మించిన సిసి రోడ్లు,కాలువలు గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి దోహదం





చేస్తాయని,ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి,ఎమ్మెల్యేలు కె.ఎస్.ఎన్. రాజు గారు,కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## ఐదో షెడ్యూల్డ్ ప్రాంతాన్ని మాత్రమే జిల్లాలుగా ప్రకటించాలి



**గూడెం/ సీలేరు నవంబర్ 06(మనసులో మాట)**:రాష్ట్రంలో ఐదో షెడ్యూల్డ్ ప్రాంతాన్ని మాత్రమే జిల్లాలుగా ప్రకటించాలనీ భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రంలో జిల్లాల పునర్విభజనలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంపచోడవరం,చింతూరు డివిజన్ లను తిరిగి తూర్పు గోదావరి జిల్లాలో కలపాలని ప్రతిపాదించినట్లు మంత్రి వర్గ ఉపసంఘం,రెవెన్యూ శాఖలు స్పష్టత నిచ్చాయని,రాష్ట్రంలోనే కాకుండా దేశంలో కూడా షెడ్యూల్డ్,నాన్ షెడ్యూల్డ్ ప్రాంతాల పరిపాలన విధానం వేరు వేరుగా ఉంటుంది.గత ప్రభుత్వం జిల్లాల పునర్విభజనలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో అనంతగిరి మండలంలో ఐదు పంచాయతీలు తప్పా మిగతా భూభాగమంతా ఐదో షెడ్యూల్డ్ ప్రాంతమే ఉండటం గమనార్హం,అయితే చింతూరు,రంపచోడవరం డివిజన్లలో కొన్ని మండలాలకు జిల్లా కేంద్రమైన పాడేరు దూరం కావడంమే కాకుండా గతంలో ప్రతిపక్ష నాయకుడుగా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టు ముంపు మండలాలను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని,వీటన్నటింటిని దృష్టిలో పెట్టుకుని ముంపు మండలాలతో పాటు రంపచోడవరం డివిజన్ పరిధిలో గల మండలాలను కలిపి రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని ఆ డివిజన్ల ప్రజలు కోరుకుంటున్న సమయంలో ప్రభుత్వం చింతూరు,రంపచోడవరం డివిజన్ లను తిరిగి తూర్పు గోదావరి జిల్లాలో కలపాలనుకోవడం సరైంది కాదని,ప్రజలు ప్రత్యేకంగా ఆదివాసీ ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఇవ్వాలని లేని పక్షంలో చింతూరు,రంపచోడవరం డివిజన్ లను యధావిధిగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉంచాలని,పరిపాలన సౌలభ్యం కోసమే జిల్లాల పునర్విభజన జరిగితే షెడ్యూల్డ్ ప్రాంత పరిపాలనను దృష్టిలో పెట్టుకోవాలని,షెడ్యూల్డ్ ప్రాంతాన్ని,నాన్ షెడ్యూల్డ్ ప్రాంతాన్ని కలిపితే ముఖ్యంగా ఆదివాసీల హక్కులు,చట్టాలు పూర్తిగా ఉల్లంఘించబడతాయని ఆదివాసీల మనోగతమని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా ఎస్.ఆర్.ఏ.ఎస్. అప్పలనాయుడు శతజయంతి ఉత్సవాలు

**పెందుర్తి (మనసులోమా) నవంబరు 06:** మాజీ మంత్రి, మాజీ ఎంపీ, మాజీ జడ్పీ చైర్మన్, పెందుర్తి అభవృద్ధి ప్రదాత ఎస్.ఆర్.ఏ.ఎస్ అప్పలనాయుడు శతజయంతి ఉత్సవాలు పెందుర్తిలో గురువారం ఘనంగా జరిగాయి. ఆయన మనవడు, పీసీసీ మెంబరు ఆడారి రమేష్ నాయుడు ఆద్వర్యంలో జరిగిన వేడుకల్లో పార్టీలకతీతంగా పలువురు రాజకీయ నాయకులు, అధికారులు, సామాజిక వేత్తలు పాల్గొని అప్పలనాయుడుకు ఘన నివాళులర్పించారు. పెందుర్తి కూడలిలో గల ఎస్.ఆర్.ఏ.ఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన పట్ల తమకున్న గౌరవాన్ని ప్రదర్శించారు. మాజీ మంత్రి మాడుగుల ఎమ్మెల్యేలు బండారు సత్యన్నారాయణమూర్తి, గణబాబు, మేయర్ పీలా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్, మాజీమంత్రులు గుడివాడ అమర్నాద్, బాలరాజు, మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, గౌరీసేవా సంఘం అద్యక్షులు వేగి పరమేశ్వర్రావు, బుద్ధా శివాజీ, మాజీ కార్పోరేటర్ శరగడం చినఅప్పలనాయుడు, యువజన కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి షేక్ షఫీవల్లీ, వైసీపీ నాయకురాలు పేడాడ రమణికుమారి, మండల టీడీపీ




అద్యక్షుడు కరకదేముడు తదితర ప్రముఖులు పాల్గొని ఎస్.ఆర్.ఏ.ఎస్ అప్పలనాయుడు సమాజానికి అందించిన సేవలను ప్రస్తుతించారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకుడు ఆడారి రమేష్ నాయుడు మాట్లాడుతూ పెందుర్తి సమగ్రాభివృద్దికి అప్పలనాయుడు ఎంతో క్రుషి చేసారని వెల్లడించారు. పెందుర్తిలో జూనియర్ కాలేజీ, విద్యుత్, ప్రభుత్వఆసుపత్రి తదితర ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సాధించారని గుర్తు చేసారు. ప్రస్తుతం ఉన్న ఎస్.ఆర్.ఏ.ఎస్ ప్రాంగణం కోసం తన సొంత స్థలాన్ని ఉచితంగా ప్రభుత్వానికి అందచేసారని తెలిపారు. విశాఖ జిల్లా ప్రజల హ్రుదయాల్లో అప్పలనాయుడు చిరస్మరణీయంగా నిలిచిపోయారని నాయకులు కొనియాడారు

## చెత్తను కాలిస్తే క్రిమినల్ కేసులు



**కోటవురట్ల(మనసులో మాట) నవంబర్ 6:** చెత్తను కాల్చే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని కోటవురట్ల ఎంపీడీవో చంద్రశేఖర్ హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామస్థాయి అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల స్థాయి సమావేశంలో కలెక్టర్ సూచించిన విషయాలను గ్రామస్థాయి అధికారులకు తెలియజేశారు. చెత్తను సంపద కేంద్రాలకు తరలించాలన్నారు సంపద కేంద్రాలు లేని గ్రామాల్లో గోతులు తీసి వాటిలో వేసి మూసి వేయాలన్నారు. గ్రామాల్లో చెత్తకుప్పలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.చెత్తను ఎప్పటికప్పుడు సంపద కేంద్రాలకు తరలించాలన్నారు. పైప్ లైన్లు లీక్ కాకుండా చూడాలన్నారు. పారిశుధ్య పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. మురికి కాలువలను శుభ్రం చేయాలన్నారు. మంచినీటి ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. మరో మూడు రోజుల్లో అల్పపీడనం ఏర్పడనున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు వర్మ, శ్రీనివాస్, ఏఓ సరోజినీ, ఏపీఓ నాగరాజు పాల్గొన్నారు

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## పోతురాజు స్వామి వారి విగ్రహ నిర్మాణం కోసం భూమి పూజ



**మునగపాక, నవంబర్ 6, మనసులో మాట:**శ్రీ మరిడి మాంబా ఆలయ నిర్మాణంలో భాగంగా ఈరోజు అమ్మవారి గర్భగుడి ముందున పోతురాజు స్వామి వారి విగ్రహ నిర్మాణం కొరకు భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమం గ్రామ సర్పంచ్ గారైన దొడ్డి మంగ వేణి కోటేశ్వరరావు చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో తోటాడ ఎక్స్ సర్పంచ్ పాలమరిశెట్టి నాగేశ్వరరావు, తోటాడ క్లస్టర్ గవర చైర్మన్ పోలమర శెట్టి ఆనందరావు, పొలమరిశెట్టి బాగేశ్వరరావు, రాపెట్టి పరమేష్,ఆళ్ల అనిల్ కుమార్,ఆళ్ల సాంబశివ,పోల్నాటి నాయుడు. బొడ్డేడ శ్రీనివాసరావు. ఆళ్ల వెంకటేష్. ఆడారి ప్రసాదు. కే వెంకటేష్. పాల్గొన్నారు.

# శత సంవత్సర హాకీ ఫెడరేషన్ ఉత్సవాలు

**ఎలమంచిలి నవంబర్ 6 మనసులో మాట:**భారత దేశం లో ఇండియన్ హాకీ ఫెడరేషన్ సంఘం ఏర్పడి 100 సంవత్సరాలు 7, నవంబర్ 2025 తో పూర్తి అయిన సందర్భంగా హాకీ అనకాపల్లి జిల్లా సంఘ ఆధ్వర్యంలో యలమంచిలి లో ఈరోజు స్థానిక మున్సిపల్ కమీషనర్ ప్రసాద్ రాజు చేతుల మీదుగా హాకీ ర్యాలీ ప్రారంభం జరిగింది. ఈ ర్యాలీ లో పాల్గొన్నవారు ఉమ్మడి విశాఖ జిల్లా రైతు సంఘం ప్రెసిడెంట్ సీతారామ్, స్థానిక జనసేన నాయకులు పల్లా సత్యనారాయణ, స్థానిక కొత్తపేట జెడ్ పి హెచ్ స్కూల్ పి.డి లు కిషోర్, రాజు, గర్ల్స్ హై స్కూల్ పి.డి మరియు జెడ్ పి హెచ్ స్టేషన్ రోడ్ పి.డి ఇందిరా, హాకీ అనకాపల్లి జిల్లా అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు జి వి రెడ్డి, ఎమ్ కె సాయిరాం, మహేష్ లు అలాగే స్థానిక పాఠశాల



విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారని జిల్లా కన్వీనర్ నరేష్ తెలిపారు. అనకాపల్లి జిల్లా హాకీ కన్వీనర్ కొటారు నరేష్ మాట్లాడుతూ శత వసంతాల అపురూప హాకీ క్రీడా వేడుక సందర్భంగా రేపు జిల్లా లోని హాకీ క్రీడా కారుల జట్ల మధ్య బాల బాలికల కేటగిరీ లో హాకీ పోటీలు ఎలమంచిలి కాలేజీ గ్రౌండ్ లో జరుగును అని తెలిపారు

## రెవిన్యూ సేవల కోసం అందిన వినతులు పెండిరగ్ ఉంటె సహించేది లేదు




**విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 6:** రెవిన్యూ సేవల కోసం అందిన దరఖాస్తులను గడువు లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. ఇళ్ళ స్థలాలు, ఓ.బి.సి సర్టిఫికేట్ , ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్స్, మ్యుటేషన్ తదితర సేవల కోసం అందిన దరఖాస్తులు నిర్దేశిత గడువు దాటకుండా పరిష్కారం కావాలన్నారు. రెవిన్యూ అధికారులకు ఇది బేసిక్ విధి యని, దీనిని నిర్లక్ష్యం చేయకూడదని హితవు పలికారు. ఆర్.డి.ఓ లు డ్కెలీ దీని పై తహసిల్దార్లతో సమీక్షించాలని సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో సమీక్షించారు. మీ సేవ ఆన్లైన్ సర్వీసెస్ , రీ సర్వే , ధాన్యం సేకరణ , రెవిన్యూ కలెక్షన్స్ , హౌసింగ్, ఐ.వి.ఆర్.ఎస్ ఫీడ్ బ్యాక్ , పిజిఆర్ఎస్ , క్షేత్ర స్థాయి సందర్శనలు, ప్రభుత్వ భూముల అసైన్మెంట్ , వేబ్లాండ్ మ్యుటేషన్స్ , ఈ పంట , రైస్ కార్డ్స్, దేవాదాయ భూములు, తదితర అంశాల పై సమీక్షించారు. మండల వారీగా పెండిరగ్ ఉన్న వినతుల పై ఆరా తీసారు. ఎందుకు గడువు దాటి ఉంటున్నాయని కారణాలను అడిగారు. ఇక పై డివిజన్ స్థాయి లోనే సమీక్షించడం జరుగుతుందని, పెండిరగ్ ఉన్న వినతుల పై బ్రేక్ అప్ కావాలని, మండల వారీగా ఎన్ని అందాయి, ఎన్ని పరిష్కారం అయ్యాయి, పెండిరగ్ ఉన్నవాటికి కారణాలు సవివరంగా తెలియజేయవలసి ఉంటుందన్నారు. రీ సర్వేలో తప్పులు లేకుండా చేయాలనీ, క్షేత్ర స్థాయి కి వెళ్లి ఆర్.డి.ఓ లు కూడా పరిశీలించాలని తెలిపారు. తహసిల్దార్లు రీ సర్వే లో జాగ్రత్త వహించాలని, లేదంటే అనేక గొడవలకు తావిచ్చిన వారవుతారని అన్నారు. ప్రైవేటు దేవాలయాల్లో రోజులో కనీసం వెయ్యిమంది భక్తులు హాజరయ్యే దేవాలయాల వద్ద సి సి కెమెరాలను ఏర్పాటు చేయాలనీ , దేవాదాయ శాఖ, రెవిన్యూ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. జే.సి సేదు మాధవన్ మాట్లాడుతూ ధాన్యం సేకరణ సక్రమంగా జరిగేల ఆర్.డి.ఓ లు, తహసిల్దార్లు జాగ్రత్త వహించాలని తెలిపారు. జిల్లా స్థాయి లో సిక్మనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని , మండల స్థాయి, గ్రామా స్థాయి లో కూడా వెంటనే జరపాలని తెలిపారు. ఈ సమావేశం లో జే.సి సేదు మాధవన్, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, ఆర్.డి.ఓ లు, కీర్తి, రాం మోహన్ , సత్య వాణి , డిప్యూటీ కలెక్టర్లు , హౌసింగ్ పి.డి. మురళీ, జిల్లా వ్యవసాయాధికారి తారక రామా రావు, సర్వే ఏ.డి. లు, తహసిల్దార్లు, డి.టి లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయానికి కొత్త శకం

### డోకులూరులో జిల్లా కలెక్టర్ సందర్శన



**పాడేరు, నవంబర్ 06: ( మనసులో మాట ):** అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని బలోపేతం చేసే దిశగా జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ గురువారం పాడేరు మండలం డోకులూరు గ్రామాన్ని సందర్శించి రైతులలో కొత్త ఉత్సాహాన్ని నింపారు. ఆయన సందర్శనతో డోకులూరులో ప్రకృతి వ్యవసాయానికి ఒక కొత్త శకం మొదలైందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.సందర్శనలో భాగంగా కలెక్టర్ మొదటగా రైతు కృష్ణరావు స్థాపించిన బయో ఇన్‌పుట్ రిసోర్స్ సెంటర్ ను లాంఛనంగా ప్రారంభించారు. ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన బయో ఇన్‌పుట్ల తయారీ, వాటి వినియోగం, గడువు తేదీల వంటి అంశాలను రైతు కృష్ణరావుతో కలెక్టర్ స్వయంగా చర్చించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు కృష్ణరావు కృషిని కలెక్టర్ ప్రశంసించారు. అనంతరం కలెక్టర్ ట్రైనింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన దేశీ విత్తనాల ప్రదర్శనను సందర్శించారు. ఈ ప్రదర్శనలో 65కిపైగా దేశీ విత్తన రకాలు ప్రదర్శించారు, కలెక్టర్ వాటి ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. స్థానిక విత్తనాలను సంరక్షించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించి, రైతులు సంప్రదాయ విత్తనాల వినియోగం పెంచాలని సూచించారు. కొత్తగా నియమితులైన ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ లతో సమావేశమయ్యారు. శిక్షణా విధానాలు, ప్రాక్టికల్ మోడల్స్ గురించి అడిగి తెలుసుకుని, ప్రకృతి వ్యవసాయ విస్తరణలో వారి పాత్ర కీలకమని వారిని ప్రోత్సహించారు ప్రకృతి వ్యవసాయ సూత్రాలను కచ్చితంగా పాటించి, ప్రతి గ్రామంలో రైతులను ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని హితవు పలికారు. ?అనంతరం దేశి వరి వంగడలు, ఎ టి ఎమ్ మరియు ఎ-గ్రేడ్ మోడల్స్, అలాగే 60కిపైగా పంటలతో ఉన్న బయో డైవర్సిటీ ప్లాట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో నేరుగా మాట్లాడి పంటల వైవిధ్యం, నేల ఆరోగ్యం, బయో ఇన్‌పుట్ల వినియోగంపై సూచనలు అందజేశారు.కార్యక్రమం ముగింపులో, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టీ. బాబు రావు నాయుడు, డిపిఎం లాలం భాస్కర్ రావు కలెక్టర్ గారికి శాలువాతో సత్కరించారు. జిల్లా కలెక్టర్ సందర్శనతో డోకులూరు గ్రామస్థులు, రైతులు ఉత్సాహంతో నిండిపోయారు.

## కూటమి ప్రభుత్వం లో పేదల ఆరోగ్యానికి పెద్ద పీట

అనకాపల్లి, నవంబర్ 6 (మనసు లో మాట):సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి వైపు తీసుకువెళ్తున్న ఘనత సిఎం నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ లదేనని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాక్చర్ డవెలప్మంట్ కార్పొరేషన్ ఛైర్మెన్, అనకాపల్లి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. అనకాపల్లి జీవీఎంసీ 80 వ వార్డులో గవరపాలెం దాడివారి వీధి, శతకం పట్టు, బుద్ధా రాందాసు వీధి, ఎరుకువాని పాలెం, రాజుపాలెం గ్రామాలలో గురువారం 10 మంది కి 5 లక్షల 28 వేల రూపాయిల సీఎం సహాయ నిధి చెక్కులను రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాట్రక్చర్ కార్పొరేషన్ ఛైర్మన్, మాజీ శాసనసభ్యులు, అనకాపల్లి నియోజవర్గం టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ళ సురేంద్ర అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పేదలను ఆదుకోవడం కోసమే సీఎం సహాయ నిధి అని అన్నారు. ప్రతి ఇంటికి పెద్ద కొడుకు గా నారా చంద్రబాబునాయుడు అండగా ఉంటున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో 80 వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బి.ఎస్.ఎం.కె జోగి నాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కాఫీ డివిజనల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న కాఫీ కార్మికులు




**గూడెం/సీలేరు నవంబర్ 06:(మనసు లో మాట):**సంస్థను రక్షించుకుంటూ సమ్మెను కొనసాగిస్తాం, కాఫీ కార్మిక సంఘం హెచ్చరిక, ఏపీఫ్ డి సి పనిచేస్తున్న, పర్మినెంట్, రోజువారి, సీజనల్ కార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలని, 20 రోజుల క్రితం సంబంధిత యాజమాన్యానికి సమ్మె నోటీసు అందజేశారు, యాజమాన్యం స్పందించకపోతే, ఈనెల 6వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తామని యాజమాన్యానికి హెచ్చరించారు, అనుకున్నట్టుగానే ఈరోజు నుంచి డివిజనల్ కార్యాలయం ముందు ధర్నాతో ప్రారంభించి యాజమాన్యం చర్చలకి ఎప్పుడు పిలిస్తే అప్పుడు వరకు సమ్మెలోకి వెళ్లాలని కార్మికుల నిర్ణయించారు, చింతపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి మెయిన్ రోడ్డు హనుమాన్ జంక్షన్ మీదుగా కాఫీ డివిజనల్ కార్యాలయం వరకు వెళ్లి అక్కడ సుమారు రెండు గంటలు ధర్నా నిర్వహించారు, ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐటియు జిల్లా అధ్యక్షులు, బోనంగి చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ సంస్థను రక్షించుకొంటూనే కార్మికుల సమస్యలపై సమ్మెలోకి ముందుకెళ్తామని యాజమాన్యానికి హెచ్చరించారు, కార్మికుల సమస్యలు పరిష్కారం ఒక భాగం అయితే రెండవది సంస్థ రక్షణకే కార్మికులు ముందున్నారని అన్నారు, గత సంవత్సరం యాజమాన్యానికి కార్మికులకు మధ్య జరిగిన ఒప్పందంలో హెల్పర్ల జీతాలు తప్ప ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయలేదని మండిపడ్డారు, వి డి ఏ పాయింట్లకు అనుగుణంగా కేజీ పండ్ల రేటు రోజు కూలి పెంపుదల చేయవలసి ఉండగా కనీసం స్పందించలేదని అన్నారు, పి ఫ్ ఈఎస్ఐ సమస్యల్ని పక్కన పెట్టారని అన్నారు, పర్మినెంట్ కార్మికులు ఉన్న క్వాటర్స్ మరమ్మత్తులు చేయలేదని మండిపడ్డారు, సంస్థ రక్షించాలంటే క్షేత్రస్థాయి సిబ్బంది అవసరమని 350 మంది ఉండవలసి ఉండగా, 18, ఏపీసీలు, హెల్పర్లు 17 మందితో సంస్థ నడిపిస్తున్నారని మండిపడ్డారు, గతంలో ఐదు గతంలో 5గురు డిఎం లు ఉండగాగురు డిఎం లు ఉండగా ప్రస్తుతం 3గ్గురు డిఎంయులతోనే నడిపిస్తున్నా రాని మండిపడ్డారు, సంస్థ రక్షణకోసం కాకుండా యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు, యాజమాన్యం చర్చలకి ఆహ్వానం పలికింతవరకు సమ్మె కొనసాగు ఉందని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, జి సత్యనారాయణ, ఇప్పుడు కాఫీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, కో ౹ర రాజు౹ర రాజు, మాజీ జిల్లా అధ్యక్షులు ఎన్ కనకవల్లి, మోరి వెంకటగిరి, రాజారావు, వెంకటేష్, కించ బాబురావు, కోన నాగేష్, కే బాలకృష్ణ బలరాం, మరియు కార్మికులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయం కొక్కిరాపల్లి జంక్షన్

**ఎలమంచిలి నవంబర్ 6 మనసులో మాట** :రెండు మూడు రోజుల క్రితం జరిగిన యాక్సిడెంట్ మరువకముందే నేడు మరొక ప్రమాదకరమైన యాక్సిడెంట్ జరిగింది. ఎలమంచిలి అత్యంత ప్రమాదకరమైన జంక్షన్ కొక్కిరాపల్లి వద్ద బైకును వెనక వైపు నుంచి వస్తున్న లారీ గుద్దడంతో ఒకరు మరణించారు. ఎస్ రాయవరం మండలం, సర్వసిద్ధి గ్రామానికి చెందిన అడబాల సాయిరాం,దాసరి గోవింద్ మోటార్ సైకిల్ పై సర్వసిద్ధి గ్రామం నుండి ఎలమంచిలి మీదుగా అనకాపల్లి వైపు వెళ్తుండగా కొక్కిరాపల్లి జంక్షన్ క్రాస్ చేస్తుండగా తుని వైపు నుండి అనకాపల్లి వైపు వెళ్తున్న లారీ డ్రైవర్ తన యొక్క లారీని స్పీడ్ గా అజాగ్రత్తగా నడిపి, మోటార్ సైకిల్ ని వెనుక నుండి గుద్దించగా, మోటార్ సైకిల్ పై ఉన్న ఇద్దరు కిందపడిపోగా అడబాల సాయిరాం పై



నుండి లారీ వెళ్లిపోవడం వలన అతనికి బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందినాడు. మోటార్ సైకిల్ నడుపుతున్న దాసర గోవిందుకు ఎటువంటి గాయాలు కాలేదు. ఈ ప్రమాద విషయమై దాసర గోవింద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎలమంచిలి రూరల్ పోలీస్ వారు కేసు నమోదు పరిచి విచారణ చేస్తున్నారు.

## రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మెన్ పీలా గోవింద సత్యనారాయణ కు సత్కారం



**అనకాపల్లి, నవంబర్ 6 (మనసు లో మాట):**అనకాపల్లి సుంకరమెట్ట శ్రీ రమా సమేత శ్రీ సత్యనారాణస్వామి శ్రీ ఉషా ఛాయా పద్మినీ సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి వార్ల దేవస్థానం లో కార్తీక మాస మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఎ.పి అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్టర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ స్వామి వార్ల ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందుగా మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ను దేవస్థాన చైర్మన్ బొడ్డేడ మురళి, ఈవో బి మురళీకృష్ణ సాదరంగా ఆహ్వానించి, శాలువా కప్పి స్వామి వారి ఫోటో అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సంధర్భంగా మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద మాట్లాడుతూ దేవస్థాన అభివృద్ధి కి సహాయ సహాకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. అనంతరం పీలా గోవింద చేతుల మీదగా శ్లాబ్ మరమ్మత్తు పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఛైర్మెన్ బొడ్డేడ మురళి, కసింకోట మండల టిడిపి అధ్యక్షుడు గొంతిన శ్రీనివాసరావు, ధర్మకర్త మండలి సభ్యులు సూరిశెట్టి బల్లమ్మ, దొడ్డి భరత్, తురకలపూడి ఈశ్వరరావు, తమ్మీరాజు మల్లికార్జునరావు, మారిశెట్టి అరుణ భాస్కర్, రేబాక లక్ష్మీ, ఈశ్వరరావు, కైచర్ల నరసమ్మ, అటెండర్ అనపర్తి శంకర్రావు ప్రధాన అర్చకులు

### శ్రీ మరిడిమాంబ అమ్మవారి

## ఆలయ నిర్మాణానికి 70,000 విరాళం



**మునగపాక, నవంబర్ 6, మనసులో మాట:**మండలంలోని తోటాడ పంచాయతీ పరిధిలో శ్రీ మరిడి మాంబ అమ్మవారి ఆలయ నిర్మాణం కొరకు, సదరం ఈశ్వరరావు ఎస్ వి ఎస్ వరలక్ష్మి దంపతులు, కుమారులు శేఖర్ బాబు, ప్రశాంత్ బాబు, కళ్యాణ్ చక్రవర్తి అమ్మవారికి గతంలో ప్రకటించిన విధంగా 70,000/-రూపాయలు ప్రకటించడం జరిగింది, ఆ మొత్తం సొమ్మును గురువారం ఇవ్వడం జరిగింది,అమ్మవారు ఆశీస్సులు ఆ కుటుంబం పై ఉండాలని ఆ అమ్మవారిని కోరుకుంటున్నా మనీ నిర్వాహకులు ఆకాంక్షించారు.

## కోటి డబ్బై లక్షలతో లక్ష్మీనారాయణనగర్ లో సిసి రోడ్లు, డ్రైనేజీ కల్వర్టుల నిర్మాణం



**అనకాపల్లి, నవంబర్ 6 (మనసులో మాట):**జివిఎంసి 84 వ వార్డు లక్ష్మీనారాయణ నగర్, గొల్లవీధి, పిల్లా వారివీధి లలో కోటి డబ్బై లక్షలు రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీ కల్వర్టులు నిర్మించనున్నట్లు కార్పొరేటర్ మాదంశెట్టి చినతల్లి నీలబాబు తెలిపారు. ఈ ప్రాంత ప్రధాన సమస్యలు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, అనకాపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ, జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు తదితరులు దృష్టికి తీసుకురావడంతో ప్రధాన కమిషనర్ కేతన్ గార్గే కోటి 70 లక్షలు నిధులు మంజూరు చేశారని కార్పొరేటర్ మాదంశెట్టి చిన్నతల్లి నీలబాబు తెలియజేశారు. ఈ నిధులు లతో లక్ష్మీనారాయణనగర్ సిమెంట్ రోడ్లు, కాలువల కల్వర్టు లకు కోటి రూపాయలు, గొల్లవీధి లో సీసీ రోడ్లు కల్వర్టుకు 50 లక్షలు, పిల్లా వారివీధి లో సిసి రోడ్డు కల్వర్టకు 20 లక్షలు మంజూరైనట్టు కార్పొరేటర్ చిన్నతల్లి తెలియజేశారు. ఈ పనుల ప్రారంభించడానికి కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో 84 వ వార్డు టిడిపి ఇంచార్జి మాదంశెట్టి నీలబాబు, వార్డు అధ్యక్షులు తలారి ప్రసాదు, టిడిపి పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ, సాలాపు మోహన్, కోట్ని రాంబాబు, బత్తుల శ్రీను, నమ్మి రామారావు, జనసేన నాయకులు సిహెచ్ ప్రసాద్, మజ్జి శ్రీను, మదగల శ్రీను, ఇంజనీరింగ్ అధికారులు, వర్క్ ఇన్స్పెక్టర్లు తదితరులు

# రైతు పక్షానే ప్రభుత్వం ఉంటుంది



**విజయనగరం (మనసులో మాట) నవంబర్ 6:** మోంథా తుఫాన్ కు నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం అందిస్తామని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ , ఎన్.ఆర్.ఐ వ్యవహారాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. తుఫాన్ హెచ్చరికలు అందిన నుండే ముందస్తు చర్యలు తీసుకొని రాష్ట్రమంతటా అప్రమత్తం చేయడం జరిగిందని, ఈ చర్యల వల్లనే తుఫాన్ నష్టాలను తగ్గించగలిగామని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం రైతు పక్షానే ఉంటుందని, రైతు సమస్యల పై ప్రభుత్వం నుండి అన్ని రకాలుగా సహకారం ఉంటుందని అన్నారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం జరిగింది. జిల్లా పరిషత్ చ్కెర్మన్ మజ్జి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో రాష్ట్ర మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణి, కురుపాం ఎం.ఎల్.ఏ మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, విజయనగరం, మన్యం జిల్లాల కలెక్టర్లు ఎస్. రాంసుందర్ రెడ్డి, డా.ఎన్ .ప్రభాకర్ రెడ్డి, విజయనగరం జే.సి సేదు మాధవన్, పార్వతీపురం సబ్%-%కలెక్టర్ డా.ఆర్. వైశాలి పాల్గొన్నారు. ధాన్యం సేకరణ పై జరిగిన చర్చలో భాగంగా జిల్లా పరిషత్ చ్కెర్మన్ మజ్జి శ్రీనివాస రావు మాట్లాడుతూ 35 శాతం కన్నా ఎక్కువ పంట నష్టం జరిగితేనే నమోదు చేస్తున్నారని, అంత కన్నా తక్కువ జరిగిన వారి పరిస్థితేంటని ప్రశ్నించారు. ఇప్పటికీ పంట కొంత మేరకు నీటిలో మునిగి ఉందని, ధాన్యం రంగు మారే అవకాశం ఉందని, వాటిని ఏ విధంగా కోనుగోలు చేస్తారో రైతులకు వివరించాలని కోరారు. అలాగే 30 శాతం లోపల నష్టం జరిగిన వారి వివరాలను కూడా నమోదు చేసి ప్రభుత్వం ద ృష్టిలో పెట్టాలని, వారికీ నష్ట పరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పంట నష్టాలను నమోదు చేసేటప్పుడు భౌతికంగా పంటను తనిఖీ చేసి నమోదు చేయాలనీ, ఎవరో చెప్పారని నమోదు చేయకూడదని తెలిపారు. వీల్కెతే పంట నష్టాల నమోదు తేదీలను పొడిగించాలని కోరారు. అలాగే గోనె సంచులు ప్రభుత్వం సరఫరా చేస్తుందా? లేక రైతులే సమకుర్చుకోవాలా? స్పష్టంగా చెప్పాలన్నారు. జే.సి సేదు మాధవన్ స్పందిస్తూ జిల్లాకు కోటి గోనె సంచులు అవసరం అవుతాయని, ప్రస్తుతం జిల్లా స్థాయిలో 50 లక్షల వరకు సర్దుబాటుఅవుతున్నాయని, మిగిలిన వాటి కోసం ప్రభుత్వం స్థాయిలో చర్చ జరుగుతోందని తెలిపారు.మంత్రి కొండపల్లి మాట్లాడుతూ అవసరమైన దానికంటే ఎక్కువ మోతాదులో రైతులు యూరియా వినియోగిస్తున్నారని, యూరియా ఎక్కువగా వినియోగించడం వలన కాన్సర్ వంటి వ్యాధులు వస్తున్నాయని, రైతులకు యూరియా వినియోగం పై అవగాహన కలిగించాలని తెలిపారు. ప్రజల ఆరోగ్యం ముఖ్యమని, దీనిని రాజకీయం చేయకూడదని మంత్రి అన్నారు. అధికంగా నిల్వ చేసుకోవడం వలన జిల్లాలో యూరియా కొంత లోటు ఏర్పడినప్పటికీ ప్రభుత్వం యూరియా సరఫరా సకాలంలో చేయడం జరిగిందని తెలిపారు.వైద్య శాఖలో చర్చలో భాగంగా పలువురు జెడ్.పిటి సి లు, ఎం.పి.పి లు మాట్లాడుతూ గత ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేస్తే ఈ ప్రభుత్వం వాటిని ప్రైవేటు మోడల్‌కు తేవడం బాధాకరమని, పేద ప్రజలకు వైద్యం దూరం అవుతుందని ఆవేదన వ్యక్తం చేరు. మెడికల్ కళాశాలల్లో గత ప్రభుత్వం మంజూరు చేసిన పాలసీని కొనసాగించాలని, ప్రైవేటు భాగస్వామ్యంతో నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పందిస్తూ పి పి అపేదే లేదని, ఈ విధానం ప్రజలకు, పేదలకు ప్రయోజనమని భావించి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. దీనివలన పేదలకు మెడికల్ సీట్లు పెరుగుతాయని, ఉచిత, నాణ్యమైన వైద్యం అందుతుందని తెలిపారు. ఎం.ఎస్.ఎం.ఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విజయనగరం మెడికల్ కాలేజీ ప్రారంభం అయినప్పటికీ ఇంకనూ 600 కోట్ల రూపాయలను ఖర్చు చేయవలసి ఉందని, ఆ విధంగా అన్ని కాలేజీలకు వేల కోట్లను ఖర్చు చేయవలసి ఉంటుందని, ఇది ప్రభుత్వానికి భారం అవుతుందని, ప్రజలకు అందించే సౌకర్యాలలో ఎటువంటి లోపం లేకుండా చూస్తామని, ప్రైవేటు పబ్లిక్ భాగస్వామ్యం అందరికీ ఆమోదయోగ్యమని పేర్కొన్నారు.కొత్త పింఛన్లు ఎప్పుడు ఇస్తారని వై.సి.పి నాయకులూ ప్రశ్నించగా మంత్రి కొండపల్లి మాట్లాడుతూ దరఖాస్తులను తీసుకోవడం జరుగుతోందని, దీనిపై త్వరలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భోగాపురం ఎం.పిపి మాట్లాడుతూ రావాడ పంచాయతిలోకి ఎయిర్పోర్ట్ నుండి నీటిని పంపడంతో గ్రామంలో కాలు పెట్టలేని పరిస్థితి నెలకొందని, దీనికి పరిష్కారం కావాలని తెలుపగా జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి స్పందిస్తూ ఈ సమస్య తన ద ృష్టికి వచ్చిందని, ఇరిగేషన్, రెవిన్యూ, ఎయిర్పోర్ట్ అధికారులతో కలిసి టీం వర్క్ జరగవలసి ఉందని, త్వరలో ఈ సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు.ఈ సమావేశం లో శాసన మండలి సభ్యులు డా. సురేష్ బాబు, ఎం.ఎల్.ఏ లు అదితి గజపతి రాజు, కోళ్ళ లలిత కుమారి, లోకం నాగమాధవి, డి.సి.ఎం.ఎస్. చ్కెర్మన్ గొంప క ృష? , కాపు కార్పొరేషన్ ఛ్కెర్పర్సన్ పాలవలస యశస్వి, పలు సమస్యల పై మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సి.ఈ.ఓ సత్యనారాయణ, రెండు జిల్లాలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఏకలవ్య ఆదర్శ నివాస పాఠశాల రాష్ట్రస్థాయి కళా ఉత్సవాల్లో చింతపల్లి ఏకలవ్య విద్యార్థుల ప్రతిభ



**చింతపల్లి. నవంబర్ 06:(మనసులో మాట):** అల్లూరి జిల్లాచింతపల్లి .ప్రతి ఏడాదికి ఒకసారి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి ఏకలవ్య ఆదర్శ నివాస పాఠశాల రాష్ట్రస్థాయి పోటీలు కళా ఉత్సవాలు మారేడుమిల్లిలో చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాలు మూడు మూడవ తారీకు నుంచి 4 వరకు నిర్వహించడం జరిగింది రాష్ట్రంలో ఉన్నటువంటి 28 ఏకలవ్య పాఠశాలల విద్యార్థులు పాల్గొని పాల్గొని వివిధ అంశాలలో ప్రతిభను కనబరిచారు చింతపల్లి ఏకలవ్య ఆదర్శ నివాస పాఠశాలకు సంబంధించిన పలు విద్యార్థులు పలు కార్యక్రమాల్లో మొదట ద్వితీయ తృతీయ స్థానాలు కైవసం చేసుకోవడం జరిగింది వోకల్ మ్యూజిక్ క్లాసికల్ సీనియర్ విభాగంలో ఎం రేణుక మొదటి స్థానం ట్రైబల్ పెయింటింగ్ లో కె విజయ్ కుమార్ 8వ తరగతి మొదటి స్థానం లో రీజనల్ ట్రైబల్ గ్రూప్ డాన్స్



లో ద్వితీయ బహుమతి రవీంద్ర ప్రేమ చరన్. వివేక్ లిఖిత్ కుమార్ అభిరామ్. ఫోక్ డాన్స్ లో స్వప్న. స్మైలీ. చందన.జాహ్నవి. కు ద్వితీయ బహుమతి ట్రైబల్ గ్రూప్ డాన్స్ విభాగంలో జూనియర్స్ తృతీయ బహుమతి ట్రైబల్ స్టోరీ టెల్లింగ్ లో సెకండ్ ర్యాంకు ఎం హారిక వి ఆనంద్ ఇంగ్లీష్ స్టోరీ స్పెల్లింగ్ జూనియర్ విభాగంలో ద్వితీయ



బహుమతి వర్షిత ఇంగ్లీష్ డిబేట్ సీనియర్ విభాగంలో తృతీయ బహుమతి కే దీనకుమారి విభాగాలలో రాష్ట్రస్థాయిలోనే పాల్గొని వివిధ విభాగాలలో మంచి స్థానాలు సాధించిన విద్యార్థులని ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్ విభాగాలలో రాష్ట్రస్థాయిలోనే పాల్గొని వివిధ విభాగాలలో మంచి స్థానాలు సాధించిన విద్యార్థులని ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థుల అభినందించారు అభినందించారు మారేడుమిల్లిలో ఈ కార్యక్రమానికి తెలుగు ఉపాధ్యాయుడు లోవరాజు హిందీ ఉపాధ్యాయుడు బద్రి ప్రసాద్ సైన్సు లావణ్య సరస్వతి ఆర్ట్స్ రుచి అగర్వాల్ పాల్గొనడం జరిగింది

## ఘనంగా ఎస్.ఆర్.ఏ.ఎస్. అప్పలనాయుడు శతజయంతి ఉత్సవాలు

### నివాళులర్పించిన ప్రముఖులు




**పెందుర్తి (మనసులోమాట) నవంబరు 06:** మాజీ మంత్రి, మాజీ ఎంపీ, మాజీ జడ్పీ చైర్మన్, పెందుర్తి అభివృద్ధి ప్రదాత ఎస్.ఆర్.ఏ.ఎస్ అప్పలనాయుడు శతజయంతి ఉత్సవాలు పెందుర్తిలో గురువారం ఘనంగా జరిగాయి. ఆయన మనవడు, పీసీసీ మెంబరు ఆడారి రమేష్ నాయుడు ఆద్వర్యంలో జరిగిన వేడుకల్లో పార్టీలకతీతంగా పలువురు రాజకీయ నాయకులు, అధికారులు, సామాజిక వేత్తలు పాల్గొని అప్పలనాయుడుకు ఘన నివాళులర్పించారు. పెందుర్తి కూడలిలో గల ఎస్.ఆర్.ఏ.ఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన పట్ల తమకున్న గౌరవాన్ని ప్రదర్శించారు. మాజీ మంత్రి మాడుగుల ఎమ్మెల్యేలు బండారు సత్యన్నారాయణమూర్తి, గణబాబు, మేయర్ పీలా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్, మాజీమంత్రులు గుడివాడ అమర్నాద్, బాలరాజు, మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, గౌరీసేవా సంఘం అద్యక్షులు వేగి పరమేశ్వరరావు, బుద్దా శివాజీ, మాజీ కార్పోరేటర్ శరగడం చినఅప్పలనాయుడు, వేగి శ్రీను, యువజన కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి షేక్ షఫీవల్లీ, వైసీపీ నాయకురాలు పేడాడ రమణికుమారి, మండల టీడీపీ అద్యక్షుడు కరకదేముడు తదితర ప్రముఖులు పాల్గొని ఎస్.ఆర్.ఏ.ఎస్ అప్పలనాయుడు సమాజానికి అందించిన సేవలను ప్రస్తుతించారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకుడు ఆడారి రమేష్ నాయుడు మాట్లాడుతూ పెందుర్తి సమగ్రాభివృద్ధికి అప్పలనాయుడు ఎంతో క్రుషి చేసారని వెల్లడించారు. పెందుర్తిలో జూనియర్ కాలేజీ, విద్యుత్, ప్రభుత్వఆసుపత్రి తదితర ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సాధించారని గుర్తు చేసారు. ప్రస్తుతం ఉన్న ఎస్.ఆర్.ఏ.ఎస్ ప్రాంగణం కోసం తన సొంత స్థలాన్ని ఉచితంగా ప్రభుత్వానికి అందచేసారని తెలిపారు. విశాఖ జిల్లా ప్రజల హ్రుదయాల్లో అప్పలనాయుడు చిరస్మరణీయంగా నిలిచిపోయారని నాయకులు కొనియాడారు.

## బెన్నవరం బ్రిడ్జిని మరమ్మతులు చేపట్టండి జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి



**చింతపల్లి 06 నవంబర్: ( మనసులో మాట):** చింతపల్లి మండలం బెన్నవరం పంచాయతీ బ్రిడ్జి కోసం జిల్లా కలెక్టర్ కలవడం జరిగింది సానుకూలంగా స్పందించి బెన్నవరం వచ్చి బ్రిడ్జిని పరిశీలించడం జరిగింది వెంటనే పనులు జరిగేలా చూస్తానని ఆమీ ఇచ్చారు గత సంవత్సరం రెండు కోట్ల రూపాయలు మంజూరి చేసాము అన్నారు బెన్నవరం సర్పంచ్ బచ్చేల సన్యాసమ్మ పాడేరు వెళ్లి కలెక్టర్ కలిసిన వెంటనే మా ఊరు వచ్చి మా బ్రిడ్జి కోసం పరిశీలించడం ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు గ్రామస్తులు ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు చేరుకొనగా అరుకు ఉపాధ్యక్షుడు పూజారి నారాయణమూర్తి టిడిపి బూత్ ఇన్చార్జి మరిగల చంటిబాబు పూజారి నాగేశ్వరరావు జనసేన నాయకులు వంతల రాజబాబు కారేగి మచ్చ రాజు బిజెపి నాయకులు ఉల్లి రమణ మరి సాంబశివ టిడిపి నాయకులు గొల్లూర్ శంకర్రావు జరత రాజేంద్ర శోభ నూకరాజు వార్డు మెంబర్ మువ్వల సత్తిబాబు మువ్వల నాగేశ్వరావు గెమ్మెల యోసేపు గాడుతూరి జీవరత్నం బూడిదే నూకరాజు ముళ్ల త్రిరునాదులు మూర్ల బాలరాజు తామర్ల రమేష్ పాల్గొన్నారు.

## ప్రజలే ముందుకొచ్చి రహదారి మరమ్మతులు

**హుకుంపేట నవంబర్ 06 (మనుసులో మాట):** మండలంలోని బూర్జ పంచాయతీ జంబువలస జంక్షన్ నుండి వెంగాడ దముకు వరకు ఉన్న రహదారి మొంథ తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా దెబ్బతింది. అధికారుల సహాయం అందకపోవడంతో గ్రామ ప్రజలే స్వయంగా ముందుకు వచ్చి గురువారం రహదారి మరమ్మతులు చేపట్టారు.ప్రజలు స్వచ్ఛందంగా ఆర్థిక సహకారం అందించి, సిమెంట్%-%ఇసుక సేకరించి రోడ్డు పునరుద్ధరణ పనులు పూర్తి చేశారు. "ఎవరొస్తారు, ఎవరుచేస్తారు అని వేచిచూడకుండా మేమే చేయాలి అని నిర్ణయించుకున్నాం" అని గ్రామస్థులు తెలిపారు.అధికారులు గ్రామ ప్రజల తపనను గుర్తించి, రహదారిని నాణ్యతతో పునర్నిర్మించాలని,



భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు

## మాక్ అసెంబ్లీ కు వాలాబు విద్యార్థి ఎంపిక

**దేవరాపల్లి,నవంబర్ 06(మనుసులో మాట):** మండలంలోని వాలాబు గ్రామానికి చెందిన శిరగం శ్రావణ్‌కుమార్ రాష్ట్రవేదికపై మెరవనున్నాడు. దేవరాపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ (హెచ్ఈసి) చదువుతున్న శ్రావణ్, నియోజకవర్గ స్థాయిలో ఇటీవల నిర్వహించిన వక్తృత్వం, వ్యాసరచన, క్విజ్ పోటీల్లో అగ్రస్థానం సాధించి విశేష ప్రతిభ కనబర్చాడు. ఈ నెల 26న అమరావతిలో జరగనున్న మాక్ అసెంబ్లీలో శ్రావణ్ 'విద్యార్థి శాసన సభ్యుడి' గా పాల్గొననున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి. అనురాధ తెలిపారు. ప్రతిభను వెలికితీసే వేదికగా నిలిచిన ఈ అవకాశంతో శ్రావణ్‌కు రాష్ట్రస్థాయి గుర్తింపు లభించనుంది. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో నిర్వహించిన



సన్మాన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి. అనురాధ, అధ్యాపకులు శ్రావణ్‌ను అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హార్దిక శుభాకాంక్షలు తెలిపారు

## నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రోన్ తనిఖీలు



**నర్సీపట్నం నవంబర్ 6 (మనసులో మాట):** నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నెల్లిమెట్ల, గబ్బాడ, గురందొరపాలెం, ఏటిగైరంపేట గ్రామాల్లో డ్రోన్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్.రేవతమ్మ అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గంజాయి వాడటం, లేదా అసాంఘిక కార్యకలాపాలు చట్టరీత్య నేరమని, ఈ విధమైన చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## హుకుంపేట మండల కేంద్రంలోనే తాగునీటి కరువు



**హుకుంపేట నవంబర్ 6(మనసులు మాట):** హుకుంపేట మండల కేంద్రంలో నాలుగేళ్లుగా తాగునీటి సమస్య ప్రజలను వేధిస్తోంది. మొదమాంబ కాలనీ, సిపిఎం కాలనీ, నిలిగెడ్డవిధి ప్రాంతాల్లో తాగునీరు సదుపాయం లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్యపై సురక్షితమైన త్రాగునీరు సదుపాయం కల్పించాలని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు బాధితులతో కలిసి పంచాయతీ అధికారులు, మండల అధికారులు మరియు గత ఐటిడిఏ పీఓల దృష్టికి పునరావృతంగా తీసుకెళ్లినప్పటికీ పరిష్కారం లభించలేదని మండల కార్యదర్శి టి.కృష్ణరావు, వార్డు సభ్యురాలు అన్నపూర్ణ తెలిపారు.వారు మాట్లాడుతూ "తాగునీటి కోసం ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి గుత్తేదారుల జేబుల్లో సొమ్ములు పోతున్నాయి. కానీ ప్రజలకు ఒక్క చుక్క నీరు కూడా అందడం లేదు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేకపోవడమే దీనికి కారణమని విమర్శించారు.తాగునీటి సమస్యపై రేపు కలెక్టర్ దృష్టికి పిర్యాదు సమర్పిస్తామని, తక్షణ చర్యలు చేపట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి డి.కృష్ణమూర్తి, నాయకులు పి.లింగమూర్తి, వార్డు సభ్యురాలు అన్నపూర్ణ, రావణమ్మ, లక్ష్మీ, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వాకపల్లిలో ఉద్యోగుల పిక్నిక్ సందడి



దేవరాపల్లి, నవంబర్ 06(మనసులో మాట): కార్తీక మాసం సందర్భంగా దేవరాపల్లి మండలంలోని వాకపల్లి గ్రామంలో ఉన్న చందన వ్యాలీ గార్డెన్స్‌లో గురువారం ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, వివిధ సచివాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులు పిక్నిక్‌ను సందడిగా జరుపుకున్నారు.స్నేహపూర్వక వాతావరణంలో రోజంతా హాయిగా గడిపారు.మధ్యాహ్నం నిర్వహించిన సహపంక్తి భోజనం పిక్నిక్ వాతావరణానికి మరో అందాన్ని తీసుకొచ్చింది. అనంతరం పురుష ఉద్యోగులు క్రికెట్, టగ్ ఆఫ్ వార్ వంటి ఆటలతో ఉత్సాహాన్ని పంచుకోగా, మహిళా ఉద్యోగులు మ్యూజికల్ చైర్ పోటీలతో ఆనందాన్ని రెట్టింపు చేశారు. ఆటల్లో గెలుపొందిన వారికి ఎంపీడీవో ఎం.వి. సువర్ణరాజు బహుమతులు అందజేశారు.కార్తీక మాసంలో ఉద్యోగులంతా కాస్త విరామం తీసుకుని కలిసి సరదాగా గడపడం మంచి అనుభవమని ఎంపీడీఓ అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ పరిపాలన అధికారి డి.వి. లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో కిరణ్ వరప్రసాద్, హౌసింగ్ ఏఈ భవ్య తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నాళ్లకుభైరవగుడ గ్రామ రహదారికకు

## మోక్షం హర్షం వ్యక్తం చేస్తున్న గిరిజనులు



**అరకులోయ, నవంబర్ 6 (మనసులోమాట):** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ నియోజకవర్గం డుంబ్రిగూడ మండలం కితలంగి పంచాయతీ సమస్యలపై ఒరబోయిన సుబ్బారావు ప్రత్యేక దృష్టి సారించి గత వైసిపి ప్రభుత్వంలో 60 లక్షల రూపాయలతో పరిశీల జంక్షన్ భైరవగుడ వరకు రోడ్డు మంజూరు అయ్యేలా కృషి చేశారు.దీంతో ఈ రహదారి నిర్మాణ పనులు పూర్తి కావడంతో భైరవగూడ గ్రామానికి చెందిన గిరిజనులు కితలంగి పంచాయతీ సర్పంచ్ ఒరబోయిన సుబ్బారావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా భైరవగూడ గ్రామానికి చెందిన గిరిజనులు మాట్లాడుతూ గతంలో మా గ్రామ రహదారి అత్యంత అధ్వానంగా ఉండడంతో ఈ రహదారిలో ప్రయాణం సాగించాలంటే నరకప్రాయంగా ఉండేది.ఎప్పుడు ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందో అని భయపడవలసి వస్తుండేదని ఇప్పుడు రోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో మా కష్టాలు తీరిందన్నారు.పంచాయతీ పరిధిలో ఏ గ్రామానికి సమస్య వచ్చిన ముందు ఉండి ఆ సమస్య పరిష్కారానికి జిల్లా అధికారులతో,ఐటీడీఏ అధికారులతో నిరంతరం సంప్రదిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న సర్పంచ్ సుబ్బారావుకు కృతజ్ఞతలు తెలుపుతున్నమన్నారు.మా గ్రామ రహదారి నిర్మాణం పూర్తి కావడంతో తమకు ఎంతో ఆనందంగా ఉందని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ ప్రధాన కార్యదర్శులు జి.శ్రీను,రవి, రామ్మూర్తి, గ్రామస్తులు రాంచందర్,జోయో,తదితరులు పాల్గొన్నారు

## స్కేటింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన చైత్రదీపిక

**నర్సీపట్నం నవంబర్ 6 (మనసులో మాట):** విశాఖపట్నంలోని శివాజీపాలెం స్కేటింగ్ రింక్ వద్ద ఈ నెల 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు జరిగిన 37వ రాష్ట్ర స్థాయి ఆర్టిస్టిక్ స్కేటింగ్ పోటీల్లో నర్సీపట్నం క్రీడాకారిణి పి.చైత్ర దీపిక అద్భుత ప్రతిభ కనబరిచింది. 15-18 ఏళ్ల గ్రూప్ ఈవెంట్స్ (పెయిర్, కపుల్, షో గ్రూప్) విభాగాల్లో వరుస విజయాలు నమోదు చేసి మూడు పతకాలను సాధించింది. ఈ విజయంతో ఆమె 63వ జాతీయస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైంది. గతంలో 30వ రాష్ట్ర స్థాయి పోటీల నుంచి పాల్గొంటున్న చైత్ర దీపిక, వరుసగా పతకాలు సాధిస్తూ స్థానికులకు, స్నేహితులకు, కుటుంబ సభ్యులకు, ప్రవాసాంధ్రులకు గర్వకారణంగా నిలుస్తోంది. తాజా పతకాలతో కలిపి చైత్ర దీపిక ఇప్పటివరకు మొత్తం 57




పతకాలను సాధించడం విశేషం.

## వరహాపురం గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

**చీడికాడ, నవంబర్ 6, (మనసులో మాట):** మండలంలోని వరావరాహాపురం వరహాపురం గ్రామంలో వై.ఎస్.ఆర్.సి.పి.కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైసీపీ కన్వీనర్ గొల్లవిల్లి రాజుబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్ కాలేజీలును కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం చూడడం తగదన్నారు మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గ్రామస్తుల నుండి సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ధర్మ శెట్టి స్వాతి కొండబాబు వైసిపి నాయకులు అప్పలనాయుడు



మిస్కాఅప్పారావు గ్రామ కార్యకర్తలు, నాయకులు, వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేదలకు "కోటి" భరోసా



**నర్సీపట్నం: నవంబర్ 6 (మనసులో మాట):** కూటమి ప్రభుత్వం ప్రజాసేవయే పరమావధిగా పనిచేస్తోందని, ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తోందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో అనారోగ్యం మరియు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారికి అండగా నిలిచే క్రమంలో, ఇప్పటివరకు 102 మంది లబ్ధిదారులకు సుమారు ఒక కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించగలిగామని ఆయన వెల్లడించారు.గురువారం నర్సీపట్నంలోని స్పీకర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, ఆయన నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ ఒక్కరోజే 11 మంది లబ్ధిదారులకు రూ. 5,47,527/- (ఐదు లక్షల నలభై ఏడు వేల ఐదు వందల ఇరవై ఏడు రూపాయలు) విలువైన చెక్కులను స్పీకర్ స్వయంగా అందజేశారు. ఈ లబ్ధిదారులలో నర్సీపట్నం మున్సిపాలిటీ నుండి ఇద్దరు, రూరల్ మండలం నుండి ఇద్దరు, మాకవరపాలెం మండలం నుండి ముగ్గురు, నాతవరం మండలం నుండి నలుగురు ఉన్నారు.ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, "అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందించడమే మా లక్ష్యం. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయనిధి ఫలాలు అందేలా వ్యక్తిగత చొరవ తీసుకుంటాను" అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, మాకవరపాలెం, నాతవరం మండలాల పార్టీ అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు, నందిపల్లి వెంకటరమణ, ఇతర ముఖ్య నాయకులు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## గవరపాలెం గర్ల్స్ హైస్కూల్ లో పాడైన ఆర్వో ప్లాంట్



అనకాపల్లి, నవంబర్ 6 (మనసు లో మాట): అనకాపల్లి గవరపాలెం గర్ల్స్ హైస్కూల్ లో ఆర్వో ప్లాంట్ పాడవడంతో మంచినీళ్ల కి విద్యార్థులు ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడింది. అలాగే సరైన డైనింగ్ హాల్ లేకపోవడం తో ఆరుబయట భోజనాలు చేయవలసి వస్తుంది. ఇలా అనేక సమస్యలతో సతమతమవుతున్న పరిస్థితులను జివిఎంసి 80 వ వార్డు టిడిపి ఇంచార్జి బి.ఎస్.ఎం.కె జోగినాయుడు దృష్టి కి విద్య కమిటీ చైర్మన్ తేలు లక్ష్మి తీసుకెళ్ళడంతో కూటమి నాయకులు స్వయంగా సమస్యలన్నీ గురువారం పరిశీలించడం జరిగింది. అనకాపల్లి శాసనసభ్యులు, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ , పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ , రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్,అనకాపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ, అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బీమరశెట్టి రాంకీ లకు సమస్యలన్నీ వివరించి త్వరలో పరిష్కారం అయ్యే దిశగా చర్యలు చేపడతామని జోగినాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బుద్ద శ్రీనివాసరావు, విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

**నర్సీపట్నం: నవంబర్ 6 (మనసులో మాట):** నర్సీపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (తురకబడి) ప్రాంగణంలో రోటరీ క్లబ్ సౌజన్యంతో సుమారు రెండు లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ చింతకాయల విజయ్ గురువారం లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ, విద్యార్థులకు ఆరోగ్యకరమైన శుద్ధ జలాన్ని అందించిన రోటరీ క్లబ్ ప్రతినిధులను మనస్ఫూర్తిగా అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. మొబైల్ ఫోన్లలో అనవసరమైన వీడియోలకు బదులుగా, విజ్ఞానాన్ని పెంచే అవసరమైన వీడియోలు చూడాలని విద్యార్థులకు హితవు పలికారు. పాఠశాల విద్యార్థులకు ఆట స్థలాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదన సిద్ధం చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే, విద్యార్థులకు భోజన వసతి కోసం ప్రత్యేకంగా షెడ్ ఏర్పాటు చేసేందుకు తన సంసిద్ధత వ్యక్తం చేశారు.అనంతరం, వాటర్ ప్లాంట్ దాతలైన శ్రీ దంగేటి సత్యనారాయణమూర్తి, వెంకటేశ్వరరావు గార్లను చింతకాయల విజయ్ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అల్లు



అప్పారావు, చైర్మన్ శ్రీమతి బాడ స్వప్న, ఎంఈఓ నాగేంద్ర, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ జంపన నాగేంద్ర రాజు, క్లబ్ అధ్యక్షులు ఎల్లమెల్లి శ్రీనివాసరావు, వార్డ్ ఇన్‌చార్జిలు, పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చీడికాడ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డి.ఎస్.పి

డి. ఎస్ పి , వార్షిక తనిఖీలో బాగంగా చీడికాడ పోలీస్ స్టేషన్ ను గురువారం సందర్శించి , కేసుల వివరాలను రికార్డులను పరిశిలించి అన్ని సక్రమంగానే యున్నవని, పోలీస్ స్టేషన్ పని తీరు సక్రమంగానే ఉన్నదని ఎస్ ఐ ను సిబ్బందిని అబినందించి , పెండింగ్ లో యున్న కేసులు త్వరగా పూర్తి చేయమని ఎస్ ఐ సూచనలు ఇచ్చారు. అలాగే ఎస్ ఐకు గంజాయి రవాణా , గంజాయి నిందితుల కదలిక పై సమాచారం తెలుసు కొని గంజాయి కేసులు నమోదు చేయమని అలవాటు పడిన గంజాయి నేరస్తులను గుర్తించి వారి పై పి ఐ టి ఎన్ డి పి ఎస్ కేసులను నమోదు చేయాలనీ సూచించినారు. సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకోనినారు. మండలంలో యున్న మహిళా పోలీస్ లతో మాట్లాడి మహిళా ,మైనర్ బాలికల పట్ల జరుగు చున్న చట్ట వ్యతిరేక చర్యలు గురించి గ్రామాలలో అవగాహన కల్పించమని ,శక్తీ యాప్స్ అదికంగా డౌన్ లోడ్ చేసి శక్తీ వారియర్స్ గ్రూప్స్ ఏర్పాటు చేయమని తెలిపినారు, ఈ కార్యక్రమంలో కె. కోటపాడు సి ఐ పి.పైడిపు నాయుడు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
శుక్రవారం 7 నవంబర్ 2025






# ఆడియో లీకులతో రచ్చ రచ్చ..

- టీడీపీలో గందరగోళం
- ఎమ్మెల్యే వాసు నోరు మెదపరేం?
- దందాల సంస్కృతిని ప్రోత్సహిస్తున్నారా?
- పార్టీకి కళంకం తెచ్చేవారిని వెనకేసుకు వస్తున్నారా..
- ఇలా అయితే టీడీపీపై ప్రజలకు నమ్మకం, విశ్వాసం సన్నగిల్లదా..
- మరోవైపు ప్రతిపక్ష వైసీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన మాట్లాడకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటి?

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 6:** రాష్ట్రంలో కల్తీ లిక్కర్ మాఫియాపై, ఆ మాఫియాకు వత్తాసు పలికిన బడా నేతలు ఎంతటి వారైనా ఏరిపారేసే పనిలో సీఎం చంద్రబాబు నాయుడు నిమగ్నమై ఉంటే..రాజమహేంద్రవరంలో మాత్రం టీడీపీ నేతలే లిక్కర్ సిండికేట్ తో చేతులు కలిపినట్టు అభియోగాలు రాజ్యమేలడం చర్చనీయాంశంగా మారింది. సామాజిక మాధ్యమాలలో, పత్రికలలో పుంఖాను పుంఖాలుగా వార్తా కథనాలు వస్తున్నా టీడీపీ నేత, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ఎందుకు మౌనం వహిస్తున్నారనేది సమాధానం లేని ప్రశ్న. ఇటీవల లిక్కర్ సిండికేట్ తో టీడీపీకి చెందిన ద్వితీయ శ్రేణి నేతలు బేరసారాలు చేసినట్టు ఆడియోలు లీకయ్యాయి. రాజమండ్రి నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు మాట్లాడినట్టు ఒక ఆడియో, ఆ తరువాత టీడీపీ మాజీ కార్పొరేటర్ కిలపర్తి శ్రీనివాస్ మాట్లాడినట్టు ఆడియో లీకయింది. ఈ ఇద్దరు నేతలూ నేరుగా లిక్కర్ సిండికేట్లతో మాట్లాడిన ఆడియోలేనని ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ మీడియా సమావేశం నిర్వహించి మరీ ఆరోపించారు. అయితే ఈ ఆడియో ఫేక్ అని..తామసలు మాట్లాడలేదని టీడీపీ నేతలు మజ్జి రాంబాబు, కిలపర్తి శ్రీనివాస్ ఖండించారు. ఏఐ ఆడియోలని చెబుతున్నారు. తమపై బురద జల్లడానికి ప్రతిపక్ష వైసీపీ ఇటువంటి దిగజారుడు చర్యలకు దిగుతోందని ధ్వజమెత్తారు. కాకపోతే ఈ ఆడియోల లీకుల వ్యవహారం తూర్పు గోదావరి జిల్లాలో రాజకీయంగా తీవ్ర దుమారాన్నే రేకెత్తిస్తోంది. తీవ్ర చర్చకు దారితీసింది. ఇది టీడీపీకి కళంకమే. ఇంత రాద్ధాంతం జరుగుతున్నా రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకోకపోవడం ప్రజల్లో పలు అనుమానాలకు తావిస్తోంది. మీడియా ప్రశ్నించినా..టేకిట్ ఈజీ అన్నట్టు సమాధానం చెబుతున్నారు. తనకు ఏది నిజమో, ఏది అబద్ధమో తెలియడం లేదని, ఫేక్ ఆడియోలని అంటున్నారు అంటూ తప్పించుకునే ప్రయత్నం చేయటం చూస్తుంటే.. నిజంగా ఎమ్మెల్యే వాసుకు తెలియదా, ఎమ్మెల్యేకు తెలియకుండా ద్వితీయ శ్రేణి నాయకులు గోప్యంగా వ్యవహారాలు చక్కబెట్టేస్తున్నారా..అనే ప్రశ్నలు అందరిలోనూ కలుగుతున్నాయి.

ఇటీవల జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' సినిమా రిలీజ్ కు ముందు జరిగిన వివాదంలో రాజమండ్రి నియోజకవర్గ జనసేన ఇన్చార్జి అత్తి సత్యనారాయణ పేరు ప్రస్తావనకు రావడంతో సదరు నాయకుడిని నిర్దాక్షిణ్యంగా పార్టీకి దూరం పెట్టారు. ఆ తరువాత అత్తి సత్యనారాయణ ప్రమేయం లేదని తెలిసి మళ్ళా పవన్ కళ్యాణ్ జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఇది నిబద్ధత. ఇది క్రమశిక్షణ. అప్పుడే పార్టీకీ, ఆ నేతకూ గౌరవం ఉంటుంది. ప్రస్తుతం రాజమహేంద్రవరం నగర నియోజకవర్గ టీడీపీలో ఇద్దరు నేతల వల్ల మొత్తం ఆ పార్టీకి తీరని నష్టం కలుగుతోంది. ఆడియో లీకుల వ్యవహారంపై ఎమ్మెల్యే వాసు వెనువెంటనే స్పందించాలి. ప్రతిపక్షానికి ఎటువంటి అవకాశం ఇవ్వకూడదు. ప్రస్తుతం నిందారోపణలు ఎదుర్కొంటున్న నేతలిద్దరూ..తమ ప్రమేయం లేదని నిరూపించుకోవాలి. అంత వరకూ టీడీపీకి దూరంగా ఉంచేలా ఎమ్మెల్యే వాసు చర్యలు తీసుకుంటే ప్రజలంతా హర్షించేవారు. అలా కాకుండా.. వారిని వెనకేసుకు వచ్చేలా మాట్లాడటాన్ని ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే తీరుని తప్పుపడుతున్నారు. ఆడియోలో మాట్లాడింది తమ పార్టీ వారేనా, లేక మరొకరా..ఫేక్ ఆడియోలా, ఏఐ ఆధారంగా రూపొందినవా.. వీటన్నిటిపై సమగ్ర దర్యాప్తునకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఉపక్రమిస్తే బాగుండేది. నిజంగా అవి ఫేక్ వీడియోలే అయితే.. వీటిని సృష్టించింది ఎవరో అధికారంలో ఉన్న నాయకులు కనిపెట్టడం పెద్ద కష్టమేమీ కాదు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో మరొకరు ఇటువంటి చర్యలు తీసుకోవడానికి ప్రయత్నించరు. ఇది కావాలని వైసీపీ నేత భరత్ చేస్తున్న దుష్ప్రచారం అని ఆరోపిస్తున్న టీడీపీ నేతలు..సాక్ష్యాలతో సహా నిగ్గు తేలిస్తే బాగుంటుంది. అవి ఫేక్ వీడియోలు అయితే తమ పార్టీ పరువును మంటగలిపేస్తున్న వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చు. ఆకతాయిల ఆట కట్టించవచ్చు. కనీసం అటువంటి నిర్ణయం కూడా ఎందుకు తీసుకోవటం లేదో తెలియదు. ఎమ్మెల్యే వాసు ఇటువంటి నిర్ణయాలను తీసుకోకపోవడం వల్ల టీడీపీలోనే చాలామంది అసంతృప్తి స్వరాలు వినిపిస్తున్నారు. అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేసినట్టు తెలుస్తోంది. టీడీపీ అధినాయకత్వం ఇటువంటి చర్యలను ఏ మాత్రం ఉపేక్షించదనేది అందరికీ తెలిసిన విషయమే. సీఎం చంద్రబాబు దృష్టికి వెళితే 'ఏమి తమాషాగా ఉందా' అని కన్నెర్రజేస్తారు. చర్యలూ అంతే కఠినంగా ఉంటాయి. ఇప్పటికే టీడీపీ క్రియాశీలక నేత బర్ల బాబూరావు పలు ఆరోపణలు చేశారు. మద్యం సిండికేట్ తో నిజంగానే టీడీపీ నేతలు మాట్లాడకపోతే..బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. మజ్జి రాంబాబు, కిలపర్తి శ్రీనివాస్ వల్ల టీడీపీ అప్రతిష్టపాలవుతోందని మండిపడ్డారు. మద్యం సిండికేట్ తో టీడీపీ నేతలు మజ్జి, కిలపర్తి మాట్లాడారనేది బర్ల అభిప్రాయం. ఆడియోల ద్వారా రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోవడంతో ఇప్పుడు బుకాయిస్తున్నారని, మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని బర్ల బాబూరావు మండిపడ్డారు. లిక్కర్ సిండికేట్ తో దందాల పర్వానికి టీడీపీ నేతలు తెరలేపడం సిగ్గుచేటన్నారు.

**వైసీపీ జిల్లా అధ్యక్షుడు స్పందించకపోవడానికి కారణం ఏమిటి..?**

చీటికీ మాటికీ కూటమి పాలనపైనా, సీఎం చంద్రబాబు నిర్ణయాలపైనా విమర్శలు గుప్పించే మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాల కృష్ణ..ఆడియో లీక్ ల వ్యవహారంపై పెద్దగా స్పందించకపోవడం గమనార్హం. రాజమహేంద్రవరం లో ఇసుక మాఫియా వెనుక టీడీపీ నేతల హస్తం ఉందని పదేపదే ఆరోపించే చెల్లుబోయిన..మద్యం సిండికేట్ల వ్యవహారంలో టీడీపీ నేతల పాత్రపై ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు కల్తీ లిక్కర్ వ్యవహారంలో వైసీపీ సీనియర్ నేతలు, మాజీ మంత్రులను దోషులుగా చూపించి అరెస్టులు చేస్తున్న సమయంలో..రాజమహేంద్రవరం టీడీపీ నేతలు ఆడియో లీకుల ద్వారా బయటపడ్డా చెల్లుబోయిన మాట్లాడరేం?..ఎందుకు ఆందోళన చేయటం లేదని ఆ పార్టీ శ్రేణులే బహిరంగంగా ప్రశ్నిస్తున్నారు. మరి వాటికి వైసీపీ జిల్లా రథసారథి చెల్లుబోయిన ఏమి సమాధానం చెబుతారో చూడాలి. మరోవైపు వైసీపీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్..ఆడియో లీకుల వ్యవహారంలో కీలక నేతలపై ఒంటి కాలిపై లేస్తున్నారు. మీడియా సమావేశాలు నిర్వహించి బిగ్ స్క్రీన్ పై ఆడియోలను వినిపించి..వెంటనే ఈ ఇద్దరు నేతలను టీడీపీ నుంచి బహిష్కరించాలని, పోలీసులు అదుపులోకి తీసుకోవాలని డిమాండు చేశారు. అలాగే సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ను ఎమ్మెల్యే పదవి నుంచి సస్పెండ్ చేసి, టీడీపీ నుంచి బహిష్కరించాలని కోరారు. ఆడియోలో ఎవరైతే మాట్లాడినట్టు ఉందో వారిద్దరిపైనా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు, అధికార పార్టీ నేతల వత్తిడి కారణంగా అరెస్టు చేయకపోతే సంబంధిత పోలీసు అధికారులపై ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తానని, అవసరమైతే హైకోర్టును ఆశ్రయిస్తానని మాజీ ఎంపీ భరత్ హెచ్చరించారు. వైసీపీకి చెందిన భరత్ ఇంత తీవ్రంగా పోరాటం చేస్తున్నా..అదే పార్టీకి చెందిన మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షుడు చెల్లుబోయిన ఎందుకు భరత్ కు మద్దతు ఇవ్వలేకపోతున్నారనేది బహిరంగంగా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలో ఎందరో వైసీపీ సీనియర్ నేతలున్నా.. ఇప్పుడెందుకు వారి స్వరాలు మూగబోయాయి. మాట్లాడకుండా ఏ బలమైన శక్తి అడ్డుకుంటోంది..అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించిన వైసీపీ నేతలకు ఇప్పుడు ఏ మొహమాటం వల్ల మాట్లాడటం లేదో తెలియదు. ఇటువంటి అవకాశవాద నేతల కాతణంగానే వైసీపీ బలహీనపడి..నవ్వుల పాలవుతోందనేది నూరు శాతం వాస్తవమని నగర వాసులు వ్యాఖ్యానిస్తున్నారు.

# ఆ లక్షలు.. మీడియా ముసుగులో బొక్కేసింది ఎవరు?

- మద్యం సిండికేట్ ఆరోపణల వెనుక వాస్తవం ఎంత?
- రాజమండ్రి ప్రెస్ క్లబ్ స్పందించదేమి?..
- భుజాలు తడుముకుంటున్న పాత్రికేయులు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 6:** రాజమహేంద్రవరంలో లిక్కర్ సిండికేట్ తో టీడీపీ నేతలు మాట్లాడినట్టు ప్రచారం జరుగుతున్న ఆడియోల లీక్ ప్రస్తుతం ప్రధాన చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు టీడీపీ నేతలలో కలవరపాటు వ్యక్తమవుతోంది. మరో వైపు మీడియా రంగంలో ఉన్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కూడా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఎమ్మెల్యే వాటా, ప్రెస్ వాళ్ళ వాటా, ఎక్సైజ్ అధికారులకు వాటా ఇవ్వాలని ఒక టీడీపీ నేత మద్యం వ్యాపారులతో దందాల కోసం మాట్లాడిన ఆడియో ఒకటి లీక్ అయింది. అదే విధంగా రాజమహేంద్రవరం ప్రెస్ వారికి రూ.4 లక్షలు ఇచ్చామంటూ మద్యం వ్యాపారులు చేసిన వ్యాఖ్యలతో మీడియాలో కొందరు భుజాలు తడుముకుంటున్నారు. వార్నీ..మీడియా ముసుగులో ఆ లక్షలు బొక్కేసింది ఎవర్రా బాబూ అంటూ జుత్తు పీక్కుంటున్నారు. కొందరైతే.. మీడియా పేరుతో ఎవరికి ఆ లక్షలు ఇచ్చారో చెబుతారా..లేకుంటే మీ మద్యం సిండికేట్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తాం అని హెచ్చరిస్తున్నారు. మీరు పొరపాటున అన్నామని మీడియాకు బహిరంగంగా క్షమాపణలు చెబితే సరి..లేదంటే ఎవరికిచ్చారో చెప్పి తీరాలని మద్యం వ్యాపారులపై వత్తిడి తెస్తున్నారు. దీంతో ఎవరి పేరు చెబితే ఏమవుతుందో.. ఆవేశంలో పొరపాటున నోరుజారి ఇలా ఇరుక్కుపోయాం..డబ్బులూ పాయె..పరువూ పాయె..మీడియాకు కోపం తెప్పించి ఇంకేమి పోగొట్టుకుంటామో అనే ఆందోళన మద్యం వ్యాపారుల్లో ఏర్పడిందని అంటున్నారు. ఈ విషయంలో అవసరమైతేనే కానీ ఎవరూ స్పందించవద్దని ఒక పెద్దాయన ఉచిత సలహా కూడా ఇచ్చారట. అయితే తమ వద్ద ఆధారాలు ఉన్నప్పుడు..భయపడటం దేనికి..సమయం సందర్భం వచ్చినప్పుడు 'అన్నీ బయట పెడితే సరి' అని మరో వ్యాపారి సలహా ఇచ్చినట్లు సమాచారం. నెల నెలా జీతాలు మాదిరిగా కొందరికి మద్యం వ్యాపారులు డబ్బులిచ్చేవారనే ఒక ప్రచారమైతే నగరంలో బాగా వైరల్ అవుతోంది. నగరంలో 29 మంది పాత్రికేయులకు నెల నెలా ఇచ్చే వారనే ప్రచారం నగరంలోని ప్రజలను విస్మయానికి గురిచేసింది. ఇటు మీడియా ప్రతినిధులు కూడా 'వామ్మో..మనకు తెలియదే..' అని చెవులు కొరుక్కుంటున్నారు. ఆ జాబితా ఎవరి దగ్గర ఉంది..అందులో ఎవరి పేర్లు ఉన్నాయో తెలుసుకోవాలని ఆరాటం మరి కొందరి జర్నలిస్టుల్లో కనిపిస్తోంది. ఏతావాతా ఏంటంటే..మీడియాను లక్ష్యంగా చేసుకుని మద్యం సిండికేట్లు, మరో వైపు టీడీపీ నేతలలో కొందరు నవ్వుల పాల్జేసేలా ఆరోపణలు, అపనిందలు వేస్తున్నా ఘనత వహించిన రాజమండ్రి ప్రెస్ క్లబ్ బాధ్యులు ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదు. బకెట్ల కొద్దీ బురద తీసుకొచ్చి జర్నలిస్టులపై పోస్తున్నా..మౌనంగా ఉండటం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా రాజమండ్రి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు నోరు విప్పాలి..ప్రశ్నించాలని పలువురు పాత్రికేయులు కోరుతున్నారు. దీనిపై ప్రెస్ క్లబ్ స్పందించకుంటే నేరుగా జిల్లా కలెక్టర్, ఎస్పీలను కలిసి ఫిర్యాదు చేయడానికి సిద్ధంగా ఉన్నామని నగరంలోని కొందరు పాత్రికేయులు చెబుతున్నారు. పరిస్థితి చూస్తే..కడుపునిండా బొక్కేసి కలుగులో దాంకొన్న పందికొక్కులను పొగ పెట్టి బయటకు లాగే వరకూ జర్నలిస్టులు విశ్రమించేటట్టు లేరు. వీరి ప్రయత్నం ఎంత వరకూ సక్సెస్ అవుతుందో చూడాలి.



## ఖచ్చితత్వంతో కూడిన ఓటర్ల జాబితా రూపొందిస్తున్నాం

**ఏలూరు (మనసులో మాట) నవంబర్ 6:** ఏలూరు జిల్లాలో ఖచ్చితత్వంతో కూడిన ఓటర్ల జాబితా రూపొందిస్తున్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ కి తెలిపారు. ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో వలసలు, ఒకటి కంటే ఎక్కువ ప్రదేశాలలో ఓటర్లు నమోదు, చనిపోయిన ఓటర్లను తొలగించకపోవడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం, వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటుచేసి, వారి సూచనలు, ఫిర్యాదులను తీసుకుని ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ కు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలని, ఫారం-7 దరఖాస్తు పరిష్కారానికి క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి ధృవీకరించు కోవాలన్నారు. ఎన్నికల ఫోటో ఓటరు గుర్తింపు కార్డులను నూరుశాతం పంపిణీకి చర్యలు తీసుకోవా లన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ప్రభృతులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఆర్‌పై ప్రత్యేక శ్రద్ధ

- పెండింగ్ ఫారాల పరిష్కారం పై తక్షణ చర్యలు
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 6:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 కార్యక్రమం క్రమంలో ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయడం, పెండింగ్ ఫారాలను త్వరితగతిన పరిష్కరించడం, ఓటర్ల మ్యాపింగ్, బీఎల్ఓ గుర్తింపు కార్డుల పంపిణీ వంటి కీలక దశలు సమర్థవంతంగా కొనసాగుతున్నాయని తూర్పు గోదావరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కీర్తి చేకూరి తెలియజేశారు. గురువారం ఆంధ్రప్రదేశ్ ముఖ్య ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో వెలగపూడి నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో తూర్పు గోదావరి జిల్లా నుండి జాయింట్ కలెక్టర్ వై మేఘ స్వరూప్, డీఆర్వో టీ సీతారామ మూర్తి తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి.. ఈ సంవత్సరం జనవరి 6 నుండి నవంబరు 6 వరకు జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓటరు నమోదు ఫారాల ప్రాసెసింగ్ వివరాలను వివరించారు. కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ జిల్లాలో ఫారం 6, 7, 8 లకు సంబంధించి మొత్తం 20,344 ఫారాలు స్వీకరించగా, 20,114 ఫారాలు పరిష్కరించడం జరిగిందన్నారు. ఇంకా 230 ఫారాలు వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. వీటిలో అనపర్తి 30, రాజానగరం 26, రాజమహేంద్రవరం సిటీ 28, రాజమహేంద్రవరం రూరల్ 55, కోవ్వూరు (ఎస్సీ) 18, నిడదవోలు 39, గోపాలపురం (ఎస్సీ) 34 ఫారాలు ఉన్నట్లు వివరించారు. బీఎల్ఓ, ఏఈఆర్వో , ఈఆర్వో స్థాయిల్లో తుది పరిశీలన జరుగుతుండగా చిరునామా ధృవీకరణ, పత్రాల లోపం వంటి కారణాలతో కొంత ఆలస్యం జరుగుతోందని చెప్పారు. వాటి నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయడం ద్వారా పెండింగ్ ఫారాలు పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నవంబర్ 6 నాటికి "బుక్ ఏ కాల్ విత్ బీఎల్ఓ" సేవకు సంబంధించిన ఓటర్ల కు అవగాహనా కల్పించడం జరుగుతోందని వెల్లడించారు. జిల్లాలో ఇప్పటి వరకు 65 అభ్యర్థనలు స్వీకరించగా, 40 ప్రత్యుత్తరం ఇచ్చినట్లు, మిగిలిన 24 అభ్యర్థనలు పెండింగ్‌లో ఉన్నాయని, ఒకరు అందుబాటులో లేరని కలెక్టర్ వివరించారు. రాజమహేంద్రవరం రూరల్‌లో అత్యధికంగా 14 పెండింగ్ అభ్యర్థనలు, రాజానగరం 6, రాజమహేంద్రవరం సిటీ 3, కోవ్వూరు (ఎస్సీ)లో ఒక్క అభ్యర్థన పెండింగ్‌గా ఉందని వివరించారు. అనపర్తి, నిడదవోలు, గోపాలపురం (ఎస్సీ) నియోజకవర్గాల్లో అన్ని అభ్యర్థనలు పరిష్కరించబడ్డాయని తెలిపారు. బీఎల్ఓల స్పందన స్థాయిని మెరుగుపరచాలని, పెండింగ్ కేసులను తక్షణం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామ మూర్తి, ఎలక్షన్, కో ఆర్డినేషన్ సూపరింటెండెంట్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక సమగ్ర సవరణకు అధికారులు సన్నద్ధం కావాలి

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి -**

**కాకినాడ (మనసులో మాట), నవంబరు 6:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ సమ్మరీ రివిజన్-ఎస్ఐఆర్) ప్రక్రియపై పూర్తిస్థాయి అవగాహన పెంపొందించుకొని పూర్తి సన్నద్ధతతో ఉండాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు సూచించారు. గురువారం రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) వివేక్ యాదవ్.. వెలగపూడి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కాకినాడ తన క్యాంపు కార్యాలయం నుంచి హాజరైయ్యారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1950లోని కీలక సెక్షన్లు, ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రాధాన్యత, గత ఎస్ఐఆర్ (2002), సమగ్ర సవరణ ప్రక్రియలో భాగస్వామ్య పక్షాలు, బూత్ లెవెల్ అధికారి (బీఎల్వో), బూత్ లెవెల్ ఏజెంట్ (బీఎల్ఏ), ఈఆర్వోలు, ఏఈఆర్వోలు తదితరుల పాత్ర, ఎన్యూమరేషన్ ఫారాలు (ఈఎఫ్), ఇంటింటి సందర్శన, పరిశీలన తదితర అంశాలతో పాటు రాజకీయ పార్టీల భాగస్వామ్యం గురించి సీఈవో వివేక్ యాదవ్.. జిల్లాల కలెక్టర్లకు వివరించారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. సన్నద్ధతలో భాగంగా ఎస్ఐఆర్ ప్రక్రియలోని ముఖ్య దశలపై అధికారులు పూర్తిస్థాయి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. కాకినాడ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం చేసేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. వివిధ ఫారాల పరిష్కారం, ఎపిక్ కార్డుల జారీ తదితర అంశాలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ కేపీ సుధాకర్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు ఎన్నికల డీటీ ఎం.జగన్నాథం, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పన్నుల బకాయిలు వసూలు చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలి..

**పారిశుద్ధ్యంపై అధికారులు విధిగా తనిఖీ చేయాలన్న ఎమ్మెల్యే గోరంట్ల**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 6:** గ్రామాల్లో పన్నుల బకాయిలు వసూలు చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని, పారిశుద్ధ్యం పై అధికారులు విధిగా తనిఖీ చేయాలని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. గురువారం ఉదయం గోరంట్ల కార్యాలయంలో ఎంపీపీ వెలుగుబంటి సత్య ప్రసాద్, ఎంపీడీఓ కే రమేష్, కడియం మండలం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల పంచాయతీలు వారీగా ప్రతి పంచాయతీలో వసూలు చేయవలసిన బకాయిల వివరాలు, ఖర్చులు, ఇతర అంశాలపై సమీక్ష నిర్వహించారు. కడియం మండలంలోని పంచాయతీల్లో వసూలు చేయవలసిన బకాయిలు పెద్ద మొత్తంలో ఉన్నాయని, అధికారులు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి నెల జీతాలు సక్రమంగా సమయానికి అందించాలని తెలిపారు. కడియం మండలంలోని గ్రామాల్లో ఇప్పటి వరకు వేసిన సీసీ రోడ్లు, డ్రెయినేజీలు వాటికి చెల్లించిన బిల్లులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామాల్లో అత్యవసరంగా పూర్తి చేయవలసిన పనులకు అంచనాలు సిద్ధం చేయాలని, ప్రజల అభీష్టం మేరకు రోడ్లు, డ్రెయినేజీలు పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, త్రాగునీరు అందించే విషయంలో సమస్యలు లేకుండా చూడాలని ఎంపీపీ ప్రసాద్, ఎంపీడీవో కే రమేష్ అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు.

# మా ఎంపీ ఎక్కడ?!

**- ఎంపీ కార్యాలయానికి 'టు లెట్' బోర్డు తగిలిస్తాం**

**- ఏపీ ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షుడు జేటీ రామారావు**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 6:** రాజమహేంద్రవరం ఎంపీ కార్యాలయం అద్దెకు ఇచ్చేస్తారా?, త్వరలో ఆ కార్యాలయానికి 'టు లెట్ బోర్డు' (అద్దెకు ఇవ్వబడును) తగిలించబోతున్నారా?.. ఈ ప్రశ్నలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఏపీ ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షుడు జేటీ రామారావు అవునని సమాధానం ఇస్తున్నారు. ఈ ప్రశ్నలు ఒకింత విచిత్రంగా, ఆశ్చర్యంగా ఉన్నా..కాంగ్రెస్ పార్టీ మాత్రం 'ఏమీ ఆశ్చర్యం అక్కర్లేదు'..అని వివరణ ఇస్తోంది. ఎంపీ పురందేశ్వరి రాజమహేంద్రవరం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఎప్పుడో కానీ కనిపించినప్పుడు, ప్రజల సమస్యలను పట్టించుకోనప్పుడు.. ఇక ఆమె కార్యాలయం ఉన్నా ఒకటే, లేకున్నా ఒకటే అంటున్నారు కాంగ్రెస్ నేత జేటీ రామారావు. రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి చౌదరి నియోజకవర్గంలో కనబడటం లేదని, ఆమెకు రాజమహేంద్రవరం కన్నా అమెరికా మీదే ప్రేమ ఎక్కువ..త్వరలో ఆమె కార్యాలయానికి 'టు లెట్ బోర్డు' తగిలిస్తామని చెబుతున్నారు. ఎంపీ పురందేశ్వరి ఇక్కడి ప్రజలకు పూర్తిగా కనిపించడం మానేశారని, మొన్న మొంథా తుపాను కారణంగా రాజమహేంద్రవరం లోక్ సభ నియోజకవర్గ పరిధిలో ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడితే కనీసం ఎలా ఉన్నారని 'ఓటర్లను' పలకరించడానికి కూడా ఆమెకు సమయం లేకపోవడం బాధాకరమని అన్నారు. ఈ ఓటర్లే ఆమెను ఎంపీగా గెలిపించారు..ఇప్పుడు ఆ ఓటర్లు కష్టాలలో, నష్టాలలో ఉంటే ఒక ప్రజాప్రతినిధిగా పరామర్శించడానికి ఆమెకు మనసు రావడం లేదా అని జేటీ రామారావు సూటిగా ప్రశ్నిస్తున్నారు. తుపాను వల్ల పంటలు నష్టం, చెట్లు నేల కూలాయి, ఒక మహిళ తాటి చెట్టు విరిగి మీదపడి మృతిచెందింది.., విద్యుత్తు సమస్యలు, రహదారులు ధ్వంసం, అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా రైతులు తీవ్రంగా నష్టపోయి కన్నీరు మున్నీరుగా విలపిస్తుంటే..ఎంపీ పురందేశ్వరి ఎక్కడ అని జేటీ రామారావు ప్రశ్నిస్తున్నారు. ఈ విపత్తు సమయంలో 'నేనున్నానని' ప్రజలకు భరోసా ఇవ్వని ఎంపీ పత్తా లేరని, ఆమె కార్యాలయం కూడా మూసే ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలను ఓట్లు అడిగేటప్పుడు చూపించిన ప్రేమ, ప్రకృతి వైపరీత్యాల సంభవించినప్పుడు అసలు కనిపించకపోవడం..ప్రజాస్వామ్యానికి తీరని అవమానం అన్నారు. నగరంలో అభివృద్ధి ఆగిపోయిందని, ప్రభుత్వం వద్ద నిధుల కోసం లాబీయింగ్ లేకుండా, ఏ ప్రాజెక్టుకూ ఫాలోఅప్ లేకుండా.. ఎంపీ పాత్ర పూర్తిగా జీరోగా మారిందని జేటీ రామారావు అంటున్నారు. ఈ మేరకు రామారావు గురువారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. మొంథా తుపాను సమయంలో ఎంపీగా మీ స్పందన ఎక్కడ?, తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఎందుకు పర్యటించలేదు?, డిజాస్టర్ రిలీఫ్ కోసం డిమాండు ఎందుకు చేయడం లేదు?, ప్రజల కోసం ఢిల్లీకి ఎందుకు వెళ్ళలేదని ప్రశ్నించారు. ప్రజల సమస్యలు పట్టించుకునే నాయకత్వం కావాలి కానీ..గోస్ట్ నాయకత్వం వద్దన్నారు. అందుకే ఎంపీ కార్యాలయం అద్దెకు ఇవ్వబడును అని బోర్డు తగిలిస్తామని జేటీ రామారావు ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

**షరతులు వర్తిస్తాయి..**

ఎంపీ కార్యాలయం అద్దెకు ఇవ్వబడుతుందని కాంగ్రెస్ వినూత్న నిరసనలో..ఆసక్తికర షరతులు కూడా పెట్టారు. కనీసం అయిదు సంవత్సరాలు ఉండగలిగే వారికి మాత్రమే ఈ ఎంపీ కార్యాలయం అద్దెకు ఇస్తారట. అలాగే పని వారిని, వాచ్ మెన్ ని, డ్రైవర్లను..మీ ఊరి వారినే తెచ్చుకోవాలి. వరండా రోజూ కడిగి ముగ్గు పెట్టాలి. బయటి వారు (నాన్ లోకల్) ఎవరూ ఎప్పుడూ రాకూడదు. మరీ ముఖ్యంగా బ్రోకర్లు..అంటూ ఒక బోర్డు పెట్టక తప్పదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జేటీ రామారావు హెచ్చరించారు. జేటీ ఆవేదన కాస్త విచిత్రంగా, చదవడానికి హాస్యంగా ఉన్నా..ఇది ప్రజల మనసులో మాట కూడా. సాక్షాత్తూ సీఎం చంద్రబాబు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు పర్యటించారు. కానీ ఇప్పటి వరకు రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఎక్కడా పర్యటించలేదు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల కష్టాలు చూడలేదు. ఏమి ఎంపీ.. మిమ్మల్ని నమ్మి ఓటేసినందుకు సిగ్గుపడుతున్నాం.. మాకు మా బాగా బుద్ధి చెప్పారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి ఎంపీ పురందేశ్వరి స్పందన ఎలా ఉంటుందో.

**TO LET**

MP గారి కార్యాలయం అద్దెకి ఇవ్వబడును
**గమనిక: కనీసం ఐదు సంవత్సరాలు ఉండగలిగే వారు మాత్రమే సంప్రదించగలరు**
**- అలాగే పని వారిని వాచ్ మెన్ ని, డ్రైవర్లను, మీ ఊరి వారినే తెచ్చుకోగలరు.**
**వరండా రోజు కడిగి ముగ్గు వేయవలెను/**
**బయటి వారు ఎవరూ ఎప్పుడూ రాకూడదు.**
(Brokers Excuse)
Cont : **89191 68339**

## ఉపాధి పనుల గుర్తింపును వేగవంతం చేయాలి



**కాజులూరు (మనసులో మాట) నవంబర్ 6..** ఉపాధి కూలీలకు ఉపాధి కల్పించే నిమిత్తం గ్రామాలలో గల ఉపాధి పనులను గుర్తించాలని ఎంపీడీవో జే రాంబాబు కోరారు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్ఆర్ఈజీఎస్ క్షేత్ర సహాయకులకు ఉపాధి పనులు గుర్తింపులో తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు ఈ సందర్భంగా ఎంపీడీవో రాంబాబు మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వ భూములు, పంట కాలువలు మురుగుకాలువలు ,చెరువులను గుర్తించి నట్లయితే వాటికి ఎంతమంది కూలీల అవసరమో వివరాలు తెలిపినట్లైతే ఉన్నత అధికారులు గుర్తించడం ద్వారా ఉపాధి కూలీలకు పనులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం దేశ అభివృద్ధిలో ఉపాధి అత్యంత ప్రాధాన్యమైన అంశం. నిరుద్యోగం సమాజంలో ఆర్థిక అసమానతను పెంచుతుందనీ, యువతలో నిరాశను కలిగిస్తుందని ఈ నేపథ్యంలో ఉపాధి అవకాశాలను సృష్టించడం మాత్రమే కాకుండా, వాటి గుర్తింపును వేగవంతం చేయడం కూడా అత్యంత అవసరం అన్నారు. ఇప్పటి పరిస్థితుల్లో, అనేక రంగాలలో పనులు లభ్యమవుతున్నప్పటికీ వాటి గురించి సమాచారం ప్రజలకు సమయానికి అందడం లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అయితే ఈ అవగాహన మరింత తగ్గిపోయిందన్నారు .ఉపాధి పనుల గుర్తింపును వేగవంతం చేయడానికి కొన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి పనుల గుర్తింపును వేగవంతం చేయడం వల్ల ఉపాధి కూలీలకు ఆత్మవిశ్వాసం పెరుగుతుందనీ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందనీ, వలసలు తగ్గుతాయని. ప్రతి పౌరుడికి ఉపాధి అవకాశాలు సమానంగా అందే సమాజమే సుస్థిర అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందన్నారు . చాలామంది ఉపాధి కూలీలకు ఈ కేవైసీ నమోదు కాలేదని ఈ కేవైసీ నమోదుకు క్షేత్ర సహాయకులు మరింత వేగవంతంగా పూర్తి చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో ఎపిఓ వెంకటలక్ష్మి ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## బస్సు నడిపేటప్పుడు డ్రైవర్లు ఏకాగ్రతతో ఉండాలి

**జిల్లా ప్రజా రవాణా అధికారి రాఘవ కుమార్**



**అమలాపురం( మనసులో మాట) నవంబరు 6:** ఆర్టీసీ డ్రైవర్లు కదిలే దేవుళ్ళని వారు బస్సులు నడిపేటప్పుడు పూర్తి ఏకాగ్రతతో మానసిక ప్రశాంతత ఉండాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజా రవాణా అధికారి రాఘవకుమార్ పేర్కొన్నారు. గురువారం అమలాపురం ఆర్టీసీ డిపో వద్ద హెవీ డ్రైవింగ్ కళాశాలలో హైయర్ బస్సు డ్రైవర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్టీవో డి శ్రీనివాస్ లు మిఖ్య అతిధిగా పాల్గొని మాట్లటడుతూ డ్రైవర్లు బస్సు నడిపేటప్పుడు పూర్తి ఏకాగ్రతతో ఉండాలని డ్రైవర్ల డ్యూటీకి వెళ్ళినప్పుడు తమ ఫ్యామిలీ ఫోటో ను వారి వద్ద పెట్టుకుంటే ఎంతో బాధ్యతగా బస్సులను డ్రైవ్ చేస్తారని ప్రమాదాలు కూడా జరగని ఆయన అన్నారు. జిల్లాలో నాలుగు డిపోల నుండి 55 మంది డ్రైవర్లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వీరిలో నలుగురు ఉత్తమ డ్రైవర్లకు ప్రశంసా పత్రాలకు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం డిపో మేనేజర్ డిఎల్ఎన్ శర్మ ట్రాఫిక్ ఇంచార్జ్ ప్రతిమకుమారి ఓపిఆర్ఎస్ సూపర్వైజర్ వరహాలబాబు డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యకారుల దీర్ఘకాలిక సమస్యకు చెక్

**ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ - కోలింగాలపేట మత్స్యకారుల్లో ఆనందం**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 6:** గోదావరి గట్టున కోటిలింగాల పేట, అలాగే ఆ సమీపంలో నివాసం ఉంటున్న మత్స్యకారులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న సమస్యకు తాము పరిష్కారం చూపించామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. గోదావరి వరదలు, తుపాను నేపథ్యాల్లో గోదావరి లంకల్లో నివాసం ఉండే మత్స్యకారులను గోదావరి ఒడ్డుకు చేర్చి వారికి పునరావాసం కల్పించి, వారికి భోజన సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ చర్యల్లో భాగమన్నారు. ఈ వరదల నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లకూడదన్న నిషేధాజ్ఞాలతో.. వారిని ఆదుకునేందుకు గోదావరి నదిలో వరద ప్రవాహం తగ్గిన తరువాత సదరు మత్స్యకారులు మళ్లీ లంకల్లోని వారి నివాసాలకు వెళ్లే సమయంలో మత్స్యకారులందరికీ బియ్యం, పంచదార, కందిపప్పు తదితర నిత్యావసర వస్తువులతో పాటు నగదును ప్రభుత్వం తరపున ఇచ్చి పంపించడం జరుగుతోందని తెలిపారు. కాగా గోదావరి గట్టున నగరంలోని కోటిలింగాల పేటలో నివాసం ఉంటున్న మత్స్యకారులు మాత్రం వేటకు వెళ్లని సమయంలో ప్రభుత్వం తరపున తమకు ఎలాంటి సహకారం అందడం లేదని, ఏళ్ల తరబడి తాము ఈ సమస్యను ఎదుర్కొంటున్నట్టు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. వారి సమస్యకు తాము సానుకూలంగా స్పందించి రెవెన్యూ, ఫిషరీస్ శాఖల అధికారులతో మాట్లాడి కోటిలింగాల పేట మత్స్యకారుల సమస్యకు పరిష్కారం చూపించామని తెలిపారు. ఆయా శాఖలను సమన్వయం చేసి 216 మత్స్యకార కుటుంబాలకు వరద నష్టపరిహారం అందేలా చేయడంలో సఫలీకృతులమయ్యామని వివరించారు. ఇకపై ప్రకృతి విపత్త సమయాల్లో లంకల నుంచి వచ్చే మత్స్యకారులతో పాటు కోటిలింగాలపేటలో నివాసం ఉండే మత్స్యకారులకు కూడా వరద సహాయం అందుతుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఏళ్ల తరబడి ఉన్న సమస్యకు తాము పరిష్కారం చూపించడంతో మత్స్యకారులు చాలా ఆనందంగా ఉన్నారని ఎమ్మెల్యే ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




## రోటరీ ఫౌండేషన్‌కు రూ.1 లక్ష విరాళం

**కాకినాడ(మనసులో మాట), నవంబరు 6:** విజయనగరంలో జరిగిన రోటరీ ఫౌండేషన్ సెమినార్ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ కాకినాడ గోల్డెన్ జూబిలీ ఫౌండేషన్ చైర్మన్ డా. ఎస్.సి.హెచ్.ఎస్. రామకృష్ణ ది రోటరీ ఫౌండేషన్ కు రూ. 1లక్ష విరాళం అందజేశారు. ఈ విరాళానికి సంబంధించిన చెక్కును ఆయన డిస్ట్రిక్ట్ గవర్నర్ డా.వై.కళ్యాణ్ చక్రవర్తి,డా.ఎస్వీఎస్ రావుకి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా డా. రామకృష్ణ మాట్లాడుతూ రోటరీ ఫౌండేషన్ విద్య, ఆరోగ్యం, తాగునీటి ప్రాజెక్టులు, శాంతి స్థాపన, మరియు పేదరిక నిర్మూలన వంటి ప్రపంచవ్యాప్త సేవా కార్యక్రమాల్లో అగ్రగామిగా నిలుస్తోంది. ప్రతి రోటేరియన్ తమ సామర్థ్యానికి తగిన విధంగా ఫౌండేషన్‌కు విరాళం అందించి, సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. మన అందరం కలిసి పని చేస్తే ఒక మంచి ప్రపంచం సాధ్యమవుతుంది. ప్రతి విరాళం చిన్నదైనా పెద్దదైన ఎవరి జీవితాన్నో వెలిగించగలదని ఆయన పేర్కొన్నారు.

## చదువు కన్నా.. ప్రాణం ముఖ్యం మిత్రమా !



**కాకినాడ (మనసులో మాట) నవంబరు 6:** మనల్ని చదివించడానికి తల్లిదండ్రులు ఎంత కష్టపడుతున్నారో నీవు చూడలేవు.. కానీ నువ్వు ప్రయోజకుడవైనప్పుడు మీ తల్లిదండ్రులు కళ్ళలో నించి వచ్చే ఆనంద భాష్పాలు మాత్రం చూస్తావు. అలాంటిది క్షణికావేశంలో మనం తీసుకునే నిర్ణయాలలే తల్లి తండ్రుల గుండె కోత వర్ణాతీతమై ఉంటుందని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. కాకినాడ బస్టాండ్ లో ఈరోజు జరిగిన చిన్న సంఘటన చదువుకునే ప్రతి ఒక్కరికి ఉదాహరణగా నిలుస్తుంది. కళాశాలకు సమయం అవుతుందన్న తొందరలో ఓ విద్యార్థి బస్టాండ్ నుంచి కదులుతున్న బస్సును అందుకోబోయే కింద పడిపోతే తీవ్ర గాయాలయ్యాయి. నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ లో గాయాలతో బయటపడ్డాడు అంటే అదృష్టవంతుడు అనే చెప్పాలి. కానీ అందరికీ ఇలా ఉండదు గా.. ఎన్నో ఆశలతో తమ పిల్లలను చదివిస్తారు. కానీ విద్యార్థులు మాత్రం బస్సు లో ప్రయాణం చేసే సమయం లో వేలాడుతూ, ప్రమాదకర రీతిలో ప్రయాణిస్తారు. ఇటువంటి ప్రయాణం మంచిది కాదు. విద్యార్థులు మీరేమి చెస్తున్నా, ఒక్కసారి మీ తల్లి తండ్రుల కోసం ఆలోచించండి.. ప్రాణం కన్నా.. ఏదీ ఎక్కువ కాదు.

## రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎస్.వి.జి. స్కూల్ విద్యార్థులు





**ఆత్రేయపురం (మనసులో మాట) నవంబర్ 6:** స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆత్రేయపురం లో జరిగిన అండర్ 19 విభాగం జిల్లా స్థాయి నెట్ బాల్ పోటీల్లో ఎంపికైన ఊబలంక ఎస్ వి జి పాఠశాల విద్యార్థులు కొప్పిశెట్టి శశాంక్, గుడివాడ తేజస్విని రాష్ట్ర స్థాయి పోటీ లకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కిషోర్ తెలిపారు. విజయవాడ లో ఈనెల 8 న జరగబోవు రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా తరపున పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎంఈ ఓ బి.ప్రసాద రాజు,డైరెక్టర్ రామకృష్ణ, ప్రిన్సిపాల్ కిషోర్, పి ఈ టీ ప్రసాద్ , ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.



## గౌతమి జీవ కారుణ్య సమాజం ఎంతో ప్రతిష్ఠ కలిగినది

**నూతన పాలక మండలి కమిటీని వెల్లడించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 6:** నగరంలోనే గౌతమి జీవ కారుణ్య సమాజం ఎంత ప్రతిష్ఠ కలిగినదని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. సదరు గౌతమి జీవ కారుణ్య సమాజానికి నూతనంగా నియమించబడిన పాలక మండలి నూతన కమిటీని తిలక్ రోడ్డులోని నగర టీడీపీ కార్యాలయంలో గురువారం ఆయన జనసేన పార్టీ నగర అధ్యక్షుడు వై శ్రీనుతో కలిసి వెల్లడించారు. పాలక మండలి చైర్మన్‌గా పార్టీ సీనియర్ నాయకుడు వర్రే శ్రీనివాసరావు, సభ్యులుగా మిస్కా జోగినాయుడు, కందికొండ అనంతరావు, కాళ్లకూరి అనురాధ, పోలాకి శ్రీదేవి, కడియాల శ్రీలత, బొమ్మదేవర సత్య శ్యామల, మన్నే రాజు, పాలిక సత్యనారాయణ, ముమ్మిడి భాగ్యలక్ష్మి, గుత్తుల సంజీవరావులు నియమితులైనట్టు తెలిపారు. దేవదాయ పాలక మండలి కమిటీల్లో ఈ గౌతమి జీవ కారుణ్య సమాజం కమిటీ చాలా కీలకమైనదన్నారు. ఈ సంస్థకు చెందిన ఆస్తులు కానీ, విధి విధానాలు కానీ చాలా ప్రతిష్ఠ కలిగినవన్నారు. అటువంటి ప్రతిష్ఠ కలిగిన దానికి మంచి పాలకవర్గాన్ని కూటమి నాయకులతో కలిసి నియమించడం జరిగిందన్నారు. దీనితో నగరంలో మొత్తంగా 14 కమిటీలను వెల్లడించామని, కొన్ని కమిటీలు ఇప్పటికే ప్రమాణ స్వీకారం చేశాయని, ఈ కమిటీ కూడా త్వరలోనే ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు మంచి సేవ చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. సంస్థ ఆస్తుల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. కూటమి అధికారంలోకి వచ్చేందుకు కష్టపడిన ప్రతి ఒక్కరినీ గుర్తించి పదవులతో సత్కరిస్తున్నట్టు తెలిపారు. ఇప్పుడు కొంతమందికి అవకాశం కల్పిస్తున్నామని, భవిష్యత్తులో మరికొంత మందికి అవకాశం కల్పిస్తామన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్టు కంప్యూటర్ వితరణ

**వెలుగుబంద జడ్పీటీసీ హైస్కూలుకు రూ.39వేలు విలువజేసే కంప్యూటర్ అందజేత**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 6:** స్థానిక గౌతమీ ఘాట్ రాజమండ్రి వర్తకుల స్వచ్ఛంద సేవా సంస్థ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్టు ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా వెలుగుబంద జడ్పీటీసీ హైస్కూలు ఉపాధ్యాయుల అభ్యర్థన మేరకు సుమారు రూ. 39 వేలు విలువ గల కంప్యూటరును ట్రస్టు గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా, డైరక్టర్లు మండవిల్లి వెంకటరాజు (రాజా), లక్కోజు వీరభద్రరావు (లక్కోజీ), సభ్యులు శిఘాకొల్లి సీతారామాంజనేయులు తదితరుల చేతుల మీదుగా స్కూలు హెచ్ఎం వై అగ్నేశ్వరరావు, ఉపాధ్యాయుడు బీ పవన్ కుమార్ కు అందజేశారు.

## సామర్లకోట కెనాల్ రహదారిలో లారీ ఢీకొట్టి వ్యక్తి మృతి




**పెద్దాపురం (మనసులో మాట) నవంబర్ 6:** సామర్లకోట నుండి కాకినాడ వెళ్లే కెనాల్ రహదారిలో వెంకటకృష్ణ రాయపురం సమీపంలో గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. బైక్ మీద వెళుతున్న ఒక వ్యక్తిని వెనుక నుండి లారీ ఢీకొట్టడంతో ప్రమాదం సంబంధించింది. స్పాట్లోనే బైక్ నడుపుతున్న వ్యక్తి మృతి చెందినట్లు స్థానికులు వివరించారు. సామర్లకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్, ట్రాఫిక్ ఎస్ఐ.అడపా గరగారావు తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడకు తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీని, బాధితుడి బైకును కూడా రోడ్డు పక్కన పెట్టారు. మృతి చెందిన వ్యక్తి పిఠాపురం మండలం మల్లం గ్రామానికి సమీపంలో గల గోవిందరాజుపాలెం గ్రామానికి చెందిన సిరికిపల్లి గొల్ల అబ్బాయిగా పోలీసులు గుర్తించారు. బాధిత కుటుంబానికి సమాచారం అందించినట్లు ట్రాఫిక్ ఎస్సై గరగారావు తెలిపారు. కెనాల్ రహదారిలో తరచూ ప్రమాదాలు సంభవించడం పట్ల ప్రజలు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు ప్రమాద ఘటనపై సామర్లకోట పోలీసులు దర్యాప్తును కొనసాగిస్తున్నారు. ఈ రహదారికి తక్షణమే కనీస రిపేర్లు చేపట్టి, ప్రాణ రక్షణ కల్పించాలని ప్రయాణికులు, సమీప గ్రామాల ప్రజలు కోరుతున్నారు.





## ఆసుపత్రి అభివృద్ధి, సిబ్బంది బలోపేతం అంశాలపై చర్చ

### విజయవాడలో డీఎంఈని మర్యాద పూర్వకంగా కలిసిన జీజీహెచ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 6:** తూర్పు గోదావరి జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (జీజీహెచ్) ఇంచార్జి సూపరింటెండెంట్ డాక్టర్ పీవీవీ సత్యనారాయణ గురువారం విజయవాడలోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) కార్యాలయంలో డీఎంఈ డాక్టర్ జీ రఘు నందన రావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి, వైద్య సిబ్బంది బలోపేతం, ఆధునిక పరికరాల అందుబాటు, మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి అంశాలను ఆయన దృష్టికి తీసుకు వెళ్ళారు. ఆసుపత్రిలో సేవల నాణ్యతను మరింత పెంపొం దించేందుకు చేపట్టాల్సిన చర్యలపై సూపరింటెండెంట్ సమగ్ర వివరాలు సమర్పించారు. తూర్పు గోదావరి జిల్లా జీజీహెచ్ ఇంచార్జి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలి సారిగా డీఎంఈను మర్యాద పూర్వకంగా కలిసినట్లు డాక్టర్ పీవీవీ సత్య నారాయణ తెలియజేశారు.

## తోట ఆదిబాబుకి తుమ్మలపల్లి ఘననివాళి



**కిర్లంపూడి (మనసులోమాట) నవంబరు 6:** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటి బాబు మామయ్య తుమ్మలపల్లి రమేష్ బంధువు అయిన తోట ఆది బాబు ఇటీవల స్వర్గస్తులైనారు.అయన స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఈ సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. పరామర్శించిన వారిలో తోట వీరబాబు, తోట వెంకట్రావు, తోట గుర్రాజు, తోట దొరబాబు, మాదారపు వీరబాబు,పులి రంగారావు,మాదారపు చిన్న,తుల్లా రామ్ గోవిందు, రామ్ శ్రీను తదితరులు నివాళులు అర్పించడం జరిగింది.

## ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**రావులపాలెం (మనసులో మాట) నవంబర్ 6:** యువత, మహిళలు పరిశ్రమల స్థాపనలో ముందడుగు వేసి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకోవాలని కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు పిలుపునిచ్చారు. రావులపాలెం శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపంలో జరిగిన ఎంఎస్ఎమ్ఈ, అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పారిశ్రామికా భివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుని కొబ్బరి, అరటి, చేపల ఉత్పత్తుల ఆధారిత అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చు," అని సూచించారు.యువత తమ కాళ్లపై తాము నిలబడాలని, ప్రభుత్వం అందించే ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామీణ యువత, మహిళలు పరిశ్రమలు స్థాపించి తమ కుటుంబ ఆర్థిక స్థితిని బలోపేతం చేసుకోవాలని అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రుణ సదుపాయాలు, శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటే గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో మొదటిసారిగా రావులపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఐపీఓ ప్రారంభించారు, దీని ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై మరింత అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే అన్నారు.ఎంఎస్ఎమ్ఈ, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎమ్ఈ వంటి పథకాల ద్వారా ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి అవసరమైన అన్ని రకాల సహకారం అందిస్తున్నదని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, డిఆర్డిఏ పిడి సాయినాథ్, జయచంద్ర, ఇండస్ట్రియల్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ, ఫిషరీస్ ఏడి వర్ధన్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు, పిఎంఈజీపి జోనల్ మేనేజర్ శ్రీనివాస్,నాబార్డ్ బ్యాంక్ మేనేజర్ స్వామి నాయుడు, ఎంపీడీవో చాగంటి సుబ్రహ్మణ్యం కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత పాల్గొన్నారు.

# రూపు రేఖలు మారనున్న తారకరామ నగర్

- రూ. 9. 4 కోట్లతో చేపట్టనున్న పనులు
- గత పాలకులు పట్టించుకోనందునే ఇన్ని సమస్యలు
- వైసీపీ వాళ్ళు అనాలోచిత నిర్ణయాలతో ఇష్టంవచ్చినట్లు చేశారు
- కూటమి నాయకులు చిత్తశుద్ధితో ప్రతిపాదనలు చేస్తున్నారు
- వైసిపికి, కూటమికి వ్యత్యాసం ప్రజలు గమనించాలి: ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు
- తారకరామ నగర్ సమస్యలపై భరత్ రామ్‌కు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదు
- ఎమ్మెల్యే వాసుకి చెప్పిన వెంటనే స్పందించారు
- మోరంపూడి పై ఓవర్ తెచ్చింది భరత్ కాదు: ఎమ్మెల్సీ సోము వీర్రాజు
- సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి, ఎమ్మెల్సీ సోము శంకుస్థాపన





**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 6:** గత ఐదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన తారకరామ నగర్ ప్రాంతంలో దాదాపు రూ.9 కోట్ల 40 లక్షలతో పనులు చేపట్టబోతున్నట్లు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) తెలిపారు. స్థానిక 1వ వార్డు తారక రామ నగర్ లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో కలిసి గురువారం ఉదయం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ ప్రస్తుతం రూ. 65 లక్షల పనులతో పాటు రూ. 3 కోట్ల 80 లక్షల పనులు రెండు నెలల వ్యవధిలో మొదలు పెట్టబోతున్నామని ఆయన చెప్పారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు ప్రతిపాదించిన రూ. రెండున్నర కోట్ల డ్రెయిన్ పనులు కూడా పూర్తిచేసుకుని ఆ తర్వాత రూ.3.5 కోట్లతో డ్రెయిన్ల నిర్మాణం చేసుకోవాల్సి ఉందని తెలిపారు. ఆరోగ్య రాజమండ్రిలో భాగంగా ఆహ్లాదకర వాతావరణం కల్పించడానికి 30పార్కులు అభివృద్ధి చేస్తున్నామని, అలాగే 1వ వార్డులో కూడా నాలుగు పార్కులు అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. గడచిన వైసీపీ హయాంలో ఎక్కడా కూడా ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టలేదని, కేవలం ఉన్నవి పీకేసి, అక్కర్లేని చోట్ల డివైడర్లు కట్టి ప్రజాధనం దుర్వినియోగం చేశారని ఎమ్మెల్యే వాసు విమర్శించారు. సరైన ఆలోచన విధానం లేకుండా వైసీపీ వాళ్ళు అనాలోచితంగా పనులు చేశారని, అందుకే ఇన్ని సమస్యలు తాండవిస్తున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఒక ప్రణాళికా బద్ధంగా పనులు చేస్తున్నామని అన్నారు. కూటమిలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ శ్రేణులు ఎక్కడికక్కడ పనుల కోసం ప్రతిపాదనలు చేస్తున్నారని, మరి వైసీపీ హయాంలో పనులు చేస్తే ఇన్ని ప్రతిపాదనలు ఎలా వస్తాయని ఎమ్మెల్యే వాసు ప్రశ్నించారు. తారక రామ నగర్ లో ఇన్ని ఇళ్ళు ఉండి, పన్నులు కడుతున్నా సరే గత పాలకులు రోడ్లు, డ్రెయిన్లు, వంటి కనీస సౌకర్యాలు ఎందుకు కల్పించలేక పోయారని ఎమ్మెల్యే వాసు ప్రశ్నించారు. గత వైసీపీ పాలనలో చేసిన దానికి, ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక చేస్తున్న పనులను ప్రజలు గమనించాలని ఎమ్మెల్యే వాసు కోరారు. ప్రజలకు ఏది అవసరమో అది గుర్తించి అభివృద్ధి పనులు చేస్తున్నామని, అందులో భాగంగానే ఎమ్మెల్సీ సోము వీర్రాజు సూచన మేరకు ఇక్కడ పనులు చేపడుతున్నామని ఆయన వివరించారు.

**మోరంపూడి పై ఓవర్ తెచ్చింది భరత్ కాదు : ఎమ్మెల్సీ సోము**

తారక రామ నగర్ లో రోడ్లు, డ్రెయిన్లు గురించి ప్రస్తుత ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు దృష్టికి తెచ్చిన వెంటనే స్పందించి పనులు ప్రారంభించడం అభినందనీయవ ని ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. గతంలో ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఎంపీగా చేసిన మార్గాని భరత్ రామ్ ని ఒక సారి ఈ ప్రాంతం సందర్శించాలని అడిగితే కమిషనర్ తో కల్సి వస్తానని చెప్పేవారని, కమిషనర్ ని అడిగితే వస్తాంలే అని చెప్పి కాలం గడిపేశారని ఆయన వాపోయారు. ఇలాంటి సంఘటనలు బాధ కల్గించాయన్నారు. అయితే కూటమి అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే వాసుని ఈ ప్రాంతంలో పర్యటించాలని కోరగా, రెండు సార్లు వచ్చి పరిశీలించి పనులు కూడా చేపడుతున్నారని ఎమ్మెల్సీ వీర్రాజు పేర్కొన్నారు. ఇక మోరంపూడి పై ఓవర్ తెచ్చింది భరత్ కాదని, అయితే తరచూ భరత్ అక్కడికి వెళ్లి పరిశీలన చేస్తుంటే ఇదేమిటని ఆశ్చర్యం వేసేదని అన్నారు. గత ఎంపీ మురళీమోహన్, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అప్పట్లో నితిన్ గడ్కరీ ని ఒప్పించి మంజూరు చేయించుకున్నారని ఎమ్మెల్సీ వీర్రాజు అన్నారు. మోరంపూడి వంతెనకు సంబంధించి వచ్చిన ప్రతి పైసా కూడా వైసీపీకి కానీ.. భరత్ రామ్‌కు కానీ సంబంధం లేదని స్పష్టం చేశారు. అయితే ప్రతి రోజు అధికారులను రప్పించుకుని వంతెన మంజూరును తానే తీసుకువచ్చినట్టు భరత్ రామ్ బిల్డప్ ఇస్తూ ప్రతి రోజూ వంతెనపై షూటింగ్‌లు చేసేవారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పిక్కి నాగేంద్ర, వై శ్రీను, వివిధ దేవాలయ పాలక మండళ్ళ కమిటీల సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# జిల్లాను ప్రకృతి వ్యవసాయ హబ్ గా తీర్చిదిద్దాలి



**ఏలూరు (మనసులో మాట) నవంబర్ 6 :** భవిష్యత్తు తరాలకు రసాయానిక రహిత ఆహారాన్ని అందించడానికి 'ప్రకృతి వ్యవసాయం' ఒక్కటే మార్గమని, జిల్లాను ప్రకృతి వ్యవసాయ హబ్ గా తీర్చిదిద్దెందుకు 'నేచర్ వారియర్' బాధ్యతలను మహిళలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక ఐ.ఏ డి. పి . హాలులో గురువారం ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని జిల్లాను ప్రకృతి వ్యవసాయ హబ్ గా తీర్చిదిద్దడంపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ రూపకల్పన ప్రకృతి వ్యవసాయం ద్వారానే సాధ్యమన్నారు. ప్రకృతి వ్యవసాయం అంటే ప్రకృతిని కాపాడడమేనన్నారు. ప్రకృతి వ్యవసా యం కారణంగా సేంద్రియ ఎరువుల వినియోగం కారణంగా సాగు ఖర్చు తగ్గడంతోపాటు, అధిక ధర లభించి, మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపడతాయని, భూసారం పెరుగుతుం దన్నారు. ప్రకృతి సాగు ఉత్పత్తులు కారణంగా ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉండవని, పర్యావరణ పరిరక్షణతో పాటు జీవ వైవిధ్యం పెరుగుతుందన్నారు. ఇన్ని ప్రయోజనాలు ఉన్న ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను మరల్చి ఆరోగ్యవంతమైన సమాజాన్ని రూపొందించేందుకు ప్రతీ ఒక్కరూ, ముఖ్యంగా మహిళలు కృషిచేయాలన్నారు. మహిళలు తలచుకుంటే చేయలేనిది ఏదీ లేదని, వారిపై నాకు ఆ నమ్మకం ఉందన్నారు. అందుకే ఇంతటి బృహత్తరమైన బాధ్యతను వారి భుజాలపై ఉంచుతున్నానని, నా నమ్మకాన్ని వారు వమ్ముచేయరన్న నమ్మకం తనకుందన్నారు. ఇంతటి మహాయజ్ఞంలో పాల్గొనే మహిళలలను 'నేచర్ వారియర్' గా పిలుస్తున్నామన్నారు. "పాత కాలంలో ఏం చేశామో, ఇప్పుడు అదే దిశగా మళ్లీ సాగబోతున్నాం. వ్యవసాయం అనేది మన రక్తంలో ఉంది, ఇది మీకు కొత్త విషయం కాదు. పెద్ద ఛాలెంజ్లు ఉండొచ్చు, కానీ మేము మిమ్మల్ని ఒక రైతుగా కాకుండా ఒక లీడర్గా చూస్తున్నాం. మీరు వారియర్స్ అంటే నేచర్ను కాపాడటానికి పోరాడే వారు. భూసారం, పర్యావరణాన్ని ఎలా పునరుద్ధరించాలి నేర్చుకోవడం కోసం మేము మిమ్మల్ని నేచురల్ వారియర్స్ అంటున్నాం," అని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో 117 మంది T-ICRPs ఎంపికయ్యారు. వారు ఏలూరు జిల్లా నేచురల్ ఫార్మింగ్ను ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించనున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటేష్, వ్యవసాయాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంపూర్ణంగా రామచంద్ర పురం పట్టణం బంద్

### కాకినాడ జిల్లాలో నియోజకవర్గాన్ని విలీనం చేయాలని అఖిల పక్ష జెఏసీ పోరాటం



**రామచంద్రపురం(మనసులో మాట) నవంబరు 6..** నియోజక వర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని అఖిల పక్ష (జెఏసీ) కి మద్దతుగా రామచంద్ర పురం చాంబర్స్ ఆఫ్ కామర్స్ పిలుపు మేరకు వర్తక, వాణిజ్య సంస్థలు, విద్యా సంస్థలు, రవాణా సంస్థలు, బార్ అసోసియేషన్ స్వచ్ఛందంగా గురువారం రామచంద్రపురం పట్టణం లో బంద్ లో పాల్గొన్నాయి. ఉదయం ఆరు గంటల నుండి బంద్ ప్రారంభమైంది. రాజగోపాల్ సెంటర్ వద్దు నుండి ఎల్.ఐ.సీ ఆఫీస్ వరకు వాకర్స్, ప్రజా సంఘాలు మరియు అఖిల పక్ష (జెఏసీ) నాయకులు తో కలిసి వర్తక, వాణిజ్య , విద్యా సంస్థలు వారు షాపు లు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూసివేశారు. ఈ బంద్ ను ఉద్దేశించి రామచంద్రపురం నియోజక వర్గ అఖిల పక్ష (జెఏసీ) కన్వీనర్ మాగాపు అమ్మి రాజు, కో– కన్వీనర్ బత్తుల సిద్ధూ, రామచంద్ర పురం చాంబర్స్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పసుపు లేటి సత్తిబాబు, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉండవల్లి గోపాల్ రావు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ, జనసేన పార్టీ సీనియర్ నాయకులు అంకం శ్రీను, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు నారపరెడ్డి బలరాం, ఎస్.కె.పీ.జి.ఎన్ ట్రస్ట్ ఛైర్మన్ నాయుడు మాస్టర్, కౌన్సిలర్ మధు, రామచంద్ర పురం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట శ్రీనివాస్, సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు పి.రాము తదితరులు మాట్లాడుతూ రామచంద్రపురం నియోజక వర్గాన్ని కాకినాడ జిల్లాలో తప్పనిసరిగా విలీనం చేయాలని కోరుతూ ప్రజా ఆకాంక్ష మేరకు గత మూడు నెలలు నుండి అనేక ప్రజా ఉద్యమాలు అఖిల పక్ష (జెఏసీ) ఆధ్వర్యంలో నిర్వహించారని. జెఏసీ నాయకులు జిల్లాల నియోజక వర్గం పునర్వి విభజన సబ్ కమిటీని కలిసి వినతి పత్రాలు అందించడం జరిగిందన్నారు. ఉప సంఘం త్వరలో నివేదిక సీఎం కి ఇచ్చి కొత్త జిల్లాలు, నియోజక వర్గాలు ప్రకటించిందని. ఈ బంద్ ద్వారా రామచంద్ర పురం నియోజక వర్గ ప్రజలు ప్రభుత్వానికి తమ హెచ్చరిక తెలియజేసారని. కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని నిర్ణయం పై రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారు సానుకూలంగా స్పందిస్తారని నాయకులు ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ సంపూర్ణ బంద్ కు తమ మద్దతు ప్రకటించిన రామచంద్రపురం ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొవ్వూరి తాతారెడ్డి, అధ్యక్షుడు పసుపులేటి సత్తిబాబు, ప్రైవేట్ విద్యాసంస్థల అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు జి.వి రావు, బార్ అసోసియేషన్, ఆటో, టాక్సీ ఆటో, రెస్టారెంట్ అండ్ హోటల్ అసోసియేషన్ వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు దొమ్మలపాటి సత్యనారాయణ, అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. భీమ శంకరం, సిపిఐ నాయకురాలు శారద, కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుత్తుల వీరన్న శెట్టి, ఐఎఫ్టియు నాయకుడు చింతా రాజారెడ్డి, పీ. డీ.ఎస్. యూ నాయకులు కె.నవీన్, పి.వై.ఎల్ నాయకుడు వి.నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు మందపల్లి చిట్టిబాబు, సిపిఐ నాయకుడు ప్రేమానందం శీలం గంగరాజు, పిల్లి భీమేష్ తదితరులు పాల్గొన్నారు



## జగ్గంపేటలో పలు అభివృద్ధి పనుల పరిశీలన

**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 6:** జగ్గంపేట టౌన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను గురువారం కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ పరిశీలించారు. ముందుగా శెట్టి బలిజిపేటలో 4 లక్షల రూపాయలతో నిర్మాణం జరుగుతున్న డ్రైన్ పనులను పరిశీలించి అనంతరం శెట్టిబలిజిపేట ఆంజనేయస్వామి గుడి అభివృద్ధి చేసేందుకు గుడిని పరిశించారు. అనంతరం తోట వారి వీధిలోని బ్రహ్మకుమారిస్ జ్ఞాన మందిరం వద్ద వారిని పలుకరించి ప్రభుత్వ ద్వారా జ్ఞాన మందిరానికి నిధులు అందించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కోనేటి వద్ద జరుగుతున్న పార్కు పనులను పరిశీలించారు. ఆయన వెంట ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, పీలా మహేష్, నలమాటి ఆనంద్, వైబోగుల శ్రీనివాస్ యాదవ్, చందక శంకర్, తోట అనిల్, గొర్రెల వీరబాబు, వాన శెట్టి శ్రీను, ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయతీ సెక్రెటరీ శివ, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం



**ఆత్రేయపురం (మనసులో మాట) నవంబర్ 6:** ఏడువారాల వెంకన్నగా పేరుపొందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ అన్నదాన పథకానికి, అయినవిల్లి గ్రామానికి చెందిన గండి వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి దంపతులు రూ,లక్ష 11 వేల 116 అన్నదాన పథకానికి విరాళాన్ని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు కు అందజేశారు. దాతలకు స్వామివారి ప్రత్యేక దర్శనం చేయించి అర్చకులు ఆలయ విశిష్టత తెలిపి, వేద పండితులు ఆశీర్వచనాలు, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

## వరి పంట తుపాన్ నష్టాలపై క్షేత్రస్థాయి పరిశీలన



**పెదపూడి (మనసులో మాట) నవంబర్ 6:** ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ వల్ల పెదపూడి మండలంలో వరి పంట పొలాలకు ఏర్పడిన నష్టాలపై క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించినట్లు పెదపూడి మండల వ్యవసాయ అధికారి సత్య ప్రసాద్ తెలిపారు. మండలంలోని 18 గ్రామాలకు సంబంధించి రైతు సేవా కేంద్ర సిబ్బంది, రెవెన్యూ అధికారుల సహకారంతో పంట నష్టాలు పై పరిశీలన చేపట్టడం జరిగిందన్నారు. మండలంలోని 18 గ్రామాలకు గాను సుమారు 22 వేల ఎకరాల్లో వరి పంటను రైతులు సాగు చేయగా, తుపాన్ కారణంగా 11 వేల 840 ఎకరాల్లో నష్టాలు ఏర్పడినట్లు గుర్తించామన్నారు. అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారుల సహకారంతో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించామన్నారు.పంట నష్టాలపై జిల్లా వ్యవసాయ శాఖకు నివేదిక అందించినట్లు మండల వ్యవసాయ అధికారి సత్యం ప్రసాద్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయం మేరకు పంట నష్టాలపై పరిహారం మంజూరు చేయబడుతుందని సత్యప్రసాద్ వివరించారు.

## న్యూయార్క్ ప్రజలకు వామపక్షాల అభినందనలు



కాకినాడ(మనసులో మాట), నవంబరు 6: అమెరికా డొనాల్డ్ ట్రంప్ ఎన్నిరకాలుగా ఒత్తిడి చేసినా సోషలిస్టు భావాలు కలిగిన జోహ్రాన్ మమ్దానీని మేయర్గా గెలిపించిన న్యూయార్క్ నగర ప్రజలకు వామపక్ష పార్టీలు అభినందనలు తెలిపారు. అమెరికా గడ్డ మీద సోషలిస్టు విజయం అనే బ్యానర్ ప్రదర్శించారు.గురువారం కాకినాడ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు దువ్వ శేష బాబ్జి, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమొక్రసీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి జె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి కేంద్రమైన అమెరికాలో సోషలిస్టు భావాలు వికసిస్తున్నాయని తెలిపారు. ఎప్పటికైనా కష్టజీవులు దోపిడీ విధానాలను ఎదిరిస్తారని శ్రమజీవుల రాజ్యానికి పట్టం కడతారని చరిత్ర చెబుతుందన్నారు. తాజాగా న్యూయార్క్లో ట్రంప్ ఎన్ని రకాలుగా ఒత్తిడులు చేసినప్పటికీ సోషలిస్టు భావాలు కలిగిన జోహ్రాన్ మమ్దానిని గెలిపించడం చారిత్రాత్మకం అన్నారు. ప్రపంచంలో అమెరికాలో ట్రంప్, భారత్ లో మోడీ వంటి మితవాద పార్టీలు అధికారం చేపట్టి కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతున్నారని విమర్శించారు. ప్రజలను విభజించే రాజకీయాలను ఓడించి, కష్టజీవుల శ్రేయస్సు కోసం పనిచేసే సోషలిస్టు విధానాలు ముందుకు రావాలన్నారు. మమ్దానీ హామీల్లో కార్మికుల కనీస వేతనం రోజుకు 30 డాలర్లు అమలు చేస్తామని, ఇంటి అద్దెలపై ఫ్రీజింగ్ పెడతామని, ఉచిత రవాణా, విద్య, వైద్యం అందుబాటులోకి తీసుకు వస్తానని చెప్పారన్నారు. ప్రస్తుతం న్యూయార్క్ ప్రజల స్ఫూర్తి ప్రపంచమంతా కొనసాగాలని వామపక్షాలు ఆకాంక్షిస్తున్నారన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జి బేబిరాణి, నగర కమిటీ సభ్యులు కె సత్తిరాజులు మాట్లాడుతూ పెట్టుబడిదారీ విధానం సమస్యలు పరిష్కారం చేయకపోగా మరిన్ని సమస్యలు సృష్టిస్తుందన్నారు. శ్రమజీవులంతా సోషలిజం కోసం ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ( ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు గుబ్బల ఆదినారాయణ, ఆర్ రాఘవులు, సుహాసినీ, సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, నాయకులు మలక వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరమణ, కె వీరబాబు, చంద్రమళ్ళ పద్మ, టి రాణి, అనపర్తి ఏడుకొండలు లతో పాటు జె. శేషు, ఆర్ రమేష్, టి వీరబాబు, రాజేంద్ర ప్రసాద్, శ్రీనివాస్, సురేష్, నాగేశ్వరరావు, సంధ్య, విజయ, ఏసు, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## భూమిని స్వాధీనం చేసుకున్న వాడపల్లి ఆలయ అధికారులు

**ఆత్రేయపురం (మనసులో మాట) నవంబర్ 6:** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో గతంలో వంట నౌకరీ కొరకు ఇచ్చిన భూమిని సరిగా చేయనందున సి.సి.ఎల్.ఏ ఉత్తర్వులు మేరకు ఆలయ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు.ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల ప్రకారం వాడపల్లి గ్రామంలో 27/2 సర్వే నెంబరులో 2 ఎకరాల 60 సెంట్ల భూమి, 48/4ఎ సర్వే నెంబరులో 4 ఎకరాల 61 సెంట్లు భూమిని గతంలో వంట నౌకరి నిమిత్తం ఇవ్వడం జరిగిందని, వంట నౌకరీ సరిగా చేయనందున సీ సీ ఎల్ సి ఉత్తర్వుల మేరకు తిరిగి భూములను స్వాధీనం చేసుకున్నారు. హైకోర్టు సి సి ఎల్ ఏ తీర్పు నిమిత్తం భూములు స్వాధీనం చేసుకున్నట్టు అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అడిషనల్ కమీషనర్ వి. సత్యనారాయణ, మండల రెవెన్యూ అధికారులు, పోలీసు సిబ్బంది,ఆలయ సిబ్బంది,గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల గురుకుల పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి



**పల్నాడు, నవంబర్ 6,(మనసులో మాట):** అమరావతి మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అధికారులను ఆదేశించారు.ఎస్సీ ఎస్టీ ల సంక్షేమం కోసం రానున్న సబ్ ప్లాన్ లో నిధులను కేటాయించాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామిని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కోరారు. పెదకూరపాడు నియోజకవర్గంలో ఎస్సీ,ఎస్టీ జనాభా అధికంగా ఉన్నారని వీరి సంక్షేమం కోసం నిధులను కేటాయించాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కోరారు.రానున్న ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ లో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని మంత్రి హామీఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఎమ్మెల్యే అభ్యర్థన పై సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులు మంజూరయ్యేలా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి చర్యలు తీసుకుంటామన్నారు.

### కోరుకొండ సాయిబాబా ఆలయం వద్ద

## భారీ అన్న సమారాధన

### అన్న సమారాధన కు కంబాల రూ. 1,50,000 విరాళం



**గోకవరం (మనసులో మాట), నవంబర్ 6:** మండల కేంద్రమైన కోరుకొండ లోని ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న సాయి బాబా ఆలయం వద్ద కార్తీక మాసం సందర్భంగా విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు 1,50,000 రూపాయలు విరాళం అందజేశారు. కోరుకొండ పరిసర ప్రాంతాలు, చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తుల తరలివచ్చి స్వామివారి అన్న ప్రసాదాలు స్వీకరించారు. కంబాల శ్రీనివాసరావు అందుబాటులో లేనప్పటికి ఆయన ఆదేశాల మేరకు రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరైయ్యారు. తొలిత ఆలయంలో స్వామివారి దర్శించుకుని, భక్తులకు తీర్థ ప్రసాదాలు వడ్డించి, స్వామి వారి అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళ సేవకులు పాల్గొన్నారు



### కొబ్బరి క్వాయర్ ఉత్పత్తుల తయారీ కోసం

# పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి

### జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పిలుపు



**అమలాపురం (మనసులో మాట) నవంబరు 6:** క్వాయర్ బోర్డ్ జిల్లా పరిశ్ర మలు కేంద్రం చేయూత తో కొబ్బరి క్వాయర్ ఉత్ప త్తుల తయారీ ఒక విలువైన అగ్రో–ఆధారిత పరిశ్రమగా ఉందని, ఎం ఎస్ ఎం ఈ అమలులో భాగంగా ఒక జిల్లా ఒక ఉత్పత్తికి నానుడితో పారి శ్రామికవేత్తలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు క్వాయర్ బోర్డు ఆధ్వర్యం లో క్వాయర్ పరిశ్రమల స్థాపనకై ప్రాంతీయ సదస్సును జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనసీమలో లక్ష ఎకరాలలో కొబ్బరి సాగు జరుగుతిందని కేవలం కొబ్బరి కాయలు మాత్రమే కొబ్బరి రైతులు విక్రయిస్తున్నారని ఇప్పటివరకు స్థానికంగా క్వాయర్ ఆధారిత పరిశ్ర మలకు సంబంధించి ఎటువంటి పరిశ్రమలు పెద్దగా కోనసీమలో స్థాపించ లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.కొబ్బరి డొక్కల నుండి లభించే ఫైబర్ పౌడర్ ని ఉపయోగించి అనేక రకాల ఉత్పత్తులు తయారు చేసే ప్రక్రియ జాతీయ సంపదగా అటు పరోక్షంగా ఉపాధి అవకాశాలు ఇటు పారిశ్రామిక వేత్తలకు ఆదాయం లభి స్తుందన్నారు. స్థానికంగా క్వాయర్ జియో టెక్స్టైల్స్ పరిశ్రమకు మంచి డిమాండ్ ఉందని ఈ జియో టెక్స్టై ల్స్ ద్వారా కాలువ గట్లు, రోడ్లు నిర్మాణంలో మన్నిక మూడు రెట్లు పెరిగేందుకు ఆస్కారం ఉందని శాస్త్రవేత్త లు ధ్రువీ కరించారన్నారు. కేవలం స్థానికంగా కొబ్బరి తాళ్లు, కోకో పిట్ తయారు చేసే పరిశ్రమలు మాత్రమే అంతంత మాత్రమే ఉన్నా యన్నారు. దేశవ్యాప్తంగా 5 శాతం రోడ్ల నిర్మాణంలో మాత్రమే జియో టెక్స్టైల్ మ్యాట్లు వినియోగిస్తున్నార న్నారు. కొబ్బరి డొక్కల నుండి పలు రకాల ఉత్ప త్తులను కేరళ తదితర రాష్ట్రాలలో రూపొందించి ఎగుమతి చేస్తున్నారని అదే తరహాలో స్థానికంగా ఎం ఎస్ ఎం ఈ పార్కులు క్లస్టర్ల లో పరిశ్రమలు యూనిట్లు స్థాపించి ఉపాధి అవ కాశాలు కల్పనకు శాఖలు సమన్వయం వహించి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని ఆయన స్పష్టం చేశారు. క్వాయర్ జియో టెక్స్టైల్స్ రోడ్లు, కాలు గట్లు, మట్టి సారాలకు వినియోగిం చడం ద్వారా మన్నిక పెరు గుతుం దన్నారు. జియో టెక్స్టైల్ నది, రహదారి కాలువ గట్ల మీద, పొడి లేదా వర్షపు ప్రాం తాల్లో మట్టిని గట్టి పట్టుగా ఉంచుతాయన్నారు. అదేవిధంగా వర్షపు నీరుతో కలియకుండా, మట్టి జారుడును తగ్గించడంలో సహాయ పడతాయన్నారు. క్వాయర్ ఫైబర్ కు అధిక స్థాయిలో పటిమ ఉండటం, పాక్షిక నీటి లోనూ గట్టిగా ఉండి దెబ్బ తినకుండా మన్నికగా ఉంటాయన్నారు. మన్నిక పరంగా, సహజంగా 5 సంవత్సరాల వరకు, రసాయన చికిత్స చేస్తే మరింత కాలం మన్నికను పెంచవచ్చునని, క్వాయర్ జియోటెక్స్టైల్ పరిమితిని వేసినప్పుడు మట్టిలో బేరింగ్ కెపాసిటీ ఎక్కువై రోడ్డు లైఫ్, మన్నిక మెరుగుప డుతుందన్నారు. తక్కువ వ్యయంతో మరింత బలంగా నిలుస్తాయన్నా రు. మన్నికగా ఉండేలా చేయడం మట్టిలో నాణ్యతను పెంచి, పర్యా వరణ ప్రయోజనాలు చేకూరతాయన్నారు. పీ.ఎం.జి.ఎస్. రహదారుల నిర్మాణంలో అధికారికంగా ఆమోదం పొందాయన్నా రు, గ్రామీణ ప్రాంత రహధా రుల నిర్మాణంలో ఈ మ్యా ట్లు కీలక పాత్ర పోషిస్తున్నా యని, వీటిని రహదారి ఉప– పొరల మధ్యలో ఉంచి, ప్రభావవంతం గా కలిసి పోవడంతో మొత్తానికి బలం ఇస్తాయన్నారు.క్వాయర్ జియో టెక్స్టైల్స్ ఉపయోగించడం లోడ్ తట్టుకోగలిగే, మన్నికైన, తక్కువ వ్యయం పర్యావరణ అనుకూల పరిష్కారం అయ్యే విధంగా రహదారి మరియు కాలు గట్ల నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయన్నారు.ఈ సందర్భంగా పలువురు రైతులు పలు సమస్యలను జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకొచ్చారు. వాటిలో ప్రధానంగా సమన్వయ లోపాలు ఉండకూడదని విద్యుత్ రాయితీ ప్రకటించాలని వ్యవసాయ పన్ను వసూలు తగ్గించాలని ముక్తకంఠంతో కోరారు. పర్యావరణానికి హానికరం కాని, పునరుత్పత్తి అయ్యే ముడి పదార్థాలతో తయారు కాబడి ఎగుమతులకు కూడా అధిక డిమాండ్ ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు .కొబ్బరి క్వా యర్ ఉత్పత్తుల తయారీ ప్రధానంగా ప్రస్తుతం రెండు లేయర్లు మాత్రమే జరుగుతోందని, ఇంకా బహుళ ప్రయోజనాలు కలిగిన ఉత్పత్తులను తయారు చేసేందుకు సన్నద్ధం కావాలని రైతులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఫైబర్ని రబ్బర్తో బంధించి షీట్లు తయారు చేస్తారని క్వాయర్ పరిశ్రమల స్థాపన స్థానికంగా లాభదాయకమ న్నారు.ప్లాస్టిక్ ఉత్పత్తులకు పర్యావరణానుకూల ప్రత్యా మ్నాయమన్నారు.తక్కువ పెట్టుబడి అధిక ఉపాధి సృష్టితో విరాజిల్లేందుకు అవకాశాలు మే%శీ%డుగా ఉన్నాయన్నారు. ఈ నెలాఖరులోగా కేరళ రాష్ట్రంలో కొబ్బరి బై ప్రొడక్ట్స్ తయారీ పరిశ్రమల సందర్శనకై ఎక్స్పోజర్ విజిట్ నిర్వహించి అధ్యయనం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త సురేష్ కుమార్ ,సీనియర్ సైంటిస్ట్ రాజా ప్రాంతీయ సంచాలకులు సుభాష్, పవన్ కుమార్ విజయ్ కుమార్ కృషివల వ్యవ స్థాపకులు అడ్డాల గోపాలకృష్ణ, ఉద్యాన అధికారి బి వి రమణ తదితరులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలు నగర పంచాయతీ ముందడుగు

### వీధి కుక్కల నియంత్రణకు చర్యలు ప్రారంభం - 14 వీధి కుక్కలను ఏబీసీ సెంటర్‌కు తరలించిన అధికారులు



**గొల్లప్రోలు (మనసులో మాట) నవంబరు 6:** గొల్లప్రోలు పట్టణ నగర పంచాయతీ పరిధిలో దేవి నగరం,శివాలయం మన్యం, వీరభద్ర ఫంక్షన్ హాల్ తదితర ప్రాంతాల్లోని వీధి కుక్కలకు ఎనిమల్ బర్త్ కంట్రోల్ స్టెరిలైజేషన్ సంతాన ఉత్పత్తి కలగకుండా ఆపరేషన్ చేయుటలో భాగంగా వీధి కుక్కలను నగర పంచాయతీ కమిషనర్ ఎండి అలీషా ఆధ్వర్యంలో కాకినాడ సొసైటీ ఫర్ నేచర్ అండ్ యానిమల్స్ ప్రొటెక్షన్ సంస్థ యొక్క ఏ బి సి సెంటర్ కు 14 వీధి కుక్కలను గురువారం తరలించారు.
ఈ సందర్భంగా నగర పంచాయతీ కమిషనర్ ఎండి అలీషా మాట్లాడుతూ.... వీధి కుక్కల పెరుగుదల కారణంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సోసైటీ ఫర్ నేచర్ అండ్ యానిమల్స్ ప్రొటెక్షన్ సంస్థ ద్వారా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో ఏ బి సి సెంటర్ కు కాకినాడ కార్పొరేషన్ వాహనంలో వీధి కుక్కలను తరలించడం జరిగిందని పేర్కొన్నారు. అంతేకాకుండా తరలించిన కుక్కలకు వ్యాధి నిరోధక టీకాలు వేయబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ ఎండీ అలీషా, శానిటరీ ఇన్స్పెక్టర్ రఘు ప్రసాద్, వార్డు శానిటేషన్ సెక్రటరీ లు, తదితరులు పాల్గొన్నారు.

### వాహనాలకే వణుకు... రైతులకు నరకం..

# ఈ డబ్బింగ్ యార్డ్



**నిడదవోలు (మనసులో మాట) నవంబర్ 6..** తూర్పుగోదావరి జిల్లా పెరవల్లి మండలం ఖండవల్లి గ్రామం నుంచి కంఢ్రిక వెళ్లే రహదారి నక్కల కాలం వంతెన దగ్గర నింగిని అంటిన డంపింగ్ యార్డు గ్రామ ప్రజలు రైతులు డంపింగ్ యార్డ్ వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. గ్రామ సెక్రెటరీ కి పిర్యాదు చేయగా గ్రామ సెక్రెటరీ డబ్బింగ్ యార్డ్ ఇక్కడ తప్ప వేరే చోట వేయడానికి లేదు అని అక్కడే వేస్తామని చెబుతున్నట్లు సమాచారం. గ్రామ సెక్రెటరీ రోడ్డు మార్గం అంతా మూసివేసిన డబ్బింగ్ యార్డ్ కి వెళ్లే వాహనాలకు వచ్చే వాహనాలకు యాక్సిడెంట్లు అయి అనేక ఇబ్బందులు పడుతున్నారని వాహనాలకు ఇబ్బందులు అనేకమంది అనేక విధాలుగా ఇబ్బంది పడుతున్నామని గ్రామ ప్రెసిడెంట్ కి గ్రామ సెక్రెటరీ కి తెలియపరచగా ఎటువంటి స్పందన రాలేదని ఖండవిల్లి గ్రామ రైతులు వాపోతున్నారు. ఈ సమస్యకు అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకుని వాహనాలకు ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని స్తానిక ప్రజలు కోరుతున్నారు.

# కోళ్లూరు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న గాదె



**పల్నాడు, నవంబర్ 6,(మనసులో మాట):** కోళ్ళూరు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావుకు జనసేన పెదకూరపాడు నియోజకవర్గ సమన్వయకర్త ఎర్రంశెట్టి రామకృష్ణ, బెల్లంకొండ జనసేన పార్టీ నాయకులు పగడాల కన్స్ట్రక్షన్ అధినేత పగడాల శ్రీనివాసరావు, బైసు వెంకటరావు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు బొర్రా వెంకట అనంతచార్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కోళ్ళూరు ఆంజనేయ స్వామిని దర్శించుకోవడం మహాభాగ్యమని, కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి పెట్టుబడులు పరిశ్రమలే ధ్యేయంగా కృషి చేస్తున్నారన్నారు. జనసేన నాయకులు కార్యకర్తలు పార్టీ బలోపేతమే ధ్యేయంగా పనిచేయాలని, పార్టీకి అంకిత భావంతో పనిచేసిన వారికి పార్టీ లో తగిన గుర్తింపు లభిస్తుం దన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు తెలియజేయా లన్నారు. ఓ నెలలో బెల్లంకొండలో సమావేశం ఏర్పాటు చేసుకొని జనసేన కార్యకర్తల విన్నపాలను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి కూటమి ప్రభుత్వంలో వారికి సముచిత స్థానం దక్కే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు సుభాని, సైపుల్లా, ముళ్ళా శ్రీను,వేణు,రమేష్, మందలనేని వెంకటేశ్వరరావు, గాండ్ల పూర్ణ, నందిరాజుపాలెం జనసేన గ్రామ పార్టీ అధ్యక్షుడు మందలనేని వెంకటేశ్వరరావు, దీపాల కోటేశ్వరరావు, ముద్దా చినమంగయ్య తదితరులు పాల్గొన్నారు.



### పేద వారికి ఆర్థిక భరోసా

# ముఖ్యమంత్రి సహాయనిధి

**కాకినాడ (మనసులో మాట), నవంబరు 6:** కాకినాడ సిటీ నియోజకవర్గ పరిధిలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన (సీఎంఆర్ఎఫ్) చెక్కులను 28 మంది లబ్ధిదారులకు గురువారం కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి. కొండబాబు క్యాంపు కార్యాలయం నందు సుమారు రూ.28.52 లక్షల చెక్కులు బాధిత కుటుంబాలకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ వైద్య ఖర్చులు భారమైన పేదవారికి కొండంత భరోసాగా, మానవతా దృక్పథంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలుస్తున్నారని, ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ఎన్టీఆర్ వైద్య సేవలో లేని అనేక రకాల చికిత్సలకు లక్షల రూపాయలు ఖర్చు చేసి ఇబ్బంది పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి భరోసాగా నిలుస్తోందని, కాకినాడ అర్బన్ నియోజకవర్గం లో 16 నెలల కాలంలో సుమారు 5 కోట్ల 80 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధిని ద్వారా మంజూరు చేయించి బాధిత కుటుంబాలకు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గదుల సాయిబాబా, తుమ్మల రమేష్, పలివెల రవి అనంత కుమార్, బంగారు సత్యనారాయణ, ఒమ్మి , బత్తుల భవాని, బత్తిన ఉమా, బొడ్డుపల్లి నాని, సామంతుల నాగేంద్ర కుమార్, మల్లిబాబు, యండమూరి చంద్రావు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ల సంక్షేమానికి పెద్ద పీట

### ప్రెస్ క్లబ్ ఆఫ్ కాకినాడ రూరల్ అధ్యక్షుడు ప్రవీణ్ గుప్తా



**కాకినాడ (మనసులో మాట), నవంబరు :** కాకినాడ రూరల్ ప్రెస్ క్లబ్ సభ్యుల సర్వ సభ్య సమావేశం కాకినాడ రూరల్ మండలం రమణయ్య పేట లో ఒక ఫంక్షన్ హాల్ నందు రూరల్ ప్రెస్ క్లబ్ సభ్యుల సర్వ సభ్య సమావేశం నిర్వహించి సభ్యుల అభిప్రాయాలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. కార్యవర్గం పదవి కాలం ముగిసి దాదాపు రెండు సంవత్సరాలు కావడంతో నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించుకున్నారు. ఈ సర్వ సభ్య సమావేశానికి హాజరు కాని సభ్యులను ఫోన్ ద్వారా వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. రూరల్ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా పట్నాల ప్రవీణ్ గుప్తా (టీవీ 5) ను కార్యదర్శిగా గీసాల శ్రీనివాస్ (కోస్తా ఎన్కౌంటర్), ట్రెజరర్ గా సాయి రామ్ (ఆంధ్ర జ్యోతి) లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రూరల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్ గుప్తా, శ్రీనివాస్ లు మాట్లాడుతూ రూరల్ ప్రెస్ క్లబ్ బలోపేతానికి కృషి చేస్తామని, సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. సభ్యులకు ఇళ్ల పట్టాలు, వారి పిల్లల స్కూల్ ఫీజ్ లో రాయితీలు, వార్త సేకరణలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న పలు అంశాలపై చర్చించి వాటి పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ప్రెస్ క్లబ్ సభ్యులు శ్రీరామ మూర్తి( ఆంధ్ర జ్యోతి), ప్రసాద్ (ప్రజా శక్తి), రాజు(కే.సి.సి) , చందు (D5), రాజబాబు (సాక్షి), మూర్తిబాబు( ఈనాడు), పెంకే శ్రీనివాస్( బిగ్ టివి), మోహన్ కుమార్ ( అభయ ), అనిల్ కుమార్ (ప్రేమ్ 9) తదితరులు పాల్గొన్నారు.

### ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా షష్టి ఉత్సవాలను

# వైభవంగా నిర్వహించాలి ఎమ్మెల్యే నల్లమిల్లి



**అనపర్తి (మనసులో మాట) నవంబర్ 26:** సుబ్రహ్మణ్య స్వామి షష్టిని పురస్కరించుకుని తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు ప్రసిద్ధ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద, షష్టి ఉత్సవాలకు సంబంధించి ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ శాఖ అధికారి, రాజమహేంద్రవరం ఈస్ట్ జోన్ డిఎస్పి విద్య, ఆర్డీవో కృష్ణ నాయక్ తో కలిసి చేపట్టవలసిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సుమారు రెండు లక్షల మంది షష్టి ఉత్సవాలకు హాజరవుతారుని, అదేవిధంగా భక్తులు ఎవరు దర్శన సమయం లో అసహనానికి గురవద్దని, వచ్చిన ప్రతి ఒక్కరికి స్వామి వారి దర్శనం కల్పిస్తామన్నారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణం వద్ద మెడికల్ క్యాంపులు, భక్తుల సౌకర్యార్థం అన్ని వసతులు కల్పిస్తామన్నారు. భక్తులకు ఇబ్బంది ఉంటే ఆలయం వద్ద ఉన్న వాలంటీర్లకి చెప్పి తగిన సహాయం పొందాలని సూచించారు. జిల్లా దేవాదాయ శాఖ అధికారి మాట్లాడుతూ, ఇటీవల జరిగిన అనేక దుర్ఘటన లను దృష్టిలో ఉంచుకుని, షష్టి ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. తోపులాట జరక్కుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

## రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన అనూష

**అమలాపురం( మనసులో మాట) నవంబరు 6:** అమలాపురం రూరల్ ఇందుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పి అనూష బుధవారం రావులపాలెం లో జరిగిన జిల్లా స్థాయి నెట్ బాల్ పోటీలలో ఆడి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైయిందని పాఠశాల హెచ్ఎం లంకరాణి గురువారం ఒకప్రకటనలో తెలిపారు. ఈనెల 8, 9 ,10 తేదీలలో విజయవాడ పటమట లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో అనూష పాల్గొంటుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ శివాణిఅప్పాజీ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్ఎంఎస్ చైర్మన్,పాఠశాల సిబ్బంది అనూష ను అభినందించారు.





### ఐఎఫ్ టి యు రాష్ట్ర కమిటీ సభ్యుడిగా
# గ్రీష్మ కుమార్ ఎన్నిక

నిడదవోలు ( మనసులో మాట) నవంబర్ 6 ఏలూరులో జరిగే ఐఎఫ్టియు రాష్ట్ర శిక్షణ తరగతులు జనరల్ కౌన్సిల్ సమావేశంలో నిడదవోలుకు చెందిన ఐఎఫ్టియు నాయకులు ఈమని గ్రీష్మ కుమార్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా సమావేశం లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రీష్మ కుమార్ చిన్నతనం నుండి పి.డి.ఎస్. యూ లో చురుకుగా పాల్గొని విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేశారు. కార్మిక వర్గ ప్రయోజనాల కోసం నిరంతరం పోరాడే గ్రీష్మ కుమార్ కు పలువురు అభినందనలు తెలిపారు.

## కోరుకొండ బౌద్ధ ఉత్సవానికి దళితలు వేలాదిగా తరలి రావాలి
### దళిత నాయకుడు బత్తిన రామకృష్ణ



**గోకవరం (మనసులో మాట), నవంబర్ 6:** మండల కేంద్రమైన కోరుకొండ కాపవరం బౌద్ధ వారసత్వ ఉత్సవం ఈనెల 8వ తేది శనివారం జరిగే వివిధ గ్రామాలలో ఉన్న దళితులు, దళిత నాయకులు, అంబేద్కర్ అభిమానులు తరలిరావాలని మండల దళిత నాయకులు బత్తిన రామకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రమైన గోకవరంలో మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. రాజానగరం నియోజకవర్గం కోరుకోండ కాపవరం లో శనివారం జరగనున్న బౌద్ధోత్సవం కి భారత రాజ్యాంగ సృష్టికర్త దళితుల దైవం డా అంబేద్కర్ ముని మనువడు ఉపాసక డా రాజారత్న అశోక్ అంబేద్కర్ ముఖ్య అతిధులుగా హాజరవుతున్నారన్నారు. ప్రజా ప్రతి నిధులు, అంబేద్కర్ అభిమానులు ఈ బౌద్ధోత్సవాన్ని విజయవంతం చేసి అంబేద్కర్ వారసులుగా ఐక్యతను చాటాలని గోకవరం మండల దళిత నాయకుడు బత్తిన రామకృష్ణ కోరారు. బూరుపూడి గేటు నుండి కోరుకొండ కాపవరంలో బౌద్ధ క్షేత్రాల వరకు భారీ సంఖ్యలో ర్యాలీ అదేవిధంగా 130 మీటర్ల నీలిరంగు జెండాతో స్వాగతం పలకడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి దళిత, బీసీ, అంబెద్కర్ అభిమానులు, పలు సంఘాల నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని బత్తిన రామకృష్ణ పిలుపునిచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో మాజీ కౌన్సిలర్ కు గాయాలు



**ముమ్మిడివరం(మనసులో మాట) నవంబరు 6:** ముమ్మిడివరం నగర పంచాయతీ మాజీ కౌన్సిలర్, ఆర్ఎంపి వైద్యుడు జనిపల్లి రమేష్ బాబు బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. అమలాపురం వెళ్లి వస్తున్న ఆయన మోటార్ సైకిల్ కు స్థానిక మూలతూము సమీపంలో కుక్క అడ్డురా వడంతో ఈప్రమాదం జరిగింది. అమలాపురం కిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు.

## శత జయంతి వేడుకల సందర్భంగా బెలూన్ల ప్రదర్శన






నిడదవోలు( మనసులో మాట) నవంబర్ 6. నిడదవోలు శ్రీ సత్యసాయి సేవ కేంద్రం ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకల సందర్భంగా ఈనెల 18వ తేదీ నుండి 23వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు జరపనున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సాయి భక్తులు బెలూన్లు ఎగరవేశారు. ఈ సందర్భంగా నిర్వహించే ప్రత్యేక పూజలు కార్యక్రమాలకు వ్రతాలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

### మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి
# మనమందరం నడుం బిగిద్దాం




**పల్నాడు, నవంబర్ 6, (మనసులో మాట):** మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి మనమందరం నడుంబిగిద్దామని పల్నాడు జిల్లా ఎస్పీ బి కృష్ణారావు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా విద్యార్థిని విద్యార్థులకు మాదకద్రవ్యాల రవాణా వినియోగం వలన జరిగే టటువంటి అనార్థాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. యువతలో డ్రగ్స్ వంటి వ్యసనాల నుండి సమాజాన్ని కాపాడటమే ప్రధాన ఉద్దేశం అని పోలీసు అధికారులు తెలిపారు. పోలీసు అధికారులు విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ మాదక ద్రవ్యాలు వంటి వ్యసనాలు వ్యక్తిగత ఆరోగ్యానికి మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం, దేశం మొత్తానికి హానికరం అని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారు గంజాయి, మత్తు పదార్థాలు వంటి వాటికి లోనుకాకుండా నివారుంచుటకు ఈగల్ వ్యవస్థను స్థాపించింది. ఈ అవగాహన కార్యక్రమంలో విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేసి వారి సేవలను పోలీసు శాఖ వినియోగించుకొనునున్నట్లు తెలిపారు. పాఠశాలలలో, కళాశాలలో విద్యార్థుల ప్రవర్తన, నడవడిక, చదువు తదితర అంశాలపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా అవగాహన ఉండాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో యువత చాలా తేలికగా మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని, వీరిలో 15 నుంచి 30 సంవత్సరాల వయస్సు వారు ఎక్కువగా ఉంటున్నారని, వారు మాదకద్రవ్యాలు, మద్యం వంటి వ్యసనాలకు అలవాటు పడి మానసిక నియంత్రణ కోల్పోయి తమ వ్యసనాలను తీర్చుకోవడానికి నేర పవృత్తి వైపు మళ్ళి నేరాలకు పాల్పడుతూ తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని, కావున తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అట్టి వారి పై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం రవాణా వలన చట్టపరమైన పరిణామాలను విద్యార్థులకు వివరించడం జరిగింది. యువతలో క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై ఆసక్తి పెంచుకోవాలని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు వారి పరిసరాలలో గంజాయి, మాదక ద్రవ్యాలను ఎవరైనా వినియోగించిన లేదా విక్రయించిన సదరు సమాచారాన్ని దగ్గరలోని పోలీస్ వారికి గాని, 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలని తెలిపారు. ఎన్ డి పి ఎస్ చట్టం అనేది కఠినమైన చట్టం. గంజాయి అమ్మిన, కొనిన, సరఫరా చేసిన, సేవించిన, పండించిన వారికి ఈ చట్టం వర్తిస్తుంది. ఈ చట్టం కింద నమోదైన కేసుల్లో 10 నుండి 20 సంవత్సరాలు జైలు శిక్ష పడుతుంది. బెయిల్ రావడం కూడా కష్టతరం అవుతుందన్నారు. విద్యార్థులందరూ నిషేధిత మాదకద్రవ్యాలపై అవగాహన పెంచుకొని, వాటి వలలో పడకుండా, దేశాభివృద్ధికి తోడ్పడే పౌరులుగా ఎదగాలి అని తెలిపారు.

### అన్నా క్యాంటీన్ ల ద్వారా
# నాణ్యమైన ఆహారం పంపిణీ
### ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నాణ్యత, శుభ్రతను స్వయంగా పరిశీలించిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు




**పల్నాడు, నవంబర్ 6, (మనసులో మాట):** నరసరావుపేట లో పేదలకు సబ్సిడీ అల్పాహారం అందించే అన్నా క్యాంటీన్ల పనితీరును మెరుగుపరచేందుకు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.. గురువారం ఉదయం నరసరావుపేటలోని మూడు అన్నా క్యాంటీన్లకు చేరుకున్న డాక్టర్ అరవింద బాబు, అల్పాహారం నాణ్యతను పరీక్షించుకుంటూ స్వయంగా భుజించి, పరిసరాల శుభ్రతను దగ్గర నుంచి పరిశీలించారు. అక్కడి నాయకులు, ఉద్యోగస్తులతో మాట్లాడుతూ వారికి అందరికీ ప్రయోజనకరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. అన్నా క్యాంటీన్లు ప్రభుత్వ పథకంగా పేదలకు తక్కువ ధరకు నాణ్యమైన ఆహారం అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ క్యాంటీన్లలో అల్పాహారం నాణ్యత, శుభ్రత, సేవా వేగం మరింత మెరుగుపడాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అన్నా క్యాంటీన్లు మా ప్రభుత్వం ఆశయాల్లో భాగం. ప్రతి క్యాంటీన్‌లో నాణ్యమైన ఆహారం, శుభ్ర పరిసరాలు ఉండాలి. ఇది పేదలకు మాత్రమే కాకుండా, అందరికీ ఆకర్షణీయంగా ఉండాలన్నారు.

పరిశీలన సమయంలో అన్నా క్యాంటీన్ ఇన్‌చార్జిలు, స్థానిక నాయకులు, ఉద్యోగస్తులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు. ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలిస్తూ, వంటగది, డైనింగ్ ఏరియా శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఒక్కో క్యాంటీన్‌లో ఉద్యోగస్తులతో మాట్లాడిన డాక్టర్ అరవింద బాబు, మీ పని మా ప్రభుత్వం బాధ్యత. ప్రతి రోజు ఆహారం తాజాగా, ఆరోగ్యకరంగా ఉండాలి. శుభ్రత మరింత పెంచండి అంటూ సూచనలు చేశారు. స్థానికులు ఈ పరిశ్రమణను స్వాగతించారు. ఎమ్మెల్యే స్వయంగా వచ్చి తిని, పరిశీలించడం వల్ల క్యాంటీన్ల నాణ్యత మరింత మెరుగవుతుందని స్థానికుడు అభిప్రాయపడ్డారు. ఈ పరిశ్రమణ ద్వారా అన్నా క్యాంటీన్ల పనితీరు మరింత దృష్టిలో పడి, ప్రజలకు మరింత విశ్వాసం కలిగించే అవకాశం ఉందని నాయకులు చెప్పారు. ఎమ్మెల్యే తన బాధ్యతలను ప్రజల సంక్షేమంపై దృష్టి సారించి నిర్వహిస్తున్నారు.

### ఏలేరు జలాశయంలో
# 20 లక్షల చేప పిల్లలు విడుదల
### మత్స్యకారుల జీవనోపాధికి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వం - మత్స్యశాఖ అధికారులు



**ఏలేశ్వరం మనసులో మాట నవంబర్ 6..** కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మత్స్యకారుల జీవనోపాధినికి అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని కూటమి నాయకులు పేర్కొన్నారు. స్థానిక ఏలేరు జాలాశయం పై అదారపడిన మత్యాకారుల ఉపాధికి అనేక విధాలుగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కృషి చేస్తున్నారని ఏలేశ్వరం మండలం కూటమి నాయకులు అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం నగర పంచాయతీ శివారున ఉన్న ఏలేరు జలాశయంలో జిల్లా మత్స్యశాఖ అధికారి వి కృష్ణారావు ఏలేశ్వరం మత్స్యశాఖ ఇన్స్పెక్టర్ బి. రాజేంద్ర రావు ఆధ్వర్యంలో గురువారం ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి అధ్యక్షతన ఏలేశ్వరం మండల కూటమి శ్రేణులతో కలిసి 20 లక్షల చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా మత్స్యశాఖ అధికారి వి.కృష్ణారావు మాట్లాడుతూ మత్స్యశాఖ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లాలో డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మత్స్య విత్తన క్షేత్రంలో పెంచిన మేలు జాతి బుర్ర బొచ్చు ,రాగండి వంటి మేలు రకం చేప పిల్లలను ఏలేరు జలాశయంలో గురువారం సాయంత్రం విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఈ చేప పిల్లలు ద్వారా ఏలేరు జలాశయం పై ఆధారపడి 1500 కుటుంబాలు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఉపాధి పొందుతాయన్నారు. ఏలేరు జలాశయం పరిధిలో ఉన్న 6 మండలాలకు చెందిన 21 గ్రామాలకు చెందిన మత్యాకార కుటుంబాలు ఉపాధి పొందుతాయి అన్నారు. ఏలేరు ప్రాజెక్ట్ పరిసర ప్రాంతంలో ప్రజలకు మంచి నాణ్యమైన ప్రోటీన్లు తో పాటుగా ఒమెగా ఫాటియాసిడ్ అధికంగా కలిగిన సహజ సిద్దంగా పెరిగిన చేపలు ఆహారంగా లభిస్తా యని అయన అన్నారు. అలాగే ఏలేరు జలాశయంలో చేపల వేట చేయు మత్స్య కారులందరూ బాధ్యతాయు తంగా చేపల వేట చేయాలని, అర అంగుళం కన్నా తక్కువ మెష్ సైజు వలలను ఉపయోగించ రాదని ఆయన సూచించారు. కూటమి నాయకు లు బొదిరెడ్డి గోపాలకృష్ణ, మూది నారాయణ స్వామి, బ్యాంకు రాజు, అలమండ చలమయ్య చిక్కాల రాజ్యలక్ష్మి చిక్కాల లక్ష్మణరావు, పెంటకోట మోహన్, కోనాల వెంకటరమణ, పెంద్ర శ్రీను,గంగిరెడ్ల మణికంత, వాగు రాజేష్,రుచి రమేష్,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు బాలసాడి రంగారావు, ఎస్ఐఎఫ్టి ఆఫీసు నుండి మత్స్య సహాయ సంచాలకులు జాస్మిన్, లావణ్య, ప్రకాష్ రావు, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి ఆర్. నూకరాజు, రామకృష్ణ భారీ సంఖ్యలో మత్యాకారులు పాల్గొన్నారు.





# మహోన్నతుడు ఉండవిల్లి

**అనపర్తి ( మనసులో మాట) నవంబరు 6:** రాయవరం మునసుబుగా యాతి గడించిన ఉండవిల్లి సత్యనారాయణమూర్తి గురువారం, పందలపాక వెలంపేట రామాలయం వద్ద ఉన్న ఆయన 36 వర్ధంతి సందర్భంగా, విగ్రహానికి సందర్భంగాపూలమాల వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ పడాల వెంకట రామారెడ్డి మాట్లాడుతూ, ఆపర రాజకీయ దురందరునిగా ఎంతో మందికి మార్గదర్శకులైన ఉండవిల్లి, పల్లె ప్రాంత వాసులకు విద్యను దగ్గర చేసి వారి మనస్సుల్లో చెరగని ముద్ర వేశారన్నారు. మాజీ ఎమ్మెల్సీగా ఎన్నో సేవలు అందించారని, వెలంపేట రామాలయానికి ఎంతోకృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలోని మాజీ ఎంపిటీసీలు సబ్బారపు సూర్యనారాయణ, సబ్బెళ్ల విజయ భాస్కర్ రెడ్డి, పంచాయతీ వార్డు సభ్యులు మల్లిరెడ్డి వీర దుర్గాప్రసాద్, మాజీ పంచాయతీ వార్డు సభ్యులు గొర్రెపోటీ సత్యనారాయణ, విశాంత్రి ఉపాధ్యాయులు వల్లూరి పరుశురామ చౌదరి, యాసలపు రాంబాబు: రెడ్డి చేల్లారావు, జామి సత్యనారాయణ, నాగిరెడ్డి సత్తిబాబు పాల్గొన్నారు.

# కుదిరిన అవగాహన ఒప్పందం



**కాకినాడ (మనసులో మాట ), నవంబరు 6:** కాకినాడ జేఎన్టీయూ, హైదరాబాద్ లోని స్కిల్ డిజైర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల మధ్య గురువారం అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూకే ఉపకులపతి ప్రొఫెసర్ సి. ఎస్. ఆర్.కె. ప్రసాద్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్. శ్రీనివాసరావు, యూనివర్సిటీ డైరెక్టర్లు, యూసీఈకే ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు పాల్గొని, స్కిల్ డిజైర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కో-ఫౌండర్ శ్రీకాంత్ ముప్పాల ఈ సందర్భంగా జేఎన్టీయూకేకు విచ్చేసి అవగాహన ఒప్పందంపై సంతకం చేశారు. ఈ ఒప్పందం ద్వారా జెఎన్టియుకె విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్, ఇంటర్న్షిప్స్, స్వయం కోర్సులు, స్కిల్ ఎనోన్స్మెంట్ కోర్సులను నిర్వహించడం జరుగుతుందని, హైదరాబాద్ లోని స్కిల్ డిజైర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ద్వారా విద్యార్థులకు కంప్యూటర్ & ఐటి స్కిల్స్ ప్రోగ్రామ్స్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ & సివిల్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ను అందించనున్నట్లు జేఎన్టీయూకే ఉపకులపతి ప్రొఫెసర్ సి. ఎస్. ఆర్.కె. ప్రసాద్ తెలిపారు.

### భవిత సెంటర్ కు రూ.3 లక్షల
# ఫిజియోథెరపీ పరికరాలు పంపిణీ
### - భవిత కేంద్రం కు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తాం
### - సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్



**రామచంద్రపురం(మనసులో మాట) నవంబరు 6..** రామచంద్రపురం మండలం భవిత కేంద్రానికి రూ. 3 లక్షల విలువైన ఫిజియోథెరపీ పరికరాలను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం గురువారం అందజేశారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచనల మేరకు ఇసుజు మోటార్స్ ఇండియా ద్వారా భవితా కేంద్రానికి సిఎస్ఆర్ నిధుల నుంచి వీటిని సమకూర్చారు. ఈ పరికరాలను ఇసుజు కంపెనీ ప్రతినిధులు,సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా అందించారు. ఈ పరికరాలు అందించడం ద్వారా మండలంలో ఉన్న తీవ్రస్థాయి, మంచానికే పరిమితమైన దివ్యాంగ పిల్లలకు మెరుగైన ఫిజియోథెరపీ సేవలు మండల భవిత కేంద్రం ద్వారా అందించే అవకాశం కలుగుతుందని సత్యం అన్నారు. ఇప్పటివరకు ప్రైవేటుగా ఫిజియోథెరపీ సేవలు పొందుతూ చాలా వ్యయాన్ని హెచ్చించడం జరిగిన కుటుంబాలకు ఇది ఊరటగా ఉంటుందన్నారు. మండలంలో ఉన్న ఫిజియోథెరపీ సేవలను అవసరమైన పిల్లలందరూ ఉపయోగించు కోవాలన్నారు. ఇసుజు మోటార్స్ ఇండియా కంపెనీ ప్రతినిధులు శంకర్ శ్రీనివాస్, ఓనో సుంగ్ ( జపాన్) సమగ్ర శిక్ష జిల్లా ఐఇ కోఆర్డినేటర్ ఎంవివి సత్యనారాయణ, ఎంఈఓలు వీర రాఘవ రెడ్డి, వాసంశెట్టి నాగేశ్వరి,ఎంపీడీవో పద్మజ్యోతి, ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, పట్టణ టిడిపి అధ్యక్షుడు ఉండవిల్లి శివ, అంకం శ్రీనివాస్, కవల నానాజీ, గోవిందు, ఏసుదాసు, భవిత కేంద్రం సిబ్బంది, మండల ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

# బస్సు పై దాడి




**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 6:** డా. బీ. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఆర్టీసీ బస్సుపై కొందరు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. అమలాపురం - కాకినాడ ఆర్టీసీ బస్సు లో ఈ ఘటన చోటుచేసుకుంది. అమలాపురం కిమ్స్ ఆస్పత్రి వద్ద మురమళ్ల గ్రామానికి చెందిన ఓ యువతి ఆర్టీసీ బస్సు ఎక్కింది. ఆ యువతి టికెట్ తీసుకోకపోవడంతో కండక్టర్ కి యువతి కి వాగ్వివాదం జరిగింది. మాటామాటా పెరగడంతో అనాతవరం సమీపంలో యువతిని రోడ్డుపై దించేసి వెళ్లిపోయారు. విషయం బంధువులకు చెప్పడంతో మురమళ్ల వద్ద గ్రామస్థులు బస్సును ఆపి అద్దాలు ధ్వంసం చేశారు. అనంతరం డ్రైవర్, కండక్టర్లపైనా దాడికి యత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఘర్షణపై పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



నరసరావుపేట మున్సిపాలిటీలో

# రూ. 62 లక్షలతో అభివృద్ధి పనులు

**ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

**పల్నాడు, నవంబర్ 6 (మనసులో మాట):** నరసరావుపేట మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు రూ. 62 లక్షలతో గురువారం ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. పట్టణంలో 11వ వార్డు సీబీఐటీ స్కూల్ లైన్‌లో రూ.55 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఇందులో పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ గ్రాంటు రూ.25 లక్షలు, బీపీఎస్–ఎల్ఆర్ఎస్ గ్రాంటు రూ.30 లక్షలతో కలిపి మొత్తం రూ.55 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, డ్యూయల్ డ్రైనేజీ వ్యవస్థకు డాక్టర్ అరవిందబాబు శంకుస్థాపన చేశారు. ప్రతి వీధిలోనూ నీరు నిలవకుండా, వాహనాలు సునాయాసంగా ప్రయాణించేలా చేయడమే లక్ష్యం అని ఎమ్మెల్యే ఈ సందర్భంగా స్పష్టం చేశారు. 15వ వార్డు కొండలరావుపేటలో మున్సిపల్ జనరల్ ఫండ్‌తో రూ.7 లక్షలతో నిర్మించిన 400 మీటర్ల సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించి, స్థానికులతో మమేకమయ్యారు. చిన్న పనైనా ప్రజల ఇంటి ముందు వరకు చేర్చడమే నా బాధ్యత అని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, డిఈ షేక్ మహమ్మద్ రఫీక్, ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే...

# అంతే సంగతి



**ముమ్మిడివరం(మనసులో మాట) నవంబరు 6:** అలసిన ప్రయాణానికి ఆటో పడకగా మారింది.. చేరాల్సిన గమ్యం ప్రమాదపుటంచున సాగింది.. అసలే పరిమితికి మించిన ప్రయాణం.. ఆపై ప్రయాణికుల పవళింపు.. డా. బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం అనాతవరం లో కనిపించిన దృశ్యం. ఒక డ్రైవర్ ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం ఓ తప్పయితే, వెనుక భాగంలో డోర్‌ను తీసి ప్రయాణికులను కూర్చోపెట్టాడు. అంత కంటే నిర్లక్ష్యంగా ముగ్గురు మహిళలు అక్కడ కూర్చోగా, ఇద్దరు నిద్రిస్తూ వెళ్లారు. ఇంత నిర్లక్ష్యపు ప్రయాణాలతో ప్రమాదాలు జరుగుతున్నా, కాస్తయినా ఆలోచన ఉండడం లేదని ప్రజలు పెదవి విరిచారు. వాహనాలకు చిన్న కారణాలతో చలానాలు విధించే రవాణా శాఖకు ఇవి కనిపించడం లేదాని ప్రజలు విమర్శలు చేస్తున్నారు.

# ఆస్ట్రోనాట్ అభ్యర్థిగా కైవల్య రెడ్డి ఎంపిక



**నిడదవోలు( మనసులో మాట) నవంబర్ 6..** అంతరిక్ష యాత్రలో పాల్గొనేందుకు కైవల్య రెడ్డి ఎంపికయ్యారు. అంతరిక్ష యాత్రలో పాల్గొనేందుకు ఆస్ట్రోనాట్ అభ్యర్థిగా నిడదవోలు పట్టణానికి చెందిన కైవల్య రెడ్డి ఎంపిక ఎంపిక అవ్వటం విశేషం. కుంచాలకవేల్యా రెడ్డి అమెరికాలోని ఫ్లోరిడాకు చెందిన అంతరిక్ష పరిశోధనా సంస్థ టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్ వారు 2029 లో చేపట్టిపోయే అంతరిక్ష యాత్రలో పాల్గొనేందుకు ఆస్ట్రోనాట్ అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఆస్ట్రోనాట్ అభ్యర్థిగా ఎంపిక ప్రక్రియ చాలా కష్టతరమైనది అయినా ఈ అవకాశం దక్కడం అదృష్టంగా భావిస్తున్నారు. టి.ఎస్.ఐ సి ఈ ఓ నీల్ ఎస్ లచ్ మన్, చీఫ్ ఆస్ట్రోనాట్ విలియం మెక్ ఆర్డర్ మరియు సి ఓ ఓ అండ్ చీఫ్ ఇంజనీర్ జరిగిన ఇంటర్వ్యూలో ఆమె ఎంపిక అయ్యారు.

# నేడు వందేమాతరం 150వ వార్షికోత్సవం

- ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు
- నేటి ఉదయం 10 గంటలకు జిల్లా వ్యాప్తంగా సామూహిక గానం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 6:** దేశభక్తి గీతం "వందేమాతరం" రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నేటి ఉదయం 10 గంటలకు జిల్లా వ్యాప్తంగా సామూహిక వందేమాతరం గానం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన జీఓ ఆర్టీ నెంబర్ 2035 (జనరల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం) ప్రకారం ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ఒకే సమయానికి ఘనంగా నిర్వహించేందుకు అన్ని జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారులకి సూచనలు జారీ చేసినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలియజేశారు. ప్రజలు స్వచ్ఛందంగా ప్రజా ప్రదేశాలలో జరిగే ఈ సామూహిక గానం కార్యక్రమంలో పౌరులు, విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొనాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం, విద్యా సంస్థ, సంస్థల ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు వందేమాతరం గేయం సామూహికంగా ఆలపించాలన్నారు. తూర్పు గోదావరి జిల్లాలోని అన్ని శాఖాధిపతులు, విభాగాధికారులు, డివిజన్ మండల గ్రామ స్థాయిలో కార్పొరేషన్లు, సంస్థల అధికారులు తమ పరిధిలో వందేమాతరం గానం కార్యక్రమాన్ని సముచితంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు.

**నేటి నుంచి జిల్లాలో వాట్సాప్ ఆధారిత సేవలపై "మన మిత్ర" కాంపెయిన్ ప్రారంభం: కలెక్టర్**

జిల్లా వ్యాప్తంగా "మన మిత్ర" వాట్సాప్ ఆధారిత సేవలపై డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమం నేటి (శుక్రవారం) నుంచి ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ కార్యక్రమం కింద ప్రతి శుక్రవారం జిల్లాలోని అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ప్రతి కుటుంబం డిజిటల్ ప్రభుత్వ సేవలను సులభంగా వినియోగించుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అన్నారు. ప్రతి పౌరుడికి వాట్సాప్ ద్వారా సేవలందించే విధానం గురించి అవగాహన కల్పించాలని సూచించారు.

అన్ని గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది శుక్రవారం రోజున ఇంటింటికీ వెళ్లి వాట్సాప్ సేవల ప్రదర్శన (డెమో), క్యూఆర్ కోడ్ పంపిణీ, పాంప్లెట్లు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి ఇంటిని కవర్ చేసి, నమోదు అయిన కుటుంబాల వివరాలను రికార్డు చేయాలని సూచించారు. పంచాయతీ, వార్డు పరిపాలనా కార్యదర్శులు తగిన సమన్వయం చేసి, తమ పరిధిలోని అన్ని ఇళ్లను కవర్ అయ్యేలా చూడాలని కలెక్టర్ సూచించారు. "మన మిత్ర వాట్సాప్ ప్లాట్‌ఫారమ్ ద్వారా ప్రజలు తమ అవసరమైన ప్రభుత్వ సేవలను వేగంగా పొందగలుగుతున్నారు. ప్రతి పౌరుడు ఈ సేవలతో అనుసంధానం కావాలి" అని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.

# బాబోయ్.. కుక్కలు

- జిల్లాలో పెరుగుతున్న వీధి కుక్కల సంచారం
- గుంపులుగా సమాచారం.. భయపడుతున్న ప్రజలు
- జంతు సంరక్షణ సంస్థల చర్యలతో కుక్కల నియంత్రణ తో అధికారులు వెనకడుగు



**కాకినాడ (మనసులో మాట) నవంబరు 6:** జిల్లాలో వీధి కుక్కల బెడదఎక్కువగా ఉంది. గత నాలుగు నెలల వ్యవధిలో జిల్లాలో 5,000 మందిని పైగా కుక్కలు కరిచాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. కుక్కలను నియంత్రించాలని అధికారులు భావిస్తున్నా జంతు సంరక్షణ సంస్థల చర్యలతో వెనుకడుగు వేస్తున్నారు. దీని వలన జనం ఇబ్బందులు పడుతున్నారు.జిల్లాలో పలు చోట్ల వీధి కుక్కలు గుంపులుగా సంచరిస్తున్నాయి. వాహనచోదకులు, పాదదా రులను వెంబడిస్తున్నాయి. చిన్నారులను సైతం కరిచేస్తున్నాయి. వీది కుక్కల నియంత్రణ, చర్యలు ఈ విధమైన సంఘటన ప్రతి రో జూ ఎదురవుతున్నా పంచాయతీ, మునిసిపల్ అధికారులు ఏమీ చేయలేక పోతున్నారు. నాలుగు నెలల వ్యవధిలో జిల్లాలో 1580 మందిని కుక్కలు వీధి కుక్కలు.లు కరిచాయంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోచ్చు. జంతువుల పై క్రూరత్వ నివారణ సంస్థ (ఎస్పీసీఏ)లో భాగమైన నిక్లాక్రాస్ సంస్థ పేరు చెబితే అధికారులు భయపడుతున్నా రు కుక్కలు దాడి చేసి కరిచి గాయపరిచినా ఏ మీ చేయలేని పరిస్థితి ఉంది. కుక్కలను పట్టుకు నే సమయంలో చిన్న గాయమైనా సంస్థ కారణంగా కోర్టులు చుట్టూ తిరగాల్సి వస్తుందని వాటి జోలికి వెళ్లడం లేదు. ఫలితంగా గ్రామాలు, పటణాల్లో గ్రామసింహాల బెడద రోజు రోజుకి పె రిగి పోతోంది. గుంపులు గుంపులుగా తిరుగుతు న్న కుక్కలను చూస్తే రోడ్డు మీదకు రావాలంటే భయపడే పరిస్థితి వచ్చింది. ద్విచక్రవాహనాలపై వెళ్లే వారిని వెంబడిస్తున్నాయి. దీంతో వేగం పెంచిన వాహనచోదకులు ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయి. కాకినాడ కార్పొరేషన్ పరిధి లో 18,000 పైగా కుక్కలు ఉన్నాయని, వీటిలో ఈ సంవత్సరం 3వేల కుక్కలకు కుటుంభ నియంత్రణ ఆపరేషన్లు చేయడం జరిగిందని కాకినాడ హెల్త్ అధికారి పృథ్వి చరణ్ తెలిపారు. అయితే దీని బట్టి పోల్చుకుంటే జిల్లా వ్యాప్తంగా సుమారు 25 వేలకు పైగా వీధి కుక్కలు ఉన్నాయన్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయడానికి కాకినాడ లో ప్రత్యేక కా ర్యాలయం ఉంది. జిల్లాలో మరెక్కడా లేకపోవడం తో ఆపరేషన్ చేయడాని కి ఒక్కొక్క కుక్కకి రూ.1500 ఖర్చు చేస్తారు. అయితే పంచాయతీల్లో ఇటువంటి ప్రయత్నం ఏమీ చేయడం లేదు. ఖర్చుతో కూడుకున్న పని కావడంతో కుక్కల ని వారణకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నా యి. యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్ వేయడం తప్పితే కుక్కల నివారణకు ఏమీ చేయ లేకపోతున్నారు.

# సామర్లకోటలో వైభవంగా జ్వాలాతోరణ వేడుకలు





**పెద్దాపురం, (మనసులో మాట) నవంబర్ 6..** సామర్లకోట పంచరామ భీమేశ్వర స్వామి ఆలయంలో గురువారం రాత్రి కార్తీక పౌర్ణమి జ్వాలాతోరణం మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈవో బల్ల నీలకంఠం, చైర్మన్ కంటే జగదీష్ మోహన్ ఆధ్వర్యంలో అర్చకులు రాంబాబు శర్మ, వెంకన్న శర్మ, సత్యనారాయణమూర్తి, సోమేశ్వర శర్మ, వినయ్ శర్మ, దత్తు శర్మ తదితర పండితులు బాల త్రిపుర సుందరి సమేత భీమేశ్వర స్వామికి విశేష పూజలు చేశారు. మేళ తాళాలు,మంగళవాయిద్యాలు వేదమంత్రాలతో బాల త్రిపుర సుందరి భీమేశ్వర స్వామి పల్లకి ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో యమద్వారంగా పిలిచే జ్వాలాతోరణం వద్ద స్వామివారితో కలిసి భక్తులు మూడుసార్లు జ్వాలాతోరణం ప్రవేశం నిర్ణయించారు. అనంతరం ఆలయ ప్రాంగణం వద్దగల భక్తులు, రైతులు, యాత్రికులు జ్వాలాతోరణం లాగేందుకు పోటీపడ్డారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్, క్రైమ్ సీఐ అంకబాబు, పోలీసులు జ్వాలాతోరణం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రశాంతంగా జ్వాలాతోరణ వేడుక జరిగింది, అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు,గోల్టి సత్యనారాయణ, అరుణ్ వంశి, చీమల కొండ ప్రసాద్,పడాల వీరబాబు, నిడదవోలు వీర్రాజు, బుల్లమ్మ సరోజ్ వాసు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ వర్సెస్ నాయకుడు..

**తీవ్రవాగ్వాదం రోడ్డుపైనే ఒకరిపై మరొకరు దాడి చేసుకున్న వైనం**

పిఠాపురం, (మనసులో మాట) నవంబరు 6. పిఠాపురం పట్టణం నాలుగ వ వార్డు నందు కాంట్రాక్టర్ మరియు అధికార పార్టీ నాయకుడి మధ్య గురువారం మధ్యాహ్నం తీవ్రవాగ్వాదం చోటు చేసుకున్నట్లు సమాచారం.పట్టణంలో నాలుగ వ వార్డుకు చెందిన ఒక నాయకుడు అదే ప్రాంతంలో రోడ్డు నిర్మాణం చేపడుతున్న ఒక కాంట్రాక్టర్ పై వాగ్వాదానికి దిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది. 15వ ఆర్థిక సంఘం నిధులతో స్థానిక నాలుగవ వార్డు మేక వారి వీధి నందు రోడ్డు నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్ వద్దకు అధికార పార్టీకి చెందిన వాడినంటూ, మాకు చెప్పకుండా వచ్చి మా వార్డులో పనులు చేయడం ఏంటంటు రుబాబు చేసినట్లు స్థానికులు సమాచారం. మా వార్డులో పనిచేస్తూ మాకు తెలియపరచాలి కదా అంటూ కాంట్రాక్టర్ పై మండిపడ్డ నాయకుడు.. దానికి స్పందనగా సదరు కాంట్రాక్టర్ మున్సిపల్ అధికారులను అడగాలని మేము కేవలం పని చేసుకునేందుకు మాత్రమే ఇక్కడికి వచ్చామంటూ సమాధానం చెప్పడంతో ఆ నేత ఆగ్రహంతో కాంట్రాక్టర్ పై దాడి చేశాడని వెంటనే కాంట్రాక్టర్ కూడా నేతపై ప్రతి దాడి చేశారని ఒకరికొకరు పరస్పరం దాడులు చేసుకోవడంతో తీవ్రవాగ్వాదం చోటుచేసుకుందని స్థానికులు తెలియజేశారు. అయితే కాంట్రాక్టర్లు ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయకపోయినప్పటికీ నేతల ఒత్తిడితో పనులు చేస్తున్నామని బోలెడు వడ్డీల భారం తమపై పడుతుందంటూ ఇప్పుడు నేతలు తమకు చెప్పకుండా అలా చేశారు ఎలా చేశారు అంటూ తమపై దాడులు చేయడం చాలా విచారకరమని కొందరు కాంట్రాక్టర్లు బహిరంగంగానే పిఠాపురం మున్సిపల్ పరిధిలో పనులు చేయకపోవడం మంచిదంటూ చెవులు కోరుకుంటున్నట్లు సమాచారం .



# వైసీపీ నుంచి జనసేనలోకి చేరికలు

**పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన తుమ్మలపల్లి రమేష్**

**కిర్లంపూడి (మనసులోమాట) నవంబరు 6..** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలో వైసీపీ నుండి జనసేనలోకి భారీ చేరికలు జరిగాయి.వైసీపీ నాయకులు దాడి చిన్న బుజ్జి ఆధ్వర్యంలో తుమ్మలపల్లి రమేష్ సమక్షంలో 500 మంది జనసేన పార్టీలో చేరడం జరిగింది.ముందుగా దాడి చిన్న బుజ్జి కి తుమ్మలపల్లి రమేష్ జనసేన కండువా వేసి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమిలో ముందుకు సాగుతూ పార్టీని బలోపేతం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కార దిశగా ముందుకు సాగుతామని ప్రకటించారు. కిర్లంపూడిలో బలమైన నాయకుడు దాడి చిన బుజ్జి పార్టీలోకి రావడం ఆనందంగా ఉందని, చిన్న బుజ్జి మిగతా జనసైనికులను కలుపుకుని కిర్లంపూడి మండలంలో జనసేన పార్టీని తిరుగులేని శక్తిగా నిలుపుతారని ఆశిస్తున్నాము అని అన్నారు.ఈ సందర్భంగా చిన్న బుజ్జి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ఆశయాలు నచ్చి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ నాయకత్వంలో పనిచేయడానికి మేము జనసేన పార్టీలోకి వచ్చామని, జనసేన పార్టీని 2029 ఎన్నికలలో తిరుగులేని శక్తిగా మలుస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తప్పిన ప్రయాణం భయంతో వణికిపోయినా ప్రయాణికులు



**అనపర్తి (మనసులో మాట) నవంబరు 6:** విశాఖపట్నం నుండి మహబూబ్ నగర్ వెళ్ళే 12861 ఎక్స్ప్రెస్ రైలు బుధవారం రాత్రి, చక్రాల కింద మంటలు రావడంతో, రైలులో ఉన్న ప్రయాణికులు భయకంపితులయ్యారు. ఎస్–2 బోగీలో మంటలు చెలరేగినట్టు డిఎస్పీ నుంచి సమాచారం రావడంతో అనపర్తి సిఐ, ఎస్బి సిఐసూచనల మేరకు చుట్టుపక్కల ఆసుపత్రులను అలెర్ట్ చేయడం తో పాటు ఫైర్ ఇంజన్లు, ఆటో యూనియన్ సభ్యులను, అప్రమత్తం చేసి సంఘటన జరిగిన అనపర్తి మండలం లక్ష్మీనరసాపురం రైల్వే గేటు వద్ద కు చేరుకున్నారు. అయితే రైలుచక్రం కు. బ్రేక్ పట్టి వీల్ నుండి నిప్పు రవ్వలు రావడం జరిగిందని నిర్ధారించారు, దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

కూటమి నేతలు దోచుకోవడానికే

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు కుట్ర

**వంగా గీత**



**పిఠాపురం, ( మనసులో మాట)నవంబరు 6..** కూటమి నేతలు దోచుకోవడానికే ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేస్తున్నారంటు అంటూ వంగా గీత ఆరోపించారు. పిఠాపురం పట్టణంలో 27, 28వ వార్డు మంగయమ్మారావుపేట ప్రాంతాలలో పిఠాపురం వైయస్సార్సీపీ శ్రేణులు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ పిఠాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వంగా గీత విచ్చేశారు. కూటమి ప్రభుత్వం గవర్నమెంట్ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ వైఎస్సార్ సీపీ పిలుపునిచ్చిన ప్రజల నుండి కోటి సంతకాల సేకరణ వంగా గీత విశ్వనాథ్, వైకాపా శ్రేణులు చేపట్టారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ప్రైవేటు మెడికల్ కళాశాలకు వ్యతిరేకంగా తమ మద్దతు తెలుపుతూ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వంగా గీత మాట్లాడుతూ కూటమి నేతలు దోచుకోవడానికి మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తున్నారంటూ ఆరోపించారు. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఉండాలని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేయించి నిర్మాణం ప్రారంభించారన్నారు. 5 మెడికల్ కాలేజీలు నిర్మాణం గత వైయస్సార్ ప్రభుత్వంలోనే నిర్మాణం పూర్తి చేసుకున్నాయన్నారు . మిగతా కళాశాలలను ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం పూర్తి చేయకుండా వ్యాపార ప్రయోజనాల కోసం 66 సంవత్సరాలకు ప్రైవేటు వ్యక్తులకు కళాశాలలను లీజుకు ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. దీనిని పూర్తిగా వైఎస్ఆర్సిపి వ్యతిరేకిస్తున్నట్లు ఆమె తెలిపారు. బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులందరూ వైద్య విద్య అభ్యసించాలనే దృక్కోణంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి గతంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు నిర్మించేందుకు కేంద్రంతో పోరాడి నిధులు తెచ్చారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం వాటిని మెడికల్ కాలేజీ లను నిర్వీర్యం చేస్తుందన్న ఉద్దేశంతో పెద్ద ఎత్తున నిరసన తెలుపుతూ కోటి సంతకాలు సేకరించి గవర్నర్కు అందజేయనున్నట్లు తెలిపారు. తప్పనిసరిగా ప్రభుత్వం ప్రైవేటు మెడికల్ కాలేజీల జీవోని వెనక్కి తీసుకోకపోతే ఆందోళన మరింత ఉధృతప్రైవేటు మెడికల్ కాలేజీల జీవోని వెనక్కి తీసుకోకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

**రైతులకు పరిహారం వెంటనే చెల్లించాలి**

పిఠాపురం నియోజకవర్గ పరిధిలో తుపాను మరియు ఏలేరు ప్రాజెక్టు నుండి దిగువకు విడుదలైన వరద రైతాంగం తీవ్రంగా నష్టపోయారని వంగా గీత తెలిపారు. పిఠాపురం నియోజకవర్గ పరిధిలో సుమారు ఎనిమిది వేల ఎకరాల పంట ధ్వంసం అయిందని తక్షణమే రైతులకు ప్రభుత్వం పంట నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఏ ఒక్క రైతు నష్టపోకుండా సంబంధిత శాఖల అధికారులు పంట నమోదు చేయాలన్నారు.

**తక్షణమే గండ్లు పుడ్చాలి**

నియోజకవర్గ పరిధిలో ఏలేరు ప్రాజెక్టు వరదలకు అనేకచోట్ల గండ్లు పడ్డాయని వాటిని తక్షణమే పుడ్చాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే పలుచోట్ల గట్లు బలహీనంగా ఉన్నాయని వాటిని బలపరచాలని వరదలు తుపానులు వచ్చినప్పుడు మాత్రమే అధికారులు అప్రమత్తమవుతున్నారని అలా కాకుండా ముందుగానే సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఆయా కాలవలపై పర్యటనలు చేసి ఎక్కడెక్కడ అవసరం మేరకు మరమ్మతులు చేయాలో గుర్తించి పనులు చేపట్టాలన్నారు.

# కల్తీ లో ఎవరి భాగం ఎంత

- పిఠాపురం మున్సిపల్ అధికారులు తీరుపై తీవ్రంగా మండిపడుతున్న విశ్వ హైందవ పరిషత్తు.
- కల్తీ నెయ్యికి అధికారులే సహకరిస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు..
- పిఠాపురం కేంద్రంగానే భారీ కల్తీ నెయ్యి కేంద్రాలు ఉన్నాయంటూ సంచలన ఆరోపణలు..
- పశువుల కళేబరాల నుండి నూనె సేకరించి ఆవు నెయ్యిగా సరఫరా చేస్తున్నారు..
- బుధవారం సీజ్ చేసిన నిల్వలకు గురువారం స్వాధీన పరుచుకున్న నిల్వలకు భారీ తేడాలు ఉన్నాయంటూ ఈలోపు సరుకు మాయం చేశారంటూ ఆరోపించిన హిందూ సంఘం నాయకులు









**పిఠాపురం, (మనసులో మాట) నవంబరు 6..**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం పట్టణంలోని కల్తీ నెయ్యి స్థావరాలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఆరు నెలల కాల వ్యవధిలో పట్టణంలో ఒకే ప్రాంతంలో రెండు కల్తీ స్థావరాలను గుర్తించిన హిందూ సంఘాల నాయకులు..

పిఠాపురం పట్టణం మాధవ నగర్ లోని ఇమిడిశెట్టి మణికంఠ ఈశ్వర్ అను వ్యక్తి ఇంట్లో జంతు కళేబరాలతో తయారు చేస్తున్న నూనెలను గురువారం స్వాధీనపర చుకున్నట్లు పిఠాపురం పారిశుధ్య నిర్వహణ అధికారి ప్రభాకర అప్పారావు తెలియజేశారు. సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభాకర అప్పారావు వివరాల మేరకు పట్టణంలో మాధవ నగర్ నందు ఓ ఇంట్లో జంతు కళేబరాలతో ఆవు నెయ్యి తయారు చేస్తున్నారన్న సమాచారంతో గురువారం ఆ ఇంటిని తనిఖీ చేశామని తనిఖీలలో 15 డబ్బాలలో గల జంతు కళేబరాల నూనెను రెవెన్యూ మరియు పోలీస్ అధికారుల సమక్షంలో గుర్తించామన్నారు. గృహ యజమాని ఇమిడి సెట్టి మణికంఠ ఈశ్వర్ అనే వ్యక్తిపై తదుపరి చర్యలకు పోలీసు వారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

పిఠాపురంలో కల్తీ నెయ్యి అక్రమ దందాపై విశ్వ హైందవ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు దువ్వ వెంకటేశ్వరరావు తీవ్ర ఆరోపణలు చేశారు. హిందువులు పవిత్రంగా భావించే గోమాత లను వధించి ఆ కళేబరాలతో ఆవు నెయ్యి తయారు చేస్తున్నా కేంద్రాలు పిఠాపురం స్థావరం గానే అనేకం ఉన్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదంటూ ఆయన ఆరోపించారు. బుధవారం అర్ధరాత్రి పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్ వెనుక మాధవనగర్ లోని ఓ ఇంట్లో జంతు కొవ్వు నిల్వల ఉన్నాయన్న సమాచారం మున్సిపల్ అధికారులకు తెలియపరిచిన అధికారులు స్పందించలేదన్నారు. కొంత కాలంగా పిఠాపురం కేంద్రం గా కల్తీ ఆవు నెయ్యి తయారు వుతుందని ఆరోపించారు. గతంలో కూడా అధికారులు ఇదే ప్రాంతంలో పలు కేంద్రాలపై దాడులు చేశారని గుర్తు చేశారు. సనాతన ధర్మం కోసం పోరాడుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నియోజకవర్గంలో కల్తీ నెయ్యి స్థావరాలు పెరిగిపోతున్నాయని తక్షణమే వీటిని అరికట్టా లన్నారు. పశువుల కొవ్వు, కల్తీ నెయ్యి గుర్తించి అధికారులు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. పశువుల వ్యర్ధాలను కరిగించి నెయ్యిగా ప్యాకింగ్ చేసి సరఫరా చేస్తున్నారన్నారు. హిందు సంఘాలు గోవుల సంరక్షణ కోసం పాటుపడుతు ంటే కనీసం అధికారులు సహకారం లేదని ఆరోపించారు. గతంలో కూడా పిఠాపురంలో పలువార్లు హిందూ సంఘాల నాయకులు కల్తీ నెయ్యి ఉన్నట్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలియజేశారు. ప్రతినెల మున్సిపల్ అధికారులు మామూళ్లు తీసుకుని ఈ దందాను ప్రోత్సహిస్తున్నట్లు తీవ్ర ఆరోపణ లు చేశారు. బుధవారం రాత్రి కల్తీ నెయ్యి స్థావరం వివరాలను తెలియపరచినప్పటికీ మున్సిపల్ అధికారులు అందుబాటులో లేమంటూ కాలయాపన చేశారన్నారు. అలాగే రాత్రి రెవెన్యూ అధికారులు గుర్తిం చిన నిల్వలకు ఇప్పుడు స్వాధీన పరుచుకున్న నెల వరకు భారీ తేడాలు ఉన్నాయని ఆరోపించారు. అధికారులే ఈ దందాకు కొమ్ముకాస్తున్నారంటూ సనాతన ధర్మ రక్షకుడైన ఉప ముఖ్యమంత్రి పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యుడు పవన్ కళ్యాణ్ ఈ విషయంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నట్లు తెలిపారు. పలుమార్లు ఇదే ప్రాంతంలో స్థావరాలు భారీ ఎత్తున గుర్తించడం జరుగుతుందని అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారంటూ తీవ్రంగా విరుచుకుపడ్డారు.

**స్థావరాలను అరికట్టేందుకు ఏం చేయాలి..**

పిఠాపురం పరిధిలో కల్తీ నెయ్యి స్థావరాలను అరికట్టాలంటే పూర్తిగా అధికారులంతా సమర్థవంతంగా పనిచేయాలని స్థానికులు కోరుతున్నారు. తీవ్రమైన రసాయనాలు జంతువుల కళేబరాల నుండి వెలుపడతాయని వాటి ద్వారా ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు వాటిల్లుతుందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పోలీస్ అధికారులు తరచుగా పిఠాపురం పరిధిలో నిర్వహిస్తున్న కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లను స్థానిక మాధవ నగర్ లో నిర్వహించాలని ప్రజలు కోరుకుంటున్నారు. పట్టణ పరిధిలో మాధవ్ నగర్ లైన్స్ క్లబ్ ప్రాంతాలలో క్షుణ్ణంగా పోలీసులు తనిఖీలు నిర్వహిస్తే దందాకు అడ్డుకట్ట వేయొచ్చునని పలువురు బాహాటంగా చర్చించు కుంటున్నారు.



## రాజ్యాంగ దినోత్సవాల్లో విద్యార్థులు స్ఫూర్తిదాయకంగా పాల్గొనాలి

- వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలు-విజేతలకు బహుమతులు
- రాజ్యాంగం పట్ల అవగాహన పెంపు లక్ష్యంగా కార్యక్రమాలు
- జిల్లా వృత్తి విద్యా శాఖ అధికారి డీ విజయశ్రీ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 6:** రాజమహేంద్రవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లాలోని 17 ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యాస రచన, వక్తృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి డీ విజయశ్రీ మాట్లాడుతూ "భారత రాజ్యాంగం యొక్క విశిష్టత దానిలో పొందపరచబడిన ప్రాథమిక హక్కులు- బాధ్యతలలో ఉందన్నారు. ప్రతి భారతీయ పౌరుడు రాజ్యాంగ బద్ధంగా జీవించి, సమాజానికి న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ విలువలను నిలబెట్టాలి" అని తెలిపారు. జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి ఎన్ఎస్వీఎల్ నరసింహం మాట్లాడుతూ ఇటువంటి పోటీలు విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు, ఉత్తమ పౌరులుగా ఎదగడానికి ప్రేరణనిస్తాయని చెప్పారు. పోటీలను ఎస్ సువర్ణకుమార్, బీ రామకృష్ణ, కే వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. న్యాయ నిర్ణేతలుగా వై శివకుమారి, ఎస్ రమతి, శైలజ, బీవీ రమణ వ్యవహరించారు.

## కాంగ్రెస్ జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షుడిగా బండి అభిషిక్తుడు నియామకం



**నిడదవోలు (మనసులో మాట) నవంబర్ 6..** నిడదవోలు పట్టణానికి చెందిన బండి అభిషేక్తుడు తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా నియమితు లయ్యారు. ఈ నియామక పత్రాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీకే. విశ్వేశ్వరరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ మేడవరపు భద్రం దొర, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ,తదితరులు పాల్గొన్నారు

### ఘనంగా హితకారిణి సమాజం

## నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 6:** నవయుగ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం పంతులు విద్యా సంస్థల్లో చదువుకున్న వేలాది మంది ప్రస్తుతం దేశ విదేశాల్లో ఉన్న స్థాయిల్లో ఉన్నారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. అసమానతలు లేని సమాజం కోసం, మహిళల విద్య, హక్కుల కోసం జీవితాన్ని త్యాగం చేసిన కందుకూరి వీరేశలింగం పంతులు ఆశయ స్ఫూర్తిగా హితకారిణి సమాజం అభివృద్ధికి నూతన కార్యవర్గం పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక ఎస్ కే వీటీ ఇంగ్లీషు మీడియం స్కూల్ వద్ద గురువారం హితకారిణి సమాజం చైర్మన్ గా నియమితుడైన డాక్టర్ యాళ్ల ప్రదీప్ కుమార్ తో పాటు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ వర్రే శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ కూటమి పార్టీల మధ్య ఐక్యతను బలపరిచే విధంగా అన్ని దేవదాయ కమిటీలు వేస్తున్నామని, మొట్ట మొదటి సారిగా ఈ కార్యవర్గంలో ముగ్గురు రెల్లి కులస్తుల సభ్యులను నియమించినట్టు తెలిపారు. సమాజం కోసం విలువైన ఆస్తులను త్యాగం చేసి కందుకూరి పంతులు సమకూర్చిన ఆస్తులను, విద్యా సంస్థలను గత వైసీపీ పాలకులు విద్యా శాఖ, దేవదాయ శాఖల్లో అనాలోచితంగా విభజించారని, ఆ సంస్థల్లో చదివే విద్యార్థులను, ఉద్యోగులను ఇబ్బంది పెట్టారన్నారు. తమ ప్రభుత్వంలో ఈ వివాదాన్ని, ఇబ్బందులు తొలగించడానికి నోడల్ అధికారిని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతిష్ఠాత్మకమైన, సమాజంలో గౌరవం కలిగిన హితకారిణి సమాజం ఆస్తుల పరిరక్షణకు, మౌలిక వసతులు అభివృద్ధికి, విద్యార్థుల, ఉద్యోగుల సంక్షేమానికి కార్యవర్గం చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు. తొలి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు విగ్రహాన్ని ఏకేసీ కాలేజీ వద్ద ప్రతిష్టించడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వచ్చే 15 ఏళ్ళు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుందని, ఆ మేరకు కూటమి ప్రభుత్వం ప్రజలకు సేవ చేస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ నగరంలో ప్రతిష్ఠాత్మక సంస్థగా ఎదిగిన ఎంతో మంది గొప్ప వ్యక్తులు సేవలు అందించిన హితకారిణి సమాజం పేరు ప్రఖ్యాతులు నిలబెట్టే విధంగా నేటి కార్యవర్గం పనిచేయాలని అన్నారు. గత పాలకులు సమాజం ఆస్తులను దుర్వినియోగం చేయడానికి యత్నాలు చేశారని విమర్శించారు. ప్రజల కోసం నిరంతరం ఆర్థిక, సామాజిక సేవలు అందించే తమ కుటుంబాన్ని విమర్శించే స్థాయి వైసీపీ నాయకులకు లేదని సమయం వచ్చినప్పుడు తమ సత్తా చూపిస్తామన్నారు. చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ యాళ్ల ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ రెండవసారి అవకాశం రావడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని, కందుకూరి ఆశయ స్ఫూర్తిగా సమాజం సంస్థల అభివృద్ధికి తమ కార్యవర్గం పాటుపడుతుందన్నారు. ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, చల్లా శంకర్రావు, అత్తి సత్యనారాయణ, పిక్కి నాగేంద్ర, వై శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. నగర తొలి మహిళ మేయర్ ఆదిరెడ్డి వీర రాఘవమ్మ నూతన కమిటీ సభ్యులను అభినందించారు. అనంతరం పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. అభినందన సత్కారానికి ముందుగా యాళ్ల ప్రదీప్ తన నివాసం నుంచి భారీ ర్యాలీగా సభ వేదిక వద్దకు చేరుకున్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి రండి...

# పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టండి

- లండన్ లో జరుగుతున్న వరల్డ్ ట్రావెల్ మార్కెట్ (డబ్ల్యూటీఎం)
- 2025 ప్రదర్శన వేదికగా ఇన్వెస్టర్లను ఆహ్వానించిన మంత్రి కందుల దుర్గేష్





**నిడదవోలు (మనసులో మాట)నవంబర్ 6..** ఏపీ పర్యాటక రంగానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం కల్పించేందుకు వరల్డ్ ట్రావెల్ మార్కెట్ -2025 ఎగ్జిబిషన్ చక్కని వేదికగా దోహదపడిందని తెలిపిన మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా ఏపీ పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టాలని ఇన్వెస్టర్లను సాదరంగా ఆహ్వానించారు. రెండో రోజు లండన్ పర్యటనలో భాగంగా వరల్డ్ ట్రావెల్ మార్కెట్ -2025 లో పాల్గొన్న మంత్రి దుర్గేష్ పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ నే ఎందుకు ఎంచుకోవాలి, ఏపీకి ఉన్న ప్రత్యేకతలేమిటి, ఏపీలో పెట్టుబడులు పెడితే ఎన్డీయే ప్రభుత్వం కల్పించే రాయితీలు ఏమిటి అన్న విషయాలను అక్కడికి వచ్చిన అంతర్జాతీయ ప్రతినిధులతో పంచుకున్నారు. అదే విధంగా ఏపీ స్టాల్ ద్వారా పర్యాటక రంగంలో అమలు చేస్తున్న నూతన పర్యాటక పాలసీ విధానాలను, పర్యాటక హోదా కల్పన తదితర అంశాలను కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా ఏపీకి వచ్చి పర్యాటక ప్రదేశాలను చూడండి అని, రాష్ట్ర సహజ సౌందర్యాలను ఆస్వాదించాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ సహకారంతో పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ట్రాన్స్ ఇండస్ కంపెనీకి చెందిన యూకే లీడింగ్ ఏషియా ట్రావెల్ స్పెషలిస్ట్ హరి దగ్గుబాటి, ఏకే ట్రావెల్ ఏజెన్సీ ఫౌండర్ ఆంథోని కింగ్స్లే, యూరోప్, నార్త్ ఆఫ్రికాకు చెందిన సీఎంసీవో సంస్థ మైస్ స్పెషలిస్ట్ క్రిస్ ఫోర్డ్, తమిళనాడు టూరిజం బోర్డు డైరెక్టర్ జెక్కు కురియన్ కురియాకోస్ తదితర ప్రతినిధులతో మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. లికా రేడియో ఛానల్ ప్రజెంటర్ రూబిరాజ, ట్రావెల్ అండ్ టూర్ వరల్డ్ ఆన్ లైన్ ట్రావెల్ పబ్లికేషన్ ఎడిటర్ లకు ఇంటర్వ్యూ ఇచ్చారు. అనేక మంది అంతర్జాతీయ మీడియా ప్రతినిధుల ద్వారా ఏపీ పర్యాటక వాణిని వినిపించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం పర్యాటక రంగంలో అమలు చేస్తున్న విధి విధానాలను వెల్లడించి పలువురు ఇన్వెస్టర్లను ఆకర్షించేందుకు డబ్ల్యూటీఎం సరైన వేదికగా భావిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పీపీపీ విధానంలో ఏపీ పర్యాటక రంగాన్ని వృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఇక్కడికి వచ్చిన ఇన్వెస్టర్లు ఏపీ పర్యాటక రంగంలో పెట్టుబడులు పెడితే మరింత వృద్ధి సాధించి స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వీలు కలుగుతుందన్నారు. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే తాము రూ.12,000 కోట్ల పర్యాటక పెట్టుబడులను ఆకర్షించామన్నారు. ఈ క్రమంలో క్యారవాన్, హోమ్ స్టే, టెంట్ సిటీ, ల్యాండ్ అలాట్ మెంట్ పాలసీలను వివరించారు. పర్యాటక పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు పలు రాష్ట్రాల్లో, దేశాల్లో రోడ్ షోలను నిర్వహిస్తున్నామన్నారు. పర్యాటక రంగంలో పెట్టుబడి పెట్టే ఇన్వెస్టర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సింగిల్ విండో విధానంలో అనుమతులు జారీ చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో ప్రఖ్యాత స్టార్ హోటళ్లు, బీచ్ రిసార్ట్స్ ఏపీకి వచ్చాయన్నారు. ఈ క్రమంలో ప్రైవేట్ పార్ట్నర్స్ పర్యాటక రంగాన్ని వృద్ధి చేసేందుకు తమదైన శైలిలో ముందుకు వస్తున్నార న్నారు. ఇతర రాష్ట్రాలతో, దేశాలతో అనుసంధానం చేసేందుకు ఏపీకి రోడ్డు,జల, వాయు, రైలు తదితర మార్గాలు అనేకం ఉన్నాయ న్నారు. కడప, కర్నూలు, తిరుపతి, విశాఖ, విజయ వాడ, రాజమహేంద్రవరం తదితర ప్రాంతాల్లో ఎయిర్ పోర్ట్స్ ఉన్నాయన్నారు. త్వరలోనే ఏపీలోని ప్రతి జిల్లాల్లో ఒక ఎయిర్ పోర్ట్ నెలకొల్పేందుకు సంకల్పించామన్నారు. తద్వారా మరిన్ని ప్రాంతాలకు నేరుగా అనుసంధానం ఉంటుందని భావిస్తున్నామన్నారు. విభిన్న మార్గాలతో ఇండియాలోనే ఏపీ అత్యధిక కనెక్టివిటీ ఉన్న ప్రాంతంగా నిలిచిందన్నారు.

2014న ఏపీ రాష్ట్రం విభజనకు గురైందని, అనంతరం పర్యాటకాన్ని అభివృద్ధి చేశామని, కానీ 2019-24లో ఏపీలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం పర్యాటక రంగాన్ని కుదేలు చేసిందని తెలిపారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టిసారించిందని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ఇద్దరూ పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని,వారి సారథ్యంలోని ఏపీ ప్రభుత్వం కేంద్రం సహకారంతో రాష్ట్ర పర్యాటక రంగంలో వినూత్న కార్యక్రమాలు చేపట్టిందన్నారు.రాష్ట్ర పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించారని, పారిశ్రామిక రంగానికి ఇచ్చే అన్ని రకాల రాయితీలు పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి అందిస్తున్నామని వెల్లడించారు. నూతన పర్యాటక పాలసీ %-% 2024-29 తో పర్యాటక రంగానికి ఊతం వచ్చిందన్నారు. విభిన్నమైన పర్యాటక ప్రదేశాలతో కూడిన ప్రదేశం ఆంధ్రప్రదేశ్ అన్నారు. ఇక్కడ ఎకో, అడ్వెంచర్, వెల్ నెస్, హెరిటేజ్, బీచ్, క్రూజ్ తదితర పర్యాటక ప్రక్రియల్లో పెట్టుబడులు పెట్టేందుకు అనుకూలమని అన్నారు. రాష్ట్రంలో సందర్శనకు వచ్చే పర్యాటకులకు ఆహ్లాదకరమైన అనుభవాలు అందిస్తున్నామన్నారు. సుదీర్ఘమైన సముద్ర తీరం, విశాఖ, కాకినాడ, మచిలీపట్నం, సూర్యలంక, నెల్లూరులో అందమైన బీచ్ లు, తిరుపతి, విశాఖపట్నం, అమరావతి(విజయవాడ) లాంటి మూడు ప్రధాన నగరాలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయన్నారు. విశాఖకు సమీపంలో దట్టమైన అడవులతో కూడిన అరకువ్యాలీ, లంబసింగి, అనంతగిరి లాంటి అందమైన ప్రకృతి రమణీయ ప్రదేశాలను మరింత వృద్ధి చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. తొట్లకొండ, బావి కొండ, బొజ్జనకొండ, నాగార్జునకొండ, అమరావతి, ఘంటసాల, విజయవాడ తదితర ప్రదేశాల్లో బుద్ధిస్ట్ సర్క్యూట్ లు ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే విశాఖ- చెన్నై- పాండిచ్చేరికి క్రూజ్ టూరిజంను ప్రారంభించి పర్యాటకులకు సముద్రతీర అనుభవాలను అందిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.అదే విధంగా రాష్ట్రంలో చాలా సంఖ్యలో టైగర్ రిజర్వ్స్, దట్టమైన అడవులు, గిరిజన ప్రాంతాలు ఉన్నాయన్నారు.వీటన్నింటిని పీపీపీ విధానంలో మరింత అభివృద్ధి చేయాలనుకుంటున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా నవంబర్ 14,15 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని ఇన్వెస్టర్లకు మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.

మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

రాయలసీమ

కర్నూలు | అనంతపురం | చిత్తూరు | కడప

శుక్రవారం 7 నవంబర్ 2025




# డిప్యూటీ సీఎం పవన్ పర్యటనపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే



**పలమనేరు నవంబర్ 6( మనసులో మాట):**ఈనెల 9న చిత్తూరు జిల్లా పలమనేరులో జరగనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనకు సంబంధించి స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి గురువారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అటవీ పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమావేశమై చర్చించారు. 9వ తేదీ ఆదివారం డిప్యూటీ సీఎం తిరుపతి నుంచి పలమనేరుకు చేరుకున్న అనంతరం షెడ్యూల్ మేరకు చేపట్టనున్న కార్యక్రమాల వివరాలను అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు ముసలిమడుగు సమీపంలోని హెలిపాడ్ వద్దకు చేరుకున్న అనంతరం డిప్యూటీ సీఎంకు గజమాలతో స్వాగత ఏర్పాట్లు ఉంటాయని ఎఫ్ఆర్వో నారాయణ వివరించారు. అనంతరం శిలాఫలకం ప్రారంభోత్సవం ఎలిఫెంట్ ఎన్క్లోజర్స్ లో ఏనుగుల విన్యాసాలు వీక్షించిన తర్వాత మావటిలు సిబ్బందితో చర్చిస్తారు. అక్కడినుంచి ఎలిఫెంట్ క్రాల్ సందర్శన, అకిరామియా ప్లాంట్లో చెట్లు నాటడం జరుగుతుందని తెలిపారు. తదనంతరం రైతులతో రచ్చబండ కార్యక్రమం చివరగా అన్ని శాఖల అధికారులతో సమీక్ష చేయనున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని అధికారులు విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఇలా ఉండగా నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు పెండింగ్ పనులకు సంబంధించి ఏదేని సమాచారం ఉంటే అధికారులు తెలియజేస్తే డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్తానని ఆయన వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ జిల్లా, నియోజకవర్గ అధికారులు తదితరులుపాల్గొన్నారు.

# దేశంలో బిజెపి అరాచక పాలన కొనసాగిస్తోంది

**ధర్మవరం నవంబర్ 6 (మనసులో మాట)** :దేశంలో బిజెపి పార్టీ అరాచక పాలన కొనసాగిస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు తుంపర్తి పరమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ నేటి బిజెపి పార్టీ అక్రమ ఓట్లతో అధికారం చేపట్టి అరాచక పాలన కొనసాగించడం దారుణమన్నారు. భారతదేశంలో శాశ్వతమైన సంస్కరణల కోసం ,ప్రజల కోసం ,దేశం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయని కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబమని వారు గుర్తు చేశారు. మరి బిజెపిపార్టీ దేశ ప్రజలను మోసం చేస్తూ ఓట్ల దొంగతనానికి పాల్పడం వాస్తవం కాదా అని వారు ప్రశ్నించారు. బిజెపి అక్రమ ఓట్లతో గద్దెనికి రాహుల్ గాంధీని విమర్శించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. అసలు బిజెపి నాయకులు స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారు ఎక్కడ? పాల్గొన్నారు ప్రజలకు వివరించాలని తెలిపారు. మతాల పేరుతో అరాచకాలు చేస్తున్న బిజెపి రాజ్యాంగ ఏతర శక్తిగా ఎదగాలని చూడడం సరైన పద్ధతి కాదు అని తెలిపారు. 2029లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేస్తామని వారు తెలిపారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బిజెపి చేస్తున్న



అక్రమాలు, మోసాలు, దౌర్జన్యాలు, దాడులపై తాము నిరంతర పోరాటాలు సల్పీ ప్రజలకు వాస్తవాలు తెలుపుతామని తెలిపారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలలో బిజెపి దొంగ ఓట్లతో అధికారం చేయించుకోవడం నిజం కాదా అని వారు స్పష్టం చేశారు. ఇందుకు వివరణ ఇవ్వాల్సిన అవసరం బిజెపి నాయకులకు ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కలిం దాదా పీర్ ,రాజు, గణేష్ ,భాష, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## లివన్ దన్ వికాస్ కేంద్రాలను సందర్శచిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీసభ్యులుదేవదాసు



**అరకులోయ, నవంబర్ 6 (మనసులో మాట):** అల్లూరి సీతారామరాజు వల్ల అరకులోయ మండలంలోని చొంపి, సుంకరమెట్ట పంచాయతీ పరిధిలో నిర్మాణం చేపట్టిన వన్ దన్ వికాస్ కేంద్రాలను గురువారం ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు దేవదాసు సందర్శించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన మహిళల అభ్యున్నతి కొరకు ఈ పథకం ప్రవేశపెట్టిందన్నారు.ఈ పథకం ద్వారా గిరిజన మహిళలు గిరిజన ప్రాంతంలో పండించే పంటలను వారే వన్ దన్ వికాస్ కేంద్రాల ద్వారా అమ్ముకుని వారు ఆర్థిక ప్రగతి సాధించడానికి ఈ కేంద్రాలు ఎంతగానో లబ్ధి చేకూరుతుందన్నారు.అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల కొంత వెనుకబడిందని అధికారులు ఈ పథకం గురించి గిరిజన మహిళలకు అవగాహన కల్పించి అలాగే శిక్షణ ఇచ్చి వారు సేకరించిన గిరిజన ఉత్పత్తులను మార్కెటింగ్ సదుపాయం కల్పించే విధంగాచర్యలుతీసుకోవాలన్నారు.వన్ దన్ వికాస్ కేంద్రాల పరిస్థితులను అల్లూరిజిల్లా కలెక్టర్,పాడేరు ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకువెళ్లి మరింత సౌకర్యాలు కల్పించే విధంగా కృషి చేస్తానన్నారు.ఈ పర్యటనలో అరకులోయ వెలుగు ఏపీఎం కృష్ణారావు,బిజెపి జిల్లా కార్యదర్శి రామచంద్ర,మహిళలు పాల్గొన్నారు

# అరకులోయలో పోలీసులు ముమ్మర తనిఖీలు

**అరకులోయ, నవంబర్ 6 (మనసులో మాట):** అరకులోయ పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన అరకులోయ పట్టణంలోని చొంపి జంక్షన్ వద్ద అరకులోయ పోలీసులు గురువారం ముమ్మర తనిఖీలు చేపట్టారు.అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.హిమగిరి ఆదేశాల మేరకు అరకులోయ ఎస్సై జి గోపాలరావు సూచనలతో పోలీసులు విశాఖ నుండి అరకులోయకు, అరకులోయ నుండి విశాఖకు వెళ్లే ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించారు. వాహనాలను నడిపేవారులైసెన్స్ లేని డ్రైవర్లకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. డ్రైవర్లు విధిగా తమ వెంట డ్రైవింగ్ లైసెన్సులు,పొల్యూషన్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు ఉండాలని,



తదితర పత్రాలు ఉంచుకోవాలన్నారు.ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని,ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని పోలీసులు హెచ్చరించారు

# ఏ బి ఎస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ



**పరవాడ నవంబర్ 06 , మనసులో మాట** :జీవీఎంసీ 85 వ వార్డు, ఏ బి ఎస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఇటీవల "జన విజ్ఞాన వేదిక " మండల స్థాయి పరీక్షలు నిర్వహించిన "చెకుముకి " సైన్స్ సంబరాలు 2025 పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు కె.సిద్ధార్థ (10 వ తరగతి) జీ.హిమ వర్షిని (9వ తరగతి ) శివ గురజార్ (8వ తరగతి) జట్టు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు,ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు పీ.ఎం కొండయ్య , ప్రిన్సిపాల్ పద్మజా దీపక్ , డైరెక్టర్ దీపక్, పాఠశాల గణిత ఉపాధ్యాయులు ఎం. సునీల్ కుమార్ విద్యార్థుల విజయంపై అభినందనలు తెలియజేశారు.

# వార్డుల్లో రూ.150 కోట్ల పనులకు శ్రీకారం



**గంటామధురవాడ(మనసులోమాట ) నవంబర్ 6:** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 16 నెలల్లో జీవీఎంసీ పరిధిలోని 8 వార్డుల్లో రూ. 150 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. 7 వ వార్డులో రూ. 7.30 కోట్ల వ్యయంతో 18 అభివృద్ధి పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధురవాడ ప్రాంతానికి మంచినీటి సరఫరా కోసం రూ.500 కోట్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కోసం రూ.465 కోట్లు ఖర్చు చేయడానికి పరిపాలనా ఆమోదం లభించిందన్నారు. విశాఖకు వలస వచ్చేవారిలో అత్యధిక శాతం మంది మధురవాడ పరిసరాల్లోనే ఆవాసం ఏర్పాటు చేసుకుంటున్నారని, భవిష్యత్ లో మురికివాడలు ఎక్కువయ్యే ప్రమాదమున్న నేపథ్యంలో మధురవాడకు ప్రత్యేక ప్రణాళిక ప్రతిపాదిస్తున్నామని చెప్పారు. తెలుగుదేశం హయంలో మొదలుపెట్టిన మాస్టర్ ప్లాన్ రోడ్లను వైసీపీ అధికారంలో ఉండగా విస్మరించిందని విమర్శించారు. భోగాపురం ఎయిర్ పోర్టు వచ్చే ఏడాది జులైకి సిద్ధం కానుండడంతో ఆ రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని వివరించారు. భీమిలి నియోజకవర్గంలోని భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాలను తొందర్లోనే జీవీఎంసీలో విలీనం చేయనున్నామని పేర్కొన్నారు. భీమిలి మెయిన్ రోడ్డు, బీచ్ రోడ్డు, నరసింహస్వామి ఆలయం రోడ్డు, భీమిలి – తగరపువలస మెయిన్ రోడ్డు విస్తరణ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఎంత మేర విస్తరించాలి.. ఎన్ని కట్టడాలకు నష్టం వాటిల్లుతుంది.. నష్ట పరిహారం ఏ విధంగా నిర్ణయించాలి.. వంటి వివరాలు సేకరిస్తున్నామని తెలియజేశారు. ఈనెల 14, 15 తేదీల్లో విశాఖలో జరగనున్న భాగస్వామ్య సదస్సులో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరగనున్నాయని వెల్లడించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజు, కార్పొరేటర్లు పిల్లా మంగమ్మ, లొడగల అప్పారావు, కూటమి నాయకులు మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు, కె.అచ్యుతరావు, మామిడి దుర్గారావు, గరే గుర్నాథ్, నాగోతి సత్యనారాయణ, మాన్యాల సొంబాబు, బోయి రమాదేవి, నాగోతి సూర్యప్రకాష్, ఈగల రవికుమార్, నాగోతి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## పలమనేరు మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలి



**పలమనేరు నవంబర్ 6( మనసులో మాట):**పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి కోరారు. పట్టణంలోని ఆయన కార్యాలయంలో గురువారం మార్కెటింగ్ శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్నతో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ శాఖ డి.ఈ.ఈ.గా కొత్తగా విధుల్లో చేరిన జిఎస్ వినోద్ కుమార్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలసి సన్మానించారు. అనంతరం పలమనేరుఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి వారితో మాట్లాడుతూ.... అధికారులు పాలకవర్గంతో కలిసి సమన్వయంతో పనిచేసి పలమనేరు మార్కెట్ ను అన్ని విధాల అభివృద్ధి చేయాలన్నారు. త్వరలోనే పట్టణ సమీపంలోని కే.టి.ల్ ఫామ్ వద్ద 33 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటయ్యేలా చూడాలన్నారు. ఇక మార్కెట్లో అభివృద్ధి పనులకు సంబంధించి ఏదైనా సమస్యలు ఉన్న నిధులు అవసరమున్న ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తాను పరిష్కరిస్తానన్నారు. కాబట్టి మార్కెట్ కమిటీ అభివృద్ధిలో అధికారులు పాలకవర్గం ఏమాత్రం రాజీ పడకుండా వీలైనంత త్వరగా మంచి సౌకర్యాలతో కూడిన మార్కెట్ను రైతులకు అందుబాటులోకి తెద్దామని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ సంజీవ్ కుమార్, సైట్ ఇంజనీర్ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబాడీ పోటీలకు ధర్మవరం క్రీడాకారులు ఎంపిక



**ధర్మవరం నవంబర్ 6 (మనసులో మాట):** రాష్ట్రస్థాయి కబాడీ పోటీలకు ధర్మవరం క్రీడాకారులు ఎంపిక కావడం జరిగిందని కబాడీ కోచ్ పృధ్వి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ జరిగిన జిల్లా సాయి పోటీలలో మంచి ప్రదర్శనను ఘనపరిచి అండర్ 17 క్యాటగిరిలో హిమబిందు, అదేవిధంగా కర్నూలులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. అంతేకాకుండా గొట్లూరు గ్రామానికి చెందిన ఎల్ లిఖిత అండర్ 14 విభాగంలో బాపట్ల లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కోచ్ తో పాటు తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆ ఇరువురి బాలికలకు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రారంభమైన గోవింద మాల ధారణ దీక్షలు



**ధర్మవరం నవంబర్ 6 (మనసులో మాట):** గోవింద మాల ధారణ సేవా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని పెద్ద బజారులో గల శ్రీరామ భజన మందిరం ఆధ్వర్యంలో గోవింద మాల ధారణ దీక్షలు ప్రారంభం కావడం జరిగిందని నిర్వాహకులు దేవతా కృష్ణమూర్తి(గురుస్వామి) తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 30వ తేదీ వైకుంఠ ఏకాదశి శుభ సందర్భంగా ఈ దీక్షలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈనెల ఆరవ తేదీ నుండి పదవ తేదీ వరకు ఏడు వారముల దీక్షలు, అదేవిధంగా ఈనెల 15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు మండల దీక్షలు ఉంటాయని తెలిపారు. మాలాధారణ వేయవలసిన వారు నేరుగా శ్రీరామ భజన మందిరంలో సంప్రదించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9885203830కు గాని, 9052815090కు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్దెల వెంకటరమణ, మూడు గుండ్ల రంగస్వామి, బీరే నాగేశ్వరరావు, లింగం నారాయణ స్వామి, జయంతి నాగానంద ప్రసాద్ ,పోష నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైళ్లలో ప్రయాణించే పుట్టపర్తి భక్తాదులకు భోజనం పంపిణీ



**ధర్మవరం నవంబర్ 6 (మనసులో మాట)** :పట్టణంలోని రైల్వే స్టేషన్లో ప్రశాంతి నిలయము నుండి విశాఖ జిల్లా పాడేరు పోవుటకు సేవాదళ్ సభ్యులు 60 మందికి భోజన వసతిని (కొండవీడు ఎక్స్ప్రెస్) కల్పించడం జరిగిందని శ్రీ సత్య సాయి సేవా సమితి 2 నిర్వాహకులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పుట్టపర్తి బాబా ఆశీస్సులతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడంలోనే ఎంతో సంతృప్తి సంతోషం ఉందని వారు తెలిపారు. అనంతరం రైల్వే స్టేషన్ మాస్టర్ నరస నాయుడు మాట్లాడుతూ శ్రీ సత్యసాయి సేవా సమితి నిర్వహిస్తున్న సేవలు ఎందరికో స్ఫూర్తినిస్తాయని తెలిపారు. అనంతరం రైల్వే స్టేషన్ తరఫున కృతజ్ఞతలను తెలియజేశారు.

## ఆర్థిక దోపిడి సామాజిక పీడనల నుండి విముక్తి సోషలిజంతోనే సాధ్యం



**పలమనేరు నవంబర్ 6 ( మనసులో మాట)** :108 సంవత్సరాల క్రితం 1917 నవంబర్ 7 న రష్యాలో లెనిన్ నాయకత్వం లో సోషలిజం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచానికే దశాదిశా నిర్దేశించిన సోషలిజం ఫలితాలు ప్రపంచవ్యాప్తంగా పుంజుకుంటున్నాయని తెలిపారు. నవంబర్ 7 సోషలిస్టు విప్లవ దినోత్సవం విస్తృతంగా విద్యార్థుల్లోనూ మేధావులను రైతులు కార్మికుల అన్ని వర్గాల్లోనూ తీసుకెళ్లడానికి సిపిఎం శ్రేణులు కృషి చేస్తాయని గురువారం పలమనేరు డిగ్రీ కళాశాల వద్ద విద్యార్థులకు కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ... ప్రపంచంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సోషలిజమే ప్రత్నామ్యాయ మార్గమని సోషలిజం గురించి ప్రస్తుతం ఉన్న జనరేషనికి అర్థం కావాలని దీనికోసం సిపిఎం విస్తృతంగా రకరకాల కార్యక్రమాలతో ప్రచారం చేస్తున్నదని తెలిపారు. అందులో భాగంగానే గురువారం కరపత్రాలు పంపిణీ తెలిపారు.ప్రజల అభివృద్ధి అంటే పెద్ద పెద్ద మేడలు కాదని వాళ్లు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి అయినప్పుడే ఇది నిజమైన అభివృద్ధి అని అలాంటి అభివృద్ధి సిపిఎం నేతృత్వంలో కేరళ రాష్ట్రంలో పేదరికం నిర్మూలించిన ఘనత కమ్యూనిస్టులకు సాధ్యమైందన్నారు. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు అవుతున్నా ఇంకా దేశంలో గాని ఇతర రాష్ట్రాల్లో గాని పేదరికం ఎందుకు నిర్మూలించలేదని తెలిపారు.అలాంటి సోషలిస్టు విప్లవం స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో సోషలిజం వైపు ప్రజల ఆలోచిస్తున్నారని దేశంలో కూడా అలాంటి ఆలోచనలు చేయాలని పిలుపునిచ్చారు.నవంబర్ 7 అక్టోబర్ విప్లవం దినోత్సవం సందర్భంగా సోషలిజం సాధించేందుకు యువతరం నడుము కట్టాలి శ్రామిక వర్గం రాజ్యాధికారం కోసం పోరాడాలి అప్పుడే ఆర్థిక సామాజిక న్యాయం సాధించుకోగలుగుతామని తెలిపారు.కష్టజీవికి పట్టం కట్టేది సోషలిజం, సమానత్వం ప్రజాస్వామ్యం సంపూర్ణంగా వెలసిల్లే వ్యవస్థ సోషలిజం, నిజమైన మానవత్వం పరిపూర్ణంగా వికసించే వ్యవస్థ సోషలిజం అందుకే సోషలిజమే మన మార్గం, సోషలిజం సాధించే దిశగా ముందుకు సాగుదాం సమైక్యంగా ముందడుగు వేద్దాం సోవియట్ పోరాట స్ఫూర్తితో వర్ధిల్లాలి అని చాటి చెబుదాం అని పిలిపించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గిరిధర్ గుప్త, ఓబుల్ రాజు నాయకులు లక్ష్మయ్య, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.


# అరకులోయలో పోలీసులు ముమ్మర తనిఖీలు

**అరకులోయ, నవంబర్ 6 (మనసులో మాట):** అరకులోయ పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన అరకులోయ పట్టణంలోని చొంపి జంక్షన్ వద్ద అరకులోయ పోలీసులు గురువారం ముమ్మర తనిఖీలు చేపట్టారు.అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.హిమగిరి ఆదేశాల మేరకు అరకులోయ ఎస్సై జి గోపాలరావు సూచనలతో పోలీసులు విశాఖ నుండి అరకులోయకు, అరకులోయ నుండి విశాఖకు వెళ్లే ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించారు. వాహనాలను నడిపేవారులైసెన్స్ లేని డ్రైవర్లకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. డ్రైవర్లు విధిగా తమ వెంట డ్రైవింగ్ లైసెన్సులు,పొల్యూషన్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు ఉండాలని, తదితర పత్రాలు ఉంచుకోవాలన్నారు.ద్విచక్ర వాహనాలు





నడుపుతున్న మైనర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని,ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని పోలీసులు హెచ్చరించారు


# ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ ఏర్పాట్లు పూర్తి చేయాలి





**అనకాపల్లి, నవంబరు 6(మనసులో మాట):** ప్రత్యేక సమగ్ర సవరణ ఏర్పాట్లు పూర్తి చేయాలని, సమగ్రంగా నిర్వహించాలని ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో జరగబోయే ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.వి.ఆర్), 2026 కొరకు సన్నాహక చర్యలలో భాగంగా, ప్రధాన ఎన్నికల అధికారి (సి.ఇ.ఓ) గురువారం రాష్ట్రంలోని అందరు కలెక్టర్లు మరియు జిల్లా ఎన్నికల అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఒక శిక్షణా సమావేశాన్ని నిర్వహించారు. 1951 నుండి 2022 వరకు ఎస్.ఐ.ఆర్ 8 సార్లు జరిగిందని, ఆంధ్రప్రదేశ్లో చివరిసారిగా 21 సంవత్సరాల క్రితం 2002లో జరిగిందని సి.ఇ.ఓ తెలియజేశారు. తరచుగా వలసలు వెళ్లడం, ఓటర్లు ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదు చేసుకోవడం, మరణించిన ఓటర్లను తొలగించకపోవడం మరియు విదేశీయులను తప్పుగా చేర్చడం వంటి కారణాల వల్ల ఇప్పుడు ఎస్.ఐ.ఆర్ చేపట్టాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. ఎస్.ఐ.ఆర్ యొక్క ముఖ్య ప్రక్రియలను మరియు జిల్లా ఎన్నికల అధికారుల పాత్రను సి.ఇ.ఓ వివరించారు. జిల్లా ఎన్నికల అధికారి కొత్త పోలింగ్ కేంద్రాల అవసరాన్ని అంచనా వేయాలని, ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉండరాదని, 2025 ఓటర్ల జాబితాలోని ఓటర్లను చివరి ఎస్.ఐ.ఆర్ రోల్, అనగా 2002 ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేయడాన్ని వెంటనే పూర్తి చేయాలని విశదీకరించారు. ఓటరు పేరు లేదా ఓటరు తల్లి లేదా తండ్రి పేరు చివరి ఎస్.ఐ.ఆర్ ఓటర్ల జాబితాలో ఉన్నట్లయితే, ఆ ఓటర్ల జాబితా యొక్క ఉదాహృతి స్వీయ సమగ్ర పత్రంగా పరిగణించబడుతుందని, ప్రతి బి. ఎల్.ఓ.కు ఐ.డి. కార్డు జారీ చేయబడుతుంది మరియు ఇ.సి.ఐ. తన ఏకీకృత వెబ్ పోర్టల్ అయిన ఇ.సి.ఐ.నెట్ లో "బుక్ ఎ కాల్ విత్ బి.ఎల్.ఓ" అనే కొత్త మాడ్యూల్ను ప్రవేశపెట్టిందన్నారు. ఇది పౌరులు తమ ఓటర్ల జాబితా సంబంధిత ప్రశ్నలు మరియు సమస్యలను 48 గంటల్లోగా పరిష్కరించు కోవడానికి బూత్ లెవల్ అధికారులతో కాల్స్ బుక్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుందని తెలిపారు. కలెక్టర్లందరూ ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ గురించి తెలుసుకోవాలని, అలాగే తమ పరిధిలోని ఇ.ఆర్.ఓ.లు / ఎ.ఇ.ఆర్.ఓ.లు / బి.ఎల్.ఓ.లు / సూపర్వైజర్లందరికీ సమగ్ర శిక్షణను నిర్వహించాలని కోరారు. అంతేకాకుండా, బి.ఎల్.ఓ. ఐ.డి. కార్డుల పంపిణీని ఒక వారంలోగా పూర్తి చేయాలని, మరియు "బుక్ ఎ కాల్ విత్ బి.ఎల్.ఓ." మాడ్యూల్లో స్వీకరించిన అన్ని అభ్యర్థనలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా చూడాలని తెలియజేసారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ రావు పాల్గొన్నారు

## విశాఖ జిల్లా టెలిఫోన్ సలహా

# కమిటీ మెంబర్ గా గల్లా రాజేశ్వరరావు నియామకం

**అనకాపల్లి, నవంబర్ 6 (మనసులో మాట):**విశాఖపట్నం టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ (టిఎసి) సభ్యుడి గా చోడవరం నియోజకవర్గం గుడిప్ప గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు గల్లా రాజేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు అనకాపల్లి ఎంపీ క్యాంపు కార్యాలయంలో గురువారం రాజేశ్వరరావు కు అనకాపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, అనకాపల్లి ఎంపీ డాక్టర్ సీఎం రమేష్ నియామక పత్రాన్ని అందజేసి రాజేశ్వరరావు ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ నియామకం ఉపయోగపడుతుందని, పార్టీ శ్రేణులు ఇలాంటి పదవుల్లో బాధ్యతలు స్వీకరించడం సంతోషకరమని ఎంపీ సీఎం రమేష్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా గల్లా



రాజేశ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి అవకాశం కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, అనకాపల్లి ఎంపీ డాక్టర్ సీఎం రమేష్ , జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బిజెపి ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవలో మరింత కృషి చేస్తానని రాజేశ్వరరావు తెలిపారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
శుక్రవారం 7 నవంబర్ 2025


# 'గ్రూప్-1' డీఎస్పీలకు ట్రైనింగ్

- శిక్షణను ప్రారంభించిన డీజీపీ శివధర్ రెడ్డి




**హైదరాబాద్, నవంబర్ 6 (మనసులో మాట):**

గ్రూప్ 1లో ఎంపికైన 115 మంది డీఎస్పీలకు ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభమైంది. గురువారం ఉదయం డీజీపీ శివధర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. టీజీపీఏకు చేరుకున్న డీజీపీకి టీజీపీఏ డైరెక్టర్ అభిలాష బిస్త్ గౌరవ వందనంతో స్వాగతం పలికారు. రాజేంద్రనగర్‌లోని టీజీపీఏలో ప్రొబేషనరీ డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)లకు ట్రైనింగ్ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. 115 మందితో ఇదే అతిపెద్ద డీఎస్పీ బ్యాచ్ అని అన్నారు. ఈ 10 నెలలు చాలా కష్టంగా ఉంటుందని.. అన్నింటినీ ఎదుర్కొని సమర్థవంతంగా నిలుస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. పోలీస్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ప్రజల హృదయాలు గెలవగలగాలని నిర్దేశించారు. కొత్తగా రిక్రూట్ అయిన మహిళా డీఎస్పీలు వచ్చే తరానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ట్రైనింగ్‌లో స్నేహపూర్వకం గా ఉంటూ.. ఒకరికి ఒకరు తోడ్పాటు అందించుకోవాలని సూచించారు. ఇంటెగ్రిటీ, ఎంపథీ, ప్రొఫెషనల్ ఎక్సలెన్స్.. ఈ మూడు ముఖ్యంగా గుర్తించుకోవాలని అన్నారు. ఈ వంద మంది ట్రైనింగ్‌లోనే కాదు.. బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా కాంటాక్ట్‌లో ఉండాలని తెలిపారు. పోలీసింగ్‌కు నెట్వర్క్ చాలా ముఖ్యమని ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో ఓటర్లకూ స్పష్టత కరువు



## ఏ పార్టీకి ఓటేయాలో వారింకా నిర్ణయించుకోలేదు

- సర్వేల్లో బీఆర్ఎస్ కు మూడో స్థానం
- నియోజకవర్గంలో అభివృద్ధి మరిచిన గత, ప్రస్తుత పాలకులు
- 'ముస్లిం'లు కాంగ్రెస్ కు ఇజ్జత్ అయితే.. మరి హిందువులేమిటి?
- ఢిల్లీ స్థాయిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఒప్పందం
- మీట్ ది ప్రెస్ లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 6 (మనసులో మాట):**

గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఉప ఎన్నిక అంశంలో ఇంకా సర్వేలలో స్పష్టత లేదని చెప్పారు. సోమాజీగూడలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో భారత రాష్ట్రసమితికి మూడో స్థానం వచ్చిందన్న ఆయన.. ఓటర్లలో ఏ పార్టీకి ఓటు వేయాలో ఇంకా స్పష్టత లేదని చెప్పారు. కాంగ్రెస్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం లో 6 గ్యారంటీలను గానీ, 400 పైచిలుకు హామీల గురించి గానీ ఎక్కడా ప్రస్తావించడం లేదని, వ్యక్తిగత విమర్శలు చేయడంపైనే దృష్టి పెడుతోందని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అనేక సమస్యలున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్‌లో లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఏ పార్టీకి ఓటు వేయాలనే దానిపై ఓటర్లు ఇంకా నిర్ణయానికి రాలేదని.. అందుకే సర్వేల్లో కూడా స్పష్టత లేదని కిషన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ వెనుకబాటుకు గతంలో పాలించిన బిఆర్ఎస్ కూడా బాధ్యత వహించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని, గ్యారెంటీలపై కాంగ్రెస్ స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదేనని కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. దీనికి సంబంధించి ఒక పోస్ట్ ను కూడా కిషన్ రెడ్డి తన సోషల్ మీడియా అకౌంట్లో పెట్టారు. 'ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి 'ఇజ్జత్' అంటావు, మరి హిందువులు ఇజ్జత్ కాదా మిస్టర్ రేవంత్ రెడ్డి? మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందువులకు గౌరవం లేదా? ఎర్రగడ్డలో ఖబరస్థాన్ కోసం స్థలం ఇచ్చేందుకు మనసొచ్చింది కానీ, బంజారాహిల్స్‌లో పెద్దమ్మ తల్లి గుడికి 50 గజాలు స్థలం ఇవ్వడం ఎందుకు కుదరలేదు. హిందువులపై దాడులు జరుగుతున్నా పట్టించుకోవు. ఎన్నాళ్లు మజ్లిస్‌ను భుజాన ఎక్కించుకోని తిరుగుతావో తిరుగు. ప్రజలే నీకు గట్టి బుద్ధి చెబుతారని అంటూ కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఓటు వేయక పోతే సన్న బియ్యం, ఫ్రీ బస్ ఆగిపోతుంది అని సీఎం అన్నారు.. సన్నబియ్యం లో కేంద్ర ప్రభుత్వానిదే సింహభాగం.. ఏ విధంగా సీఎం ఆపుతారో చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. సకల సమస్యలకు పరిష్కారం ఫ్రీ బస్సు అనే విధంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన నిధులను, వచ్చిన సంస్థల వివరాలు కిషన్‌రెడ్డి వివరించారు. వచ్చే ఏడాది మొదటి త్రైమాసికంలో బీబీనగర్ ఎయిమ్స్ భవనాలు ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభమవుతాయని వెల్లడించారు. 2 వందల బస్తీ దవాఖానలు కేంద్రం సహకారంతో నడుస్తున్నాయి. కేసీఆర్ పేరు మార్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి 101 అభివృద్ధి కార్యక్రమాలు హైద్రాబాద్ పరిధిలో జరుగుతున్నాయన్నారు. రేవంత్ రెడ్డి స్థాయికు దిగజారి నేను అడ్డుకుంటున్నాను అని మాట్లాడుతున్నారు. మెట్రో గురుంచి కూడా మాట్లాడుతున్నారు.. ఎల్ అండ్ టి మేము చేయలేము అంటుంది? ఆ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవాలి? కొత్త డిపిఆర్ కేంద్రానికి ఇవ్వాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ బిడ్డగా నా నియోజక వర్గం అభివృద్ధి కోరుకుంటా.. బాధ్యత రహితంగా మాట్లాడుతున్నారు రేవంత్ రెడ్డి.. తెలంగాణ కోసం మా కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించాను.. వివిధ అంశాల పై కేసీఆర్‌కు 40 లెటర్లు రాశాను.. స్పందించలేదు.. అలాంటి వాళ్లు కూడా విమర్శలు చేస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు.. హైద్రాబాద్ లో డిఫెన్స్ మీద లక్ష 40 వేల కోట్లు ఖర్చు పెట్టింది కేంద్రం.. అని వెల్లడించారు. పత్తి రైతులు ఆందోళన చెందొద్దు? మార్చి వరకు పత్తి కొంటాం.. కాంగ్రెస్ పార్టీ వి కూడా చాలా సార్లు డిపాజిట్ రాలేదు.. జూబ్లీహిల్స్ నాకు తెలుసు? అక్కడి ప్రజలు ఓటు వేసేది.. కౌంటింగ్ రోజు తెలుస్తుంది ఎవరికి ఎన్ని ఓట్లు వస్తాయి.. రేవంత్ రెడ్డి మాటలను సిరియస్ గా తీసుకోవాల్సిన అవసరం లేదు.. ఆయన మాట్లాడుతూ పోతుంటారు మనం వింటూ పోవాలి.. కాళేశ్వరం మొత్తం ప్రాజెక్ట్ మీద సిబిఐ దర్యాప్తు జరపాలి అని మేము అడుగుతున్నాం.. హై కోర్టులో కేసు నడుస్తుంది.. నేను కూడా ఢిల్లీతో మాట్లాడతా.. ఢిల్లీ స్థాయిలో ఒప్పందం కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు జరిగింది. రేవంత్‌ను సీఎంగా కొనసాగించాలని రాహుల్‌కు ఇష్టం లేదని కేటీఆర్ అంటున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

## బీజేపీకి 25 వేల ఓట్లు వస్తే
# కిషన్ రెడ్డి చెప్పినట్లు వింటా

కమలానికి వచ్చే వచ్చే ఓట్లు పదివేల లోపే

- -మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, నవంబర్ 6 (మనసులో మాట):**

కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి సవాల్ విసిరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీ చేసిన అభ్యర్థికి 25 వేల ఓట్లు వచ్చాయని, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో 25 వేలకు ఒక్క ఓటు తగ్గకుండా తీసుకువస్తే.. మీరేం చెబితే అందుకు తాను సిద్ధం అని చెప్పారు. 25 వేల ఓట్లు బీజేపీ అభ్యర్థికి రాకపోతే.. తాను చెప్పింది చేయడానికి కిషన్ రెడ్డి సిద్ధమా? అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పదివేల లోపే బీజేపీకి ఓట్లు వస్తాయని పొన్నం ప్రభాకర్ జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా యూసఫ్ గూడలో ప్రచారంలో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 'మా అభ్యర్థి యువకుడు, స్థానికుడు, ఉత్సాహవంతుడు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధికి అవకాశం ఉంటుందని ప్రజలు విశ్వసిస్తున్నారు. గతంలో అధికారంలో ఉండి కూడా అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు మావైపు ఉన్నారు. మేము అధికారంలోకి వచ్చి అందించిన అనేక సంక్షేమ పథకాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ తరఫున సానుకూలంగా ఉన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలు ఏ విధంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని అభివృద్ధి చేయించు కుంటున్నారో.. ఇక్కడి ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించి అభివృద్ధి చేయించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. బీఆర్ఎస్ పెన్నన్లు ఇచ్చిన నిధులను కూడా లెక్క చెబితే.. అది అభివృద్ధి అవుతుందా?. అభివృద్ధి చేయడం అంటే ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా డెవలప్ చేయడం. ఈ రెండు నెలల్లోనే ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా 2500 కోట్ల అభివృద్ధి పనులను చేశామని అన్నారు. 'దివంగత మాజీ ఎమ్మెల్యే గోపీనాథ్ తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదు. ఇక మా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇక్కడ సమస్యలను రిప్రెంటేషన్ చేయడంలో విఫలమయ్యాడు. భవిష్యత్తులో జూబ్లీహిల్స్ సంబంధించిన ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కిషన్ రెడ్డికి సహకరించింది. అందుకే ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గురుదక్షిణగా బీజేపీ అభ్యర్థిని బీఆర్ఎస్కు తాకట్టు పెట్టాడు. మీ ప్రచారం సరళి చూసిన ప్రజలు మీ సొంత ఎమ్మెల్యే రాజాసింగ్ బీఆర్ఎస్ పార్టీకి లొంగిపోయారని అంటున్నారు. బీఆర్ఎస్, బీజేపీలో మీ ఓటు ఎటు వేసిన సరే అనే ప్రవర్తన కనిపిస్తుందని ప్రజలే అంటున్నారు. మీరు కేంద్ర మంత్రిగా ఉన్నారు.. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నారు. ఈ శాసనసభ నియోజకవర్గంలో కూడా మీ పార్లమెంట్ పరిధిలోకే వస్తది. మరి నా చాలెంజ్ కు కిషన్ రెడ్డి సిద్ధమా?. ప్రజల స్పందన చూస్తే కచ్చితంగా మెజారిటీతోనే జూబ్లీహిల్స్ గెలవబోతున్నాం' అని మంత్రి పొన్నం ధీమా వ్యక్తం చేశారు.

# ఉప ఎన్నిక రాగానే ఎన్టీఆర్ గుర్తుకు వచ్చిందా?

- 'విగ్రహ' ప్రకటనపై బీఆర్ఎస్ ఆగ్రహం

**హైదరాబాద్, నవంబర్ 6 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రావడంతోనే ఎన్టీఆర్ విగ్రహం పేరిట సీఎం రేవంత్ రెడ్డి హడావుడి చేస్తున్నాడని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మండిపడ్డారు. మాజీ ఎంపీ నామా నాగేశ్వర్ రావుతో కలిసి పువ్వాడ అజయ్ మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ పట్ల మాగంటి గోపినాథ్ ఎంత విశ్వాసంగా ఉన్నారో.. కేసీఆర్ పట్ల అంత కంటే ఎక్కువగా ఉన్నారు. తనను పార్టీ మారమని ఒత్తిడి తెచ్చారని అయినా చివరివరకు కేసీఆర్‌తోనే ఉంటానని వారికి చెప్పానని గోపినాథ్ అన్నారు. గోపినాథ్ చనిపోయినపుడు కేసీఆర్ తన సొంత కుటుంబ సభ్యుడు కోల్పోతే ఎంత భాధపడుతారో అంత భాధ పడ్డారు. మాగంటి సునీత కన్నీళ్లను కూడా మంత్రులు వెటకారం చేసేలా మాట్లాడడాన్ని ప్రపంచం అంతా చూసింది. ఒక ఆడబిడ్డపై అంత నీచంగా మాట్లాడడం తగదు అని పువ్వాడ అజయ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎంపీ నామా నాగేశ్వర్ రావు నిప్పులు చెరిగారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాగానే ఎన్టీఆర్ విగ్రహం పెడతామని ఎన్టీఆర్ పేరు రేవంత్ రెడ్డి వాడుకుంటున్నాడు. తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు, ఎందుకు ఎన్టీఆర్ విగ్రహం గుర్తుకురాలేదని నిలదీశారు. ఎన్టీఆర్ అభిమాని మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో వచ్చిన ఎన్నికలో సునీతకు కేసీఆర్ అవకాశం ఇచ్చారు. మూడుసార్లు గోపీని ఆదరించినట్లే సునీతను ఆదరించాలి. 1983 నుంచి చివరి వరకు ఎన్టీఆర్ వెంట ఉన్న నేత మాగంటి గోపీనాథ్. పదేళ్లలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రాష్ట్రంలో, హైదరాబాద్‌లో కనీవిని ఎరగని అభివృద్ధి జరిగింది. హైదరాబాద్ అభివృద్ధి చూసే మొన్నటి ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించారు అని నామా నాగేశ్వర్ రావు గుర్తు చేశారు. రేవంత్ రెడ్డికి ఎన్టీఆర్ ఇవాళ గుర్తుకు వచ్చారా? ఖమ్మంలో 60 అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని మేము పెట్టాం, ఎన్టీఆర్ చరిత్రను గ్రానైట్‌పై రాశాం. ఎన్టీఆర్ చరిత్ర ఉన్న గ్రానైట్ రాళ్లను తొలగించారు. ఇవాళ ఉప ఎన్నిక కోసం ఎన్టీఆర్ విగ్రహం అని మాట్లాడుతున్నారు. పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహం పెట్టేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేశాం. రాజకీయ అవకాశాల కోసం అన్ని పార్టీలు తిరిగిన వారు రేపు ఏ పార్టీలో ఉంటారో తెలియదు. రెండేళ్ల కాంగ్రెస్ పాలన ఎలా సాగుతుందో అందరమూ చూస్తున్నాం. మాగంటి సునీతను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని నామా నాగేశ్వర్ రావు పేర్కొన్నారు.



## గెలవబోతున్నాం.. అయినా
# అజాగ్రత్త వద్దు

మిగిలింది మూడురోజులే.. సమయాన్ని సద్వినియోగం చేసుకోండి

- ప్రతి ఓటరును కలిసి మన వాయిస్ వినిపించాలి
- బీఆర్ఎస్ దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి
- మంత్రులు, పార్టీ నేతలకు సీఎం రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం



**హైదరాబాద్, నవంబర్ 6 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నాయకులకు సూచించారు. ఇక్కడ ఖచ్చితంగా గెలవబోతున్నామని, అందువల్ల మెర్జీ కోసం కృషి చేయాలన్నారు. అలాగే ఓటింగ్ శాతం పెరిగేలా ప్రతి ఒక్కరూ బూత్‌కు వచ్చి ఓటేసేలా చూసుకోవాలన్నారు. జూబ్లీహిల్స్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, అందుబాటులో ఉన్న మంత్రులు పాల్గొన్నారు. ఇప్పటికే మంత్రులు, సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు గడప గడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా గత నెల 31, ఈ నెల 1, 4, 5 తేదీల్లో నియోజక వర్గంలోని పలు డివిజన్లలో రోడ్ షోలు నిర్వహించడంతోపాటు కార్నర్ సమావేశాలు నిర్వహించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో.. క్షేత్ర స్థాయి పరిస్థితులు, సర్వే నివేదికలు, పార్టీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలు, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు, వ్యూహ, ప్రతి వ్యూహాలు తదితర అంశాలపై సమీక్ష చేసినట్లు తెలుస్తోంది. మొత్తం మంత్రులందరికి బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి....ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని దిశానిర్దేశంచేసినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలువబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు సూచించారు. మంత్రులు, పార్టీ నాయకులు అందరూ మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారానికి గట్టిగా కౌంటర్ ఇవ్వాలని సూచించారు. మంత్రులు ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రోజుకో సర్వేను వదులుతూ ప్రజలను, ఓటర్లను బీఆర్ఎస్ సోషల్ మీడియా గందరగోళానికి గురి చేసేందుకు ప్రయత్నిస్తోందని, ఫీల్డ్‌లో కాంగ్రెస్ కు బలం ఉందని, నవీన్ యాదవ్ మంచి మెజార్టీతో విజయం సాధిస్తారని గ్రౌండ్ రిపోర్టులు చెబుతున్నాయని అన్నారు. ప్రచారానికి ఇంకా మూడు రోజులే మిగిలి ఉందని, ప్రతి గంటనూ సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఓటరుకు మన వాయిస్ చేరాలని అన్నారు. మనం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు చేర్చే బాధ్యతను మంత్రులు, పార్టీ నాయకులు తీసుకోవాలని సూచించారు. రాబోయే మూడు రోజుల్లో పోల్ మేనేజ్మెంట్ పై ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటి వరకు సాగిన ప్రచారంపై రివ్యూ చేశారు. ఈ సెగ్మెంట్ లో పోలింగ్ పర్సంటేజీ పెంచడంపై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం ఈ రివ్యూలో సూచించినట్టు సమాచారం. ఇక్కడ మొత్తం 4,01,365 మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 2,08,561మంది, మహిళలు 1,92,779 మంది, ఇతరులు 25 మంది ఉన్నారు. వీళ్లంతా 139 పోలింగ్ కేంద్రాల్లోని 407 పోలింగ్ బూత్ లలో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఇక్కడ చాలా తక్కువగా పోలింగ్ శాతం నమోదవుతోంది. ఇక్కడ 2009 లో 52.76శాతం, 2014లో 50.18, 2018లో 45.59 2023లో 47.49 శాతం పోలింగ్ నమోదవుతోంది. దానిని పెంచడం, ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రం వరకూ వచ్చేలా చర్యలు తీసుకోవడంపై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం చెప్పినట్టు సమాచారం. దీంతో పాటు బస్తీల వారీగా పరిస్థితిని కూడా సమీక్షించినట్టు తెలుస్తోంది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# బోరబండలో బండి సంజయ్ ప్రచారానికి అనుమతి నిరాకరణ

### పోలీసుల తీరుపై బీజేపీ శ్రేణుల ఆగ్రహం



**హైదరాబాద్, నవంబర్ 6 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి మద్దతుగా చేయనున్న ప్రచారంలో భాగంగా బోరబండలో బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ మీటింగ్‌కు పోలీసులు అనుమతి రద్దు చేశారు. షెడ్యూల్ ప్రకారం బండి సంజయ్ మీటింగ్ గురువారం సాయంత్రం కొనసాగాల్సి ఉంది. తాజాగా ఆయన మీటింగ్ కు పర్మిషన్ ఇవ్వకపోవంతో పోలీసుల తీరుపై బీజేపీ శ్రేణుల మండిపడుతున్నాయి. కాంగ్రెస్ తమపై కుట్రలు చేస్తోందని, కనీసం ప్రచారం చేసుకోనివ్వకుండా ఇలా పర్మిషన్ కూడా ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అయితే తమ సభకు అనుమతి ఇచ్చి రద్దు చేయడమేంటని బీజేపీ ఎన్నికల ఇంఛార్జ్ ధర్మారావు ప్రశ్నించారు. కచ్చితంగా సాయంత్రం బోరబండలోనే మీటింగ్ జరిపి తీరుతామని స్పష్టం చేశారు. బీజేపీ శ్రేణులంతా భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. బండి సంజయ్ సభకు ఆటంకాలు లేకుండా సహకరించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని వెల్లడించారు.

# నేటి కేబినెట్ భేటీ వాయిదా

### తిరిగి 12న నిర్వహించాలని నిర్ణయం

**హైదరాబాద్, నవంబర్ 6 (మనసులో మాట):**

నేడు జరగాల్సిన తెలంగాణ కేబినెట్ సమావేశం వాయిదా పడింది. ఈ నెల 12వ తేదీన తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు కేబినెట్ సమావేశం జరగనుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. హైకోర్టు తీర్పు కారణంగా వాయిదా పడిన స్థానిక ఎన్నికలపై చివరిసారిగా జరిగిన కేబినెట్‌లోనూ క్లారిటీ రాలేదు. నవంబర్ 7న జరిగే మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ సమావేశాన్ని ఈ నెల 12వ తేదీకి ప్రభుత్వం వాయిదా వేసింది. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేస్తున్నట్టు గత కేబినెట్ సమావేశం సందర్భంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 21(3)ని తొలగించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు.

# రేవంత్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఆగ్రహం

### ఎన్నికల అధికారికి ఫిర్యాదు



**హైదరాబాద్, నవంబర్ 6 (మనసులో మాట):**

ముస్లింల పట్ల బెదరింపు ధోరణితో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడారని, అతనిపై చర్య తీసుకోవాలని బీఆర్కే భవన్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కలిసిన శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, మహ్మద్ షకీల్, బీఆర్ఎస్ నేతలు ప్లలె రవికుమార్, కిశోర్ గౌడ్, సల్మాన్‌ఖాన్‌తో పాటు ఇతర బీఆర్ఎస్ మైనార్టీ నేతలు కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ముస్లింలపై జరుగుతున్న దాడులు, ముస్లింలపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఎన్నికల ప్రధానాధికారికి బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. తక్షణమే రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డిని కోరారు. ముస్లింలపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఈవో సుదర్శన్ రెడ్డికి వేర్వేరుగా బీఆర్ఎస్ ముఖ్య నేతలు, మైనార్టీ నేతలు ఫిర్యాదు చేశారు.

# విద్యార్థులను గోస పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

- విద్యార్థులకు ఫీజు కష్టాలను తీర్చిన కేంద్ర మంత్రికి ధన్యవాదాలు
- బోరబండ మీటింగ్ అనుమతుల రద్దు అన్యాయం
- బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు



**కరీంనగర్, నవంబర్ 6 (మనసులో మాట):**

డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీలు మూతపడి నాలుగు రోజులవుతుందని, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం కళాశాల యాజమాన్యాలను, విద్యార్థులను గోసపెడుతున్నదని బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఘాటుగా విమర్శించారు. గురువారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 23 నెలల కాలం గడిచిన నేటికీ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడం తో కళాశాల విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించే వరకు కళాశాలలు బంద్ కొనసాగుతుందనియాజమాన్యాలు ప్రకటించడంతో విద్యార్థులు అకాడమిక్ ఇయర్ నష్టపోయే పరిస్థితులు ఉన్నాయన్నారు. సమస్యను పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆయన మండిపడ్డారు. కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పేద విద్యార్థుల చదువుల కష్టాలను తీర్చాలనే దృఢ సంకల్పంతో ముందు కొనసాగుతున్నారని తెలిపారు. ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని పదవ తరగతికి విద్యార్థినీ విద్యార్థులకు. లోగడ సైకిళ్లను పంపిణీ చేసి వారి రవాణా కష్టాలు తీర్చి అండగా నిలిచారన్నారు. నేడు పార్లమెంటు పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 12292 మంది విద్యార్థిని విద్యార్థులందరికీ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తన జీతం నుండి పరీక్ష ఫీజు చెల్లిస్తానని ప్రకటించడం గొప్ప విషయం అన్నారు. విద్యార్థుల టెన్త్ ఎగ్జామ్ ఫీజు పూర్తిగా చెల్లించేందుకు ముందుకు వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అలాగే గురువారం రోజున బోరబండలో షెడ్యూల్ ప్రకారం సాయంత్రం బోరబండలో కొనసాగాల్సిన కేంద్రమంత్రి బండి సంజయ్ మీటింగ్ కు అనుమతి ఇచ్చి రద్దు చేయడంపై ఆయన ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడికి పోలీసులు తలొగ్గడం సరికాదన్నారు.

# ఎవరి ధీమా వారిదే!



- జూబ్లీహిల్స్ లో ఊపందుకున్న ప్రచారం
- రంగంలో దిగిన సీఎం, కేంద్ర, రాష్ట్ర మంత్రులు
- బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ కీలక నేతలు
- ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటున్న వైనం

**హైదరాబాద్, నవంబర్ 6 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం హోరాహోరీ పోరు సాగుతోంది. అతిరథ మహారథులంతా ప్రచారంలో దిగారు. కాంగ్రెస్ తరఫున సిఎం రేవంత్, మంత్రులు గల్లీగల్లీ ప్రచారం చేస్తున్నారు. కార్నర్ మీటింగ్‌ల్తో సవాళ్లు విసురుతున్నారు. బిఆర్ఎస్ తరఫున కెటిఆర్ ముందు వరసలో ఉన్నారు. అనేకమంది బిఆర్ఎస్ నేతలు ఉన్నా ఆయనే ముందుండి నడుపుతున్నారు. ఇక బిజెపి నుంచి ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపిలు తదితరులు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎవరికి వారు విమర్శలు, ప్రతి విమర్శలతో ఈ ఉప ఎన్నిక వేడెక్కింది. గెలిస్తే కాంగ్రెస్‌కు పరువు ఉంటుంది. తమ పథకాలకు ప్రజలు ఆమోదిస్తున్నారని, పాలనను మెచ్చుకుంటున్నారని చెప్పుకోవచ్చు. బిఆర్ఎస్ గెలిస్తే ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసే అవకాశం మరింత పెరుగుతుంది. ఎంతమంది వచ్చినా ప్రజలు తమ వెన్నంటే ఉన్నారని చెప్పుకోవచ్చు. ఇక బిజెపి గెలిస్తే నరేంద్రమోడీ ఛరిష్మా అని ప్రచారం చేసుకుంటారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అంటారు. ఎన్నికల తరవాత ఇవే ప్రకటనలు కొంచెం అటుఇటుగా ఉంటాయి. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ఓటరు మహాశయుడు మరిచిపోలేదు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన దురాగాతాలను కూడా గమనిస్తూనే ఉన్నాడు. ఇక, సమయం వచ్చింది. రేవంత్ బుల్డోజర్ పాలనకు తమ సిరా చుక్కతో బుద్ధి చెప్పాలని జూబ్లీహిల్స్ ఓటర్లను బిఆర్ఎస్ కోరుతోంది. మరో నాలుగు రోజుల్లో జరుగనున్న ఉప ఎన్నికలో హస్తం పార్టీ 30వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తుందని సిఎం రేవంత్ ప్రచారం చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటలా పిలిచే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి





గోపీనాథ్ హ్యాట్రిక్ విజయాలు సాధించారు. దురదృష్టవశాత్తు ఆయన అనారోగ్యంతో మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో హైదరాబాద్‌లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఆసక్తి రేకెత్తిస్తున్నది. ఇక మైనార్టీలు ఎక్కువగా ఉన్న జూబ్లీహిల్స్‌లో ఆ వర్గం ఓటర్లను ఆకట్టుకోవడానికి అజారుద్దీన్‌కుఅ త్యవసరంగా మంత్రి పదవి కట్టబెట్టారు. దీంతో వారి మద్దతు కొంత కాంగ్రెస్ సాధించిందనే చెప్పాలి. ఎంఐఎం కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం కలసివచ్చే అంశం. ఓటర్లు ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ఓటేసే అవకాశాలు ఉన్నాయని బిజెపి, బిఆర్ఎస్ ఆశగా ఉన్నాయి. ఇదే సందర్భంలో బిఆర్ఎస్ సొంత సర్వేలతో హడలెత్తించే ప్రయత్నంలో ఉంది. ప్రతి సర్వేలోనూ కారు దూసుకుపోయినట్టు ఉందని చెబుతోంది. . జూబ్లీహిల్స్ ఓటర్లలో 48 శాతం మంది కేసీఆర్ పార్టీకి మద్దతు ప్రకటించగా.. కాంగ్రెస్‌కు 42శాతం, బీజేపీకి 9శాతం మంది ఓటేస్తారని ముందే చెప్పుకుంటున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురనున్నట్టు సర్వే తేల్చిందని ప్రచారం చేసుకుంటున్నారు. రేవంత్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా?, కేసీఆర్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా? అనే ప్రశ్న ఇప్పుడు ఇక్కడ ఉత్పన్నం కానేకాదు. ఎందుకంటే ఇక్కడ ప్రభుత్వ అజమాయిషీయే ఉంటుంది. అధికారంలో ఉన్న పార్టీకి మాత్రమే ఉప ఎన్నికల్లో అనుకూలత ఉంటుంది. కాబట్టి కొంత అటుఇటుగా మాత్రమే మెజార్టీ ఉన్నా గెలుపు అవకాశాలు ఎక్కువగా అధికార పార్టీకి ఉంటుంది. ఇకపోతే ఇక్కడ ఎవరు గెలిచినా ప్రజలకు ఒరిగేదేమీ లేదు. ఇది ప్రజలకు కూడా బాగా తెలుసు.

# అన్నదాతలను ఆదుకోవాలి



- తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి
- వరి ఎకరానికి రూ.25 వేలు పరిహారం ఇవ్వాలి
- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**కరీంనగర్, నవంబర్ 6 (మనసులో మాట):**

చొప్పదండి నియోజకవర్గంలో మొంథా తుపాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్, నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులతో కలసి గురువారం కరీంనగర్ కలెక్టర్ కీ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత వారం రోజుల క్రితం కురిసిన వర్షం కారణంగా చొప్పదండి నియోజకవర్గంలో వేల ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నదన్నారు. రైతులు ఇంత అరిగోసపడుతున్న జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్వయంగా ఆయనే సివిల్ సప్లై మంత్రిగా ఉండి కూడా, కనీసం ఒక్క రివ్యూ కూడా పెట్టిన దాఖలు లేవు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాయకులు ప్రజలతో రైతులతో మమేకమై స్థానిక సమస్యల పట్ల పూర్తిగా అవగాహనతో ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించేవారన్నారు. ఇప్పుడు ఎన్నికైన చొప్పదండి శాసనసభ్యుడు ఎక్కడుంటాడో ఎవరికి తెలియదు అన్నారు. ప్రజలు మిమ్మల్ని గెలిపించింది, ఇందుకేనా అని ప్రశ్నించారు. గత రెండు సంవత్సరాల నుండి రైతుల పట్ల ఇదే తంతు కొనసాగడం బాధాకరమని అన్నారు. చొప్పదండి నియోజకవర్గంలో 300 పైచిలుకు కొనుగోలు సెంటర్లు ఉంటే, ఇప్పటివరకు పది నుండి పదిహేను శాతం వరకే సెంటర్లు ప్రారంభోత్సవం జరిగినాయి అని, అన్నారు. దయచేసి ఇప్పటికైనా జిల్లా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి పంట నష్టం అంచనా వేసి, పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలన్నారు. తడిసిన వరి ధాన్యాన్ని కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వడ్లకు నల్లగింజ, తేమ ఉన్నా, రైస్ మిల్లర్లు వెనక్కి పంపకుండా కొనుగోలు చేయాలని, పత్తి రంగు మారినా, మ్యాచర్ తో సంబంధం లేకుండా సీసీఐ ద్వారా కొనుగోలు చేయాలని ఆయన పేర్కొన్నారు.





# కాంగ్రెస్ అంటేనే రైతుల ప్రభుత్వం

- మంథని మార్కెట్‌లో ధాన్యం డ్రై చేసే పరికరాలు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మంథని, నవంబర్ 6 (మనసులో మాట):**

కాంగ్రెస్ అంటేనే రైతుల ప్రభుత్వమని మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్ లు అన్నారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు అదేశాల మేరకు గురువారం మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ లో వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ధాన్యం డ్రై చేసే పరికరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్ లు మాట్లాడుతూడ్రైయర్ పనికిరం విలువ ఒకదానికి 14 లక్షల రూపాయలు ఉందని, ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అధ్వర్యంలో రెండు పరికరాలకు రావడం సంతోషకరమని అన్నారు. డ్రైయర్ పరికరం 1 గంటకు 25 క్వింటాళ్ల ధ్యానాన్ని డ్రై చేస్తుందని పేర్కొన్నారు. రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుందని, రైతు కూలీ సుఖంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం శ్రీధర్ బాబు ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి ఇబ్బంది మా దృష్టిలో ఉందని వాటిని త్వరగా పరిష్కరించే దిశగా మేము కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. నిరంతరం రైతుల గురించి అలోచించే వ్యక్తి రైతులు సుభిక్షంగా ఉండాలని తపన పడే నాయకుడే శ్రీధర్ బాబు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఓదెలు, నాయకులు పేరవేన లింగయ్య, కూర కొటేష్, కొండ మహేందర్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ ఆరెల్లి కిరణ్ గౌడ్ పాల్గొన్నారు.

# మీర్జాగూడ బాధితులకు పట్నం ఆపన్న హస్తం

- ఒక్కొక్కరికి రూ.20 వేల ఆర్థిక సహాయం
- అనాథలైన పిల్లల చదువు బాధ్యత తీసుకుంటానని హామీ
- రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని సూచన

**తాండూరు, నవంబర్ 6 (మనసులో మాట):**

చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అప్పన్న హస్తం అందించారు. మితిమీరిన వేగంతో తాండూరు ఆర్టీసీ బస్సును కంకర టిప్పర్ ఢీకొన్న ఘటనలో 19 మంది మృతిచెందగా, 21 మంది గాయాల పాలయ్యారు. ఈ నేపథ్యంలో మహేందర్ రెడ్డి గురువారం వికారాబాద్ జిల్లా తాండూరులో పర్యటించి, 13 మంది మృతుల బాధిత కుటుంబాలను పరామర్శించారు.

**సొంత నిధులతో ఆర్థిక సాయం**

ప్రభుత్వం అందించిన రూ. 7 లక్షలకు అదనంగా, తన సొంత నిధులు ఒక్కొక్కరికి రూ. 20 వేల ఆర్థిక సహాయం చేశారు. ఇందిరమ్మ కాలనీలోని సాహెల్, ఖాలీద్, రెండు నెలల పాప కుటుంబంతో పాటు, వాల్మీకి కాలనీలో వెంకటమ్మ, విశ్వంభర (బృందావనం) కాలనీలో తబస్సుమ్, గౌతాపూర్‌లోని ముస్కాన్ బేగం, పాత తాండూర్ లోని దస్తగిరి ఇళ్లకు వెళ్లి ఆయన పరామర్శించారు. అలాగే, యాలాల మండలం పేర్కంపల్లికి చెందిన ఎల్లయ్య గౌడ్ కుటుంబంలో ముగ్గురు కుమార్తెలు మృతిచెందడంపై మహేందర్ రెడ్డి తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఎల్లయ్య గౌడ్ కుటుంబంతో పాటు, లక్ష్మీనారాయణకు గ్రామానికి చెందిన అకిలా, హాజీపూర్ కు చెందిన మృతులు బందెప్ప, లక్ష్మి దంపతుల కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. ప్రమాదంలో అనాథలైన బందప్ప పిల్లలు అనాథలుగా కాకుండా, తమ ట్రస్ట్ ద్వారా చదువులు ఇతర అంశాలకు ఆదుకుంటామని మహేందర్ రెడ్డి బాధాతప్త హృదయంతో హామీ ఇచ్చారు. గాయపడిన తాండూరు ప్రాంతానికి చెందిన ఏడుగురి కుటుంబాలకు కూడా ఆర్థిక సహాయం చేస్తామని చెప్పారు. ఇంకనూ ప్రభుత్వపరంగా మృతి చెందిన, గాయపడిన కుటుంబాలకు అవసరమైన ఆర్థిక సహాయం చేస్తామని మహేందర్ రెడ్డి వెల్లడించారు. బాధితులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తామని తబస్సుమ్ కుటుంబికుల వద్ద వివరించారు. గాయపడిన వారందరికీ చేవెళ్లలోని తన ఆస్పత్రిలో మంచి వైద్యం అందిస్తున్నట్లు ఆయన వివరించారు.

**మానవ తప్పిదాలతోనే ప్రమాదాలు**

రోడ్డు ప్రమాదాలు చాలావరకు మానవ తప్పిదాలతోనే జరుగుతున్నాయని మహేందర్ రెడ్డి తెలిపారు. డ్రైవర్ల నిర్లక్ష్యం, మితిమీరిన వేగం, విశ్రాంతి లేకుండా విధులను నిర్వహించడం, లారీల ఓవర్ లోడింగ్ వంటి కారణాల వల్లే మీర్జాగూడ, గతంలో ఆలూరు వద్ద జరిగిన ప్రమాదాల వంటివి చోటు చేసుకుంటున్నాయని ఆయన చెప్పారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న బ్లాక్ స్పాట్లను గుర్తించామని, రోడ్ల విస్తరణతో పాటు రోడ్డు భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన సూచించారు. ఇందుకు సంబంధించి త్వరలో రోడ్డు భద్రతపై ప్రతి వ్యక్తికి అవగాహన కలిగేటట్లుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అవగాహన కార్యక్రమాలు ప్రారంభిస్తామని మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, సీనియర్ నేతలు సిత్రాలు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణాల్లో నిర్లక్ష్యం వద్దు

- **గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి గౌతమ్**



**మెదక్, నవంబర్ 6 (మనసులో మాట):**

ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి గౌతమ్ అన్నారు. గురువారం మెదక్ జిల్లా లోని నర్సాపూర్ నియోజకవర్గంలో నీ పెద్ద చింతకుంట , కూల్చారం మండలంలోని రాంపూర్, కౌడిపల్లి మండలంలోని ధర్మసాగర్, మెదక్ మండలంలోని మాచవరం గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల తీరు పై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులతో కలెక్టరేట్లోని ప్రజావాణి హాల్లో సమీక్షించారు. ఈ సందర్భంగా హౌసింగ్ కార్యదర్శి వి.పి గౌతమ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన మార్కౌట్ పనులు వంద శాతం పూర్తి చేయాలని, ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు కట్టివ్వాలనే లక్ష్యంతో అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ప్రతి అర్హత గల కుటుంబం త్వరితగతిన తమ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. ఇంకా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టని వారికి వారం రోజులు గడివిచ్చారు. వారం రోజుల తర్వాత కూడా ఇందిరమ్మ నిర్మాణం మొదలు పెట్టని యెడల లబ్ధిదారుల స్థానంలో వేరే లబ్ధిదారులకు కేటాయించే విధంగా చూడాలన్నారు. ఎంపిడిఓ లుతమ తమ మండలాల్లో పర్యవేక్షిస్తూ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి ని ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని అన్నారు. ఇంజనీరింగ్ అధికారులు, గృహనిర్మాణ శాఖ,మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మార్కౌట్ పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం వహించిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అదేవిధంగా, మార్కౌట్ పూర్తి చేసిన గ్రామాల వివరాలు ప్రతిరోజూ అప్‌డేట్ చేయాలని, వంద శాతం లక్ష్యాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా ప్రత్యేక మానిటరింగ్ బృందాలు చర్యలు తీసుకోవాలని సూచించారు. పేదలకు సొంత గృహం కల స్వప్నం సాకారం అవుతుందని ఈ సందర్భంగా తెలిపారు. లబ్దిదారులు ఇళ్ల నిర్మించుకునే సమయంలో ఇబ్బందులు తలెత్తితే నిర్మాణానికి అవసరమైన నిధులను మహిళా సంఘాల (స్వయం సహాయక సంఘాలు) ద్వారా లోన్ రూపంలో లబ్ధిదారులకు అందించాలని, లబ్ధిదారులు ఇళ్లు సమయానికి పూర్తి చేసుకునే అవకాశం లభిస్తుందని, మహిళా సంఘాల ద్వారా ఆర్థిక సాయం అందించడం వల్ల గ్రామీణ మహిళల ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందన్నారు. జీపీ, వార్డుల వారీగా సమావేశాలు నిర్వహించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులలో పురోగతిని తీసుకురావాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిలో లక్ష్యాలు అధిగమించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక ఆసరా అత్యంత వేగంగా లబ్ధిదారుల అకౌంట్లో జమ అవుతుందని చెప్పారు. సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని, దీనిలో భాగంగా లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నదని తెలిపారు. లబ్దిదారులు అందరూ ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని, త్వరితగతిన తమ సొంత ఇంటి కలను పూర్తి చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులు అందుబాటులో ఉండి నిర్మాణాలు పూర్తి చేసుకునేలా సహకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, హౌసింగ్ పిడి మాణిక్యం, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈ డి ఈ లు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు .

# బాల్య వివాహాలు నిర్మూలిద్దాం

## శిక్షణ కలెక్టర్ సలోని చాబ్ర




**ఆదిలాబాద్, నవంబర్ 6 (మనసులో మాట):**

బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించడానికి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రఅన్నారు. బాల్య వివాహ రహిత తెలంగాణ సాధనలో భాగంగా జిల్లా మహిళా, శిశు సంక్షేమ, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నెలరోజులపాటు (నవంబర్ 1 నుంచి డిసెంబర్ 1 వరకు) ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు జిల్లాలో ప్రారంభమయ్యాయి. బేటి బచావో%-%బేటి పాడావో కార్యక్రమం భాగంగా గురువారం స్థానిక భుక్తాపూర్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శిక్షణ కలెక్టర్ సలోని చాబ్ర మాట్లాడుతూ, బాల్య వివాహాల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నారి యొక్క శారీరక, మానసిక ఎదుగుదలకు బాల్య వివాహం పెద్ద అడ్డంకిగా మారుతుందని, తక్కువ వయసులో వివాహం వల్ల విద్యా అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని విద్యార్థులకు వివరించారు. బాల్య వివాహం చట్టరిత్యా నేరమని, దీన్ని అరికట్టడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్థాయి కమిటీలు బాల్య వివాహాల నివారణలో కీలకపాత్ర పోషించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలలు తమ పరిధిలోని డ్రాప్‌అవుట్ విద్యార్థులను గుర్తించి, తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి విద్యలోకి తీసుకురావడం అత్యంత అవసరమని తెలిపారు. ఏదైనా బాల్య వివాహం సమాచారం తెలిసిన వెంటనే బాలల రక్షణ కోసం 1098, మహిళల భద్రత కోసం 181, అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్లను సంప్రదించాలని సూచించారు. విద్యార్థులు చదువులో రాణించి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు సమాజంలో అవగాహన కల్పించే బాధ్యత కూడా విద్యార్థులదే అని ప్రోత్సహించారు. అనంతరం అధికారులు, విద్యార్థులతో కలిసి ఆమె బాల్య వివాహ రహిత తెలంగాణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ప్రధానోపాధ్యాయులు సాజీల బేగం, అధికారులు యశోద, రాజేంద్ర ప్రసాద్, సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటర్ లావణ్య, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భారీ సుడిగాలి నష్టం

- **పంటలు, నేలకొరిగిన చెట్లను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ**
- **రైతులకు పరిహారం అందేలా చర్యలు.. అటవీ పునరుద్ధరణకు తక్షణ ప్రణాళిక**

**భూపాలపల్లి, నవంబర్ 6 (మనసులో మాట):**

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం అధికారులతో కలిసి, భారీ సుడిగాలి ధ్వంసం చేసిన పంటలు మరియు అటవీ ప్రాంతాలను పరిశీలించారు. పలిమెల మండలం, లెంకలగడ్డ శివారు అటవీ ప్రాంత పంట పొలాల్లో మంగళవారం సంభవించిన భారీ సుడిగాలి ప్రభావానికి పంటలు, అడవిలోని చెట్లు కూలిపోయాయి. ఈ సుడిగాలి కారణంగా సుమారు 30 నుండి 40 ఎకరాలలో పత్తి, మిర్చి, వరి పంటలు ధ్వంసం అయ్యాయని కలెక్టర్ తెలిపారు. ప్రాథమికంగా పంట నష్టాన్ని అంచనా వేసి, వెంటనే నివేదికలు అందించాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అధికారులు అందించిన నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని, రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం, వాహనం వెళ్ళడానికి వీలు లేని ప్రాంతంలో కలెక్టర్ మోటార్ సైకిల్‌పై అటవీ శాఖ అధికారులతో కలిసి వెళ్లి నేలకొరిగిన వృక్షాలను పరిశీలించారు. అటవీ ప్రాంతంలో విరిగిన చెట్లను లెక్కించి నివేదిక అందించాలని సూచించారు. చెట్లు నేలకొరిగిన చోట నూతన ప్లాంటేషన్ చేపట్టి, అడవుల పునరుద్ధరణకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, ఉద్యావన శాఖ అధికారి సునీల్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, తహసీల్దార్ సునీల్, ఎంపీడీఓ సాయి పవన్ ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా జరగాలి

- **రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది**
- **కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జాఫర్ ఘడ్, నవంబర్ 6 (మనసులో మాట):**

ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా జరగాలని, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం ముందుగా స్టేషన్ ఘనపూర్, జాఫర్ ఘడ్ మండలాల్లో పర్యటించి పలు అంశాలను పరిశీలించారు. రైతులకు అండగా ప్రభుత్వం నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. కలెక్టర్ ముందుగా స్టేషన్ ఘనపూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి, పరిసరాలను పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లతో అదనపు వసతులపై చర్చించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, "విద్యార్థులు ప్రతి రోజు కళాశాలకు రావాలి. బాగా చదివి కెరీర్‌లో సెటిల్ అవ్వాలి" అని సూచించారు. విద్యార్థుల హాజరు శాతం పెంచడంపై లెక్చరర్‌లు దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. అనంతరం శివుని పల్లె గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ఇప్పటివరకు కొనుగోలు అయిన ధాన్యం వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. వర్షాలు తగ్గినందున, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకుని సిద్ధంగా ఉంచిన వెంటనే తక్షణమే కాంటాలు వేయాలని, తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి, ఆన్‌లైన్‌లో ట్యాబ్ నమోదు ప్రక్రియను పూర్తి చేసి, ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలని సూచించారు. కేంద్రాల నిర్వాహకులు ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. ఇటీవల కురిసిన మిగతా తుఫాను వల్ల దెబ్బతిన్న వరి పంటల పరిశీలనలో భాగంగా, కలెక్టర్ జాఫర్ ఘడ్ మండలం, టీ. బి. తండా గ్రామంలోని రైతు దర్శ్యాయ వరి పంట పొలాన్ని క్షేత్ర సందర్శన చేశారు. నష్ట తీవ్రత గురించి రైతులతో మాట్లాడారు. పంట నష్ట నమోదును త్వరగా యాప్‌లో అప్‌లోడ్ చేయాలని డీఏవో, ఏవో, ఏఈవోలను ఆదేశించారు. భారీ వర్షాల వల్ల సాగరం గ్రామ చెరువు నిండి ఇసుక మేటలు వేసిన పొలాలను కూడా ఆయన క్షేత్ర సందర్శన చేశారు. గ్రామ రైతులతో మాట్లాడి, నష్టపోయిన పంటల నమోదు పూర్తి చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని ధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, తహసీల్దార్, ఇతర మండల, గ్రామ అధికారులు పాల్గొన్నారు.

# దొడ్డు రకం-సన్నరకం వడ్ల పై అవగాహన కలిగి ఉండాలి

## వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి, నవంబర్ 6 (మనసులో మాట):**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు దొడ్డు రకం-సన్నరకం వడ్ల ను గుర్తించడం పై అవగాహన కలిగి ఉండాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సన్న- దొడ్డు రకం వడ్లను గర్తించడంలో తాత్సారం చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,చిట్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఇందిరా క్రాంతి పథకం-మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు నిర్వహణ ను,దస్త్రాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ప్రభుత్వం నిర్దేశించిన తేమ శాతం ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే తూకం చేసి, కేటాయించిన మిల్లుకు తరలించాలనిఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన రైతులు,ధాన్యం వివరాలు రిజిస్టర్లలో నమోదు చేసి, తేమశాతాన్ని తనిఖీ చేసి క్రమపద్ధతిగా తూకం చేయాలనీ కలెక్టర్ సూచించారు.

# వర్సిటీ కోసం స్థలపరిశీలన



**గోపాల్ పేట్, నవంబర్ 6 (మనసులో మాట):**

మండల పరిధిలోని పోలికేపహడు గ్రామ పరిధిలో వ్యవసాయ విశ్వవిద్యాలయం కోసం ప్రతిపాదించిన స్థలాన్ని కలెక్టర్ గురువారం సందర్శించి పరిశీలించారు. ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన మ్యాప్ ను పరిశీలన చేశారు. యూనివర్సిటీ ఏర్పాటు చేసేందుకు సంబంధిత ప్రదేశంలో కనెక్టివిటీ,సౌకర్యాల గురించి ఆరా తీశారు. అనంతరం మండల కేంద్రంలో నిర్మించిన చేపల మార్కెట్ను వినియోగంలోకి తేవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులను ఆదేశించారు. గోపాల్పేట లో నిర్మించి నిరుపయోగంగా ఉన్న చేపల మార్కెట్ను కలెక్టర్ పరిశీలించారు. దీని వినియోగంలోకి తీసుకురావడానికి వెంటనే బోర్ ద్వారా నీటి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మత్స్యకార సంఘం తరఫున సభ్యులు కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివైస్ సుధీర్ రెడ్డి, డిసిఒ ప్రమోద, జిల్లా మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, తాహసిల్దార్ తిలక్ రెడ్డి,ఎంపీడీవో అయిషా, ఆర్ ఐ ప్రసన్న, ల్యాండ్ సర్వేర్ రాము తదితరులు మరియు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బాలరాజు,సోదరులు పాల్గొన్నారు.

# నేడు వందేమాతరం సామూహిక గీతాలాపన

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్, నవంబర్ 6 (మనసులో మాట):**

మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ "వందే మాతరం" జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 7న (శుక్రవారం) రాష్ట్ర వ్యాప్తంగా ఆ గీతాన్ని సామూహిక గానం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఇందులో భాగంగానే వికారాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉదయం 10.00 గంటలకు వందేమాతరం సామూహిక గీతాలాపన ఉంటుందని అన్నారు. కలెక్టరేట్ సహా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో "వందే మాతరం" గీతాన్ని సామూహికంగా ఆలపించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు, భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని విధిగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో కూడా ఆలపించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# చిన్న నీటి పారుదల వివరాల గణాంక ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, నవంబర్ 6 (మనసులో మాట):**

చిన్న నీటిపారుదల గణాంక వివరాల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో, 7వ చిన్న నీటి పారుదల గణాంక నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చిన్న నీటిపారుదల కింద వచ్చే సహజ, మానవ నిర్మిత బోర్లు, బావులు, చెరువులు, కుంటలు, కాలువలు, తదితర వివరాలన్నింటినీ పకడ్బందీగా సేకరించాలని అన్నారు. ఈ సర్వే నిర్వహణ కొరకు గ్రామీణ స్థాయిలో జిపిఓలు, పంచాయతీ కార్యదర్శులను ఎన్యుమరేటర్లుగా నియమించాలని అన్నారు. వివరాల నమోదుకు సంబంధించి నిర్దేశించిన అప్లికేషన్ గురించి సర్వే అధికారులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించాలని వివరించారు. చిన్న నీటిపారుదల వివరాలన్నింటిని ఖచ్చితత్వంతో నమోదు చేయాలని అన్నారు. ఈ వివరాలు ప్రభుత్వాలకు పాలసీలు రూపొందించడంలో తోడ్పడతాయని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, జిల్లా ప్రణాళిక అధికారి జీవరత్నం, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చీమల ఫోబియాతో మహిళ ఆత్మహత్య



**సంగారెడ్డి, నవంబర్ 6 (మనసులో మాట):**

అనేక మంది అనేక రకాల వ్యాధులతో, మానసిక ఇబ్బందులతో చనిపోతుంటారు. ఆరోగ్యం బాగాలేక, లైఫ్ ఫెయిల్యూర్ కావడం, డిప్రెషన్, లోన్ల ఒత్తిడి వంటి కారణాలతో ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. కానీ ఇందుకు భిన్నంగా తాజాగా జరిగిన ఓ ఘటన తీవ్రంగా కలిచివేస్తోంది. ఎలాంటి ఆరోగ్య సమస్యలు, ఫైనాన్సియల్ సమస్యలు, లైఫ్ ఫెయిల్యూర్ వంటి సమస్యలు లేకపోయినా ఆమె చనిపోయింది. ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి ముందు రాసిన సూసైడ్ నోట్ ఒక్కసారిగా షాక్ కు గురి చేస్తోంది. ఇలా కూడా చనిపోతారా? వామ్మో అంటూ ఈ విషయం తెలుసుకున్నవారు ఆశ్చర్యానికి గురవుతున్నారు.సంగారెడ్డిలో జరిగిన ఈ ఘటన తీవ్రంగా కలచివేస్తోంది. ఓ మహిళ అనూహ్యంగా మరణించిన ఘటన సంగారెడ్డి జిల్లాలో జరిగింది. చీమల ఫోబియాతో ఓ గృహిణి ఆత్మహత్య చేసుకుంది. అమీన్ పూర్ మున్సిపాలిటీలోని శర్వా హోమ్స్ లో మనీషా ఉరి వేసుకొని సూసైడ్ చేసుకుంది. చీమల ఫోబియాతో తాను చనిపోతున్నానని, తన కూతురు జాగ్రత్త అంటూ సూసైడ్ నోట్‌లో పేర్కొంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చీమల ఫోబియాతో మహిళా చనిపోవడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గృహిణి మరణించడంతో ఆ గ్రామంలో విషాదం నెలకొంది.

# రాజేంద్రనగర్‌లో విషాద ఘటన

## డ్రగ్స్ ఓవర్ డోస్‌తో వ్యక్తి మృతి



**హైదరాబాద్, నవంబర్ 6 (మనసులో మాట):**

డ్రగ్స్ భూతం యువతను పట్టిపీడిస్తోంది. ఎంతో భవిష్యత్తు ఉన్న అనేక మంది డ్రగ్స్ భూతానికి బలైపోతున్నారు. తమ బంగారు భవిష్యత్తును చేతులారా నాశనం చేసుకుంటూ తల్లిదండ్రులకు శోకాన్ని మిగులుస్తున్నారు. ఇటీవల కాలంలో హైదరాబాద్‌లో తరచుగా డ్రగ్స్ పట్టుబడటం కూడా తీవ్ర కలకలం రేపుతోంది. పోలీసులు అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఏదో ఒక విధంగా సిటీలోకి డ్రగ్స్ ఎంటరవుతూనే ఉంది. తాజాగా డ్రగ్స్ తీసుకుని ఓ వ్యక్తి మరణించడం సంచలనంగా మారింది. డ్రగ్స్ ఓవర్ డోస్‌తో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. రాజేంద్రనగర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. మొబైల్ రిపేర్ బిజినెస్ చేస్తున్న అలీ డ్రగ్స్‌కు బానిసగా మారాడు. డ్రగ్స్ తీసుకోకుండా ఉండలేని పరిస్థితికి వచ్చాడు. ఈ క్రమంలో నిన్న ఒక అపార్ట్‌మెంట్‌లో అలీ డ్రగ్స్ సేవించాడు. అయితే డ్రగ్స్ ఓవర్ డోస్‌గా తీసుకోవడంతో అలీ ప్రాణాలు కోల్పోయాడు. విషయం తెలిసిన వెంటనే రాజేంద్రనగర్ పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అసలు అలీకి డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చింది?... ఎవరి దగ్గర తీసుకున్నాడు? అలీకి డ్రగ్స్‌ను ఎవరు విక్రయించారు? అనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# భూ వివాదంలో డమ్మీ తుపాకీతో కాల్పులు

## విచారణ చేపట్టిన పోలీసులు

**మెదక్, నవంబర్ 6 (మనసులో మాట):**



ఇద్దరి మధ్య నెలకొన్న భూవివాదం.. ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసింది. పంట కోసేందుకు సిద్ధమైన రైతును అడ్డుకునేందుకు ప్రత్యర్థి డమ్మీ తుపాకీతో బెదిరింపులకు గురి చేశాడు. ఈ ఘటన మెదక్ జిల్లా పరిధిలోని హవేలిఘన్‌పూర్ గ్రామ పరిధిలో గురువారం ఉదయం చోటు చేసుకుంది. ఎల్లం అనే రైతు తన వరి పంటను కొసేందుకు సిద్ధమయ్యాడు. అయితే హైదరాబాద్‌కు చెందిన హరినాథ్ అనే వ్యక్తి తన అనుచరులతో ఆ పొలం వద్దకు చేరుకున్నాడు. పంట కోసేందుకు వీల్లేదని, ఈ భూమి తనదని డమ్మీ తుపాకీతో ఎల్లంను బెదిరించాడు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన ఎల్లం పోలీసులకు సమాచారం అందించాడు. పొలం వద్దకు చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. హరినాథ్ వద్ద ఉన్న డమ్మీ తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ భూవివాదం కోర్టులో ఉందని, వరి పంటను కోసేందుకు ఎల్లం కోర్టు నుంచి స్టే ఆర్డర్ తెచ్చుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ప్రాణం తీసిన బీడీ

## మంటలు అంటుకుని వ్యక్తి దుర్మరణం



**నిర్మల్, నవంబర్ 6 (మనసులో మాట):**

ఓ వృద్ధుడి ప్రాణాలను బీడీ బలి తీసుకుంది. మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యాడు. ఈ దారుణ ఘటన నిర్మల్ జిల్లాలోని దండేపల్లి మండ పరిధిలోని తళ్లపేట గ్రామంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. తళ్లపేట గ్రామానికి చెందిన నాగయ్య(55) తన భార్య, కుమారుడు, కోడలితో కలిసి నివాసం ఉంటున్నాడు. అయితే బుధవారం రాత్రి తన గదిలో నాగయ్య ఒంటరిగా నిద్రించాడు. బీడీ తాగే అలవాటు ఉండడంతో.. అర్ధరాత్రి వేళ వెలిగించాడు. దాన్ని ఆర్పేయకుండానే నిద్రలోకి జారుకున్నాడు. మంటలు మంచానికి అంటుకున్నాయి. దీంతో క్షణాల్లోనే బెడ్‌షీట్లకు మంటలు వ్యాపించి, నాగయ్య సజీవ దహనమయ్యాడు. కాలిన వాసన రావడంతో కుమారుడు, కోడలికి మెలకువ వచ్చింది. అప్పటికే మంటల్లో కాలిపోయిన నాగయ్యను బయటకు లాగారు. కానీ అప్పటికే ప్రాణాలొదిలాడు. మృతుడి భార్య రాణి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# 'స్నేహిత' ద్వారా విద్యార్థులకు భరోసా కల్పించాలి

- ప్రతి పాఠశాలలో ఫిర్యాదుల పెట్టే
- షీ టీం ఆధ్వర్యంలో పర్యవేక్షణ
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, నవంబర్ 6 (మనసులో మాట):**

స్నేహిత కార్యక్రమం ద్వారా జిల్లాలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులకు రక్షణ, భద్రత, బాలబాలికల చట్టాలపై విస్తృతమైన అవగాహన కల్పించాలని, తద్వారా వారిలో ధైర్యం, భరోసా నింపాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్నేహిత రెండో దఫా అవగాహన కార్యక్రమాలపై కళాభారతిలో వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు సిబ్బందితో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ బాలబాలికలకు వారి రక్షణ, భద్రతపై అన్ని పాఠశాలల్లో ఇదివరకే ఒక దఫా అవగాహన కార్యక్రమాలు పూర్తి చేశామని అన్నారు. ఈ కారణంగా విద్యార్థుల్లో అవగాహన వచ్చి తద్వారా ధైర్యంగా ఫిర్యాదులు చేసే స్థాయికి వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేసేందుకు వ్యవసాయ, వైద్య ఆరోగ్య, ఐసిడిఎస్, డిఆర్డి ఏ మెప్మా, పంచాయితీ అధికారులు, సిబ్బందితో ప్రతి మండలానికి ఒక టీం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ బృందాలు ప్రతి మంగళవారం రెండు పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మమేకమై వారి భద్రత, రక్షణకు ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలుసుకుంటారని అన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఫోక్సో చట్టం, లైంగిక వేధింపులు ఎలా ఎదుర్కోవాలో ఎలా ఫిర్యాదు చేయాలో ఈ సభ్యులు తెలియజేస్తారని అన్నారు. ప్రతి పాఠశాలలో స్నేహిత ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేస్తామని విద్యార్థులు తమకు పాఠశాల సిబ్బంది నుండి గాని, బయట వ్యక్తుల నుండి గాని ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు పెట్టెలో తమ ఫిర్యాదును వేయాలని చెప్పారు. ఈ ఫిర్యాదు పెట్టెను షీ టీం బృందాలు పర్యవేక్షిస్తాయని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులు నమ్మకం, భరోసా కల్పించాలని, అది సామాజిక బాధ్యత అని అన్నారు. బాలికల రక్షణ పట్ల తల్లిదండ్రుల కన్నా ఎక్కువ బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, మానవీయ కోణంలో వ్యవహరించాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు పిల్లలకు తామున్నామనే నమ్మకం కల్పించాలని అన్నారు. పాఠశాలల్లో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను ధైర్యంగా ఫిర్యాదు చేసేలా స్నేహిత బృందాలు విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. సమన్వయంతో రెండవ దఫా స్నేహిత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం స్నేహితా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, మెప్మా పిడి స్వరూపారాణి, షీ టీం ఇన్స్పెక్టర్ శ్రీలత, అడిషనల్ డిఆర్డిఓ రవికుమార్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ ఇతర అధికారులు, ఐసిడిఎస్ మెప్మా డి ఆర్ డి ఏ సిబ్బంది ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# డిజిటల్ అరెస్టులు నమ్మొద్దు

- అపరిచిత లింకులు తెరవవద్దు
- సాంకేతిక యుగంలో అప్రమత్తత అవసరం
- వెంటనే 1930కు కాల్ చేయాలి
- ఎస్ఐ డి రమేశ్



**మంథని, నవంబర్ 6 (మనసులో మాట):**

ప్రస్తుత సాంకేతిక రోజులలో ప్రతి ఒక్కరూ సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండడం తప్పనిసరి అని ఎస్ఐ డీ రమేశ్ నొక్కి చెప్పారు. సైబర్ జాగ్రుక్తా దివస్ ను పురస్కరించుకుని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, మంథని పోలీసులు గురువారం సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో సైబర్ మోసాలపై విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంథని ఎస్సై డి. రమేష్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు ఉపయోగించే కొత్త పద్ధతులను వివరిస్తూ, ఏపీకే ఫైల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని, అలాగే అపరిచిత ఫోన్ నంబర్ల నుండి వచ్చే ఎలాంటి లింకులను కూడా తెరవవద్దని తీవ్రంగా హెచ్చరించారు. అపరిచిత వ్యక్తులు చేసే వీడియో కాల్స్ కు స్పందించవద్దని, వ్యక్తిగత గోప్యతను కాపాడుకోవాలని సూచించారు. "బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన ఓటీపీ (వన్ టైమ్ పాస్‌వర్డ్)ను ఎవరికీ చెప్పవద్దు. ఆన్‌లైన్‌లో అధిక డబ్బు వస్తుందనే ఆశతో ఆన్‌లైన్ ఉద్యోగాల మోసాలకు లేదా పెట్టుబడి మోసాలకు బలికావద్దు" అని ఆయన ప్రజలను అప్రమత్తం చేశారు. అంతేకాకుండా, మోసగాళ్లు బెదిరింపులకు ఉపయోగించే 'డిజిటల్ అరెస్ట్ చేస్తాం' వంటి మాటలు పూర్తిగా అబద్ధమని, అలాంటి వాటిని ఎవరూ నమ్మవద్దని స్పష్టం చేశారు. ఏదైనా సైబర్ మోసం జరిగినట్టుగా గ్రహిస్తే, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని మంథని ఎస్సై డి. రమేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# గవర్నర్ పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

## కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

**కరీంనగర్, నవంబర్ 6 (మనసులో మాట):**

గవర్నర్ పర్యటన సందర్భంగా కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను పూర్తి చేసినట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. ఈ సందర్భంగా, పోలీస్ కమిషనర్ స్వయంగా కార్యక్రమం జరిగే ప్రాంతాన్ని మరియు భద్రతా చర్యలను పర్యవేక్షించారు. గవర్నర్ పర్యటనకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడిందని ఆయన పేర్కొన్నారు. గవర్నర్ కాన్వాయి సురక్షితంగా, సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ మళ్లింపు మరియు బందోబస్తును సమర్థవంతంగా ఏర్పాటు చేశామన్నారు. యాంటీ సాబాటేజ్ తనిఖీలు : కార్యక్రమ ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి యాంటీ సాబాటేజ్ చెకింగ్స్ పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. కీలక ప్రాంతాలలో శాశ్వత భద్రతా సిబ్బందిని మోహరించనున్నామని తెలిపారు. భద్రతా వలయాన్ని పర్యవేక్షించేందుకు మరియు సమన్వయం చేసేందుకు ప్రత్యేకంగా రోప్ పార్టీలను ఏర్పాటు చేశారు. కార్యక్రమం జరిగే యూనివర్సిటీ మరియు కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రత్యేకించి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామని సీపీ తెలిపారు. భద్రత ఏర్పాట్ల పర్యవేక్షణ అనంతరం, క్షేత్ర స్థాయిలో ఉన్న పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి సీపీ తగిన సూచనలు మరియు మార్గదర్శకాలను జారీ చేశారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, విధిని సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. గవర్నర్ పర్యటన ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు పూర్తిగా సన్నద్ధంగా ఉన్నట్లు పోలీసు కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీం రావు, కమీషనరేట్ లోని పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# తెలంగాణ వర్సిటీలో 45మంది ప్రొఫెసర్లకు షాక్

## ఆనాటి నియామకాలు చెల్లవంటూ హైకోర్టు తీర్పు

**హైదరాబాద్, నవంబర్ 6 (మనసులో మాట):**

తెలంగాణ యూనివర్సిటీలో 2012 నాటి నియామకాలు చెల్లవని హైకోర్టు తన తుది తీర్పులో స్పష్టం చేసింది. 2012లో జారీ చేసిన నోటిఫికేషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపి.. ఈ తీర్పును వెలువరించింది. ఈ తాజా తీర్పు కారణంగా 45 మంది ప్రొఫెసర్లు.. తమ ఉద్యోగాలను కోల్పోయినట్లు అవుతుంది. అయితే కొత్త నోటిఫికేషన్లు జారీ చేసుకో వచ్చంటూ తెలంగాణ యూనివర్సిటీకి ఈ సందర్భంగా హైకోర్టు స్పష్టం చేసింది. 2012లో 91 పోస్టులకు తెలంగాణ యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2012లో విడుదలైన సదరు నోటిఫికేషన్‌లో చేర్చాల్సిన పోస్టులు చేర్చక పోవడం.. అలాగే చేర్చకూడని పోస్టులు చేర్చారంటూ పలువురు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. నేపథ్యంలో దాఖలపై పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సుదీర్ఘ విచారణ చేపట్టింది. గురువారం తన తుది తీర్పును హైకోర్టు వెలువరించింది. మరోవైపు.. స్జబెక్టుల రోస్టర్ పాయింట్లు మారిపోయాయని ఈ సందర్భంగా హైకోర్టు దృష్టికి పిటిషనర్లు తీసుకు వెళ్లారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం



**కోస్గి, నవంబర్ 6 (మనసులో మాట):**

నారాయణపేట జిల్లా కోస్గి లయన్స్ క్లబ్ అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైనట్లు నేత్ర వైద్యులు భాస్కర్ గౌడ్ తెలిపారు.గురువారం నారాయణపేట జిల్లా కోస్గి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి మండల పరిధిలోని సుమారు 40 మందికి పరీక్షలు నిర్వహించగా వారిలో 24మందికి కంటిశుక్లాల లోపాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు. వీరికి ఉచిత ఆపరేషన్ల కొరకు ఏనుగొండ లోని రాంరెడ్డి కంటి ఆస్పత్రిలో ఆపరేషన్లు చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కోస్గి లయన్స్ క్లబ్ అధ్యక్షులు మహేందర్ గౌడ్,బెజ్జు వెంకట్ రాములు, ట్రెజరర్. మాజీఅధ్యక్షులు పూర్ణచంద్రాయాదవ్,మాజీ లయన్ సభ్యులు వెన్నశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# బైక్ ఢీకొని వ్యక్తి మృతి

**పటాన్ చెరు, నవంబర్ 6 (మనసులో మాట):**

బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బొల్లారం సిఐ రవీందర్ రెడ్డి కథనం ప్రకారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కాలనీ లో నివాసముంటున్న సర్దార్ తులసి సింగ్ (38)గురువారం ఉదయం సుమారు 8:30 గంటలకు బొల్లారం వైపు కాలకృత్యాలు తీర్చుకోవడం కోసం నడుచుకుంటూ వెళుతుండగా, ఏర్వసాయి మౌనిందర్ రెడ్డి గండిగూడెం వైపు నుండి అతివేగంగా రాయల్ ఎన్ఫిల్డ్ వాహనంతో ఢీకొని తీవ్రగాయాలు కాగా, చికిత్స నిమిత్తం మమత ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుని భార్య సర్దార్ దేవి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పెన్షన్ ఉద్యోగుల భద్రతా హక్కు

- టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి

**కరీంనగర్, నవంబర్ 6 (మనసులో మాట):**

పెన్షన్ అనేది బిక్ష కాదు, అది ప్రభుత్వానికి, ప్రజలకు 30–35 సంవత్సరాల పాటు సేవ చేసిన ఉద్యోగికి ఇవ్వాల్సిన సాంఘిక భద్రతా హక్కు అని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. కరీంనగర్ టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం ఆయన అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగుల ఆవేదన, పెన్షన్ సమస్యలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఆలస్యం, ఉద్యోగులపై దాడులు, 317 జీవో ప్రభావం వంటి అనేక కీలక అంశాలపై చర్చించారు. 2004 తర్వాత నియమితులైన ప్రభుత్వ ఉద్యోగులకు ఇప్పటికీ పెన్షన్ అందకపోవడం తీవ్రమైన అన్యాయమని, అదే సమయంలో ఆ తేదీ తర్వాత ఎన్నికైన ప్రజాప్రతినిధులు మాత్రం పెన్షన్ పొందుతున్నారంటే, ఇది వ్యవస్థలో తారతమ్యాలు సూచిస్తుందని, ఉద్యోగుల్లో అసహనాన్ని పెంచుతుందని అభిప్రాయపడ్డారు. సుప్రీం కోర్టు తీర్పు ఉన్నప్పటికీ ప్రభుత్వం అమలు చేయకపోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. జీపీఎఫ్, ఇన్సూరెన్స్, లీవ్ శాలరీ, మెడికల్ బిల్లులు వంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపులు నెలల తరబడి వాయిదా పడుతున్నాయని, దీనివల్ల ఉద్యోగులు తమ కుమార్తెల పెళ్లిళ్లు చేయలేక, అప్పులు తీర్చలేక తీవ్ర మనోవేదనలో ఉన్నారని, ఇది ప్రభుత్వ సేవలోకి రావాలనుకునే ప్రతి నిరుద్యోగి కుటుంబ ఆందోళన కూడా అని పేర్కొన్నారు.



**ఉద్యోగులపై దాడులు - కఠిన చర్యల డిమాండ్:**

ప్రభుత్వ ఉద్యోగులపై దాడి అంటే ప్రభుత్వ వ్యవస్థపైనే దాడి చేసినట్టేనని ఆయన వ్యాఖ్యానించారు. దాడులకు పాల్పడేవారిపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏసీబీ దాడుల విషయంలో, చిరుద్యోగులపై చర్యలు తీసుకునే ముందు జిల్లా అధికారుల ఒత్తిడి ఉందా లేదా నిర్ణయాధికార పరిమితులు అతిక్రమించబడ్డాయా అని సవివరంగా పరిశీలించాలన్నారు. ఒక్క నిర్దోషి కూడా శిక్షార్హుడిగా మారకుండా చూడాల్సిన బాధ్యత న్యాయపరమైన విచారణ ద్వారా తీసుకోవాలని, నిరుపేద చిరు ఉద్యోగులు బలిపశువులుగా మారకుండా ఏసీబీ అధికారులు రక్షించాలన్నారు.

**317 జీవో, జోన్ల విభజన ప్రభావం**

317 జీవో, జోన్ల విభజన, జిల్లాల పునర్విభజన వలన ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావించారు. క్యాడర్ స్ట్రెంత్ పెంచకుండానే జిల్లాల విభజన జరగడం వల్ల పదోన్నతులు నిలిచిపోయాయని, హెచ్‌ఆర్‌ఏ తగ్గిందని, కుటుంబాలు విడిపోయాయని పేర్కొన్నారు. ఈ అయోమయ పరిస్థితి తొలగించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. తీర్మానం చేసిన టీఎన్జీవో నేతలు ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమాన్ని ఎన్నికల మేనిఫెస్టో అంశంగా కాకుండా, రాజ్యాంగబద్ధమైన బాధ్యతగా తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సమావేశంలో తీర్మానం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సంగం లక్ష్మణరావు ఈ తీర్మాన ప్రతులను చదివి వినిపించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఒంటేల రవీందర్ రెడ్డి, జిల్లా ట్రెజరర్ ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహస్వామి, రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, సందీప్ రావు, సర్దార్ హర్మేందర్ సింగ్, హరికృష్ణ తో పాటు కరీంనగర్ పట్టణ, రూరల్, తిమ్మాపూర్, చొప్పదండి, హుజురాబాద్ యూనిట్ అధ్యక్షులు, కార్యదర్శులు మరియు జిల్లా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు పారమిత విద్యార్థిని ఎంపిక



**కరీంనగర్, నవంబర్ 6 (మనసులో మాట):**

కరీంనగర్ నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల కీర్తిని చాటుతూ, తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని సీహెచ్ భువన రెడ్డి 69వ ఎస్ జిఎఫ్ రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైంది. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ వెల్లడించారు. ఇటీవల సిరిసిల్ల జిల్లా, కొత్తపేట గ్రామంలో సిరిసిల్ల జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఉమ్మడి నాలుగు జిల్లాల స్థాయిలో నిర్వహించిన 69వ ఎస్.జి.ఎఫ్. అండర్–17 బాల బాలికల హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీల్లో భువన రెడ్డి అద్భుతమైన ప్రతిభను కనబరిచింది. తన క్రీడా నైపుణ్యంతో రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించింది. రాష్ట్ర స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా, కొస్గి గ్రామంలోని గవర్నమెంట్ ఉన్నత పాఠశాలలో నవంబర్ 7 నుంచి 9 వరకు ఈ 69వ ఎస్.జి.ఎఫ్. బాల బాలికల రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరగనున్నాయి. ఈ ప్రతిష్టాత్మక పోటీల్లో భువన రెడ్డి పాల్గొననుంది. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సి.హెచ్. భువన రెడ్డిని పారమిత విద్యా సంస్థల అధినేత డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, వి.యు.యం.ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, సమన్వయకర్త రబీంద్ర పాత్రో, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, అమరేందర్ లు ప్రత్యేకంగా అభినందించారు. భువన రెడ్డి రాష్ట్ర స్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# శ్రీ భాష్యం సహస్రకు మూడో ర్యాంకు

రాష్ట్ర స్థాయి టైపింగ్ హయ్యర్ ఎగ్జామ్ లో ప్రతిభ

ఉత్తమ నైపుణ్యం కనబరిచిన ఇంటర్ విద్యార్థిని



**హైదరాబాద్, నవంబర్ 6 (మనసులో మాట):**

తెలంగాణ టెక్నికల్ బోర్డు ప్రతి సంవత్సరం నిర్వహించే ఇంగ్లిష్ టైపు రైటింగ్ హయ్యర్ పరీక్షలో ఇంటర్మీడియట్ 2వ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని శ్రీ భాష్యం సహస్ర అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. జులై 2025లో బోర్డు నిర్వహించిన ఈ పరీక్షలో ఆమె రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు సాధించి ఇన్‌స్టిట్యూట్‌కు మరియు తమ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు. శ్రీ భాష్యం సహస్ర ఉప్పుగూడలోని గౌతమ్ టైపు రైటింగ్ ఇన్‌స్టిట్యూట్లో తర్ఫీదు పొందారు. తమ విద్యార్థిని రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించడం పట్ల ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ అరుణ్ తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అరుణ్ మాట్లాడుతూ, "సహస్ర చూపిన ఈ ప్రతిభ మా ఇన్‌స్టిట్యూట్‌కే గర్వకారణం. ఆమె అత్యుత్తమ నైపుణ్యంతో ఈ ర్యాంకు సాధించింది," అని అభినందించారు. భవిష్యత్తులో ఆమె మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. టైపింగ్ పరీక్షలలో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించడం ద్వారా సహస్ర తన నైపుణ్యాన్ని నిరూపించుకున్నారు.



# యూడైస్ లో విద్యార్థుల వివరాలు నమోదు చేయాలి

కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**నిజామాబాద్, నవంబర్ 6 (మనసులో మాట):**

అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లోని ప్రతి విద్యార్థికి సంబంధించిన వివరాలను యూడైస్ లో విధిగా నమోదు చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో గురువారం విద్యా శాఖ అధికారులు, కళాశాలల ప్రిన్సిపాల్స్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల ప్రయోజనార్థం ప్రభుత్వం వారి వివరాలను యూడైస్ లో నిక్షిప్తం చేయిస్తోందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని వివరాల నమోదులో ఎవరు కూడా అలసత్వం వహించకూడదని, యుద్ధ ప్రాతిపదికన దీనిని పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన విద్యార్థుల ఆధార్ బయోమెట్రిక్ అప్ డేషన్ చేయించి, యూడైస్ లో వివరాలు నమోదు చేయాలని అన్నారు. అదేవిధంగా ప్రతి విద్యార్థికి అపార్ జెనరేట్ చేయాలని సూచించారు. ప్రైవేటు స్కూళ్ళు, కాలేజీలలో కూడా వివరాల నమోదు ప్రక్రియ రెండు రోజుల్లో పూర్తయ్యేలా చూడాలన్నారు. గడువు లోపు వివరాలు నమోదు చేయని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య, యూడైస్ వివరాలతో సరిపోలి ఉండాలన్నారు. కాగా, ప్రభుత్వ మార్గదర్శకాలను ప్రతి విద్యా సంస్థ విధిగా పాటించాలని, బడి పిల్లలకు సామర్థ్యానికి మించి బరువుతో కూడిన బ్యాగులు లేకుండా చూడాలన్నారు. విద్యార్థుల భద్రతకు ఎనలేని ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మెట్ల మీదుగా పై అంతస్తులోని తరగతి గదులకు వెళ్ళాల్సి ఉన్న పాఠశాలల్లో మెట్లకు ఇరువైపులా పటిష్టమైన రెయిలింగ్ ఉండాలని అన్నారు. విద్యా సంస్థల్లో సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు, సిబ్బంది హాజరును ముఖ గుర్తింపు విధానం (ఎఫ్.ఆర్.ఎస్) ద్వారా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఐఈఓ రవికుమార్, డీఈఓ అశోక్ పాల్గొన్నారు.

# అట్టహాసంగా స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

జ్యోతి వెలిగించి ప్రారంభించిన కలెక్టర్



**మానకొండూర్, నవంబర్ 6 (మనసులో మాట):** వ

ానకొండూరు మండలం దేవంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో 11వ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్–2025 అట్టహాసంగా ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జ్యోతి వెలిగించి ఈ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ పాల్గొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. జూన్ 3 పరిధిలోని సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల పరిధిలోని 12 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లకు చెందిన బాలురు ఈ పోటీల్లో పాల్గొననున్నారు. 6, 7, 8 తేదీల్లో జరిగే ఈ స్పోర్ట్స్ మీట్ లో వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, హై జంప్, లాంగ్ జంప్ వంటి క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ప్రిన్సిపాల్ జగన్నాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ విద్యార్థులకు రాష్ట్రస్థాయి హాకీలో స్థానం

హాకీతో దేశాల మధ్య సత్సంబంధాలు : డా. వి.నరేందర్ రెడ్డి




**కరీంనగర్, నవంబర్ 6 (మనసులో మాట):**

హాకీ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నదని, ఈ క్రీడ ద్వారా దేశాల మధ్య సత్సంబంధాలను పెంపొందించుకోవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థులు ఎస్.జి.ఎఫ్. రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, మన దేశంలో ఆవిర్భవించిన ఈ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా చాలామంది అభిమానులు ఉన్నారని, యువత దీనికి బాగా ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. క్రీడల ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకుని, అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో వార్షిక ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు అన్ని వనరులను కల్పించి పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో ఇటీవల కరీంనగర్ జిల్లా హుజరాబాద్‌లోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల మైదానంలో నిర్వహించిన ఎస్.జి.ఎఫ్. జోనల్ స్థాయి హాకీ పోటీలలో పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యద్భుత ప్రతిభ కనబరిచారు. అండర్–14 బాలుర విభాగం నుండి ఏ. కృతిక్ పటేల్, కే. జయంత్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. అండర్–14 బాలికల విభాగంలో కే. యుక్త, ఏ. నైనికా రెడ్డి, ఆకుల ఆశ్రిత ఎంపికయ్యారు. అలాగే, అండర్–17 బాలుర విభాగం నుండి ఏం. రితిక్ రెడ్డి, జి. అక్షిత్ మరియు అండర్–17 బాలికల విభాగం నుండి కే. సాన్విక, జే. వర్షిక రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. మొత్తం తొమ్మిది మంది విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులందరికీ డా. నరేందర్ రెడ్డి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రస్థాయిలోనూ అసమాన ప్రతిభను కనబరిచి, జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలికలు క్రీడల్లోనూ రాణించాలి

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి

**వనపర్తి, నవంబర్ 6 (మనసులో మాట):**

బాలికలు విద్యను అభ్యసించడం తో పాటు క్రీడాలలో ను రాణించాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అకాంక్షించారు. గురువారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి వనపర్తి జిల్లా, గోపాలపేట మండలం,బుద్దారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 11వ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వనపర్తి జిల్లా కలెక్టర్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జ్యోతి ప్రజ్వలన,జాతీయ పతాక ఆవిష్కరణ చేసి ఆటల పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వనపర్తి వనాలపర్తి మాత్రమేకాదని వనపర్తి ఆటలపర్తి కూడా పేరు రుందన్నారు.క్రీడల్లో గెలుపోటములు సహజమని, రెండింటిని విద్యార్థులు సమానంగా తీసుకోవాలని సూచించారు.బాలికలు ఆత్మవిశ్వాసంతో చదువుతోపాటు క్రీడల్లో కూడా అత్యున్నతంగా రాణించాలన్నారు.ఇటీవల భారత మహిళల జట్టు క్రికెట్లో ప్రపంచకప్ విజేతలుగా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన స్పోర్ట్స్ పాలసీని అమలుపరిచేందుకు కృషి చేస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా మంచి క్రీడాకారుడని, ఆయనకు ఫుట్బాల్ ఆటపై ఎంతో ఉందని, ఖాళీ సమయం దొరికినప్పుడల్లా ఫుట్బాల్ ఆడేందుకు ఇష్టపడతారని తెలియజేశారు.రాబోయే రోజుల్లో తెలంగాణలో అమ్మాయిలు క్రికెట్, ఫుట్బాల్ ఆటల్లో రాణించేలా ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. గ్రామీణస్థాయివిద్యార్థులు,క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగేందుకు తర్ఫిదు నివాలనిసూచించారు.వందేమాతర గీతాన్ని రచించి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు అందరూ వందేమాతర గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటాలన్నారు. గోపాల్పేట ప్రభుత్వ బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు ప మరో ఎకరా స్థలాన్ని క కేటాయించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదించినట్లు,జిల్లా యంత్రాంగం చొరవ తీసుకొని కేటాయించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.విద్యార్థులు సరైన సమయానికి ఆహారం.తీసుకుంటూ ఆరోగ్యంపై కూడా దృష్టి సారిస్తూ యోగ సాధన చేయాలని సూచించారు.వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ క్రీడల్లో ఓటమిని ఒక పాఠం గా తీసుకుని, మళ్లీ సాధన చేసి విజయాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. క్రీడలను భవిష్యత్తులోకూడాకొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడలు,యువజన శాఖ జిల్లా అధికారి సుధీర్ రెడ్డి, డిసిఒ ప్రమోద,జిల్లా మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప,గోపాల్ పేట తాసిల్దార్ తిలక్ రెడ్డి, ఎంపీడీవో అయిషా, తదితరులు పాల్గొన్నారు.



# యాసంగిలో రైతులకు ఇబ్బంది ఉండొద్దు

- 70 శాతం యూరియా ముందే తెప్పించండి
- మంత్రి తుమ్మల

**హైదరాబాద్, నవంబర్ 6 (మనసులో మాట):**

గత సీజన్‌లో మాదిరిగా కేంద్రం సరఫరాలో జాప్యం చేయకుండా, ఈసారి ముందుగానే ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. యాసంగి సీజన్‌కు సంబంధించి ఎరువుల సరఫరా, లభ్యతపై రాష్ట్ర వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, గత సీజన్‌లో కేంద్ర ప్రభుత్వం సీజన్ ప్రారంభానికి ముందే అడిగినా ఎరువులను కేటాయించిన ప్రకారం సరఫరా చేయలేదని గుర్తు చేశారు. ఈ సీజన్‌లోనైనా కేంద్రం కేటాయించిన ఎరువుల్లో 60 నుంచి 70 శాతం మేర యూరియాను అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో సరఫరా చేసినట్లయితే, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంపిణీ చేయవచ్చనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కేటాయించిన ఎరువుల్లో 70 శాతం వరకు ముందస్తుగా తెప్పించుకుంటే, తరువాత నిరంతరం వచ్చే ఎరువులతో కలిపి రైతులకు అవసరమున్నంత మేరకు, గత వానాకాలం మాదిరిగానే ఈ యాసంగిలో కూడా పంపిణీ చేయవచ్చని అధికారులకు సూచించారు.



### కేటాయింపులు, లభ్యత వివరాలు

రాష్ట్రానికి యాసంగి సీజన్ కోసం 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, 1.45 లక్షల మెట్రిక్ టన్నుల డీఏపీ, 7 లక్షల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 0.65 లక్షల మెట్రిక్ టన్నుల ఎంఓపీ, 0.60 లక్షల మెట్రిక్ టన్నుల ఎస్‌ఎస్‌పీ ఎరువులను కేంద్రం కేటాయించినట్లు డైరెక్టర్ గోపి మంత్రికి వివరించారు. ఈ 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో 6 లక్షల మెట్రిక్ టన్నులను అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలలలో నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున సరఫరా చేయాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. కేంద్రం అక్టోబర్, నవంబర్ నెలలకు నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల మేర యూరియా కేటాయించింది. గత నెలలో ఇంకా 37 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఓడరేవుల నుండి రాష్ట్రానికి చేరుకోవాల్సి ఉందని, ఈ నెలలో ఇప్పటికే 25 వేల మెట్రిక్ టన్నులు చేరుకున్నట్లు అధికారులు తెలిపారు. అక్టోబర్ నుండి ఇప్పటివరకు 1.88 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా అయినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో 1.43 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, 58 వేల టన్నుల డీఏపీ, 2.09 లక్షల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రానున్న రోజుల్లో మరింత పెరుగుతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

### వరంగల్ రేక్ పాయింట్ కొనసాగింపు కోరుతూ లేఖ

మరో ముఖ్య విషయంపై స్పందించిన మంత్రి తుమ్మల, రైల్వే శాఖ వరంగల్ రేక్ పాయింట్‌ను మూసివేసి గూడ్స్ హ్యాండ్లింగ్స్‌ను చింతలపల్లి పాయింట్‌కు మార్చాలని నిర్ణయించడం సరైంది కాదన్నారు. ఒక్కసారిగా వరంగల్ రేక్ పాయింట్‌ను మూసివేయడం వలన ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎరువుల సరఫరాలో ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చింతలపల్లి పాయింట్ పూర్తి స్థాయిలో వాడకంలోకి వచ్చేదాకా 4 నుంచి 5 నెలల పాటు వరంగల్ రేక్ పాయింట్‌ను కొనసాగించాలని రైల్వే మంత్రిని లేఖ ద్వారా అభ్యర్థించారు. లోటు ఏర్పడిన నేపథ్యంలో, యూరియా వినియోగం గరిష్ట స్థాయికి చేరే డిసెంబర్ మూడో వారం నాటికి కొరత రాకుండా ఉండటానికి కేంద్రం వెంటనే 0.50 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతి యూరియాను అదనంగా కేటాయించాలని, కేంద్ర రసాయనాలు ఎరువుల శాఖ మంత్రిని తుమ్మల కోరారు.

# ఆరోగ్య సేవలను బలోపేతం చేయాలి

కలెక్టర్ పి. ప్రావీణ్య




**సంగారెడ్డి, నవంబర్ 6 (మనసులో మాట):**

జిల్లాలో ఆరోగ్య సదుపాయాల నాణ్యత పెంపునకు అధికారులు, వైద్య సిబ్బంది మరింత శ్రద్ధ తీసుకొని పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. గురువారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 17వ కామన్ రివ్యూ మిషన్ బృందం డీ-బ్రీఫింగ్ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. సమీక్షలో జిల్లాలోని ప్రాంతీయ ఆస్పత్రి, మాతా, శిశు సంరక్షణ కేంద్రాలను సందర్శించి మానవ వనరులు, ల్యాబ్ సదుపాయాలు, ఫార్మసీ, డైట్, ఆసుపత్రిలో వస్తున్న ఇన్, అవుట్ పేషంట్‌ల పరిమాణం, పారిశుద్ధ్యం,సేవలపై సమగ్ర సమీక్ష జరిపింది. భారత ప్రభుత్వ ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 3 నుండి 5 వరకు ఈ సంగారెడ్డి జిల్లాలో బృందం పర్యటించింది. పర్యటనలో ప్రభుత్వం నిర్వహిస్తున్న పలు ఆరోగ్య సంస్థల్లో అందిస్తున్న సేవలు, మానవ వనరులు, ఔషధాల లభ్యత, మాతృ - శిశు ఆరోగ్య సేవల అమలు, ఆయుష్మాన్ భారత్ వెల్‌నెస్ సెంటర్ల ప్రగతి తదితర అంశాలను పరిశీలించారు. సంగారెడ్డి జిల్లా ప్రభుత్వాసుపత్రి, పటాన్‌చెరు ఏరియా హాస్పిటల్, నారాయణఖేడ్ ఏరియా హాస్పిటల్,సదాశివ్ పేట సిహెచ్‌సి, ఆత్మకూరు, కంగ్టి, ఆర్‌సీ పురం ప్రాథమిక కేంద్రాలు, మార్క్స్ నగర్ యూపీహెచ్ సీ, ఇందిరానగర్ బస్తీ దవాఖాన, ఆయుష్ డిస్పెన్సరీలను సందర్శించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా కామన్ రివ్యూ మిషన్ బృందం సమర్పించిన సూచనలను జిల్లాలో అమలుపచ్చి వైద్య ఆరోగ్య సేవలను మెరుగుపరిచేందుకు కృషి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు . ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి నాగ నిర్మల , జి జి హెచ్ సూపరెంటెండెంట్ మురళీకృష్ణ , డిసిహెచ్‌ఓ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పుట్టుకతో అంగవైకల్యం కలిగిన పిల్లలకు ఫిజియోథెరపీ ద్వారా చికిత్సకు కృషి

రాష్ట్ర కో-ఆర్డినేటర్ జోసెఫ్



**కోస్గి మండలం, నవంబర్ 6 (మనసులో మాట):**

పుట్టుకతో అంగవైకల్యం కలిగిన చిన్న పిల్లలకు ఫిజియోథెరపీ ద్వారా సమర్థవంతమైన చికిత్స అందించేందుకు ప్రభుత్వం తరఫున కృషి చేస్తున్నామని రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ కో-ఆర్డినేటర్ జోసెఫ్ అన్నారు. నారాయణపేట జిల్లా, కోస్గి మండల కేంద్రంలోని భవిత కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జోసెఫ్ గారు ఫిజియోథెరపీ ద్వారా చికిత్స పొందుతున్న చిన్నారులను, వారికి అందుతున్న సేవలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ, అంగవైకల్యం కలిగిన పిల్లలందరూ ఈ భవిత కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మానసిక వికలాంగులకు ఇక్కడ అందిస్తున్న చికిత్స నాణ్యతను ఆయన అభినందించారు. భవిత సెంటర్ వైద్యులు మల్లేష్ మాట్లాడుతూ, కేంద్రంలో సుమారు 15 మంది చిన్నారులకు ఫిజియోథెరపీ అందిస్తున్నామని వివరించారు. ముఖ్యంగా మాస్కులర్ డిస్ట్రోపి, పోలియో, సెరిబ్రల్ పాల్సి వంటి వ్యాధులకు ఇక్కడ చికిత్స అందిస్తున్నట్లు ఆయన కో-ఆర్డినేటర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ రాజేందర్, మండల విద్యాధికారి శంకర్ నాయక్, నిరంజన్, యాదయ్య శెట్టి, మండల ఎంఆర్సీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజులు మద్యం బంద్




**హైదరాబాద్, నవంబర్ 6 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో సైబరాబాద్‌లో మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు క్లోజ్ కానున్నాయి. నవంబర్ 9 సాయంత్రం 6 గంటల నుంచి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు వైన్ షాపులు, బార్లు మూసివేయనున్నారు. అలాగే ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు నవంబర్ 14న ఉదయం 6 గంటల నుంచి లెక్కింపు పూర్తయ్యే వరకు, అవసరమైతే రిపోల్ రోజు కూడా వైన్ షాప్స్ బంద్ కానున్నాయి. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ఎక్సైజ్ చట్టం 1968లోని సెక్షన్ 20 ప్రకారం అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు. ఉత్తర్వుల ప్రకారం.. సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రాంతాల్లో ఉన్న అన్ని వైన్ షాపులు, టాడీ దుకాణాలు సహా రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు, స్టార్ హోటల్స్, రిజిస్టర్డ్ క్లబ్‌లలోని బార్లు మూసివేయనున్నారు. ఈ ఆదేశాలు 9 సాయంత్రం 6 గంటల నుండి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటాయి. ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు, అవసరమైతే రిపోల్ రోజు కూడా ఆంక్షలు కొనసాగుతాయి. ఈ ఆదేశాలు ప్రజాప్రతినిధుల చట్టం 1951 లోని సెక్షన్ 135-ప్రకారం జారీ చేయబడ్డాయని కమిషనర్ అవినాష్ మోహంతీ తెలిపారు.

# గిగ్ వర్కర్ల సంక్షేమానికి త్వరలో ప్రత్యేక చట్టం



- ఈ నెల 12న కేబినెట్ భేటీలో బిల్లుకు ఆమోదం
- సామాజిక భద్రత కల్పనే ప్రధాన లక్ష్యం
- మంత్రి వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్, నవంబర్ 6 (మనసులో మాట):**

గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో గిగ్ వర్కర్లు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి వారి సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ముఖ్య ప్రకటనలు చేశారు. రాష్ట్రంలోని గిగ్ వర్కర్లందరి కోసం ప్రత్యేకంగా ఒక చట్టాన్ని తీసుకురాబోతున్నట్లు మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రకటించారు. ఈ నెల 12న జరగబోయే కేబినెట్ సమావేశంలో గిగ్ వర్కర్ల బిల్లుకు ఆమోదం లభించనుంది అని ఆయన స్పష్టం చేశారు. ఈ బిల్లు కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ఆలోచనల్లో భాగంగా తీసుకువస్తున్నామని మంత్రి తెలిపారు. కేబినెట్ ఆమోదం పొందిన తర్వాత బిల్లును త్వరలోనే అసెంబ్లీకి ప్రవేశపెడతామని వివరించారు. ఈ కొత్త చట్టం ద్వారా గిగ్ వర్కర్లకు భద్రత, హక్కులు మరియు సామాజిక రక్షణ కల్పించబోతున్నామని మంత్రి హామీ ఇచ్చారు. "కొత్త చట్టం ఎలా ఉపయోగపడుతుంది, ఎలాంటి మార్పులు లేదా చేర్పులు అవసరమో కూడా ప్రభుత్వం సమగ్రంగా పరిశీలిస్తుంది. గిగ్ వర్కర్ల భవిష్యత్తును భద్రపరచడంతో పాటు వారికి స్థిరమైన హక్కులు అందించేందుకు చర్యలు తీసుకుంటాం" అని మంత్రి వివేక్ వెంకటస్వామి ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# ఇరాన్ ఫిల్మ్ స్క్రీనింగ్ కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డికి ఆహ్వానం

## హైదరాబాద్ వేదికగా మూడు రోజుల పాటు ఇరాన్ సినిమాల ప్రదర్శన

**హైదరాబాద్, నవంబర్ 6 (మనసులో మాట):**

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఇరాన్ దేశానికి సంబంధించిన సినిమా ప్రదర్శన కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా ఇరాన్ కాన్సులేట్ జనరల్ ప్రతినిధి మోహ్సెన్ ప్రత్యేకంగా ఆహ్వానించారు. మోహ్సెన్ ఈరోజు హైదరాబాద్‌లోని మంత్రి అధికారిక నివాసంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ నెల 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్ వేదికగా ఇరాన్ సినీ రంగానికి చెందిన సినిమాలు ప్రదర్శితం కానున్నాయి. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య ఇరానియన్ సినీ రంగానికి సంబంధించిన పలు అంశాలతో పాటు, ఉగ్రవాదం (టెర్రరిజం) నేపథ్యంతో రూపొందించిన "వెన్ ద మూన్ వాస్ ఫుల్" సినిమాపై చర్చ జరిగింది. ప్రముఖ దర్శకులు, నటులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నందున, సినిమాటోగ్రఫీ మంత్రిగా మీరు తప్పక హాజరుకావాలని ఇరాన్ కాన్సులేట్ ప్రతినిధి మోహ్సెన్ మంత్రిని ప్రత్యేకంగా కోరారు.

# మహిళా డెయిరీ ఏర్పాటు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**హనుమకొండ, నవంబర్ 6 (మనసులో మాట):**

పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు సంబంధించిన అన్ని అనుమతుల ప్రక్రియను అధికారులు త్వరగా పూర్తిచేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి దామెరలో ఏర్పాటు చేస్తున్న పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు మిగిలిన అనుమతుల ప్రక్రియ, నిర్వహణ, తదితర అంశాలపై డిఆర్డిఓ, సహకార, పశుసంవర్ధక శాఖల అధికారులతో పాటు మహిళా డెయిరీ నిర్వాహకులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు మిగిలిన అనుమతులు, రిజిస్ట్రేషన్, పశు సంపద, ప్రాథమిక సభ్యత్వాల నమోదు, డెయిరీ నిర్వహణ, తదితర అంశాలను ఎమ్మెల్యే, కలెక్టర్ లు అధికారులు, డెయిరీ నిర్వాహకులతో చర్చించారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహిళా డెయిరీ కి పూర్తిస్థాయి బైలాస్ ను అధికారులు త్వరగా రూపొందించాలన్నారు. డెయిరీ ఏర్పాటుకు కావాల్సిన మౌలిక వసతులను కల్పించడంపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నట్లు పేర్కొన్నారు. మహిళా డెయిరీ కి గ్రామాల నుండి పాల సేకరణ మొదలుకొని బ్రాంచ్ మిల్క్ సెంటర్లకు, అక్కడినుండి డెయిరీకి తరలింపు, నిర్వహణకు సంబంధించిన అంశాలపై ఇప్పటికే సంఘాలలోని సభ్యులకు ములుకనూరు డెయిరీలో శిక్షణ కార్యక్రమాలను ఇప్పించినట్లు తెలిపారు. త్వరలోనే నడికూడ, పరకాల మండలాలలో బ్రాంచ్ మిల్క్ సెంటర్ లను ప్రారంభించి వాటి ద్వారా మహిళా డెయిరీ పాలు, పాల ఉత్పత్తులను విక్రయించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఒక్కో మండలంలో బీఎంసీలను ప్రారంభిస్తూ మహిళా డెయిరీని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికతో సాగుతున్నట్లు పేర్కొన్నారు. మధిర కంటే పరకాల మహిళా డెయిరీ ఏర్పాటు, నిర్వహణకు పటిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. పరకాల మహిళా డెయిరీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు దూరదృష్టితో, నిర్దిష్టమైన ప్రణాళికలతో ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు మార్కెట్లో ఉన్న ఇతర డెయిరీల ఉత్పత్తులు ఏవిధంగా విజయవంతంగా సాగుతున్నాయనే అంశాలపై అధ్యయనం కూడా చేసినట్లు పేర్కొన్నారు. సబ్సిడీపై ఎస్సీ ఎస్టీ బీసీ పాడి రైతులకు గేదెలను ఇప్పించేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రెండు రోజుల్లో ప్రస్తుతం సభ్యత్వం ఉన్న 21 మంది ఆధార్ కార్డులు అందజేయాలని, ఫీజుబిలిటీ రిపోర్ట్ త్వరగా అందజేస్తే రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరగా పూర్తవుతుందన్నారు. డెయిరీ నిర్వహణను సొసైటీ లోని మహిళలే నిర్వహణ బాధ్యతలు చేపడితే బాగుంటుందని, డెయిరీ ఆపరేషన్స్ లో ప్రాసెసింగ్, క్వాలిటీ చెకింగ్, తదితర అంశాలను అనుభవం ఉన్నవారితో ప్రారంభించాలన్నారు. మహిళా డెయిరీ ఏర్పాటు నేపథ్యంలో మూడు వేల యానిమల్స్ కావాల్సి ఉండగా, ఎక్కడ లభిస్తాయనే వివరాలతో కూడిన ప్రతిపాదనలు పశుసంవర్ధక శాఖ అధికారులు రెండు రోజుల్లో అందజేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా హనుమకొండ డి ఆర్ డి ఓ మేన శ్రీను, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, ఇతర అధికారులతో పాటు మహిళా డెయిరీ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఆసీస్‌ను చిత్తు చేసిన టీమిండియా

**నాలుగో టీ20లో సూపర్ విక్టరీ**

**48 పరుగుల తేడాతో విజయం**

**అద్భుతంగా రాణించిన భారత బౌలర్లు**

**5 మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1తో భారత్ ఆధిక్యం**

**మూడు వికెట్లతో రాణించిన వాషింగ్టన్ సుందర్**



క్వీన్స్‌ల్యాండ్‌లోని కరారా ఓవల్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత్ 48 పరుగుల తేడాతో విజయం సాధించింది. తద్వారా ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 2-1 ఆధిక్యంలోకి దూసుకుపోయింది. 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా 18.2 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. ఆసీస్ బ్యాటర్లలో మిచెల్ మార్ష్ (30-24 బంతుల్లో 4 ఫోర్లు), మాథ్యూ షార్ట్ (25-9 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లు) లు రాణించారు. జోష్ ఇంగ్లిష్ (12), టిమ్ డేవిడ్ (14), జోష్ ఫిలిప్ (10), గ్లెన్ మాక్స్‌వెల్ (2)లు విఫలం అయ్యారు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ మూడు వికెట్లు పడగొట్టాడు. అక్షర్ పటేల్, శివమ్ దూబెలు చెరో రెండు వికెట్లు తీశారు. వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా లు తలా ఓ వికెట్ పడగొట్టారు. అంతక ముందు ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో శుభ్‌మన్ గిల్ (46-39 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) కొంచెంలో హాఫ్ సెంచరీని చేజార్చుకున్నాడు. అభిషేక్ శర్మ (28-21 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), శివమ్ దూబె (22-18 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), సూర్యకుమార్ యాదవ్ (20-10 బంతుల్లో 2 సిక్సర్లు) పర్వాలేదనిపించారు. ఇక చివరిలో అక్షర్ పటేల్ (21 నాటౌట్‌బీ 11 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) ధాటిగా ఆడాడు. జితేశ్ శర్మ (3), తిలక్ వర్మ (5)లు విఫలం అయ్యారు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా, నాథన్ ఎల్లిస్‌లు చెరో మూడు వికెట్లు తీశారు. జేవియర్ బార్ట్‌లెట్, మార్కస్ స్టోయినిస్ తలా ఓ వికెట్ సాధించారు. భారత బ్యాటర్లు తడబడ్డారు. వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్(39 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 46) జిడ్డు బ్యాటింగ్‌తో విసిగించడంతో టీమిండియా 168 పరుగుల సాధారణ లక్ష్యం నమోదు చేసింది. నాథన్ ఎల్లిస్(3/21), ఆడమ్ జంపా(3/45) మూడేసి వికెట్లతో భారత పతనాన్ని శాసించారు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 167 పరుగులే చేసింది.అభిషేక్ శర్మ(21 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 28), శివమ్ దూబే(18 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 23), సూర్యకుమార్ యాదవ్(10 బంతుల్లో 2 సిక్స్‌లతో 20) దూకుడుగా ఆడే క్రమంలో వికెట్లు పారేసుకున్నారు. చివర్లో అక్షర్ పటేల్(11 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 21 నాటౌట్) మెరుపులు మెరిపించడంతో భారత్ 160 పరుగుల మార్క్ ధాటింది. ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా మూడేసి వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్, మార్కస్ స్టోయినిస్ చెరో వికెట్ పడగొట్టారు.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టుకు మెరుగైన ఆరంభమే దక్కింది. కానీ తొలి ఓవర్‌లోనే అభిషేక్ శర్మ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను గ్జేవియర్ బార్ట్‌లెట్ నేలపాలు చేశాడు. ఈ అవకాశంతో అతను దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాడు. కానీ ఆసీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో అభిషేక్ తనదైన శైలిలో పరుగులు రాబట్టలేకపోయాడు. మరోవైపు పేలవ ఫామ్ ఒత్తిడితో శుభ్‌మన్ గిల్ ఆచితూచి ఆడాడు. దాంతో పవర్ ప్లేలో భారత్ 49 పరుగులే చేసింది. ఆడమ్ జంపా బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాదిన అభిషేక్ శర్మ అదే ఓవర్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 56 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. బ్యాటింగ్ అవకాశం ఇవ్వాలని శివమ్ దూబేను ఫస్ట్ డౌన్‌లో పంపించగా అతను జాగ్రత్తగా ఆడాడు. క్రీజులో సెట్ అయిన శుభ్‌మన్ గిల్ కూడా ఆచితూచి ఆడటంతో పరుగుల వేగం తగ్గింది. దాంతో ఒత్తిడికి గురైన శివమ్ దూబే ఎదురు దాడికి దిగాడు. ఆడమ్ జంపా బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాది జోరు కనబర్చినప్పటికీ.. అతన్ని నాథన్ ఎల్లిస్ క్లీన్ బౌల్డ్ చేశాడు. కెప్టెన్ సూర్య వచ్చిరావడంతో జంపా బౌలింగ్‌లో వరుసగా రెండు భారీ సిక్స్‌లు బాదాడు. అప్పటి వరకు నిదానంగా ఆడిన శుభ్‌మన్ గిల్ కూడా భారీ సిక్సర్ బాది హాఫ్ సెంచరీకి చేరువయ్యాడు. కానీ నాథన్ ఎల్లిస్ క్లీన్ బౌల్డ్ చేశాడు. 39 బంతులాడిన గిల్.. 46 పరుగులే చేశాడు. అతని స్లో బ్యాటింగ్ ఇతర బ్యాటర్లపై ప్రభావం చూపింది. తిలక్ వర్మ(5), జితేశ్ శర్మ(6) అంచనాలు అందుకోకపోగా.. వాషింగ్టన్ సుందర్(12), అర్ష్‌దీప్ సింగ్(0) తీవ్రంగా నిరాశపర్చారు. వరుణ్ చక్రవర్తీ సాయంతో అక్షర్ పటేల్(21 నాటౌట్) దూకుడుగా ఆడి పోరాడే లక్ష్యాన్ని అందించాడు. శుభ్‌మన్ గిల్ కాస్త వేగంగా ఆడి ఉంటే టీమిండియా మరో 10-20 పరుగులు అదనంగా చేసి ఉండేది.





## వరల్డ్ కప్ విజేతకు అరుదైన గౌరవం..

మహిళల వన్డే ప్రపంచకప్ 2025 గెలిచి చరిత్ర సృష్టించిన భారత జట్టుపై ప్రస్తుతం ప్రశంసల వర్షం కురుస్తోంది. దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి తొలిసారిగా ఐసీసీ టైటిల్‌ను సొంతం చేసుకున్న టీమ్ ఇండియాలోని క్రీడాకారులకు పలువురు ప్రముఖులు, క్రీడా సంస్థలు బహుమతులను ప్రకటిస్తున్నాయి. ఈ సందర్భంగా బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ భారత జట్టుకు చెందిన స్టార్ వికెట్‌కీపర్-బ్యాటర్ రిచా ఘోష్?కు అరుదైన బహుమతిని ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఆమె అద్భుత ప్రదర్శనకు గుర్తింపుగా గోల్డ్ ప్లేటెడ్ బ్యాట్, బాల్‌ను బహూకరించనున్నారు. భారత మహిళా క్రికెట్ జట్టు వికెట్‌కీపర్-బ్యాటర్ రిచా ఘోష్, ప్రపంచకప్ విజయంలో తన మెరుపు బ్యాటింగ్‌తో కీలక పాత్ర పోషించారు. ఈ గొప్ప ప్రదర్శనకు గుర్తింపుగా బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ ఆమెను ఘనంగా సన్మానించాలని నిర్ణయించింది. బెంగాల్ క్రికెట్ అసోసియేషన్, రిచా ఘోష్‌కు గోల్డ్ ప్లేటెడ్ బ్యాట్, బాల్‌ను బహుమతిగా ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఈ బంతి, బ్యాట్‌పై భారత పురుషుల జట్టు మాజీ కెప్టెన్, బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ, అలాగే మహిళల క్రికెట్ దిగ్గజ క్రీడాకారిణి ఝులన్ గోస్వామి సంతకాలు చేసి అందించనున్నారు. రిచా ఘోష్‌ను సన్మానించే ఈ నిర్ణయంపై బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ హర్షం వ్యక్తం చేశారు. "రిచా ఘోష్‌ను గౌరవించడం అసోసియేషన్‌కు చాలా గర్వకారణం. ఆమె తన అద్భుత ప్రదర్శనతో బెంగాల్‌కే కాకుండా యావత్ భారతదేశానికి గర్వకారణంగా నిలిచింది," అని గంగూలీ అన్నారు. "రిచా ప్రపంచ వేదికపై అద్భుతమైన ప్రతిభ, సంయమనం, పోరాట స్ఫూర్తిని చూపింది. భారత క్రికెట్‌కు ఆమె చేసిన ఈ గొప్ప సహకారానికి గుర్తుగా, గోల్డ్ ప్లేటెడ్ బ్యాట్, బాల్ అందించడం మా తరపున ఒక చిన్న గౌరవం మాత్రమే" అని గంగూలీ అన్నారు. మహిళల ప్రపంచకప్‌లో రిచా ఘోష్ బ్యాటింగ్ ప్రదర్శన టీమిండియా విజయంలో ముఖ్యమైంది. ఈ టోర్నమెంట్ లో రిచా 8 ఇన్నింగ్స్‌లలో మొత్తం 235 పరుగులు చేసింది. ఆమె పరుగులు చేసిన విధానం మరింత ముఖ్యం. ఆమె 133.52 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసింది, ఇది ఆ టోర్నమెంట్‌లో ఉత్తమ స్ట్రైక్ రేట్గా నమోదైంది. కీలకమైన మ్యాచ్‌లలో చివర్లో వచ్చి ఆమె బాదిన బౌండరీలు, సిక్సర్లు భారత జట్టుకు ఎన్నో విజయాలను అందించాయి. టోర్నమెంట్‌లో భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన టాప్-5 క్రీడాకారులలో రిచా కూడా ఉంది.

## సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసు నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులను ఎన్?ఫోర్స్?మెంట్? డైరెక్టరేట్ (ఈడీ)అటాచ్ చేసింది. మొత్తం రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఇటీవల ఇదే కేసులో రైనా, ధావన్ ఈడీ విచారణకు హాజరయ్యారు. ఈ ఇద్దరు ఆటగాళ్లు '1%ఇదీవ్%' అనే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్‌లు అనేకమందిని లూటీ చేసినట్లు దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. పెట్టుబడిదారులు మోసం చేసి రూ.కోట్లు పన్నులు ఎగవేసినట్లు వెల్లడైంది. అందుకే గతంలోనే ఈ ఇద్దరికీ ఆడీ సమన్లు జారీ చేసి, విచారించింది. తాజాగా ఈ ఇద్దరికి చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది. అక్రమ బెట్టింగ్ యాప్ 1%ఇదీవ్%కు ధావన్ ప్రమోషన్స్ చేస్తూనే భాగస్వామిగా ఉన్నాడని ఈడీ అనుమానిస్తోంది. ఈ బెట్టింగ్ యాప్?తో ధావన్‌కు ఏం సంబంధం అనే కోణంలో విచారణ చేపట్టింది. ఇందులో భాగంగానే గత సెప్టెంబర్‌లో ఈడీ విచారించి, వాంగ్మూలాన్ని రికార్డ్ చేసింది. అటు బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేశాడన్న అభియోగాలపై రైనాను కూడా ఇప్పటికే 8 గంటలకు పైగా విచారించింది. అతడికి కూడా బెట్టింగ్ యాప్స్‌లో షేర్ ఉందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. గత 18ఏళ్లుగా ఈ కంపెనీ బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. వివిధ స్పోర్ట్స్ ఈవెంట్లపై బెట్టింగ్ వేస్తే భారీ మొత్తం గెలుచుకోవచ్చని ఆశ చూపిస్తోంది. ఈ ఆటగాళ్ల నుంచి యాప్‌కు సంబంధించిన లావాదేవీలు, ఆర్థిక కార్యకలాపాల గురించి ఈడీ సమాచారాన్ని సేకరించింది. ప్రస్తుతానికైతే ఈ ఇద్దరూ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అయితే 70 భాషల్లో ఈ యాప్ ఉండడం గమనార్హం. అయితే ప్రస్తుతం ఈడీ దర్యాప్తు ప్రారంభ దశలో ఉంది. ఈ అక్రమ యాప్ ప్రమోషన్‌లో లేదా మరేదైనా విధంగానైనా ఆటగాళ్ల పేర్లు లేదా ఫొటోలను ఉపయోగించారా అనే దానిపై ఏజెన్సీ దృష్టి పెట్టింది. వీళ్లతోపాటు ఇదే కేసు విషయంలో యువీ, ఊతప్పకు కూడా ఈడీ నోటీసులిచ్చింది.



## ధోనికి ఇప్పుడే రిటైర్‌మెంట్ అయ్యే ఉద్దేశం లేదు

### సీఎస్‌కే సీఈఓ కాశి విశ్వనాథన్ వెల్లడి

ఎంఎస్ ధోనీ ఫ్యాన్స్‌కు అదిరిపోయే గుడ్‌న్యూస్ ఇది. వచ్చే ఏడాది ఐపీఎల్‌లో ఆడతాడా..? లేదా..? అని ఫ్యాన్స్ టెన్షన్ పడుతున్న నేపథ్యంలో సీఎస్‌కే సీఈఓ కాశి విశ్వనాథన్ సూపర్ న్యూస్ చెప్పారు. ధోనికి ఇప్పుడే రిటైర్‌మెంట్ అయ్యే ఉద్దేశం లేదని క్లారిటీ ఇచ్చేశారు. ఈ విషయం గురించి తాను కూడా ధోనీతో మాట్లాడతానని తెలిపారు. ఈ సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్ గాయంతో తప్పుకోగా.. ఎంఎస్ ధోనీ మరోసారి నాయకత్వ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. అయితే ఐపీఎల్ చరిత్రలో తొలిసారి చెన్నై సూపర్ కింగ్స్ లీగ్ దశలో చివరి స్థానంలో నిలిచింది. దీంతో ధోని ఐపీఎల్‌కు గుడ్ బై చెబుతాడేమో అని ఫ్యాన్స్ కంగారు పడుతున్న వేళ రిటైర్‌మెంట్‌పై క్లారిటీ రావడం శుభపరిణామం. ధోని కెప్టెన్సీలో చెన్నై సూపర్ కింగ్స్ 2010, 2011, 2018, 2021, 2023 సీజన్స్‌లో విజేతగా నిలిచింది. అత్యధిక టైటిల్స్ నెగ్గిన కెప్టెన్‌గా రోహిత్ శర్మతో ధోనీ సమంగా ఉన్నాడు. రిటైర్‌మెంట్‌పై కూడా ఇటీవల ధోని ఇటీవల స్పందించాడు. ఐపీఎల్‌కు ఇంకా 4-5 నెలలు సమయం ఉందని.. తాను ఆగిపోయానని చెప్పడం లేదన్నాడు. ఆలోచించడానికి టైమ్ ఉందని.. తరువాత నిర్ణయం తీసుకుంటానని చెప్పాడు. ప్రతి ఏడాది బాడీ ఫిట్‌గా ఉంచేందుకు శాతం ఎక్కువగా కృషి చేయాల్సి ఉంటుందని అన్నాడు. ప్రస్తుతం ఐపీఎల్ ఆడుతున్న వారిలో ధోనీ (44)దే ఎక్కువ వయసు. ఐపీఎల్‌లో 100 మ్యాచ్‌లు గెలిచిన ఏకైక కెప్టెన్‌గా ధోనీ ఉన్నాడు. ధోనీ నాయకత్వంలో చెన్నై చివరిసారిగా 2023లో ఛాంపియన్‌గా నిలిచింది. ధోనీ కెప్టెన్సీలో సీఎస్‌కే 136 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా.. 97 మ్యాచ్‌లలో ఓడిపోయింది. ఐపీఎల్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్లలో ధోనీ అగ్రస్థానంలో ఉన్నాడు. ఇప్పటివరకు 278 మ్యాచ్‌లు ఆడాడు. 38.30 సగటుతో 5439 పరుగులు చేశాడు. ఇందులో 24 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 47 స్టంపింగ్‌లు, 154 క్యాచ్‌లు తీసుకున్నాడు.

## టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్ వేదిక ఖరారు!

భారత్ వేదికగా వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చిలో జరగనున్న పురుషుల టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్ వేదిక ఖరారైనట్లు తెలుస్తోంది. దేశంలోనే అతిపెద్ద గ్రౌండ్ అయిన అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియాన్ని ఫైనల్ వేదికగా ఖరారు చేసినట్లు సమాచారం. మహిళల వన్డే ప్రపంచకప్ 2025 ముగిసిన నేపథ్యంలో టీ20 ప్రపంచకప్ 2026 షెడ్యూల్‌పై ఐసీసీ కసరత్తులు చేస్తోంది.ఈ క్రమంలోనే ఆతిథ్య దేశం అయిన భారత్ వేదికల ఎంపికపై కార్యచరణను మొదలుపెట్టింది. ఫైనల్‌తో సహా లీగ్ మ్యాచ్‌లకు సంబంధించిన వేదికల వివరాలతో కూడిన డ్రాఫ్ట్ షెడ్యూల్‌ను ఐసీసీకి బీసీసీఐ సమర్పించాల్సి ఉంటుంది. ఈ డ్రాఫ్ట్ షెడ్యూల్‌పై సభ్యదేశాల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని ఐసీసీ మార్పులు చేర్పులు చేస్తుంది. ఆ తర్వాతే షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటిస్తారు. తాజా నివేదికల ప్రకారం ఫిబ్రవరి 6 నుంచి మార్చి 8 వరకు టీ20 ప్రపంచకప్ 2026 జరగనున్నట్లు తెలుస్తోంది.టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి అహ్మదాబాద్, కోల్‌కతా, చెన్నై, ముంబై నగరాలను షార్ట్‌లిస్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఒక్కో వేదికగా 6 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇరు దేశాల క్రికెట్ బోర్డుల పరస్పర అంగీకారం కారణంగా పాకిస్థాన్ మ్యాచ్‌లు శ్రీలంక వేదికగా జరగనున్నాయి. శ్రీలంకలోని కొలంబో, పల్లెకెలె, గాలే వేదికగా టీ20



ప్రపంచకప్ 2026 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఒకవేళ పాకిస్థాన్ ఫైనల్ చేరితే తుది పోరుకు కొలంబో ఆతిథ్యం ఇవ్వనుంది.అహ్మదాబాద్‌లో ఫైనల్ అంటే భారత అభిమానులు జంకుతున్నారు. గతంలో ఇదే వేదికగా జరిగిన పురుషుల వన్డే ప్రపంచకప్ 2023లో భారత్ ఓడింది. ఈ టోర్నీలో ఓటమెరుగని జట్టుగా ఫైనల్ చేరిన భారత్.. ఫైనల్లో ఆసీస్ చేతిలో మాత్రం ఓటమిపాలైంది. ఈ క్రమంలోనే ఫైనల్‌ను అచ్చొచ్చిన ముంబై వేదికగా నిర్వహించాలని ఫ్యాన్స్ కోరుతున్నారు.ఎన్నడూ లేని విధంగా ఈ టోర్నీలో మెొత్తం 20 జట్లు బరిలోకి దిగుతున్నాయి. గ్రూప్ స్టేజ్‌లో ఐదు జట్ల చొప్పున నాలుగు గ్రూప్‌లు చేయనున్నారు. రౌండ్ రాబిన్ పద్దతిన ప్రతీ జట్టు తమ గ్రూప్‌లోని మిగిలిన జట్లతో తలపడుతుంది. తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సూపర్-8కు అర్హత సాధిస్తాయి. సూపర్-8 జట్లను రెండు గ్రూప్‌లుగా విభజిస్తారు. రౌండ్ రాబిన్ పద్దతిలో ప్రతీ జట్టు తమ ప్రత్యర్థితో తలపడుతుంది. రెండు గ్రూప్స్‌లో టాప్-2లో నిలిచిన జట్లు సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. సెమీఫైనల్లో గెలిచిన జట్లు ఫైనల్ చేరుతాయి. టీ20 ప్రపంచకప్ వేదికలకు సంబంధించిన షార్ట్ లిస్ట్‌లో తెలుగు రాష్ట్రాలకు చెందిన మైదానాలు లేవు. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంతో పాటు వైజాగ్‌లోని ఏసీ-వీడీసీఏ క్రికెట్ స్టేడియాలను ఎంపిక చేయలేదు. దాంతో తెలుగు అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు మైదానాలకు మ్యాచ్‌లు కేటాయించాలని కోరుతున్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## బాక్సాఫీస్ వార్ అన్నది మీడియా సృష్టి

### ఏ సినిమాకు ఏదీ పోటీ కాదన్న అడవి శేష్

బాక్సాఫీస్ వార్ అనేది మీడియా సృష్టించిన పదం అని నటుడు అడివి శేష్ తన అభిప్రాయపడ్డారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన 'డెకాయిట్' మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇదే తేదీన యశ్ నటిస్తోన్న 'టాక్సిక్' కూడా విడుదల కానుంది. దీంతో ఈ రెండు సినిమాల మధ్య బాక్సాఫీస్ వార్ తప్పదని కామెంట్స్ వినిపిస్తున్నాయి. తాజాగా దీనిపై అడివిశేష్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. టాక్సిక్' సినిమాకు మేం భయపడడం లేదు. నేను ఎప్పుడూ సైలెంట్‌గా వచ్చి హిట్‌ను సొంతం చేసుకుంటాను. ప్రేక్షకులు కనీసం ఊహించని చోట వాళ్లను ఆశ్చర్యపరచడం నా అలవాటు. ఇక ఒకేసారి రెండు సినిమాలు విడుదలై హిట్‌లు సొంతం చేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. 2018లో యశ్ నటించిన 'కేజీఎఫ్' షారుక్ 'జీరో' ఒకేసారి విడుదలయ్యాయి. రెండూ ఆదరణ సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు కూడా అంతే మా రెండు చిత్రాలు హిట్ అవుతాయని నాకు నమ్మకం ఉందన్నారు. రెండు సినిమాలు ఒకేరోజు ప్రేక్షకుల ముందుకు వస్తే వాటిలో ఒకటి ఫ్లాప్ అవుతుందనేది పూర్తిగా అసత్యం. ప్రేక్షకులే విజేతను నిర్ణయిస్తారు. 'లగాన్', 'గదర్: ఏక్ ప్రేమ్ కథ' ఒకేసారి వచ్చి రెండూ బ్లాక్‌బస్టర్ విజయాలను సొంతం చేసుకున్నాయి. బాక్సాఫీస్ వార్ అనేది మీడియా సృష్టించిన ఒక పదమంతే. దాన్ని ప్రేక్షకులు పట్టించుకోరు. కథ బాగుంటే అది ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పిస్తుంది. ఆ వారాంతంలో ఏదైనా పండగ వస్తే అప్పుడు మరింత సందడి నెలకొంటుందని అడివి శేష్ చెప్పారు.

## తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన కుంభమేళా మోనాలిసా

సోషల్ మీడియా వచ్చాక చాలామంది ఫేమస్ అవుతున్నారు. తమ టాలెంట్‌తో ముందుకు సాగుతున్నారు. . మహాకుంభమేళాలో దేవుడిని దర్శించుకొని రాకుండా కొంతమంది యూట్యూబర్స్ ఒక పూసలు అమ్మే అమ్మాయిని వీడియోలు తీసి సోషల్ మీడియా సెన్సేషన్ గా మార్చారు. ఆమె మోనాలిసా. కలువ రేకుల్లాంటి కళ్లు.. హీరోయిన్ ను మించిన అందం అంటూ మోనాలసాను ఆకాశానికి ఎత్తారు. ఇక ఆ వీడియోలు వైరల్ గా మారి మోనాలిసా సెలబ్రిటీగా మారడమే కాకుండా హీరోయిన్ గా కూడా ఛాన్స్ దక్కించుకుంది. ఇప్పటికే బాలీవుడ్ డైరెక్టర్ ఆమెను హీరోయిన్ గా చేస్తానని మాట ఇచ్చి తప్పిన విషయం తెల్సిందే. ఆ సినిమా మొదలు కాకముందే ఆగిపోయింది. ఇక ఇప్పుడు మోనాలిసా టాలీవుడ్ కు ఎంట్రీ కూడా ఎంట్రీ ఇచ్చింది. ఇటీవలే ఆమె నటిస్తున్న తొలి తెలుగు సినిమా పూజా కార్యక్రమాలతో మొదలయ్యింది. ఇట్స్ ఓకే గురు, క్రష్ లాంటి సినిమాలతో తెలుగుతెరకు పరిచయమైన హీరో సాయి చరణ్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం లైఫ్. శ్రీను కోటపాటి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను శ్రీ వెంగమాంబ మూవీస్ బ్యానర్ పై అంజయ్య విరిగినేని, ఉష విరిగినేనిలు నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాలో సాయి చరణ్ సరసన మోనాలిసా హీరోయిన్ గా నటిస్తోంది. మంచి కథతో తెరకెక్కుతున్న చిత్రమని, పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ కు ప్లాన్ చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే రిలీజ్ కు సిద్ధమవుతుందని తెలుస్తోంది. ఈ సినిమా కొద్దిగా పాజిటివ్ టాక్ తెచ్చుకున్నా మోనాలిసాను తెలుగులో ఆపడం ఎవరితరం కాదు. మరి ఈ పూసలు అమ్ముకొనే పిల్ల తెలుగు హీరోయిన్ గా సెట్ అవుతుందా లేదా అనేది చూడాలి.



## అక్కడ కూడా ఇక్కడ లాగే అందలం!

ఢిల్లీ బ్యూటీ రాశీఖన్నా ప్రయాణం టాలీవుడ్, కోలీవుడ్ లో ఎలా సాగిందో చెప్పాల్సిన పనిలేదు. రాశీఖన్నాకి వచ్చినన్నీ అవకాశాలు మరే నటికి రాలేదు. జయాపజయాలతో సంబంధం లేకుండా అమ్మడు రెండు భాషల్లోనూ అవకాశాలు అందుకుంది. మీడియం హీరోలకు పర్ఫెక్ట్ జోడీగా సెట్ అయింది. కానీ ఫలితాలు మాత్రం కను చూపుఎ మేర ఎక్కడా కనిపించవు. అవకాశాలు అందుకున్నంత వేగంగా అమ్మడి ఖాతాలో విజయాలైతే నమోదు కాలేదు. ఈ విషయంలో రాశీఖన్నా ఎంతో లక్కీ. సాధారణంగా విజయాలు ఉంటే తప్ప అవకాశాలు రావు . కానీ రాశీకి విజయాలులేకపోయినా అవకాశాలు వచ్చాయి. టాలీవుడ్ లో వచ్చినంత కాలం అలాగే ఛాన్సులొచ్చాయి. ఇదే సన్నివేశాన్ని కోలీవుడ్ లో కూడా చూపించింది. ఇలా ఇన్ని అవకాశాలు ఎలా సాధ్యమంటే? ప్రతిభతో దక్కించుకుందా? అంటే అమ్మడు గొప్ప పెర్ఫార్మర్ కూడా కాదు. ఎలాంటి పాత్ర అయినా ఒకేలా నటిస్తుందనే విమర్శ తొలి నుంచి ఉంది. అన్ని సినిమాల్లో నటించిన అనుభవం ఉన్నా? పాత్రలో ఎలాంటి వైవిధ్యత చూపించని ప్రదర్శన ఇస్తుంది. అయినా అవకాశాలు అందుకుందంటే ? కారణం లక్ అనే చెప్పాలి. అయితే ఇదంతా రెండు..మూడేళ్ల క్రితం నాటి కథ. ప్రస్తుతం తెలుగు, తమిళ్ లో అమ్మడికి పెద్దగా అవకాశాలు రాలేదు. దీంతో ఈ గ్యాప్ లో బాలీవుడ్ లోనే ఎక్కువ సినిమాలు చేస్తోంది. అయితే అక్కడ కూడా ఇక్కడ లాగే అమ్మడిని అందలం ఎక్కిస్తున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం బాలీవుడ్ లో ఓ రెండు..మూడు సినిమాలు చేస్తోంది. 120 'బహదూర్ ' , -తాల్కన్ మెయిన్ ఏక్-, - బ్రిడ్జి- చిత్రాల్లో నటిస్తోంది. ఆన్ సెట్స్ లో ఉన్న చిత్రాలివి. అన్ని పనులు పూర్తి చేసుకుని వచ్చే ఏడాది రిలీజ్ కానున్నాయి.



## ఎస్ఎస్ఎంబి 29 మూవీపై వీడిన ఉత్కంఠ

15న గ్రాండ్ ఈవెంట్ నిర్వహిస్తున్న రాజమౌళి

ఇప్పుడు అంతటా మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తున్న'ఎస్ఎస్ఎంబి 29' గురించే చర్చ. ఈ నెలలో సినిమాకు సంబంధించి పెద్ద అప్డేట్ ఇస్తా అని రాజమౌళి ప్రకటించిన నేపథ్యంలో కొన్ని రోజులుగా నెట్టింట ఈ సినిమా పై చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే సినిమా టైటిల్ వదులుతార లేక మహేష్ బాబు లుక్ రివీల్ చేస్తారా అని అభిమానులు ఆతురతగా ఎదురు చూస్తున్నారు. అయితే దీని కోసం రాజమౌళి పెద్ద ఈవెంట్ ప్లాన్ చేసారు. ఈ విషయాన్నీ అయన తనయుడు కార్తికేయ అధికారికంగా ప్రకటించారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ నెల 15న ఈవెంట్ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను పోస్టు చేశారు. అలాగే ఈ సినిమా ఈవెంట్ ను 'జియో హాట్‌స్టార్' ఓటీటీ లో స్ట్రీమింగ్ కానుందంటూ వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో తన ట్వీట్‌కు ఓటీటీ సంస్థ ఖాతాను కార్తికేయ ట్యాగ్ చేయడంతో దీనిపై క్లారిటీ వచ్చింది. జియోహాట్ స్టార్ ఈ వీడియోను పోస్టు చేస్తూ ఇండియాలో 'ఎస్ఎస్ఎంబి 29' ఈవెంట్ తమ ఓటీటీలోనే స్ట్రీమింగ్ అవుతుందని తెలిపింది.





## ముదిరిన మంగళసూత్రం వివాదం

### గాయని చిన్మయిపై అసభ్య ట్రోల్స్

### నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్‌కు ఫిర్యాదు

ప్రముఖ సినీ గాయని చిన్మయి శ్రీపాద మరోసారి సోషల్ మీడియాలో ట్రోలింగ్ బారిన పడింది. సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు తనను, తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని ఆమె హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ దృష్టికి తీసుకెళ్లింది. చిన్మయి చేసిన ఫిర్యాదు ప్రకారం సోషల్ మీడియాలో కొంతమంది వ్యక్తులు చాటింగ్ ద్వారా తనను ఉద్దేశిస్తూ రాయడానికి వీలు లేని అసభ్య పదాలతో వేధిస్తున్నారు. తాను సాధారణంగా ట్రోలింగ్‌ను పట్టించుకోనప్పటికీ, ఈసారి ట్రోలర్స్ తన పిల్లలను కూడా ట్రోలింగ్‌లోకి లాగి, వారు చనిపోవాలని కోరుకుంటున్నట్లు వ్యాఖ్యానించడంతో తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ముఖ్యంగా, 'మంగళసూత్రం' ధరించడం గురించి తన భర్త, నటుడు రాహుల్ రవీంద్రన్ ఇటీవల చేసిన కామెంట్స్‌పై ఒక యువకుడు అసభ్యంగా ట్రోల్ చేయడాన్ని చిన్మయి పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. అయితే చిన్మయి ఫిర్యాదుపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ తక్షణమే స్పందించారు. ఈ విషయంపై వెంటనే స్పందించాలంటూ సైబర్ క్రైమ్ పోలీసులతో పాటు హైదారాబాద్ పోలీసులను ఆదేశించాడు. సింగర్ చిన్మయి భర్త, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ ప్రస్తుతం తన తాజా చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా ఇటీవల ఒక మీడియా ఇంటర్వ్యూలో 'మంగళసూత్రం' గురించి మాట్లాడుతూ, 'మంగళసూత్రం ధరించాలా? వద్దా? అనేది పూర్తిగా తన భార్య చిన్మయి నిర్ణయం అని. ఆ విషయంలో ఆమెను తాను బలవంతం చేయను అని వ్యాఖ్యానించారు. అయితే రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారి తీశాయి. కొందరూ వ్యాఖ్యలపై రాహుల్‌కి మద్దతునిస్తుండగా.. మరికొందరూ.. హిందు ధర్మాన్ని కించపరుస్తున్నారంటూ చిన్మయి-రాహుల్ దంపతులను టాగట్ చేసి విమర్శించడం మొదలుపెట్టారు. అయితే ఈ వివాదంలో చివరకు పిల్లల వరకు వెళ్లి ట్రోల్ చేయడంతో చిన్మయి పోలీసులను ఆశ్రయించాల్సి వచ్చింది.

